సంపుటము–XXI
సమావేశము–XI - 14వ శాసన సభ
నంబరు. 1

వెల : రూ. 16–00
14 మార్చి, 2018
బుధవారము(ఆరవ రోజు)
(శక సంవత్సరము–1939
ఫాల్గుణ – 27)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ సమావేశం (ఉ.గం. 9.00లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–51
3.	స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	....	51–57
4.	నిబంధన 74 క్రింద ప్రకటన – చర్చ (ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 28 రోజులు మరియు టైం స్కేలు మరియు టైం స్కేలు ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి)	....	57–62
5.	నిబంధన 344 క్రింద ప్రకటన – చర్చ (స్వయం సహాయక సంఘాల సాధికారత గురించి)	....	62–87
6.	జీరో అవర్ (శూన్యగంట)	....	87–97
7.	బడ్జెట్‌పై చర్చ కొనసాగింపు (మూడవ రోజు)	....	97–121
8.	సభ వాయిదా (మ. గం. 2.07 ని.లకు)	....	121–121

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	:	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
		శ్రీమతి కె. భారతి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

వెలగపూడి, అమరావతి

2018వ సంవత్సరం మార్చి 14వ తేది, బుధవారం

(14వ శాసనసభ పదకొండవ సమావేశం)

***

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి గారు అధ్యక్షస్థానం వహించారు)

***

MR. SPEAKER: Now, the Question Hour. Question No. 3673 (51) Minister for Human Resources Development.

ప్రశ్న నం.3673 (51) ప్రభుత్వ ఉపాధ్యాయుల పరస్పర బదిలీలు

సభ్యులు శ్రీ పెన్మెత్స విష్ణు కుమార్ రాజు

గౌరవ నీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు పూర్వం డి.ఎస్.సి ద్వారా ఓపెన్ కేటగిరి (20 శాతం) లో తెలంగాణా జిల్లాలలో ఉపాధ్యాయులుగా నియమితులైన కొంత మంది ఆంధ్రా అభ్యర్థులు రాష్ట్ర విభజన తరువాత తెలంగాణాలో వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున ఆంధ్రప్రదేశ్‌లో వారి స్వంత జిల్లాలకు రావాలని వారు కోరుకుంటున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడమయిందా ః

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కొంత మంది తెలంగాణ అభ్యర్థులు తెలంగాణాలోని వారి స్వంత జిల్లాలకు వెళ్లడానికి సమ్మతిస్తున్న విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ః

ఇ) అయితే, అట్టి ఉపాధ్యాయుల పరస్పర బదిలీల అమలుకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా ః

గౌరవ నీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) గారి సమాధానం ః

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) పరస్పర మరియు భార్య/భర్త (స్పౌస్) కారణాలపై అంతర్ రాష్ట్ర బదిలీల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు తెలంగాణా ప్రభుత్వం 07-08-2017 తేదీ గల మెమో నెం.9940/ఎస్ పిఫ్ & ఎంసి/2015 ద్వారా సర్క్యులర్‌ను జారీ చేయడమయింది. పై మెమో ప్రకారం పరస్పర మరియు భార్య / భర్త (స్పౌస్) కారణాలపై అంతర్ రాష్ట్ర బదిలీలకు సంబంధించి ఆంధ్రప్ర దేశ్‌కు రావాలని కోరుతున్నట్టి 82 ప్రతి పాదనలను పాఠశాల విద్యా శాఖ కమీషనరు పంపారు. అవి ప్రాసెస్‌లో ఉన్నాయి. అంతేగాక పరస్పర మరియు భార్య/భర్త (స్పౌస్) కారణాలపై అంతర్ రాష్ట్ర బదిలీల కోసం తెలంగాణాకు వెళ్లడానికి ఇష్టపడుతున్న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల నుండి 137 ప్రతిపాదనలు (ధరఖాస్తులు) అందాయి. ఇవి కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారు..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం-ఉత్తరం)ః అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు గారు ఇప్పుడే తేదిః 07-08-2017న మ్యూచ్యువల్ ట్రాన్స్‌ఫర్స్‌కు ఒక మెమో ఇచ్చారని చెప్పారు. వాస్తవంగా వీళ్ల బాధ అందరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా మీ ద్వారా మంత్రి వర్యులకు తెలియజేసేది ఏమనగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు జిల్లా ఎంపిక కమిటీ ద్వారా ఓపెన్ క్యాటగిరిలో 20 శాతం ఎక్కడైనా జాయిన్ కావచ్చు. ఒక్కొక్క క్యాటగిరి ఉండేది 20 శాతం. దాంట్లో ఎంపిక కాబడిన వివిధ జిల్లాలకు సంబంధించిన, ఆంధ్రా జిల్లాలకు సంబంధించిన వారు పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తరువాత వారందరూ అక్కడే ఉండి పోవడం జరిగింది. కమలనాథన్ కమిటీ నేతృత్వంలో రాష్ట్ర స్థాయి సచివాలయం, శాఖాధికారుల కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగు లను మాత్రమే విభజించి జిల్లా జోనల్ మరియు మల్టీ జోనల్ ఉద్యోగులు తమ పరిధిలోకి రారు అని చెప్పడం జరిగింది. దాని మూలంగానే జిల్లా స్థాయి ఉపాధ్యాయులను కూడా విభజన పరిధిలోకి తీసు కువచ్చి వారిని బదిలీ చేయవల్సిందిగా ఇరు రాష్ట్రాలను అనేక మార్లు వారు కోరడం జరిగింది. ఇది పెద్ద ఇస్యూ కాదు. మంత్రి వర్యులు దీనిని సీరియస్‌గా తీసుకుంటే వెంటనే పరిష్కరించే అవకాశం మంత్రి వర్యులకు ఉంది. కానీ ఆలస్యం అవుతుందనేది తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాము. గతంలో కూడా దీనిమీద చర్చించడం జరిగింది. ఇప్పుడు ప్రాబ్లమ్ ఏమిటంటే తెలంగాణా రాష్ట్రంలో పనిచేస్తున్న

ఆంధ్రా ఉపాధ్యాయులు కేవలం నాలుగు వందలా ఇరవై ఆరు మంది అని మన దృష్టికి వచ్చింది. దానిలో శ్రీకాకుళం వారు రెండు వందల మంది. విజయనగరం జిల్లాలకు చెందిన వారు ఇంకొక రెండు వందల మంది. మిగిలిన ఇరవై ఆరు మంది వివిధ జిల్లాలకు చెందిన వారు ఉన్నారు.

విభజన అయిన తరువాత ఎవరు ఎక్కడ పనిచేసినా వాళ్లకు ఇబ్బంది పరిస్థితి ఉంది. కారణం ఏమిటంటే ఇది వరకు అయితే రెండు సంవత్సరాలకు ఒకసారి ఇంటర్ డిస్టిక్ ట్రాన్స్‌ఫర్స్ ఉండేవి. ఇప్పుడు అవి లేవు. ఇప్పుడు విడిపోయిన రాష్ట్రం కాబట్టి ఉమ్మడి రాష్ట్రంగా లేని మూలాన మ్యూచ్యువల్ ట్రాన్స్‌ఫర్స్ ఏమీ లేని పరిస్థితి ఏర్పడింది. అలాగే తెలంగాణ స్థానికత ఉన్నవారు మన ఆంధ్ర రాష్ట్రంలో 200మంది ఉన్నారు. వారు కూడా అక్కడకు వెళ్లిపోటానికి సంసిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు తెలంగాణా నుండి ఆంధ్రప్రదేశ్‌కు 426 మంది ఆంధ్రా నుండి తెలంగాణాకు వెళ్లడానికి 200 మంది కూడా ఉన్నారు. తప్పనిసరిగా మానవతా ధృక్పతంతో చూసి మ్యూచ్యువల్ ట్రాన్స్‌ఫర్స్‌కు ఇవన్నీ కూడా చేయవల్సిన అవసరం ఉంది. ఇదొక్కటే కాదు అధ్యక్షా గ్రూప్-4 ఉద్యోగులు తెలంగాణాకు వెళ్లడానికి 837మందికి తెలంగాణా స్థానికత ఉంది కాబట్టి సంసిద్ధంగా ఉన్నారు.

అధ్యక్షా ఇంకొక పెద్ద సమస్య ఏమిటంటే మన ఆంధ్ర రాష్ట్రంలో వివిధ కులాలకు చెందిన వారు అంటే బీసీ కేటగిరికి చెందిన 26 కేటగిరిల వాళ్లు తెలంగాణాలో ఓసీగా పరిగణిస్తున్నారు. దానిద్వారా వారి పిల్లలకు ఇబ్బంది జరిగే పరిస్థితి ఉంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఉద్యోగి ఆరోగ్య భద్రతకు ఇచ్చే ఆరోగ్య కార్డుల పేర్లు నమోదు కాబడిన వారి తల్లిదండ్రులు స్వరాష్ట్రంలో ఉండి పోయిన మూలాన వారికి ఇబ్బంది వస్తుంది. ఈ పథకం వారికి వర్తించడం లేదు. చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి దయచేసి మీ ద్వారా మంత్రి వర్యులను కోరేది కనీసం వారికి ఏదో విధంగా భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా చేయవలసిందిగా కోరుతున్నాను.

డా.కె.అప్పల నాయుడు(గజపతినగరం) ః ధన్యవాదములు అధ్యక్ష. ఏదైతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉద్యోగులు తెలంగాణాలో పనిచేస్తుండటం గత రెండు సంవత్సరాలుగా ఎప్పుడు అసెంబ్లీ జరిగినా ఆ టీచర్లందరూ కూడా ఆంధ్రప్రదేశ్‌కు రావడం వాళ్ల గోడు వినిపించడం జరుగుతున్నది. ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఆ టీచర్లు ఉన్నారంటే, ఆ టీచర్లను అక్కడ humiliate చేస్తున్నారు. కనీసం అత్యవసర సమయాల్లో కూడా వారికి సెలవులు ఇవ్వకుండా దారుణంగా వాళ్లను పనిష్ చేస్తున్నారు. అలాగే వారి కుటుంబాలన్నీ కూడా ఆంధ్రాలో ఉండటం వాళ్లు మాత్రం ఉద్యోగాల రీత్యా అక్కడ ఉండటం వలన వాళ్ల తల్లిదండ్రులకు ఏ ఆపద వచ్చినా సరే మెడికల్

సర్వీసెస్ కానీ.. ఈ కవరేజ్ ఏమి లేకపోవడం వలన అనేక సమస్యలతో వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎప్పుడు వచ్చినా సరే మంత్రి గారిని కలవడం వాళ్లు దరఖాస్తులు ఇవ్వడం కూడా జరుగుతోంది. వాళ్ల ప్రాబ్లమ్స్ వింటే చాలా బాధాకరంగా ఉన్నాయి. కాబట్టి మీ ద్వారా మంత్రి గారిని ఒకటే వేడుకుంటున్నాం. తొందరగా నిర్ణయం తీసుకుని ఏదైతే 2400 మంది ఉన్నారో వాళ్లను మన రాష్ట్రానికి తెప్పిస్తే మన ప్రభుత్వం వారికి ఉపకారం చేసినట్లౌతుందని మీ ద్వారా తెలియజేస్తు న్నాను.

మిస్టర్ స్పీకర్ : మృణాళిని గారు..

శ్రీమతి కె. మృణాళిని(చీపురుపల్లి) : ధన్యవాదాలు అధ్యక్షా, ఏదైతే సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు లేవనెత్తారో అది మా అందరి సమస్య. ప్రధానంగా విజయనగరం నుండి 200మంది టీచర్స్, శ్రీకాకుళం నుండి 200మంది టీచర్స్ మొత్తం 426లో 400మంది ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందినవారే అధ్యక్షా. గత రెండు సంవత్సరాలుగా రిపీటెడ్‌గా మా దగ్గరకు వచ్చి సమస్యలు ఉన్నాయి మా సమస్యలను శాసనసభలో ప్రస్తావించండి అని అడుగటం జరుగుతోంది. నా కన్నా ముందు మాట్లాడిన సభ్యులు చాలా వివరంగా చెప్పారు. ప్రధానంగా కుటుంబాలకు దూరంగా ఉండటం అనేది, రెండవది ఏపీలో వాళ్లు నాన్ లోకల్ అవుతున్నారు, మూడవది వారి తల్లిదండ్రులకు ఏదన్నా మెడికల్ ఎయిడ్ ఇవ్వాలన్నా కూడా ఆ రాష్ట్రంలో ఉండి తల్లిదండ్రులు ఇక్కడ ఉండటం వలన సాధ్యం కావడం లేదు. స్వంత రాష్ట్రానికి దూరం అయ్యాం, స్వంత ప్రాంతానికి దూరం అయ్యాము నాన్ లోకల్ అయ్యాము అంటూ వారి బాధ వర్ణనాతీతం. ఏదన్నా పండుగలు, కష్టాలు సుఖాలకు రావాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక నేను గౌరవ మంత్రి వర్యులను కోరుకునేది ఆలస్యం చేయకుండా మానవతా దృక్పథంతో వీరికి న్యాయం చేసే దిశగా ఇమ్మీడియేట్‌గా ఆ సమస్య పరిష్కారం చేయవల్సిందిగా ఈ సభ ద్వారా మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చిరంజీవులు గారు..

శ్రీ బి. చిరంజీవులు(పార్వతీపురం): ధన్యవాదాలు అధ్యక్షా. ఏదైతే ఉద్యోగ ఉపాధ్యాయులకు అండగా ఉన్నటు వంటి మన తెలుగుదేశం ప్రభుత్వంలో.. ఈరోజు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి 420మంది ఉపాధ్యాయ మిత్రులు కూడా ఇబ్బంది పడుతున్నారు. సభ్యులు విష్ణుకుమార్ రాజు చెప్పి నట్లు ప్రత్యేకంగా మానవతా దృక్పథంతో ఏదైతే 426మంది ఉపాధ్యాయ మిత్రులు.. ఇప్పటికే మెమో ఇచ్చి ఉన్నామని గౌరవ మంత్రి వర్యులు చెప్పి ఉన్నారు. వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ మిత్రులు

అందరికీ కూడా వారివారి జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా..... మీ ద్వారా గౌరవ మంత్రి గారిని రిక్వస్ట్ చేసేది ఒక్కటే.. ఉపాధ్యాయమిత్రులు ఏదన్నా అవసరమైనప్పుడు వారి వృద్ధ తల్లిదండ్రులను, కుటుంబాలను చూడాలంటే ఇబ్బంది కరంగా ఉంది కాబట్టి వారు ప్రతీ సంవత్సరం మా దగ్గరకు వచ్చి సిఫారసు లెటర్లు పట్టుకెళ్లి ఇవ్వడం జరుగుతున్నది. కాబట్టి తమరి ద్వారా మనవి చేసేదేమంటే ఏదైతే ప్రభుత్వానికి అండగా ఉన్నటు వంటి ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలను కూడా ఆదుకోవాలని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

09.10AM.

మిష్టర్ స్పీకర్ః పల్లె రఘునాథరెడ్డిగారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి)ః అధ్యక్షా, అంతరాష్ట్ర బదిలీల కోసం mutual గాని, spouse కారణాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం ఒక మెమో జారీ చేసిందని మంత్రిగారు చెప్పారు. తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కు 82 మంది అడిగారని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణాకు 135 మంది అని చెప్పడం జరిగింది. వీరిలో మ్యూచ్‌వల్ ఎంతమంది అడిగారు, స్పౌస్ గ్రౌండ్స్ కింద ఎంతమంది అడిగారు, కేడర్‌వారీగా వివరాలు తెలియజేయవల్సిందిగా మంత్రిగారిని కోరుతూ, ఈ జి.ఒ. పరిధిలోకి రానివాళ్లు కూడా చాలామంది ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణాకు అప్లికేషన్స్ ఉన్నాయి, తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కూ అప్లికేషన్స్ ఉన్నాయి. వారి గురించి కూడా వివరిస్తూ, వాటికి ఏవిధంగా నిబంధనలు సవరిస్తారు, రెండు ప్రభుత్వాలు ఎప్పటిలోగా కూర్చుని వీటి మీద కూడా తగిన చర్యలు తీసుకుంటారు? ఎందుకంటే మ్యూచ్యువల్ ట్రాన్స్‌ఫర్స్ కొరకు గాని, స్పౌస్ కేసులు గాని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. దగ్గర్లో అకడమిక్ ఇయర్ కూడా ప్రారంభం అవుతుంది. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ చేయలేము. కాబట్టి రెండు రాష్ట్రాల విద్యా శాఖా మంత్రులు మాట్లాడి తొందరగా చర్యలు తీసుకుని నిబంధనల్లోకి రానివారిని ఏమి చేస్తారు, నిబంధనల్లో ఉన్నవారిని ఎప్పటిలోగా సరిచేస్తారు, అకడమిక్ ఇయర్ స్టార్ట్ అవుతుంది కాబట్టి దీనిమీద చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ః కూన రవికుమార్.

శ్రీ కూన రవి కుమార్(ఆముదాలవలస)ః అధ్యక్షా, ఇది చాలా తీవ్రంగా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. విభజన వల్ల రాష్ట్రం నష్టపోయిందనేది రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి ఎంత

బాధ ఉందో, విభజన వల్ల ఈరోజు రెండు రాష్ట్రాలుగా విడిపోయి కన్న తల్లిదండ్రులకు, అలాగే కట్టుకున్న వాళ్లకు కూడా మేము దూరంగా బతుకుతున్నామనేటటువంటి బాధ వాళ్లల్లో ఉంది. అంతేగాకుండా రెండవది, తెలంగాణ ప్రాంతంలో పనిచేస్తోన్న ఉద్యోగుల్లో అక్కడ మాకు నిర్లక్ష్య విధానం ఉంది, మేము మానసికంగా కూడా చాలా ఫేస్ చేస్తున్నాము, నిత్యం మేము అవమానాలకు గురవుతున్నాము. అనేక రకాలుగా, వాళ్లు వృతి చేసే దగ్గర కావచ్చు, పాఠశాలల్లో కావచ్చు, ఆ పరిసరాల్లో కావచ్చు, అవమానాలకు గురవుతున్నాము. అది మేము భరించలేకపోతున్నాము, తట్టుకోలేకపోతున్నాము అనేటువంటి బావన, బాధ ఆ ఉపాధ్యాయుల్లో చాలా వ్యక్తం అవుతోంది. ప్రభుత్వం పరస్పర బదిలీలు గాని, లేకపోతే స్పౌస్ కేసులే కాకుండా అక్కడ తెలంగాణలో ఉన్న వారందర్నీ కూడా తీసుకొచ్చే విధానాన్ని ప్రభుత్వం రూపకల్పన చేసి వారందరికీ కూడా న్యాయం చెప్పాలని ఈ సభ ద్వారా, అటువంటి ఆలోచన ఏమైనా ఉందా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

మిష్టర్ స్పీకర్: మినిష్టరు గారు.

శ్రీ గంటా శ్రీనివాస రావు (భీమిలి): అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి విష్ణుకుమార్ రాజుగారితోపాటు, అప్పలనాయుడుగారు, మృణాళిని గారు, చిరంజీవులుగారు, చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డిగారు, విప్ కూన రవి కుమార్‌గారు అందరూ కూడా వాళ్ల కన్‌సెంట్ చూపించారు. తప్పనిసరిగా వాళ్లు చెప్పినట్లుగా ఇది జెన్యూన్ మరియు చాలా సీరియస్ ఇష్యూ. దీనిమీద వాళ్లు నిన్న, మొన్న దీక్షలు కూడా చేశారు. అలాగే వాళ్లు వచ్చి నన్ను కలిసి వాళ్ల సమస్య చెబుతున్నప్పుడు చాలా బాధాకరం. స్కూల్‌లో ఏదైనా ఆగష్టు 15, రిపబ్లిక్ డే ఫంక్షన్స్ వచ్చినప్పుడు కూడా, వచ్చిన గెస్టులు, పొలిటిషన్స్ అంతా వచ్చినప్పుడు మాటలతో బాగా humiliate చేస్తున్నారని కూడా చెప్పారు. మేము రాష్ట్రం తెచ్చుకున్నాము గానీ మాకు ఇంకా మీ పీడ పోలేదు అన్నట్లుగా మాట్లాడుతున్నారని చెప్పటం, అలాగే వాళ్ల పిల్లలకు సంబంధించి భవిష్యత్తులో నాన్ లోకల్ ఇష్యూ రావటం, అలాగే హాస్పిటల్స్ లాంటివి వచ్చినప్పుడు మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు కూడా ఎలిజిబిలిటీ రాకపోవడం, ఇట్లా అనేక అంశాలు చెప్పేటప్పుడు నిజంగా అది బాధాకరంగా ఉంది. దీనిమీద ఇప్పటికే పలు దఫాలుగా మన చీఫ్ సెక్రటరీగారు అలాగే తెలంగాణ చీఫ్ సెక్రటరీగారు కూడా not only Education Department, other Departments కు సంబంధించి కూడా కూర్చున్నారు. ఫైనల్‌గా ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు సంబంధించి కొన్ని guidelines ఇచ్చినప్పుడు స్పష్టంగా గైడ్‌లైన్స్‌లో ఎవరు అర్హత కలిగిఉన్నారో వివరంగా చెప్పటం జరిగింది. అందులో ముఖ్యంగా ఎడ్యుకేషన్‌కు సంబంధించి సేమ్ మేనేజ్‌మెంట్‌లో ఉండాలనేది

ఒకటి, ఎందుకంటే మనకు జిల్లా పరిషత్‌లు, మునిసిపల్స్, అలాగే గవర్న్‌మెంట్ స్కూల్స్ ఉన్నాయి, ఇట్లా సేమ్ మేనేజ్‌మెంట్ ఉండాలి. అలాగే సేమ్ కేటగిరి ఉండాలి, అలాగే సేమ్ సబ్జెక్టు కూడా ఉండాలి. ఇవన్నీ నార్మ్స్ పెట్టిన తర్వాత దీని ప్రకారం చూసుకుంటే మొత్తం మనకు ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణాకు, అలాగే తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రెండు కేటగిరీల్లో మ్యూచ్యువల్, స్పౌస్ ఈ రెండు కేటగిరిల్లో మనం తీసుకుంటున్నాము. మ్యూచ్యువల్ అయితే ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణాకు 100 మంది, అలాగే తెలంగాణ నుండి ఆంధ్రాకు 28 మంది. అలాగే స్పౌస్ కేసు కింద తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణాకు 37 మంది, అలాగే తెలంగాణ నుండి ఆంధ్రాకు 54 మంది. మొత్తం అప్లై చేసుకున్న వాళ్లు ఇప్పటికి చూసుకుంటే తెలంగాణ, ఆంధ్రా కలిపి 746 మంది అప్లై చేసుకున్నారు. అయితే ఇందులో 527 మంది ఈ నిబంధనల లోపల వాళ్లు రావటం లేదు. వాళ్లకి అవకాశం లేదు. ఎవరైతే నిబంధనల లోపల ఉన్నారో వాళ్లకి సంబంధించి ప్రాసెస్ చేస్తూ ఉన్నాం. త్వరలో అది క్లియర్ చేస్తాం. అలాగే మిగతా వారికి సంబంధించి కూడా ఎలా చేయాలి, ఏం చేయాలనేది నిన్న సాయంత్రం నేను తెలంగాణ డెప్యూటీ సిఎం గారితో మాట్లాడాను. ఆయన కూడా సుముఖంగా ఉన్నారు. తప్పకుండా మన ఇద్దరం కూర్చుని ఒకసారి గైడ్‌లైన్స్ తయారుచేద్దాం, మీరు కూడా సిఎంగారితో మాట్లాడండి అని చెప్పారు. నేను కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా దీనిని ఒక positive attitude తో పూర్తి చేద్దామని ఆలోచిస్తున్నాను.

MR SPEAKER: Question No.3602 (52), Minister for Mines & Geology

ప్రశ్న నెం.3602 (52) అనంతపురం జిల్లాలో గనుల తవ్వకం ద్వారా ఆదాయం

సర్వశ్రీ ప్రభాకర్ చౌదరి. వి , ఆర్. జితేంద్ర గౌడ్ – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన గనులు మరియు భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురం జిల్లాలో జరుగుతున్న గనుల త్రవ్వకాలకు అనుగుణంగా గనులు త్రవ్వకం వల్ల ప్రభుత్వం తగిన ఆదాయాన్ని పొందలేకపోతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా?

ఆ) అనంతపురం జిల్లా నుండి పొందుతున్న గనుల వారీ ఆదాయం ఎంత?

ఇ) గనుల స్వంతదారులు గనుల త్రవ్వకానికి తగిన దామాషాలో టంకశుల్కం (సీనరేజి) చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఇటువంటి న్యాయ విరుద్ధమైన చర్యలను నివారించి, ప్రభుత్వానికి ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి (శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు) గారి సమాధానం

అ) లేదండీ.

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయినది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శాసనసభ ప్రశ్న నెం. 3602 లోని (బి) ఖండానికి సమాధానం

2017–18(2018, జనవరి వరకు)సంవత్సరానికి ఖనిజం వారీగా ఆదాయం

వరుస సంఖ్య	ఖనిజంపేరు	లీజుల సంఖ్య	రెవెన్యూ(రూ. లక్షలలో)
1	బ్లాక్ గ్రానైట్	51	115.21
2	కలర్ గ్రానైట్	126	462.53
3	క్యూబ్స్ మరియు కెర్బ్స్	8	13.47
4	రోడ్ మెటల్	179	946.4
5	మొజాయిక్ చిప్స్	1	0.5
6	డోలమైట్	32	320.24
7	రంగు మట్టి (రెడ్ ఆక్సైడ్)	1	1.5
8	క్వార్ట్జ	31	96.08
9	ముగ్గురాయి	1	0
10	కాల్సైట్	1	0
11	సంబంధిత ఖనిజాలు	61	71.33

12	ఇనుప ఖనిజం(<55%లంప్స్)	2	4.46
13	సున్నపురాయి(ఇతరములు)	15	1848.21
	ఉపమొత్తం	**509**	**3879.93**
14	ప్రభుత్వ శాఖ, సేకరణ (రోడ్డు మెటల్ మరియు గ్రావెల్‌పై)		3359.00
		వెరశి మొత్తం	**7238.93**

మిస్టర్ స్పీకర్ః ప్రభాకర్ చౌదరిగారు.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి(అనంతపూర్ అర్బన్)ః సర్, మంత్రిగారి సమాధానంలో ఆయన ఇచ్చినటువంటి రాతపూర్వకమైన వివరణలో ఒక సున్నపురాయి, రోడ్ మెటల్ తప్ప మిగిలిన గ్రానైట్ గాని, డోలమైట్ గాని వీటన్నిటిలో కూడా కొంత ఆదాయం తగ్గినట్లు కనిపిస్తోంది. నేను మీద్వారా మంత్రిగారిని ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నాను. మా జిల్లా అనావృష్టి జిల్లా. కొంత ఏదైనా మినరల్స్ గానీ, లేదా ఇతరత్రా ఖనిజాలు గాని దొరకడానికి కొంత వీలైనటువంటి అనుకూలమైన ప్రదేశం మా జిల్లా. అందులో ప్రధానంగా అనేకమైన గ్రానైట్ పరిశ్రమలు మూతపడ్డాయి. అదేవిధంగా గ్రానైట్ క్వారీలు కూడా చాలా మూతపడ్డాయి. దీనికి మంత్రిగారు ప్రత్యేకంగా కొంత రాయితీ ఇచ్చి దానికి గల కారణాలు అన్వేషించి, జిల్లా వ్యాప్తంగా పరిశ్రమలన్నీ ఎందుకు మూతపడ్డాయి, అదేవిధంగా దాంట్లో ఉన్న లోటుపాట్లును పరిశీలిస్తే కొంత ఆదాయం కూడా పెంచుకోవడానికి ప్రభుత్వానికి దోహదపడుతుంది.

అదేవిధంగా గత ప్రభుత్వంలో కక్ష గట్టి కొన్ని పార్టీలపైన దాడులు చేసి అవి నిరూపయోగం కావడానికి కూడా ప్రయత్నం చేశారు. దానిమీద కూడా క్షుణ్ణంగా మంత్రిగారు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవల్సిందిగా మీద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః జనార్థనరెడ్డి

శ్రీ జనార్థన్ రెడ్డి బి.సి. (బనగానపల్లె)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఇందాకే శాసనసభ్యులు చెప్పినట్లు గత 10 సంవత్సరాల నుంచి ఈ సీనరేజి కూడా ఏదైతే గ్రామాలలో వస్తున్నటువంటి ఆదాయాలకు

అనుబంధంగా ఉండేటువంటి ఆదాయమంతా కూడా ఎక్కడా గ్రామాల వారీగా ఆ వాటా ఆ గ్రామాలకు ఇవ్వడం లేదు. మొన్నటికిమొన్న వచ్చిన District Mineral Fund ద్వారా తప్ప, గతంలో 10 సంవత్సరాలు గాని, 15 సంవత్సరాల కింద నుంచీ కూడా ఆ గ్రామంలో వనరులన్నీ కూడా నష్టపోయి, ఆ వనరుల వలన ఏదైతే ఈ మైనింగ్ శాఖకు ఆదాయం వస్తుందో, ఆ మైనింగ్ శాఖలో ఉండే ఆ సీనరేజీ ఫీజులు చాలావరకు, ఇప్పటివరకూ కూడా చాలా గ్రామాలకు వాళ్ల వాటా రాలేదు. అక్కడ జెడ్.పి. వాళ్లని అడిగితే మాకు సంబంధం లేదని వాళ్లు అంటారు, మైనింగ్ శాఖ వాళ్లని అడిగితే మాకు సంబంధం లేదని వాళ్లు అంటారు, చాలా కాలంగా ఇప్పటికి చాలాసార్లు, జెడ్.పి. సమావేశాల్లో గాని, ఎ.డి., మైనింగ్ వాళ్లని కూడా అడగటం జరిగింది. దయచేసి మంత్రిగారు ఈ నియోజకవర్గాలలో ఏ గ్రామాలకు సీనరేజీ వస్తుందో, పాతది ఎక్కడైనా అమౌంట్ పెండింగ్‌లో ఉంటే ఆ అమౌంట్‌ను విడుదల చేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా ఇప్పుడు District Mineral Fund కోట్లాది రూపాయలు వస్తోంది. మినరల్ ఫండ్ వచ్చినప్పుడు సిబ్బందిని కూడా ఎక్కువగా అలాట్ చేసుకుని మినరల్ ఫండ్‌లో ఉండేటువంటి నిధులతో సిబ్బందిని నియమించుకోడానికి ఉంది. అక్కడ సిబ్బంది లేకపోవడం వలన ఏదైనా గ్రామాల నుంచి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా ఏదైనా నివేదికలు పంపించి అక్కడ డెవలప్‌మెంట్ చేయాల్సిన కార్యక్రమాలు ఉంటే అవి ఆగిపోతున్నాయి. కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ నిరుపయోగంగా పడి ఉన్నాయి. కాబట్టి దయచేసి ఆ మినరల్ ఫండ్ ద్వారా ప్రభుత్వం తరఫున సిబ్బందిని ఏర్పాటుచేసుకోడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

అదే కాకుండా చాలా ముఖ్యమైన విషయం. ఎందుకంటే మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. ఏవైతే ప్రభుత్వంలో లీజుకు తీసుకున్నటువంటి, ఎవరైతే అలాట్‌మెంట్ ఓనర్ ఉన్నారో, ఆ లీజుకు తీసుకున్న ప్రాంతంలో కాకుండా, పక్క ప్రాంతంలోకి పోయి లీజు చేసుకుంటున్నారు. ఆ లీజు తీసుకున్న తర్వాత అక్కడేమో రాయల్టీ రాదు. తర్వాత ఎక్కడైనా ఎవరైనా అధికారులు పట్టుకున్నప్పుడు అక్కడ పెనాల్టీ మాత్రమే వేస్తున్నారు. ఎన్ని ఏండ్లు ఉన్నప్పటికీ కూడా రెండు ఎకరాల స్థలమే అక్కడ లీజు ఉంటే, ఆ రెండు ఎకరాల స్థలమే అక్కడ లీజు ఉంటుంది. ఆ సర్వే నంబరు చూపించి వేరే ప్రాంతాల్లో చాలా చోట్ల లీజు చేస్తున్నారు. దానివలన ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు నష్టం వస్తోంది. ఆ కోట్లాది రూపాయలు నష్టం రావడానికి కారణం కూడా కేవలం తగినంత సిబ్బంది లేకనే. మా నియోజకవర్గంలో

కోట్లాది రూపాయలు విలువైన అవినీతి జరుగుతోంది. దయచేసి వారిమీద.. లెటరు ద్వారా కూడా ఆ సర్వే నంబర్ల వివరాలు ఇస్తాను. వారిమీద చర్యలు తీసుకోవాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

9.20 AM

మిస్టర్ స్పీకర్ ః నారాయణ మూర్తి గారూ.

శ్రీ పులపర్తి నారాయణ మూర్తి(పి.గన్నవరం)ః మాది ఈస్ట్ గోదావరి జిల్లా గన్నవరం నియోజకవర్గం అధ్యక్షా. ఫ్రీ ఇసుక.. ఫ్రీ ఇసుక అంటున్నారు గానీ, నా నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. ఒక మండలంలో పూర్తిగా ఇసుక తీసుకోవాలంటే రెండు కిలోమీటర్ల బాట వేయాలి. దానికి రూ.25 లక్షలు ఖర్చు అవుతుందని కలెక్టర్ గారు అంటున్నారు. ఆ ఖర్చు మీరు భరించాలా, మేము భరించాలా అంటే, మాకు ఏమీ సంబంధం లేదు, ఆ కార్యక్రమం చేయాలంటే సుమారుగా రూ.25 లక్షలు అవుతుంది. ఆ ఖర్చు మేము పెట్టలేం, ఇసుకను ఏవిధంగా తీసుకుంటారంటే, ఐనవిల్లి మండలం అంతా సుమారు 300 చిల్లర హౌసెస్ ఇచ్చాం. ఆ 300 హౌసెస్ అంతా కూడా ఇసుక తీసుకోవడం లేదు. రూ.25 లక్షలు ప్రభుత్వ భరించాలా లేకపోతే రీచ్ తీసుకొన్న వాళ్లు భరించే పరిస్థితి ఉందా అని సంబంధిత మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఆంజనేయులు గారూ.

శ్రీ జీ.వి. ఆంజనేయులు(వినుకొండ) ః అధక్షా, ఈ Mines & Minerals లో గతంలో కాంగ్రెస్ పరిపాలన ఉన్నప్పుడు మొదట ఎవరు దరఖాస్తు పెడితే వారికే అది ధారాదత్తం చేసేవాళ్లు. Major minerals మార్పు తీసుకొచ్చింది ప్రభుత్వం, అంటే టెండర్ సిస్టంలో మెరిట్ ప్రకారం ఎవరు ఎక్కువ టెండర్ వేస్తే వారికి ఇస్తుంది. దానివల్ల ఎక్కువ ఆదాయం వస్తుంది. అది పేద ప్రజలకు ఉపయోగపడుతుంది. అదేవిధంగా Minor minerals లో కూడా ఆ విధానం తీసుకురావాలని కోరుతున్నాను. అందులో మంచి పారదర్శక విధానం తీసుకురావాలి. ముఖ్యమంత్రి గారు ఆశించిన విధంగా మంత్రివర్యులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని మంచి మార్పులు తీసుకొచ్చి competitive quotation తీసుకురావాలి.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ జీ.వి. ఆంజనేయులు ః అధక్షా, ఒక్క విషయం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక్క ట్రాన్స్‌పోర్ట్ ఖర్చుతో ఉచితంగా ప్రతి పేదవానికి అందాలని ముఖ్యమంత్రి చెప్పారు.

MR.SPEAKER: This is unrelated Anjaneyulu garu. The sand is given free; it does not come under the income of the mining, Minister garu.

శ్రీ జీ.వి. ఆంజనేయులు ః అలాగే అధ్యక్షా.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి) ః అధ్యక్షా, ప్రధానంగా ఏదైతే ఆదాయానికి సంబంధించి ప్రశ్న అడిగారో, ఏదైతే ప్రభుత్వానికి రావలసి ఉందో, లీజులు తీసుకొని ఉన్నారో వాటన్నింటిపై కూడా, ఎక్కడా డీవియేషన్ జరగకుండా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం అంతా కూడా వసూలు చేయడానికి అన్ని విధాలా చర్చలు తీసుకోవడం జరుగుతుంది. దాని ప్రకారం చూస్తే, ఏదైతే రెవెన్యూ కలెక్షన్ ప్రతి సంవత్సరం ఉందో టార్గెట్‌కు మించి రెవెన్యూ వసూలు చేసే సందర్భం కూడా తమరి దృష్టికి ఈ సందర్భంలో తీసుకొస్తున్నాను.

ప్రత్యేకంగా అనంతపురం జిల్లాలో కొన్ని ఖనిజాలకు సంబంధించి ఆదాయం తగ్గినట్లుగా ఉందని గౌరవ సభ్యులు ప్రభాకర్ చౌదరి గారు చెప్పారో అది ఇంకా మార్చి నెలాఖరు దాకా ఉంది కాబట్టి కచ్చితంగా గత సంవత్సరానికి మించే ఆదాయం ఉంటుంది, రెవెన్యూ కలెక్షన్ ఉంటుందని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ప్రత్యేకంగా Granite Industry, అదేవిధంగా ఇతర ఇబ్బందుల్లో ఉండి మూతపడిపోయిన వాటి గురించి కూడా మాట్లాడారు. వీటిపై ఇదివరకే చాలావరకు చర్యలు తీసుకోవడం జరిగింది. ఎవరైతే ఇబ్బందుల్లో ఉన్నారో ఆ కంపెనీలన్నీ కూడా తెరిపించేవిధంగా, ప్రత్యేకమైన చర్యలు....గ్రానైట్‌కు అయితే డిఎంఎఫ్ 30 శాతం ఉంటే దానిని 12.5 శాతం తగ్గించడం జరిగింది. అదేవిధంగా కటర్స్ వాడే వెరైటీకి 25 శాతం సీనరేజ్ ఫీజు తగ్గించడం జరిగింది. ప్రత్యేకంగా తక్కువ కాస్ట్ ఉన్న కుప్పం వెరైటీకి సీనరేజ్ ఫీజు తగ్గించడం జరిగింది. Limes Stones labs కు కూడా 50 శాతం తగ్గించడం, డిఎంఎఫ్ 30 శాతం నుంచి 10 శాతానికి తేవడం, వారికి లాభదాయకంగా ఉండాలి, ఏది కూడా మూతపడకూడదు, వారిపై ఎంతోమంది కార్మికులు ఆధారపడి ఉన్నారన్న ఆలోచనతో ఈ చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంకా కూడా పరిశీలించి, ఎక్కడైతే మెటీరియల్ కాస్ట్ తక్కువగా ఉందో వాటిపై కూడా ప్రత్యేకమైన చర్యలు తీసుకొనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని నేను తెలియపరుస్తున్నాను.

గౌరవసభ్యులు జనార్ధన్ రెడ్డి గారు లోకల్ బాడీస్ సెస్ గురించి చెప్పారు, డిఎంఎఫ్ కచ్చితంగా ఇక్కడి నుంచి ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా లోకల్ బాడీస్‌కు ఇప్పటికే చెప్పడం జరిగింది. ఎక్కడ కూడా పెండింగ్ ఉంచకండని తప్పనిసరిగా ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. స్టాఫ్ తక్కువగా ఉన్నారని చెప్పారు. ఎక్కడైతే తక్కువగా ఉన్నారో, డిపార్ట్‌మెంట్ నుంచి రిక్రూట్ కాకుండా డిఎంఎఫ్ నుంచే 2 శాతం ఏదైతే కలెక్టర్ గారి దగ్గర ఉందో, కలెక్టర్స్ స్టాఫ్ కొరత లేకుండా, ఆ నిధులు వినియోగించుకొని స్టాఫ్‌ను నియమించుకొనే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఏదైతే మైనింగ్ ఏరియా లీజ్‌కు ఉందో, లీజ్ బయట చేసేది ఏదైనా సరే చాలా కఠినంగా వ్యవహరిస్తాం. ఎవరిని కూడా ఉపేక్షించేది లేదు. ప్రత్యేకంగా 1833 మైన్స్‌ను inspection drive క్రింద పెట్టుకొని గత కొంత కాలంగా ఇన్‌స్పెక్షన్ కూడా చేయడం జరిగింది. దానిలో ఏదైతే రిజల్ట్స్ వచ్చాయో వాటిపై యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

గన్నవరం ఎమ్మెల్యే గారు ఏదైతే బాట వేసుకోవడానికి ఖర్చు గురించి చెప్పారో, ఉపాధి హామీ పథకం క్రింద దానిని చేసుకోవచ్చు. తరువాత నాతో మాట్లాడితే తప్పనిసరిగా దానికి పరిష్కారం కూడా చెప్పడం జరుగుతుందన్న విషయం తెలియపరుస్తున్నాను.

MR.SPEAKER: Question No.3744 (53) Minister for Finance.

ప్రశ్న నెం.3744(53) కేంద్ర ప్రభుత్వంచే రాష్ట్రానికి నిధుల కేటాయింపు

సర్వశ్రీ,

బుగ్గన రాజేంద్ర నాథ్, ఆదిమూలపు సురేష్, డా. దేశాయి తిప్పారెడ్డి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2014-15, 2015-16, 2016-17 మరియు 2017-18 ఆర్థిక సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన నిధుల మొత్తమెంత; ఆర్థిక సంవత్సరం వారీగా అందుకు సంబంధించిన వివరాలేమిటి;

ఆ) రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించిన నిధులలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల మొత్తమెంత ;

ఇ) కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను పూర్తి పరిమాణంలో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందా; అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ. యనమల రామకృష్ణుడు) సమాధానం

అ & ఆ) కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) అవునండీ, సంచిత నిధికి జమ చేసిన నిధులను పూర్తిగా వినియోగించడమవుతున్నది. నిధులను వినియోగించి, కేంద్ర ప్రభుత్వానికి వినియోగిత ధృవపత్రాలు సమర్పించిన శాఖలకు నిధులను విడుదల చేయడమయింది. ఇది ఒక నిరంతర ప్రక్రియ. వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

కేంద్ర ప్రభుత్వం నుండి అందిన రాబడులు									
				(రూ. కోట్లలో)					
వరుస సంఖ్య	వివరాలు	2014-15			2015-16	2016-17	2017-18		
		ఏప్రిల్ 1వ తేదీనుండి జూన్ 1వ తేదీ వరకు	జూన్ 2వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు	అందిన మొత్తం 2014-15	అందినవి	అందినవి	12-3-2018 వరకు అందినవి	వివరాలు	వినియోగం
1	కేంద్ర పన్నులలో వాటా	3,853	11,446	15,299	21,894	26264	22834	ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం సంక్రమించినవి	రాష్ట్ర సంచిత నిధికి జమ చేయడమయింది. పూర్తిగా ఖర్చు చేయడమయింది.
2	ఏకీకృత వస్తు సేవల పన్ను						4439		
3	వస్తు సేవల నష్టపరిహార పన్ను						971		
4	2014-15 13వ ఆర్థిక సంఘం & (2015-16 నుండి 14వ ఆర్థిక సంఘం గ్రాంట్లు 275 (1) విభాగం క్రింద)	25	3,493	3,518	8,199	7,719	6,975		
	ఎ) స్థానిక సంస్థలు (ఎఫ్.సి. గ్రాంట్)		2,378	2,378	1,260	2066	2181	ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం	స్థానిక సంస్థలకు విడుదల చేయడమయింది. తదుపరి గ్రాంట్లను పొందడానికి వినియోగిత ధృవపత్రాలను సమకూర్చడమవుతున్నది. ఇది ఒక కొనసాగుతున్న విధానం.
	i గ్రామీణ స్థానిక సంస్థలు		1,744	1,744	928	1454	1485		
	ii. పట్టణ స్థానిక సంస్థలు		633	633	331	611	505		

	బి) విపత్తు ప్రత్యుపకార నిధి (ఎఫ్.సి) ఎస్.డి.ఆర్.ఎఫ్		231	231	330	347	364	ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం	వినియోగించడమయింది.
	సి) రాష్ట్ర నిర్దిష్ట అవసరాలు & ఇతర ఎఫ్.సి. గ్రాంట్లు		884	884					
	డి) రెవెన్యూ లోటు గ్రాంటు - ఎఫ్.సి				6,609	4930	4430	ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం	రాష్ట్ర సంచిత నిధికి జమ చేయడమయినది.
	ఇ) ఇతర గ్రాంట్లు		-	-		376			
3	ఇఎపి గ్రాంట్లు		10	10	5	12			
4	ఎన్.డి.ఆర్.ఎఫ్			-	357	703			
5	సి.ఎస్.టి పరిహారం			-	1,376	818		పరిహారం	రాష్ట్ర సంచిత నిధికి జమ చేయడమయింది.
6	బ్లాక్ గ్రాంట్లు (2014-15) / ప్రత్యేక సహాయం		5,133	5,133	1,645	1977	0	ప్రత్యేక సహాయం	
	i. రెవెన్యూ లోటు గ్రాంట్లు 2014-15		2,303	2,303	500	1177			రాష్ట్ర సంచిత నిధికి జమ చేయడమయింది.
	ii. రాజధాని నగరానికి గ్రాంట్లు		500	500	550	450			ఎంఎ &యుడి శాఖకు నిధులను విడుదల చేయడమయింది. వారు నిధులను వినియోగిస్తున్నారు.
	iii. విజయవాడలో వరద నీటి మురుగుపారుదల పథకం		460	460					ఎంఎ &యుడి శాఖకు నిధులను విడుదల చేయడమయింది. వారు నిధులను వినియోగిస్తున్నారు.
	iv. గుంటూరులో సమగ్ర భూగర్భ మురుగుపారుదల పథకం		540	540					ఎంఎ &యుడి శాఖకు నిధులను విడుదల చేయడమయింది. వారు నిధులను వినియోగిస్తున్నారు.

	v. వెనుకబడిన ప్రాంతాలు (7 జిల్లాలు)		350	350	350	350			7 జిల్లాలకు విడుదల చేయడమయింది మరియు వారు నిధులను వినియోగిస్తున్నారు.
	vi. గోదావరి పుష్కరాలు		100	100					
	vii. ఇతరములు		880	880	245	178	286		
7	కేంద్ర సహాయక రాష్ట్ర ప్రణాళికా పథకాలు	5,551	7,570	13,121	9,498	9838	11,918		రాష్ట్ర వాటాతోపాటు ఆయా శాఖలకు మొత్తాలను విడుదల చేయడమవుతున్నది. వాటిని వారు వినియోగిస్తున్నారు. తదుపరి గ్రాంట్లను పొందడం కోసం యుసిలను సమర్పిస్తున్నారు. ఇది నిరంతర ప్రక్రియ
8	పోలవరం		245	245	590	2515	2000		వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది మరియు దానిని కేంద్ర ప్రభుత్వం రీయింబర్సు చేస్తున్నది
	మొత్తం గ్రాంట్లు	5,576	16,451	22,027	21,670	23,581	20,893		
	వెరశి మొత్తం	9,429	27,897	37,326	43,564	49,845	49,137		
	గమనిక :								
	(1) పోలవరానికి అయ్యే మొత్తాన్ని పోలవరం అథారిటీ ద్వారా పొందడమవుతున్నది.								
	(2) 2014-15 సంవత్సరానికి 13వ ఆర్థిక సంఘం గ్రాంట్లు.								
	(3) 2015-16 సంవత్సరం నుండి 14వ ఆర్థిక సంఘం గ్రాంట్లు.								
	(4) 2014-15లో బ్లాక్ గ్రాంట్లు మరియు 2015-16 నుండి ప్రత్యేక సహాయం								

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారూ.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం –ఉత్తరం) ః అధ్యక్షా, చాలా సంతోషమనిపించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంతెంత నిధులు వచ్చాయనేది చాలా వివరంగా ఇచ్చారు గౌరవ ఆర్థిక మంత్రి గారు.

(సభ సమక్షంలో ఉంచిన ప్రశ్న, జవాబుల పత్రాలను సభలో చూపిస్తూ మాట్లాడారు)

దీని ప్రకారం చూస్తే ఏప్రిల్ 2014 నుంచి జూన్ వరకు రూ.9,429 కోట్లు వచ్చింది. జూన్ నుంచి మార్చి 2015 వరకు రూ.27,000 కోట్లు వచ్చింది. మొత్తంగా 2014–15 సంవత్సరంలో రూ.37,000 కోట్లు కేంద్రప్రభుత్వం నుంచి వచ్చింది. అయినప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం అంతా అన్యాయం చేస్తుందని అంటున్నారు.

(అధికారపార్టీ సభ్యులచే అభ్యంతరాలు)

ఇంకొకటి 2015–16లో రూ.43,564 కోట్లు వచ్చింది. ఇంకొకటి 2016–17లో రూ.49,845 కోట్లు వచ్చింది. ఇవే కాకుండా మరలా 12-03-2018 వరకు 2017–18 సంవత్సరానికి రూ.49,137 కోట్లు వచ్చింది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభకు స్వల్ప అంతరాయం)

అయినప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోంది, బీజేపీ డబ్బులు ఇవ్వడం లేదు. అన్యాయం.. అన్యాయం.. అన్యాయం.. రాష్ట్రం మొత్తానికి ఇదే కథ చెబుతున్నారు. ఎంత బ్రహ్మాండంగా ఇచ్చిందంటే ఏ రాష్ట్రానికి కూడా.. ఆర్థిక శాఖా మంత్రి గారు కూడా ఆశ్చర్యపోయేవిధంగా (సభకు పేపర్స్ చూపిస్తూ) ఇది వచ్చింది. మన రాష్ట్ర బడ్జెట్‌లో 1/3 వచ్చింది. గౌరవమంత్రులు అభినందనలు తెలియజేయాల్సిన అవసరం వచ్చింది.

(అంతరాయం కొనసాగింపు)

కేం౹ద౹పభుత్వానికి ఆం౹ధ రాష్ట్ర ౹పజలందరూ కూడా నిజంగా ధన్యవాదాలు తెలపవలసిన అవసరం ఉంది. 14వ ఆర్థిక సంఘం రెకమెండేషన్స్ ౹పకారం devaluation of funds ద్వారా వచ్చింది. ఎంతెంత డబ్బు వచ్చింది, అంతకు ముందు ఆర్థిక పరిస్థితి ఏమిటి, ఇప్పటి ఆర్థిక పరిస్థితి ఏమిటి అనేది చాలా వివరంగా ఇచ్చారు. యనమల రామకృష్ణుడు గారికి, మం౹తివర్యులకు నమస్కారాలు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికారపార్టీ సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ రావు 'పండకచేస్కో' అన్నారు)

9.30AM

మిస్టర్ స్పీకర్ ః బుచ్చయ్య చౌదరిగారు. ప్లీజ్..

(ఆ సందర్భంలో సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమం౹డి–౹గామీణం)ః అధ్యక్షా, ఎంత అవగాహనా రాహిత్యంలో శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు ఉన్నారో ఆయన మాటల్లో తెలిసిపోతుంది. బడ్జెట్ గురించి, అలకేషన్ గురించి అసలు అవగాహన ఉందా?

(ఆ సందర్భంలో మీకే తెలుసు అని శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు అన్నారు)

కేం౹దరాష్ట్రాల సంబంధాల గురించి, అలకేషన్ గురించి అవగాహన ఉందా అని నేను అడుగుతున్నాను. ఈరోజు ఒక్కటే నేను అడుగుతున్నాను.

(ఆ సందర్భంలో శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

విష్ణుకుమార్ రాజు గారు మీరు ఆగండి. మీరు మాట్లాడారు. ఈ రాష్ట్రం నుంచి పన్నుల రుపేణా వెళ్లిన డబ్బులు ఎంత? ౹పతీసారి ఎంత డబ్బు వెళుతోంది. ఇది మీరు అదనంగా ఇచ్చినదా? ఏదైతే కేం౹దపాలిత పథకాల కింద ౹పతీ సంవత్సరం అన్ని రాష్ట్రాలకి ఇచ్చినట్టే అదనంగా ఇచ్చినట్టు చెబుతున్నారు, ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తక్కువ వచ్చింది 42శాతం అలొకేషన్ నుంచి వచ్చినదే. ఏదో అదనంగా ఇచ్చారని చెప్పారు. విభజనలో చెప్పబట్టి ఇవ్వడం లేదు. వాటి గురించి మాట్లాడరు. అది వదిలేసి అదిగో మీకు ఇన్ని వేల కోట్లు ఇచ్చారు. ఇక్కడి నుంచి అక్కడికి లక్షల కోట్ల రూపాయలు వెళ్లాయి. మీరు ఆ సంగతి మాట్లాడండి. పన్నుల రుపేణా, ఇన్‌కంటాక్స్ ద్వారా, వ్యాట్ ద్వారా, ఎక్సైజ్ ద్వారా, సర్వీసు టాక్సుల ద్వారా, మైనింగ్ ద్వారా వెళుతున్న డబ్బు అంతా అక్కడికి వెళుతోంది. ఆఖరికి పె౹టోలియం

నుంచి మనకు తీర ప్రాంతంకి రావలసిన టాక్స్ ఇవ్వడం లేదు. అవన్నీ మరచిపోయి.. నేను ఒక్కటే అడుగుతున్నాను. మీరు యుటిలైజేషన్ సరిగా ఉపయోగించడం లేదని, ఈరాష్ట్ర నిధులన్నీ దుర్వినియోగం అవుతున్నాయని ప్రచారం చేస్తున్నారు. అందుకనే శ్రీ యనమల రామకృష్ణుడు గారు ఎంత వస్తుంది, యుటిలైజేషన్ సర్టిఫికేషన్ ఇస్తున్నారో లేదో అన్ని క్లియర్‌గా ఇచ్చారు. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి. ఇవన్నీ మన దగ్గర నుంచి వెళ్లే సంపద మనకు ఇస్తున్నారు. పైగా దక్షిణాది రాష్ట్రాలనుంచి మాగ్జిమమ్ వెళుతుంది. వచ్చేది చాలా తక్కువ. నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పినది కూడా అదే. మీరు అలకేషన్ ఇచ్చే విధానంలో లోపాలు ఉన్నాయి. కేంద్ర బడ్జెట్ పెట్టుకొని.. ఈరోజు నీతి ఆయోగ్ పెట్టారు. ఫైనాన్స్ మరియు ప్లానింగ్ కమీషన్‌ను రద్దు చేసి ఇవాళ నీతి ఆయోగ్ పెట్టి.. ఇవాళ ప్రధాన మంత్రిగారు నీతి ఆయోగ్‌ని చేతుల్లో పెట్టుకున్నారు. ఆయనకు ఇష్టం ఉంటే వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వొచ్చు .. ఆయనకు ఇష్టం ఉంటే 70వేల కోట్ల రూపాయలు ఇవ్వొచ్చు. ఆయన ఇష్టం ఉంటే పదివేల కోట్ల రూపాయలు కూడా ఇవొచ్చు. గుజరాత్‌లో కొత్త రాజధాని కట్టవచ్చు. కానీ ఆంధ్రప్రదేశ్‌కి మాత్రం సున్నా. ఆ విషయం మాట్లాడకుండా ఇది సరైన విధానం కాదు.

మిస్టర్ స్పీకర్ : రవికుమార్ గారు.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా స్పష్టంగా సమాధానంలో చెప్పారు. ఇక్కడ నేను ఎవరినో విమర్శించాలని కాదు. కేంద్ర పన్నుల్లో వాటా. మన రాష్ట్రం నుంచి ఏదైతే కేంద్రానికి పన్నులు చెల్లిస్తూ ఉన్నామో అన్ని రాష్ట్రాలకి, ఈదేశంలో ఉన్న 29రాష్ట్రాలు కేంద్ర పాలిత రాష్ట్రాలకు కూడా 14వ ఆర్థిక సంఘం రికమెండేషన్ ప్రకారం 42శాతం devolution ఏదైతే ఉందో దాని ప్రకారం వచ్చిందే తప్ప దీనికి మన రాష్ట్ర విభజనకు, విభజన చట్టంలో ఉన్న దానికి సంబంధం లేదు. గౌరవ సభ్యులు ఎవరైనా సరే దీనిని గమనించుకోవాల్సింది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈదేశంలో ఒక రాష్ట్రం. ఈదేశంలో ఉన్న రాష్ట్రానికి అన్ని రాష్ట్రాలకు ఏవైతే ఉంటాయో, పన్నుల రుపేణా తీసుకొని కేంద్రానికి జమ చేసిన తరువాత అందులో తిరిగి చెల్లించడం అనేది అన్ని రాష్ట్రాలకు జరుగుతుంది. ప్రత్యేకించి ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఇచ్చినట్టుగా మాట్లాడటం సరైనది కాదు.

అలాగే ఏకీకృత వస్తుసేవల పన్ను. ఇది అన్ని రాష్ట్రాలకు వస్తుంది. అలాగే జిఎస్టీ వల్ల మనం నష్టపోయిన దానికి వాళ్ల బ్యాలెన్స్ అమౌంట్ ఏదైతే న ష్టాలు జరుగుతున్నాయో జిఎస్టీ టాక్స్ చట్టం చేసేటప్పుడే ఆ చట్టంలోనే నష్టపరిహారం ఇచ్చేటువంటిది ఉంది. అందులో పన్నుల రుపేణా వచ్చేటువంటిది ఇవన్నీ అన్ని రాష్ట్రాలకు ఇస్తారు. ఇదేమీ ప్రత్యేకించి ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చేది కాదు.

అలాగే స్థానిక సంస్థలకు వెళ్లేటువంటి 14వ ఫైనాన్స్ కమీషన్ డబ్బులు గానీ ఇతర ఆర్థిక సంస్థలకు వెళ్లేవి గానీ ఇవన్నీ అన్ని రాష్ట్రాలకు వెళతాయి. ఈ సభలో గానీ, రాష్ట్రంలో ఉన్నటువంటి ఐదు కోట్ల మంది ప్రజానీకం గానీ భావోద్వేగాలతో ఉన్న విషయమేమంటే రాష్ట్రాన్ని విభజన చేసేటప్పుడు ఏదైతే చట్టం చేశారో ఆ చట్టంలో ఏవైతే అంశాలను పేర్కొని ఉన్నారో అలాగే ఏదైతే స్పెషల్ స్టేటస్ అని ఇన్సెంటివ్స్ ఇస్తామని అన్నారో వాటిని ఇవ్వలేదు కేంద్రప్రభుత్వం, ఈరాష్ట్రానికి అన్యాయం చేశారని తప్ప ఇందులో ఎక్కడా డిస్ప్యూట్ లేదు.

మిస్టర్ స్పీకర్ ః సత్యనారాయణ గారు.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ(అనకాపల్లి)ః అధ్యక్షా,ఏదైతే ఇవాళ మనం ఒక ఫెడరల్ సిస్టంలో ఉన్నామో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల గురించి అడగడం జరిగింది. ఇవాళ మేము టాక్స్ కట్టామా? ఎక్కువ కట్టామా అనేది తరువాత అంశం. 42శాతం డెవల్యూషన్ అన్ని రాష్ట్రాలకు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిది పూర్తిగా సమర్థిస్తున్నాను.అది ఇస్తే ఏదో గొప్ప చేసినట్టుగా నేను ఫీల్ కావడం లేదు.

కానీ, ఏదైతే గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఈసారి బడ్జెట్‌లో మనం సుమారు యాభైవేల కోట్ల రూపాయలు పెట్టాం. అదే అంశాన్ని ఈరోజు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాన్ని చూస్తే 14వేలు, 15వేల కోట్ల రూపాయలు ఉంటున్నాయి. Demand was revised. మనం efficient గా పనిచేస్తున్నాం. efficient గా డెలివరి చేస్తున్నాం. ఆ మేరకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ 50వేల కోట్ల రూపాయలు ఈ పదమూడు జిల్లాల రాష్ట్రాలకు వస్తున్నాయని మన ఆర్థిక మంత్రిగారు చెప్పారు. కాబట్టి ఇవాళ ఏదైతే ఉందో, ఉదాహరణకు ఇవాళ సిఆర్‌డిఏ పరిధిలో ఉన్న గుంటూరు, విజయవాడ నిధులు ఇస్తే అది క్యాపిటల్ కాదని అన్నారు. పరవాలేదని అన్నారు, కేంద్రం కూడా ఒప్పుకున్నారు. దానిని కూడా వేరే పద్దులోకి మార్చి క్యాపిటల్ నిర్మాణం కోసం.. అన్ని విషయాల్లో కూడా కేంద్రం ఇవాళ సానుకూలంగా ఉంది. ఇది గమనించాలి. నేను కట్టాను నా వాటా ఇస్తాను. (బెల్) ఒక్క నిమిషం.. ఇవాళ 42శాతం డివల్యూషన్ కాదు. కేంద్రానికి కట్టిన పన్నుల్లో సుమారు 67శాతం తిరిగి రాష్ట్రాలకు వెళుతుంది..ఆరాష్ట్రాల పనితీరు బట్టి ఏవిధంగా పని జరుగుతుందనేది మనం గమనించాలి. ఇది రాష్ట్రాలకు కేంద్రాలకు పొరపచ్చాలు పెట్టాల్సిన అవసరం ఏమి లేదని గమనించాలని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రైట్ ... మినిస్టర్ గారూ.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు చాలా affirmative గా వైసిపి వేసిన క్వశ్చన్‌ని ఆయన

సమర్థించడం జరుగుతుంది.దీని బట్టి తెలుస్తుందంటే బయట అపోహాలు ఉన్నట్టుగానే వైసిపి ఏదిచెబితే అది సపోర్టు చేస్తునటువంటిది అర్థం అవుతుంది. (సభలో నవ్వులు) రైల్వే మంత్రి గారి ఇంటర్వ్యూ కూడా చూస్తున్నాం. ఇది చాలా స్పెసిఫిక్‌గా క్వశ్చన్ ఇది. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి ఏ నిధులు వచ్చాయి? ఏ నిధులు రిలీజు చేశారనేటువంటిది. అంచేత ఈ క్వశ్చన్‌లో వేరే అడిగి ఉంటే స్పెషల్ స్టేటస్ కింద ఏమి వచ్చాయి? స్పెషల్ ప్యాకేజీ కింద ఏమి వచ్చాయి అనేటువంటిది సపరేట్ క్వశ్చన్. దాన్ని కాకుండా నిధులు అనేవి అందరికీ తెలిసిన సత్యం. వారికి కూడా తెలుసు. 42శాతం devolution అనేది Constitutional Right of the State Governments. వాళ్లకు discretion power అనేది కేంద్ర ప్రభుత్వానికి లేదు. మనకు ఎంత రావాలో అంత వాళ్లు రిలీజు చేయవలసిందే.. ఆటోమేటిక్‌గా సెంట్రల్‌లో వచ్చే consolidated funds నుంచి మనకు రావలసిన 42శాతం రాష్ట్రానికి వచ్చే దాంట్లో మన స్టేట్‌కి 3.4శాతం వస్తుంది. ఇది కూడా తక్కువని మేము వాదించాం. ఏదైతే 14వ ఫైనాన్స్ కమీషన్ క్రైటిరియా ఫిక్స్ చేస్తున్నారో ఆ క్రైటీరియా కూడా సౌత్ ఇండియా స్టేట్స్‌కి అంతా అన్యాయం జరుగుతుంది. Performance States కి అంతా అన్యాయం జరుగుతుంది. Non Performance states కి మేలు జరుగుతుందనేది ప్రతీ ఫైనాన్స్ కమీషన్ మీద మేమందరం వాదిస్తునే ఉన్నాం. వాళ్లు ఇచ్చే క్రైటిరియా అంతా కూడా మనకు అన్యాయం జరిగేటట్టుగా వాళ్లకు న్యాయం జరిగేటట్టుగా ఉన్న క్రైటిరియా ప్రకారం చూసినా 10శాతం మేము పెంచాం, 32శాతం 13వ ఫైనాన్స్ కమీషన్ ఉంది. అదేవిధంగా 14వ ఫైనాన్స్ కమీషన్ 10శాతం అదనంగా ఇచ్చాం కాబట్టి మిగతాది ఏది ఇవ్వక్కరలేదని నిధుల విధానంలో ఈ కేంద్ర ప్రభుత్వం వారు మాట్లాడుతున్నారు. What is co-operative federalism? Co-operative federalism అంటే స్టేట్స్ కూడా strong గా ఉండాలి. ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా ఏ provinces తీసుకున్నా కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటే .... ఉదాహరణకు అమెరికాని తీసుకుంటే అక్కడ ట్యాక్సేషన్‌లోగానీ, డెవలప్‌మెంట్‌లో గాని అన్ని కూడా అక్కడ provinces కే ఫుల్ పవర్స్ ఉంటాయి. సెంట్రల్ గవర్నమెంట్ చేసేది నాలుగైదు యాక్టివిటీలు తప్ప ఇంకేమి చేయదు. మన డెమోక్రటిక్ సిస్టంలో మొత్తమంతా సెంట్రలైజ్ చేసుకోడానికి చూస్తుంది. నిధులు సెంట్రలైజ్ చేసుకోవడానికి, పవర్స్ సెంట్రలైజ్ చేసుకోవడానికి ఏవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు డిక్టేట్ చేయాలనే పద్ధతిలో చేస్తున్నటువంటి సిస్టంలో మనం ఉన్నాం. అంచేత ఇక్కడ చెప్పేది ఏమంటే ఇక్కడ 42శాతం అంటే 10శాతం పెంచారు. ఇక్కడ మనకు రెండు మూడు రకాల్లో నిధులు వస్తున్నాయి. రెగ్యులర్‌గా వచ్చేవి Constitution ప్రకారంగా మనకు వచ్చే నిధులు.. ఇక్కడ చెప్పినవి ఒకటో రెండోవాళ్లు ఇచ్చినవి చెప్పాను. 42శాతంలో మన రాష్ట్రానికి 4.3శాతం వస్తుంది. దానికి equal గా share of central taxes transfer అనేవి వస్తుంది. అంచేత అది గాకుండా మనకు గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ రావాలి. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌లో మీరు చూసినప్పుడు,

grants in aid అన్ని ఒక consolidate చూసి దాదాపు 66నుంచి దాదాపు 28వరకు సెంట్రల్లీ స్పాన్సర్స్ స్కీంలను చూసినట్లయితే ఇంతవరకు 75:25, 90:10 ఇచ్చేది. 13వ ఫైనాన్స్ కమీషన్‌లో 14వ ఫైనాన్స్ కమీషన్ వచ్చిన తరువాత దానిని 10శాతం devolution పెంచారు. ఇది దాదాపు షేరింగ్ ప్యాట రన్ మార్చేశారు. షేరింగ్ ప్యాటరన్ 90:10 ఇ చ్చేది కూడా 60:40వచ్చేది. 75:25 వచ్చేది కూడా 60:40వచ్చింది. కొన్ని అయితే 50:50 వచ్చింది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మీద 10శాతం పెంచినట్టు పెంచి రెండవ వైపు చూస్తే మొత్తం ఎంత భారం పెంచారో ఒకసారి చూడండి.

ఉ.9.40

కేంద్రం ప్రతి సంవత్సరం సబ్సిడీలలో ఒక శాతం కోత వేస్తున్నది. ఈ సంవత్సరం కూడా ఒక శాతం కోత విధించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త పథకాలు ప్రవేశపెట్టడం, సబ్సిడీలలో కోత విధించడంతోబాటు కొత్త పథకాలు తీసుకొచ్చిన తరవాత పాత పథకాలను తీసివేస్తున్నది. పాత పథకా లను కేంద్రం తీసివేయడం వలన ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భరించడంతో రాష్ట్రాలకు అవి అధిక భార మవుతున్నాయి. ఒకవైపున గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ నిధులు ఇవ్వరు. గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ అంతా విచ క్షణాధికారంలో ఉంటాయి. ఈఏపీ ప్రాజెక్టులు కానీ, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ విచక్షణాధికారం కిందకు వస్తాయి. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలన్నింటినీ రద్దు చేసి ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుతాలకు కూడా ప్రాధాన్యతలుంటాయి కాబట్టి వాటి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చేసుకోవాల్సిన అవసరముంది కాబట్టి అలా చేయమని కోరుతున్నాం. అలా చేసుకోవడానికి అవకాశం లేకుండా కొత్త పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి మూడు సంవత్సరాలు నడిపి ఆ తరవాత మీరే నడుపుకోండని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించడంతో కేంద్ర ప్రభుత్వం చాలా mischieviousగా మొదటినుంచి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడడమే గాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకుండే ప్రాధాన్యతల ప్రకారం we are also elected by the people కాబట్టి మేం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి కాబట్టి మేం కూడా కొత్త పథకాలు పెట్టాలి కాబట్టి నిధులివ్వమని మేం కోరుతుంటే వారు ఒకవైపు నుంచి నిధులలో కోత విధిస్తున్నారు. మరొకవైపు మాకు ఇవ్వవలసినది కూడా ఇవ్వరు. రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడేలా కేంద్రంలోని ప్రభుత్వాలు వ్యవహ రిస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రభుత్వాలకు ఏవిధంగానూ సహకరించడం లేదని అర్థమవుతున్నది.

రెండోది, గౌరవసభ్యులు ఇవన్నీ కూడా చూసి ఉంటారు. అన్నీ కాలమ్‌లు సరిగా చూసి ఉంటే వారికి అర్థమయ్యేది. ఒకటి రెండు ఉదాహరణలు చెబుతాను. కేంద్రం వసూలుచేసే పన్నులలో మనకు రాజ్యాంగపరంగా రావలసి ఉంది. వస్తు సేవల పన్ను కింద వచ్చినవాటిని కూడా గౌరవసభ్యులు దానిలో కలిపి చెప్పారు. జీఎస్టీ అంటే మన రాష్ట్రం నుంచి వసూలుచేసిన పన్నులలో మన రాష్ట్రానికి వాటా వస్తుంది. ఐజీఎస్టీనుంచి, సీజీఎస్టీనుంచి మనకు న్యాయపరంగా రావలసిన వాటా వస్తుంది. స్థానిక

సంస్థలకు ఆర్థికసంఘంద్వారా నిధులువస్తాయి. వాటినికూడా ఆయన కలిపి చెబుతున్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్. ఈఏపీ గ్రాంటును మనం 90:10 నిష్పత్తిలో అడుగుతున్నాం. అవన్నీ ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీకి సంబధించిన సమస్యలు. ఈఏపీ కింద మన రాష్ట్రానికి వరుసగా వచ్చినది పది కోట్లు, పది కోట్లు, ఐదు కోట్లు, పన్నెండు కోట్లు మాత్రమే వచ్చింది. ఈఏపీ కింద మన రాష్ట్రానికి ఆ మొత్తం మాత్రమే వచ్చింది. మన రాష్ట్రానికి ఎంత రావాలి? మనకు రూ.30వేల కోట్ల విలువైన పథకాలు కావాలని కేంద్రానికి పంపించాం. ఆ పథకాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు క్లియర్ చేయలేదు. కానీ మాకేమీ రాలేదని చెబుతున్నారు. ఇప్పటికి మూడు సార్లు కొర్రీవేస్తే మూడు సార్లు తిరిగి పంపించాం. వాటికేమీ రాలేదు. ఇక్కడ నేను చూపించిన ప్రకారం ఈఏపీ గ్రాంట్లు చూస్తే 2014-15లో రూ.పది కోట్లు, 2015-16లో రూ.10కోట్లు, 2016-17లో రూ.5కోట్లు, 2017-18లో రూ.12కోట్లు మాత్రమే ఇచ్చారు. అంతకన్నా మీరు ఈఏపీకి ఏమిచ్చారని అడుగుతున్నాను. ఈ కాలమ్‌లు అన్నీ వదలివేసి ఇతర విషయాల గురించి గౌరవసభ్యులు చెబుతున్నారు.

అదే విధంగా వెనుకబడిన జిల్లాలకు సంబధించి ఇంతవరకు ఎంత ఇచ్చారో గతంలో నేను చెప్పాను. ఇటీవలే ముఖ్యమంత్రిగారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఇటీవల రాష్ట్రంలోని ఏడు జిల్లా లకు ఇచ్చిన రూ.350కోట్లను ఇచ్చి కూడా ప్రధానమంత్రి గారి అనుమతి లేదని తిరిగి వెనక్కి తీసుకు న్నారు. మన దేశ చరిత్రలో ప్రజాస్వామ్యంలో ఫెడరల్ సిస్టంలో ఫిస్కల్ ఫెడరలిజంలో ఎక్కడైనా ఈవిధంగా కేంద్రం ఇచ్చిన డబ్బును వెనక్కి తీసుకున్నారా అని చూస్తే స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి మన దేశంలో ఎపుడూ జరగలేదు. మోదీ గారి ప్రభుత్వంలో ఇచ్చిన డబ్బును తిరిగి వెనక్కి తీసుకోవడం మొదటిసారి జరిగింది. ఇటువంటివి మాట్లాడకుండా మేం ఇచ్చామని అంటున్నారు. మాకు న్యాయపరంగా, చట్టప రంగా రావలసిన నిధులు వచ్చాయి తప్ప మీరు ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా ద్వారా గానీ, ప్రత్యేక ప్యాకేజీ కింద గానీ ఇవ్వవలసినవి చాలా తక్కువగా వచ్చాయి. కాబట్టి కేంద్రంపై పోరాటం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్: అంతే గాకుండా కేంద్రానికి పన్నుల రూపంలో వచ్చే డబ్బులలో రాష్ట్రాలకు వాటా ఉంటుంది గానీ సెస్‌లు రూపంలో వసూలుచేసే నిధులలో రాష్ట్రాలకు వాటా రాదు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, సర్‌ఛార్జీ కానీ, సెస్ కానీ జీఎస్టీ వచ్చేవరకు ఉన్నాయి. జీఎస్టీ వచ్చిన తరవాత సర్‌ఛార్జీలు, సెస్‌లు లేవు. అంతకు ముందు కూడా సర్‌ఛార్జీలు, సెస్‌లు కన్సాలిడే టెడ్ ఫండ్‌లోకి రావు. కేంద్ర ప్రభుత్వానికి అదనంగా ఆదాయం తెచ్చుకోవడానికి సర్‌ఛార్జీలు, సెస్‌లు విధిస్తారు. ప్రతి రాష్ట్రం నుంచి సర్‌ఛార్జీలు, సెస్‌ల రూపంలో వచ్చే నిధులను ఇంతకు ముందు రాష్ట్రాలకు ఇచ్చే 32శాతం, ప్రస్తుతం ఇచ్చే 42శాతంలోకి కన్సాలిడేటెడ్ ఫండ్‌లోకి రాకుండా మ్యానేజ్ చేసుకున్న పద్ధతి ఉంది. జీఎస్టీ వచ్చిన తరవాత సర్‌ఛార్జీలు, సెస్‌లు లేవు.

ప్రశ్ననెం. 3697 (54) జాతీయ రహదారులలో ప్రమాద బాధితులకు వైద్య సహాయం

శ్రీమతి అనిత వంగలపూడి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని జాతీయ రహదారుల ప్రక్కన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో తగినంత మంది వైద్య సిబ్బంది లేరన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

ఆ) అయితే , ప్రమాదాలకు గురైనట్టి బాధితులకు తక్షణ వైద్య సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌ. ముఖ్యమంత్రి గారి తరపున ఆర్థిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు)ః

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి వంగలపూడి అనిత(పాయకరావుపేట)ః అధ్యక్షా, నా నియోజకవర్గంలో సుమారు 30 కి.మీ. జాతీయ రహదారి ఉంది. నా నియోజకవర్గంలో సిహెచ్‌సి 30 పడకలతో ఉంది. జాతీయ రహదారిలో ఎలాంటి ప్రమాదం జరిగినా యాభై కిలోమీటర్ల దూరంలోని అనకాపల్లిగానీ, 20కి.మీ.ల దూరంలోని తుని ఏరియా ఆసుపత్రికి గానీ వెళ్లాలి. హైవే మీద సిహెచ్‌సితోబాటు ఇతర ఆసుపత్రులలో వైద్య సిబ్బంది కొరత ఉందని మంత్రిగారు చెప్పారు. వారిలో ఆర్థోపెడిక్ డాక్టర్లు ఉండాలని గతంలో సభ దృష్టికి తీసుకొచ్చాను. హైవేమీద ఆసుపత్రులలో ఆర్థోపెడిక్ డాక్టర్లు లేనందువలన 108 వాహనం రావడం కొంచెం ఆలస్యమైనా ప్రమాద బాధితులకు వైద్యసౌకర్యం కలగడంలేదు. హైవే మీద కూడా అధికారులు సరైన ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడంవలన ఊర్ల మధ్యలోనుంచి హైవే ఉన్నందువలన రోడ్డు దాటేటప్పుడు నెలకు సుమారుగా తొమ్మిది యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. వాటిలో కనీసం ముగ్గురు లేదా నలుగురు చనిపోతున్నారు. ప్రమాద బాధితులకు ప్రాథమిక చికిత్స అందించి అక్కడనుంచి అనకాపల్లికి తరలించేలోపు సరైన వైద్య సదుపాయం అందక ఇబ్బందులు పడుతున్నందున ఆ విషయాన్ని సభ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. హైవే మీద సిహెచ్‌సిలలో ఆర్థోపెడిక్ డాక్టర్లను నియమించినట్లయితే ప్రాథమిక చికిత్స అందించడంతోబాటు ముందు జాగ్రత్తలు తీసుకొని ప్రాణాలు కాపాడే పరిస్థితి వస్తుందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఇప్పటివరకు ట్రామా కేర్ సెంటర్లను హైవేల మీద ఏర్పాటుచేయడం జరిగింది. ఇప్పటివరకు 13 ట్రామా కేర్ సెంటర్లు ఉండగా కాకినాడ, మదనపల్లిలో కొత్తగా రెండు రాబోతున్నాయి. ఇటీవలే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హైవేలలో ప్రతి యాభై కిలోమీటర్లకు ఒక ట్రామాకేర్ సెంటర్ ఉండాలి. 60 కేంద్రాలను వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆ విధంగా ఏర్పాటుచేయడానికి మొత్తం 300 కేంద్రాలను గుర్తించాలి. ఇప్పటికే 60 కేంద్రాలను గుర్తించడం జరిగింది. ప్రభుత్వాసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులు కూడా గుర్తించి అవన్నీ ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నాం. సిబ్బంది కొరత ఉన్న చోట భర్తీకి ఇటీవలనే అనుమతించాం. అవసరమైన సిబ్బందిని నియమించి హైవేల మీద ట్రామా కేర్ సెంటర్లుపెట్టాలని ప్రభుత్వానికి ఆలోచన ఉంది.

ప్రశ్ననెం.3664 (55) డ్వాక్రా రుణాలు

శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి, శ్రీమతి ఆర్.కె. రోజా, శ్రీమతి గౌరు చరితారెడ్డి, శ్రీమతి విశ్వసరాయి కళావతి, ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన సెర్ప్, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గత సంవత్సరం ఏ మేరకు డ్వాక్రా రుణాలు మంజూరు చేయడమయింది;
ఆ) వడ్డీ లేని రుణాలు మంజూరు చేయబడ్డ వ్యక్తుల సంఖ్య ఎంత;
ఇ) ఆ వివరాలు ఏమిటి?

గౌ.సెర్ప్, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ (శ్రీమతి పరిటాల సునీత)ః

అ) గత సంవత్సరంలో 5,94,614 డ్వాక్రా రుణాలను మంజూరు చేయడమయింది.
ఆ) 64,80,617 మంది స్వయం సహాయక బృందాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడమయింది.
ఇ) జిల్లా వారీ వివరాలు ఈ క్రింద చేర్చబడ్డాయి.

వరుస సంఖ్య	జిల్లా	సభ్యుల సంఖ్య
1	అనంతపురం	491051
2	చిత్తూరు	678117
3	తూర్పు గోదావరి	847121
4	గుంటూరు	574618
5	కడప	325292
6	కృష్ణా	619190
7	కర్నూలు	341924
8	నెల్లూరు	323070
9	ప్రకాశం	519002
10	శ్రీకాకుళం	434841
11	విశాఖపట్నం	401753
12	విజయనగరం	337381
13	పశ్చిమ గోదావరి	587257
		64,80,617

9.50 AM

డా.నిమ్మల రామానాయుడు(పాలకొల్లు)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు డ్వాక్రా అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే డ్వాక్రా. ఎందుకంటే ఎవరైతే మహిళలున్నారో వారు చిన్న చిన్న అవసరాల కోసం చిన్నప్పుడు తండ్రి మీదో, పెళ్లైన తరువాత భర్త మీదో, పెద్దైన తరువాత కొడుకు మీదో ఆధారపడకుండా నెలకు రూ.10,000, రూ.20,000 సంపాదించుకుంటూ చిన్న చిన్న అవసరాలు తీర్చుకునే విధంగా తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా ఆర్థిక సాధికారత మహిళలు సాధించాలనే ఉద్దేశంతో ఈ డ్వాక్రా సంఘాలను చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రంలో తీసుకువచ్చిన విషయం మనందరికీ తెలుసు. ఎందుకంటే చంద్రబాబు నాయుడు గారు డ్వాక్రా సంఘాలను ఈ రాష్ట్రంలో తీసుకు రాకముందు, ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశంలోనే ఎక్కడా డ్వాక్రా సంఘాలు లేని విషయం మీ అందరికీ తెలుసు. అటువంటి డ్వాక్రా సంఘాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో లోటుబడ్జెట్ ఉన్నప్పటికీ కూడా మొన్న పెద్దయెత్తున ప్రతీ డ్వాక్రా మహిళకు రూ.10,000 చొప్పున సంఘానికి లక్ష రూపాయల చొప్పున రాష్ట్రంలో రూ.10,000 కోట్లు డ్వాక్రా రుణమాఫీ చేసిన ఘనత మన చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది.

రుణమాఫీకి సంబంధించి గ్రామాల్లో గానీ, వార్డుల్లో గానీ మేము చూస్తున్నప్పుడు కొన్ని కొన్ని సంఘాలకు, కొన్ని సంఘాల్లో ఉన్న సభ్యులకు ఆ రుణమాఫీ అందలేదు. మొదటి విడత రూ.3000, రెండవ విడత రూ.3000 ఆ విధంగా రూ.6000 ఏదైతే ఇచ్చామో అది కొన్ని గ్రూపులకు గానీ, గ్రూపు సభ్యులకు గానీ కొంత మందికి అందలేదు. ఉదాహరణకు నా నియోజక వర్గంలో సుమారు 40,000 మంది రుణమాఫీ అందుకున్నారు. 2001 మందికి మాత్రం రుణమాఫీ అందలేదు. నేను ఒక గ్రామానికి వెళ్లినప్పుడు ఉదాహరణకు ఆ గ్రామంలో 500 మందికి రుణమాఫీ అందితే వాళ్లెవరూ కనబడ లేదు. కానీ 20 మంది ఎవరైతే రుణమాఫీ అందుకోలేదో వాళ్లు వచ్చి అడుగుతున్న పరిస్థితి. అందువలన దయవుంచి మీద్వారా గౌరవ మంత్రివర్యులను నేను కోరేదేమంటే ఎవరైతే గ్రూపులకు గానీ, గ్రూపుల్లో ఉన్న సభ్యులకు రుణమాఫీ అందలేదో దానికి కొన్ని కారణాలు చెబుతున్నారు. డ్వాక్రా రుణమాఫీ చేసేటప్పుడు వాళ్ల బ్యాంకు అకౌంట్ నెంబరు సరిగా లేదని, ఆధార్ కార్డు అనుసంధానం కాలేదని, అవుట్ ఆఫ్ స్టేషన్ అని ఆరోజు రాలేదని చెబుతున్నారు. అవన్నీ మేము కరెక్టు చేసి ఇచ్చాం కాబట్టి దయవుంచి వాళ్లందరికీ రుణమాఫీ అందే విధంగా చూడాలని మీద్వారా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, చిన్న సబ్‌మిషన్. గతంలో ఈ గ్రూపులన్నింటికీ term loans అని ఇచ్చేవారు. అంటే రూ.5 లక్షలు ఒక గ్రూపు తీసుకుంటే 3 సంవత్సరాలు అంటే 36 నెలలు నెలకు రూ.15000 చొప్పున కట్టి మూడు సంవత్సరాల తరువాత ఆ లోన్ క్లియర్ అయ్యి మరలా రూ.5 లక్షలు తీసుకుని ఆ పది మంది ఒక్కొక్కళ్లు రూ.50,000 తీసుకునే వారు. కానీ ఇప్పుడు క్యాష్ క్రెడిట్ లోన్ అని కొత్తగా ఇవ్వడం జరుగుతోంది. దీంట్లో నెలకు రూ.15000 చొప్పున 12 నెలలకు రూ.1,80,000 ఆ గ్రూపు కడితే మరలా సంవత్సరానికే బ్యాంకులు ఆ రూ.1,80,000 తిరిగి ఇస్తున్నారు. దాని వలన మహిళలు ఏమి చెబుతున్నారంటే ప్రతీ సంవత్సరం ఆ డబ్బు వెంటనే ఇవ్వడం వలన ఆ రూ.1,80,000 విభజించుకుంటే మరలా తిరిగి ఒక్కొక్కళ్లకి రూ.18,000 వస్తుంది. అప్పు తీసుకున్నట్టు, కట్టినట్లు ఉండటం లేదు. మా అవసరాలు తీర్చుకోవడానికి చిన్న చిన్న మొత్తాలు సరిపోవడం లేదని మహిళలు చెబుతున్నారు. అందుచేత మీద్వారా మంత్రి గారిని కోరేదేమంటే అది ఎవరికైనా అవసరమైతేనే ఆ మూడు సంవత్సరాల లోపు తీసుకోవడం ఒకవేళ అవసరం లేకపోతే అప్పు తీరేవరకూ ఆ అప్పు అలాగే ఉంటుంది, అయిపోయిన తరువాత మరలా అప్పంతా ఒకేసారి తీసుకునే విధంగా డైరెక్షన్స్ ఇవ్వాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్(తాడికొండ): స్పీకర్ సర్, డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయడంలో ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యల వలన ఈ మధ్య కాలంలో చాలా గొప్పగా స్టెబిలైజ్ అయ్యాయి. గత సంవత్సరం నుంచీ మనం గమనిస్తే, గత ప్రభుత్వ కాలంలో అప్పుడు పెట్టిన నిబంధనల మూలంగా అప్పుల్లో కూరుకుపోయారు. మనం డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ అనేది గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చేవారు. ఆ రివాల్వింగ్ ఫండ్ తీసేసి పావలా వడ్డీ

ఇస్తున్నామని ఒక మోసపూరితమైన విధానాన్ని రాజశేఖర్ రెడ్డి గారు అనుసరించడం చేత పావలా వడ్డీ వైపుకు డ్వాక్రా సంఘాలన్నింటినీ మళ్లించారు. అయితే ఆ పావలా వడ్డీని వాళ్లకు అన్వయింపు చేయాలంటే 5వ తేదీ లోపు, 6వ తేదీ లోపు కచ్చితంగా వారు తీసుకున్న దానికి పొదుపు, వడ్డీ జమ వేయాల్సిన పరిస్థితి ఉంది. దాని వలన వాళ్లు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. వాళ్లను మన ప్రభుత్వం ఆదుకున్నది. అయితే అప్పులు కట్టలేక, ఇబ్బందులు పడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోయిన డ్వాక్రా సంఘాలు ఏవైతే ఉన్నాయో ఆ సంఘాల్లో చాలా వరకు రివైవ్ కాకుండా బ్యాంకుల్లో వడ్డీల మీద వడ్డీలు పెరిగిపోయి లక్ష రూపాయలో, రెండు లక్షల రూపాయలో తీసుకున్న వాళ్లకు రూ.6 లక్షలు, రూ.7 లక్షలు లోన్ పెరిగిపోవడం వలన ఇటీవల మా అందరి విజ్ఞప్తి మేరకు వన్ టైమ్ సెటిల్‌మెంటు ఇచ్చారు.

MR.SPEAKER: Please be brief.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ః అధ్యక్షా, ఇంకా కొన్ని గ్రూపులకు వన్ టైమ్ సెటిల్‌మెంటు జరగలేదు. గత ప్రభుత్వం చేసిన మరో పాపమేమంటే ఇళ్లకు సంబంధించి రుణాలివ్వాలంటే గ్రూపు సభ్యులందరూ సమావేశమై రూ.10,000 రుణం ఇచ్చారు. ఆ రుణం వలన ఇప్పుడు కొత్తగా మనమిస్తున్న పసుపు, కుంకుమ కింద గానీ, లేదా మొదటి విడత జమ వేసిన డబ్బులు గానీ, లేదా వాళ్ల భర్త గారికి రైతు రుణమాఫీ వచ్చినా ఏమి వచ్చినా సరే బ్యాంకర్లు వీళ్లకు పడిన డబ్బులను మినహాయించుకోవడం అంటే వడ్డీకి జమ వేసుకోవడం గానీ, లేదా మరొక దానికి జమ వేసుకోవడం చేత మనమిస్తున్న ప్రయోజనాలు డ్వాక్రా మహిళలకు పూర్తి స్థాయిలో చేరడం లేదు. అలాంటి గ్రూపులు చాలా ఉన్నాయి. ఆ విషయంలో గౌరవ మంత్రివర్యులకు తెలియచేసేదేమంటే అటువంటి గ్రూపులను గుర్తించి వారికి ఏ విధంగా సహాయం చేస్తాము, బ్యాంకుల నుంచి ఇబ్బంది పడకుండా ఏ దిశగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందని నేను తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ః అధ్యక్షా, డ్వాక్రా రుణ విముక్తి విషయంలో చాలా సంచలనం జరిగింది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా మహిళలందరూ చాలా ఆనందంగా ఉన్నారు. అయితే చిన్న పొరపాట్ల వలన ప్రభుత్వానికి రావలసిన పేరు దెబ్బతింటుందని నా అభిప్రాయం. మా నియోజక వర్గంలో 4,739 గ్రూపులుంటే ప్రజల దగ్గరికి మేము ఎక్కువగా వెళుతున్నప్పుడు కొన్ని గ్రూపులకు మూడు సంవత్సరాలైనప్పటికీ కూడా ఇంకా రుణం విముక్తి కాలేదనే దానిమీద అభియోగాలు రావడం, ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా సత్ఫలితాలు రాకపోవడం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. అయితే ఈరోజు 47 గ్రూపులకు మా నియోజక వర్గంలో రుణ విముక్తి కాకపోవడం వలన 99 శాతం ప్రభుత్వానికి మంచి పేరుంటే 1 శాతం వాళ్లు ఆ 99 శాతాన్ని

చెడగొడుతున్నారనేది మా అభిప్రాయం. అందుకనే గౌరవ మంత్రి గారు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా.కిమిడి మృణాళిని(చీపురుపల్లి): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పసుపు, కుంకుమ పథకం కింద 86 లక్షల మంది మహిళలకు ఇచ్చిన సహాయమనేది అద్భుతమైన విషయం. అయితే చిన్న లోటుపాటు ఏమిటంటే గౌరవ సభ్యులు ముందు మాట్లాడినట్లుగా గ్రామాల్లోకి వెళ్లినప్పుడు కొన్ని గ్రూపుల్లో 10 మంది ఉంటే 10 మందికీ డబ్బులు పడటం లేదు. వాళ్లను రెక్టిఫై చేస్తున్నారు. కొన్ని గ్రూపుల్లో, ఆ గ్రూపులో 10 మంది ఉంటే 8 మందికి డబ్బులు పడి, ఇద్దరికి డబ్బులు పడటం లేదు. వాళ్ల దగ్గర మాత్రం రెక్టిఫై కావడం లేదు. ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. ఇంత ఆర్థికలోటు ఉన్నప్పటికీ రూ.10,000 కోట్లు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన సందర్భంలో గ్రూపుల్లో ఒకరిద్దరు మహిళలకు ప్రభుత్వ సహాయం వారి ఖాతాల్లో పడటం లేదు. మేము అధికారులతో మాట్లాడితే గ్రూపు అంతా పడకపోతే వాళ్లకు సహాయం చేస్తాము గానీ ఒకరిద్దరికి పడని సందర్భంలో మాకేమీ ఇన్‌స్ట్రక్షన్స్ రాలేదని చెబుతున్నారు. దానిపైన చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత(రాప్తాడు): అధ్యక్షా, గౌరవ సభ్యులు రామానాయుడు గారు, శ్రావణ్ కుమార్ గారు, శ్రీధర్ గారు, మృణాళిని గారు చాలా విషయాలు సభ దృష్టికి తీసుకువచ్చారు. గౌరవ సభ్యులు రామానాయుడు గారు చెప్పినట్లు 2014, మార్చి 31 వ తేదీ నాటికి ఉన్న అన్ని గ్రూపుల సభ్యులకు రూ.10,000 అందచేస్తున్నాం. ఆధార్ నెంబరును కేవలం వ్యక్తిగత ఖాతాలకు మాత్రమే జత చేస్తున్నాం. సంఘం యొక్క ఖాతాకు జత చేయనవసరం లేదు. కావున ఆధార్ నెంబరును జత చేయకపోవడం వలన డబ్బులు పడలేదనేది అవాస్తవమని నేను చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో సమావేశాల్లో డ్వాక్రా సంఘాలకు అకౌంట్లలో పడిన డబ్బులను వారికి ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు ఎవరైనా బ్యాంకు అకౌంటులో పడలేదని మా దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా వాళ్ల మీద చర్యలు తీసుకుంటాము. మృణాళిని గారు, శ్రీధర్ గారు అడిగిన విషయంలో నేను తప్పకుండా మరొకసారి సమావేశం ఏర్పాటు చేసుకుని ఎవరికైతే డబ్బులు పడలేదో ఆ విషయం నేను తెలుసుకుని అకౌంట్స్‌లో డబ్బులు పడేలాగా నేను చూస్తాను.

10.00 am

ప్రశ్న నెం.3573(56) జ్యోతి సిద్ధవటేశ్వర స్వామి వారి దేవాలయ జీర్ణోద్ధరణ

శ్రీ బి. సి జనార్థన్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన దేవదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) జ్యోతి సిద్ధవాతేశ్వర స్వామి దేవాలయం శిధిలావస్థలో ఉన్న సంగతి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ;

ఇ) దేవాలయాన్ని నవీకరించటానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరఫున గౌరవ రవాణాశాఖామంత్రి (శ్రీ కె.అచ్చెన్నాయుడు)

అ) అవునండీ.

ఆ & ఇ)

ఈ దేవాలయానికి కొన్ని అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరముంది. 2013వ సంవత్సరంలో ఇప్పటికే రూ.51.50 లక్షల అంచనా మొత్తంతో 6 పనులను, చేపట్టడమైంది. దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి రూ.15.00 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళిక మరియు అంచనాలు రూపొందించడానికి ఇప్పటికే చర్యను చేపట్టడమైంది.

శ్రీ బి.సి.జనార్థన్ రెడ్డి(బనగానపల్లె)ః అధ్యక్షా ఇది జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయం. ఎందుకంటే ఆదరణకు నోచుకోక చాలా రోజుల నుంచి అభివృద్ధి చెందక, ఆ చుట్టుప్రక్క ప్రాంతాల ప్రజలందరూ ఈ దేవాలయం అభివృద్ధి చెందలేదనే ఆందోళనలో ఉన్నారు. కాబట్టి ఇప్పుడే మంత్రిగారు చెప్పారు. వాటి మీద ప్రత్యేకమైన చర్యలు తీసుకొని త్వరగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. అదే విధంగా రాష్ట్రంలో ఎన్నో చోట్ల దేవాలయాలు ఉన్నాయి. వందలాది ఎకరాల పొలాలు ఆ దేవాలయాల ఆధీనంలో ఉన్నాయి. ఆ పొలాలను కౌలుకిచ్చిన సమయంలో సరైన సమయానికి కౌలు సక్రమంగా రావడం లేదు. అక్కడ ఉండే కొంత మంది ఈ.ఓలు సరిగ్గా పర్యవేక్షించకపోవడం వలన కౌలు సరిగ్గా రాకపోవడం వలన ఆ దేవాలయాలన్నీ అభివృద్ధి చెందక అట్లాగే ఉంటున్నాయి. కాబట్టి మంత్రిగారికి ఒక విన్నపం. దయచేసి అలాంటి దేవాలయాల క్రింద ఉన్న పొలాలను సరైన సమయానికి కౌలుకిచ్చి వాటి ద్వారా వచ్చే ఆదాయంతో ఈ దేవాలయలను అభివృద్ధి

చేయాల్సిందిగా నేను కోరుతున్నాను. అదే విధంగా నా నియోజక వర్గంలో ఉన్న గరిబరెడ్డి అచ్చెమాంబ యాంగటీశ్వర దేవాలయం, అదే విధంగా చౌడేశ్వరీ దేవాలయం ఇవన్నీ కూడా చాలా రోజుల నుంచి అభివృద్ధి చెందుతున్నాయి. అక్కడ స్థానికంగా ఉండే ఏ.సీ.లు గానీ, డీ.సి. గానీ ఏ రోజు వచ్చి దానిని పర్యవేక్షించిన దాఖలాలు లేవు. అక్కడ ఉండే క్రింద స్థాయి అధికారులకు ఏదైన సమస్య గురించి చెబితే పై అధికారులకు తెలియజేయమంటారు. పై అధికారులకు చెబితే స్పందించడం లేదు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న చాలా దేవాలయాలకు ట్రస్టులు లేకపోవడం వలన నిధులు దుర్వినియోగమవుతున్నాయి. కాబట్టి దయచేసి ఎక్కడైతే ట్రస్ట్‌లు లేవో ఆ ట్రస్టులు లేని దేవాలయాలన్నింటికీ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ట్రస్టులను ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, ఒకే పేరుతో రెండు ఆలయాలు ఉన్నాయి. అదే జిల్లాలో ఒక కిలో మీటర్ దూరంలో ఒకటి శ్రీ సిద్ధివాతేశ్వర స్వామి దేవాలయం సిద్ధవరం గ్రామం కడప జిల్లాలో ఉంది. అదేవిధంగా శ్రీ జ్యోతి సిద్ధవాతేశ్వర స్వామి ఆలయం, జ్యోతి గ్రామం, సిద్దవరం మండలం, కడప జిల్లాలో ఈ రెండు ఉన్నాయి. ఈ రెండు దేవాలయాలు కూడా భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం, శ్రీశైలం కర్నూలు జిల్లా వాళ్లు దత్తతు తీసుకొని ఈ రెండు దేవాలయాలను పర్యవేక్షిస్తున్నారు. అయితే 2013వ సంవత్సరంలో శ్రీ సిద్ధివాతేశ్వర స్వామి దేవాలయానికి రూ.51.50 లక్షలను వివిధ పనుల నిమిత్తం కేటాయించడం, పనులు జరగడం అభివృద్ధి చేయడం జరిగింది. రెండవ ఆలయం ఏదైతే ఉందో శ్రీ జ్యోతి సిద్ధవాతేశ్వర స్వామి ఆలయం, ఇది బాగా ఇసుకలో కూరుకుపోయి ఉంది. పురాతనమైన దేవాలయం అది. రాతికట్టడంతో కట్టారు. దీనిని పూర్తి స్థాయిలో పర్యవేక్షించడానికి ఆ దేవాలయం యొక్క పరిస్థితులన్నీ తెలుసుకోవడానికి ఒక కమిటీని వేసి నివేదికను కూడా తెప్పించుకున్నాము. దీనిని కూడా అభివృద్ధి చేయడానికి రూ.15 కోట్లతో కూడిన అంచనాలను తయారు చేసి ఈ మధ్య ఆ పనులను ప్రారంభించడానికి అన్ని చర్యలను తీసుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తాను.

రెండోది, రాష్ట్రంలో ఉన్న వివిధ దేవాలయాల క్రింద సుమారు 4 లక్షల 80 వేల ఎకరాల భూములు ఉన్నాయి. అందులో ఒక లక్షా 50 వేల ఎకరాలను లీజ్ పర్పస్ క్రింద చాలా మందికి ఇచ్చాము. అదే విధంగా ఇంకొక లక్షా 10 వేల ఎకరాలు అర్చకుల క్రింద ఉన్నాయి. అంటే వాళ్లే ఆ భూములను సాగు చేసుకొని దేవాలయాలకు సేవ చేయడం జరుగుతుంది. బంజరు క్రింద 0.31 లక్షల భూములు ఉన్నాయి. ఒక లక్షా 27 వేల ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి. అలాగే

భూసేకరణ క్రింద 0.11 లక్షల భూములు ఉన్నాయి. అలాగే గవర్నమెంటు ఆధీనంలో కూడా కొన్ని భూములు ఉన్నాయి. అయితే లీజుకు ఇచ్చేటప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇంతకు ముందు పెద్ద పర్యవేక్షణ ఉండేది కాదు. ఈ మధ్య ముఖ్యమంత్రి గారు సాంకేతిక విధానాలను ప్రవేశపెట్టడం వలన ఏ దేవాలయం క్రింద ఎన్ని భూములు ఉన్నాయి, కౌలుకి ఎప్పుడిచ్చాం, కౌలు చెల్లిస్తున్నారా లేదా? అనే విషయాలను క్షుణ్ణంగా పర్యవేక్షించడం వలన గతంలో కంటే ఇప్పుడు కొంత మెరుగుపడింది. ఈరోజు కౌలు కూడా సకాలంలో రావడం వలన కొన్ని దేవాలయాలకు ధూపదీప నైవేద్యాలను పెట్టడానికి, అలాగే అర్చకుల పోషణను చూడటానికి అవకాశం కలిగింది. ఇవన్నీ అగ్రికల్చర్ ల్యాండ్స్. ఇవి కాకుండా వివిధ దేవాలయాల క్రింద 5,624 కమర్షియల్ షాపులు ఉన్నాయి. వాటికి కూడా ఒక పద్ధతి ప్రకారం ఆక్షన్‌ని నిర్వహించడం వలన రూ.42 కోట్లు ఆదాయం రావడం జరిగింది. కొన్ని లిటిగేషన్‌లో ఉన్నాయి. ఈ మధ్య కాలంలో మనం దృష్టి సారించి అవన్నీ సెటిల్ చేసి, దేవాలయాలకు ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. దీనితోబాటు దేవాలయాలు ఇంకా బాగా పని చేయాలంటే, ముందుకు వెళ్లాలంటే, ఎండోమెంటు కమిటీలు కూడా ఉండాలి. చాలా మంది శాసన సభ్యులు వారి నియోజకవర్గాల్లో ఎండోమెంట్ కమిటీలను నియమించమని కోరుతూ, కొన్ని పేర్లను కూడా ప్రతిపాదించారు. కొన్ని చోట్ల పెండింగ్ ఉన్నాయి. కేవలం రెండ్రోజుల క్రితమే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ బాధ్యతలను చూడమని నాకు అప్పగించారు. నేను ఒకసారి ఎమ్మెల్యేలందరితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, మీ నియోజకవర్గాల్లో ఏవైతే కమిటీలు వేసి పెండింగ్ ఉన్నాయో, నేను కూడా అధికారులతో మాట్లాడి, సభ్యులందరూ వారి నియోజకవర్గాలకు వెళ్లేలోపే, ఎక్కడైతే కొన్ని కోర్టు కేసులు గానీ, కొన్ని ఇబ్బందులేమైనా ఉంటే అవి చేయలేము గానీ, ఇబ్బంది లేని కమిటీలన్నీ కూడా మీ అందరితో మాట్లాడి, మీరు 29వ తారీకున అసెంబ్లీ నుంచి తిరిగి వెళ్లేసరికే ముఖ్యమంత్రి గారి సహాయంతో ఈ కమిటీలన్నీ వేయడానికి నేను చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 2022 కమిటీలను ఇప్పటికే వేశాము. రెండు లక్షల లోపు ఆదాయం ఉన్న చిన్న దేవాలయాలకు కొన్ని కారణాల వల్ల కమిటీలను వేయలేకపోయాము. తప్పనిసరిగా ఈ సెషన్ లోపే పెండింగ్‌లో ఉన్న కమిటీలన్నింటినీ వేసి మీకందరికీ అవకాశం ఇస్తామని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

ప్రశ్న నెం.3747(57) బహుళ ప్రయోజన విస్తరణాధికారులకు ఉద్యోగ భద్రత

శ్రీ పాశిం సునీల్ కుమార్, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన వ్యవసాయశాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ప్రతి 1000 హెక్టార్లకు ఒక మల్టీపర్పస్ విస్తరణ అధికారిని నియమించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, పిఎఫ్, హెల్త్ కార్డు మున్నగువాటిని ఇవ్వడం ద్వారా వారికి ఉద్యోగ భద్రతను కల్పించేందుకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులై వ్యవసాయ శాఖ మంత్రి గారి తరపున పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖామంత్రి (శ్రీ ప్రతిపాటి పుల్లారావు)

అ) అవునండీ.

ఆ) లేదండీ.

శ్రీ పాశిం సునీల్ కుమార్ (గూడూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్రాన్ని వ్యవసాయ ఆంధ్రప్రదేశ్‌గా మార్చి దేశంలోనే అగ్రగామి వ్యవసాయ రాష్ట్రంగా ఉంచాలన్నదే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి ఆశ. దాంట్లో భాగంగానే ప్రతి వెయ్యి హెక్టార్లకు ఒక బహుళ ప్రయోజక విస్తరణ అధికారిని, ఎంపిఇఓలను నియమించారు. బాబుగారొస్తే జాబొస్తుంది అనేదానికి నిదర్శనం ఈ యొక్క 6,354 మంది ఎంపిఇఓల ఉద్యోగాలు. వాళ్లందరూ ఫీల్డ్ లెవల్‌కి వెళుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మన ముఖ్యమంత్రి గారు వీళ్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.8 వేల నుంచి రూ.12 లకు పెంచిన ఘనత మన సిఎం గారికి దక్కుతుంది. అట్లాగే మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులను ఏర్పాటు చేసిన ఘనత కూడా సిఎం గారికి దక్కుతుంది. వీళ్లందరూ క్వాలిఫైడ్ ఉద్యోగులు. అగ్రికల్చర్ బిఎస్‌సిలో 80 శాతం మార్కులతో ఉత్తీర్ణులై 20 శాతం ఇంటర్వ్యూ మార్కులతో అర్హతను సాధించి ఉద్యోగాల్లోకి వచ్చిన తెలివైన వాళ్లు. వీరి విషయంలో మనం ఎంతో చేశాము. ఇప్పటికి మన ముఖ్యమంత్రి గారి పైన మన గవర్నమెంటు పైన ఎన్నో ఆశలను పెట్టుకొని ఎంతో కృతజ్ఞతాభావంతో పని చేస్తున్నారు. వీళ్లు అటు రైతులకు ఇటు ప్రభుత్వానికి వారధులుగా పని చేస్తున్నారు. వీళ్ల విషయంలో ముఖ్యంగా ఉదయం లేచినప్పటి నుండి పొలాలకు వెళ్లి రైతులకు అనేక సలహాలనిస్తూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే దిశలో పని చేస్తున్న తరుణంలో వీళ్లకు కొన్ని సహాయసహకారాలను అందించాల్సిన అవసరం ఉంది. గవర్నమెంటు పరంగా ఆల్‌రెడీ చాలా చేశాము. మరికొన్ని చిన్న విషయాలు చేయాల్సిన అవసరం ఉంది. వాటిలో ముఖ్యంగా వీరికి ఉద్యోగభద్రతను కల్పించాల్సిందిగా గౌరవ సిఎం

గారిని వ్యవసాయ శాఖామంత్రి గారిని కోరుతున్నాను. అలాగే వీళ్లకు పిఎఫ్ సౌకర్యాన్ని కూడా కల్పించమని కోరుతున్నాను. అలాగే వీళ్లకు హెల్త్‌కార్డు సౌకర్యాన్ని కూడా కల్పించాలి. ఎందుకంటే వీళ్లు పొలాల్లో తిరిగేటప్పుడు పాములు, తేళ్లు పలు రకాల కీటకాల ద్వారా ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది. ఆ విధంగా ఈ ఆరు వేల మందిలో ఒక అయిదారు మంది చనిపోయిన పరిస్థితి కూడా ఉంది. కాబట్టి దయచేసి ఈ విషయంలో వాళ్లకు అలవెన్స్‌లను కూడా మంజూరు చేయమని కోరుతున్నాను. బడ్జెట్‌కి లోబడి వీళ్లకు సహాయసహకారాలను అందించాల్సిందిగా గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

10.10 AM

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆదర్శ రైతులుగా అనుభవం లేనటువంటి వారున్నారనేటటువంటి దాన్ని పరిగణనలోకి తీసుకుని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడగానే మొత్తం 6,354 మందిని ఈరోజున మండల పరిషత్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ (M.P.E.O.) లుగా నియమించడం జరిగింది. తరువాత సభ్యులు శ్రీ సునీల్ కుమార్ గారు ఎం.పి.ఇ.ఒ.లకు పి.ఎఫ్. మరియు మెడికల్ ట్రీట్‌మెంట్‌కు గానూ కావల్సినటువంటి సౌలభ్యం కల్పించమని అడిగారు. కానీ, ఇప్పుడు మనం వాళ్లకు honororium క్రింద ఇస్తున్నాం. ఆనాడు రూ.8 వేల రూపాయల గౌరవ వేతనంతో విధుల్లో జాయిన్ అయినటువంటి ఎం.పి.ఇ.ఒ.లందరికి కూడా అతి తక్కువ సమయంలోనే నెలకు రూ. 12 వేల రూపాయల ప్రకారం గౌరవ వేతనం క్రింద ఇచ్చేట్టుగా పెంచి దానికి తోడు ఇంకా ఎ. గ్రేడ్ వచ్చినటువంటి వాళ్లకు రూ. 3 వేలు, బి. గ్రేడ్ వచ్చినటువంటి ఎం.పి.ఇ.ఒ.లకు రూ. 1,000/- లు అదనంగా బోనస్ క్రింద వాళ్లకు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది. ఎందుకంటే, బాగా పనిచేసేటటువంటి ఎం.పి.ఇ.ఒ.లను ఎ, బి.సి. మరియు డి గ్రేడ్స్‌గా మొత్తం నాలుగు గ్రేడ్స్ క్రింద విభజించడం జరిగింది. ఎందుకంటే, వీళ్లలో దాదాపు ఒక 83 మంది ఎం.పి.ఇ.ఒ.లు non performers క్రింద ఉన్నారు. గ్రేడ్ వైజ్‌గా తీసుకుని వాళ్లకు భవిష్యత్తులో ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ సునీల్ కుమార్ గారు చెప్పినట్లు ఎ.ఇ.ఒ.లు, ఎ.ఒ.లుగా కూడా వాళ్లకు ప్రాధాన్యతనివ్వడం కూడా జరుగుతుంది. ఎందుకంటే, ఇప్పుడు విధి నిర్వహణలో చనిపోయినటువంటి ఎం.పి.ఇ.ఒ.ల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ. 5.00 లక్షలు స్పెషల్ కేస్ క్రింద ఇవ్వడం కూడా జరిగింది. కానీ, ఎం.పి.ఇ.ఒ.లు గౌరవ వేతనం పొందే విధానంలో ఉన్నారు కాబట్టి పి.ఎఫ్. పరిగణనలోకి వచ్చే అవకాశం లేదు. ఆ విధంగా ఈరోజు 4,354 మంది రాష్ట్ర వ్యాప్తంగా ఎం.పి.ఇ.ఒ.లు వ్యవసాయ శాఖలో పనిచేస్తున్నారు. 1,200 మంది ఉద్యానవన శాఖలో ఉన్నారు. 500

మంది పశు సంవర్ధక శాఖలో మరియు 300 మంది మత్స్య శాఖలో కూడా పనిచేస్తున్నారు. కాబట్టి వాళ్లు honorarium క్రింద పనిచేస్తున్నారు. నెలకు రూ.12 వేలు గౌరవ వేతనం చెల్లించడంతో పాటు best performance కు రూ. 3 వేలు అదనంగా బోనస్ క్రింద ఇవ్వడం జరుగుతోంది. ఎక్కడన్నా విధి నిర్వహణలో ఎం.పి.ఇ.ఒ. ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి రూ.5.00 లక్షలను ఎక్స్‌గ్రేషియా క్రింద కూడా ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది.

MR SPEAKER: Question No. 3587 (58) Minister for Finance.

ప్రశ్న నంబర్: 3587 (58) తినుబండారాలలో కల్తీ రంగుల కారణంగా ఆరోగ్య సమస్యలు

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే

గౌరవనీయులైన ఆరోగ్య మరియు వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో తినుబండారాలలో కల్తీ రంగులను వాడుతున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) కల్తీ రంగుల వినియోగం వినియోగదారుల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, అట్టి కల్తీ రంగుల సరఫరాను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున గౌరవ ఆర్థిక శాఖామంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) గారి సమాధానం:

అ) లేదండి. 2006 ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం ప్రకారం అనుమతి పొందిన రంగులను మాత్రమే అనుమతించడమయింది.

ఆ) కల్తీ రంగులతో కూడిని ఆహార పదార్థాలను వినియోగించడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుంది.

ఇ) ఎవరైనా ఆహార వ్యాపార నిర్వాహకులు వారి ప్రాంగణంలోని ఏదేని ఆహార పదార్థంలో లేదా పదార్థం మీద అనుమతి లేని రంగులను వినియోగిస్తున్న / కలిగి ఉన్నట్లయితే 2006, ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం ప్రకారం వారు విచారణకు గురి అవుతారు.

***

మిస్టర్ స్పీకర్: శ్రావణ్ కుమార్ గారూ.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్(తాడికొండ): స్పీకర్ సార్, గౌరవ మంత్రివర్యులు మొదటి ప్రశ్న క్రింద ''రాష్ట్రంలో తినుబండారాలలో కల్తీ రంగులను వాడుతున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా'' అని అడిగిన ప్రశ్నకు ''లేదు'' అని వారు సమాధానం చెప్పారు. ఇది చాలా దురదృష్టం. ఇది చాలా సత్యదూరమైన అంశం. ఎందుకంటే, రెండు విషయాలను తమ దృష్టికి తీసుకువస్తాను. మొట్ట మొదటగా ఏ దిన పత్రికను చూసినా అనేక వార్తలు తినుబండారాలలో కల్తీ రంగులను వాడుతున్న కథనాలు కనిపిస్తున్నాయి. ఉదాహరణకు విశాఖపట్టణంలో టీ పొడి కల్తీ అయింది. గుంటూరు నందు కారం కల్తీ. విజయవాడ నందు నెయ్యి కల్తీ. ఏ ఆహార పదార్థాన్ని మనం చూసినా కూడా కచ్చితంగా కల్తీ అయినప్పుడు వార్తా పత్రికల్లో పుంకానుపుంకాలుగా మనం చూస్తున్న మాట వాస్తవం. దాన్ని అధికారులు మంత్రి గారిని తప్పుదోవ పట్టించారేమోనని నేను భావించాల్సి వస్తోంది. ఎందుకంటే, ఒక నెల రోజుల పేపర్లను మనం తిరగేస్తే కచ్చితంగా ఆహార పదార్థాల్లో కల్తీ జరుగుతున్న మాట వాస్తవం. ఆ వాస్తవానికి సంబంధించి ఇంకొక అవాస్తవాన్ని ఎందుకు చెబుతున్నానంటే, December 19, 2017 న ''The Hon'ble High Court has directed the A.P. Government to consult experts and prepare a comprehensive plan to deal with the menace of food adulteration''. అంటే, గౌరవ హైకోర్టు వారు కూడా December 19, 2017 న చీఫ్ సెక్రటరీ గారిని పిలిచి, వీళ్లు దానికి సంబంధించిన అంశాల మీద కోర్టులో అఫిడవిట్‌లో కూడా చెప్పినప్పుడు హైకోర్టు ఒక particular direction ఇచ్చింది. ఆ డైరెక్షన్‌ను కూడా ప్రభుత్వం లేదని చెప్పడం భావ్యంగా లేదని నేను భావిస్తున్నాను. ప్రశ్న పరంగా ''ప్రభుత్వం దృష్టికి ఆ అంశం వచ్చిందా'' అంటే, సమాధానం క్రింద ''లేదు'' అని చెప్పడమనేది కరెక్టుగా అనిపించలేదు. అయితే, ఈ రంగులు ఆహార పదార్థాలపై ఎక్కడెక్కడ వాడుతున్నారనేది తెలియాలి. తమరు కూడా గుంటూరు జిల్లా కాబట్టి తమరికి తెల్సిందే. ఇటీవల కాలంలో గుంటూరులో మిర్చికి సంబంధించిన రంగులు కోల్డ్ స్టోరేజిలో స్టోర్ చేసి, విజిలెన్స్ గానీ, ఇతరులు కంప్లైంట్ చేసినప్పుడు వాటినన్నింటిని కూడా రోడ్డు పైన పడేసిన సంగతిని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. మిర్చి రంగు అంటే ఎర్ర కారం. కారానికి రంగు వచ్చేలాగా, పసుపుకు రంగు వచ్చేలాగా ఇలాగ ఆహార పదార్థాలకు, తినుబండారాలకు రంగు వచ్చేలాగా అన్నింటిలో రంగులు వాడుతున్నారు. ఉదాహరణకు ఐస్‌క్రీమ్స్‌లో రంగులు వాడుతున్నారు, మిల్క్‌కు రంగు వాడుతున్నారు, టేస్టీస్‌లో వాడుతున్నారు, ఆహార పదార్థాల్లో రంగులు వాడుతున్నారు, బిస్కట్స్‌లో రంగులు వాడుతున్నారు, ఆఖరికి త్రుణ ధాన్యాల్లో రంగులు వాడుతున్నారు. అంతేగాకుండా non alcoholic

aerated drinks లో రంగులు వాడుతున్నారు. అంటే, అనుమతి లేదనేది జనరల్‌గా ఉండదు. మన చట్టం ప్రకారం అనుమతి లేదు. కానీ, వాడుతున్నారు. ఎలా దాన్ని అరికట్టాలి. అసలు రంగులు వాడని ప్రస్తుత పరిస్థితి ఎక్కడ ఉంది. మనం ఎక్కడ జిలేబి తింటే, లేకపోతే ఒక గులాబి జామ్‌ను తిందామన్నా, జాంగ్రీ తింటే రంగు రంగులుగా కనబడుతూ attractive గా స్వీట్స్‌లోనూ, ఐస్‌క్రీమ్స్‌లోనూ అన్నింటిలో రంగులు కలుపుతున్నారు. చివరకు న్యూ ఇయర్ సందర్భంగా వేలాది మంది వ్యాపారస్తులు అమ్ముతున్న స్వీట్స్ అన్నింటి తయారీలో రంగులు వాడుతున్నారు. అదే విధంగా చికెన్ 65, గోబి మంచూరియాలోనూ మనం ఎన్నో రంగులను చూస్తున్నాం. అన్నింటిని కూడా ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోతున్నదనేది వాస్తవమనేది మనం పేపర్లల్లో చూస్తున్నాం. అందుకు కారణం కూడా హైకోర్టుకు ప్రభుత్వం చెప్పింది. ముఖ్యంగా వీటిని కంట్రోల్ చేయడానికి Food Inspectors ఉండాలి. సంబంధిత శాఖలో అధికార యంత్రాంగం ఉండాలి. హైకోర్టుకు ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్ ప్రకారం 14 మంది Food Inspectors మాత్రమే మన రాష్ట్రంలో పనిచేస్తున్నారనేది వాస్తవమా? రెండవది అవసరమైన వ్యక్తులు 500 మందికి పైగా Food Inspectors మరియు అందుకు సంబంధించిన ఇతర సిబ్బంది కావాలనే requirement ఉంది. అటువంటి చర్యలను ఏమైనా ప్రభుత్వం తీసుకుంటుందా అనేదే నా ఉద్దేశం. ఆహార పదార్థాల్లో ఎటువంటి రంగులు వాడుతున్నారనే విషయాన్ని ఒకసారి చూస్తే .

MR. SPEAKER: O.K. please.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్: సార్, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్.

MR SPEAKER: Please, be brief. Please conclude.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్: సార్, ప్రజలందరి ఆరోగ్యానికి సంబంధించిన అంశం. పిల్లలు తినే చిన్న చిన్న ఐటమ్స్ అయినా లాలీపప్స్ గానీ, జల్లీస్ గానీ కొనుక్కుంటునప్పుడు చిన్నపిల్లలకు ఆ రంగుల యొక్క ప్రభావం తెలియక attractive colours వాటిపైన వాడటం చేత, వాటిని తినడం వల్ల ఆరోగ్యం అంతా spoil అవుతోంది. ఉదాహరణకు - Methanol yellow, ఈ Methanol yellow వల్ల ఏమి నష్టం జరుగుతుందంటే, degeneration of reproductive organs, sterility, stomach trouble, cancer. అలాగే, Led chromite వల్ల anaemia వస్తుంది. Paralysis వస్తుంది. Brain damage అవుతుంది. చిన్న పిల్లల్లో ఇది చాలా ఎఫెక్టివ్ ఇస్తుందనే రిపోర్ట్స్ ఉన్నాయి. అట్లాగే Rhodamine red నేను ఇందాక చెప్పాను. గుంటూరు కారానికి సంబంధించి ఇందాక నేను చెప్పాను. ఆ కారంలో రంగును వాడితే Kidneys, spleen, Liver Cancer లాంటి అన్ని vital organs కు ఎఫెక్ట్ అవుతుంది.

మిస్టర్ స్పీకర్: శ్రావణ్ కుమార్ గారూ, మీరు స్పీచ్ ఇస్తారా. please conclude.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్: సార్, వీటన్నింటి వల్ల.. అంటే, నేననేదేమిటంటే, ఉండాల్సిన స్థాయిలో allow చేయనటువంటి వాటినన్నింటిని కూడా allow చేయడమనేది యంత్రాంగం లోపం వల్ల జరుగుతోంది. లేదంటే కొంత మంది లేదా వ్యక్తుల యొక్క అలసత్వం వల్ల జరుగుతుంది. Vulnerable areas ఏవైతే ఉన్నాయో, వాటినన్నింటిని ఐడెంటిఫై చేయడం, టైమింగ్స్‌ను కూడా ఐడెంటిఫై చేయడం అంటే ఏమైనా functions, festivals and large scale preparations ఉన్నచోట్ల ఆహార పదార్థాలను తయారుచేసే వాళ్ల చర్యలను గానీ, యాక్టివిటీస్‌ను గానీ కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా కార్యాచరణ ఉందా అనేది నేను అడిగాను. ఇది చాలా ఇంపార్టెంట్.

MR. SPEAKER: O.K.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్: చట్టం అయితే ఉంది. చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నామంటే, ఏమి చర్యలు తీసుకున్నారు, ఎవరి మీద చర్యలు తీసుకున్నారు, ఎంత మంది మీద చర్యలు తీసుకున్నారు? సమాచారాన్ని తెలియజేయవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

MR. SPEAKER: Venugopala Reddy garu. Be brief please.

10.20 AM

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి(గుంటూరు-పశ్చిమం): అధ్యక్షా, గుంటూరు మిర్చియార్డుకు సంవత్సరానికి దాదాపు కోటికి పైగా బస్తాలు వస్తూ ఉంటాయి. దాదాపు 40 మెట్రిక్ టన్నుల మిర్చి కారం వస్తుంది. అయితే, ఖమ్మం బేస్డ్ కలర్ extraction అనే ఇండస్ట్రీలో మిరపకాయల ఎరుపురంగును తీసిన తర్వాత వచ్చే ముడిసరుకును స్పెంట్ అని అంటారు. ఆ స్పెంట్ అనేదానికి పూర్తిగా వేరే రంగులు వాడడం వల్ల it is becoming hazardous అనేది Food and Adulteration Department has categorically given the certificate. అక్కడున్న అధికారులు రైడ్ చేసినపుడు దాదాపు 40 టన్నుల రంగు వేసిన కల్తీ కారాన్ని జాతీయ రహదారి ప్రక్కన, కాలువల్లో చెరువుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేశారు. ఈరోజు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న తల్లి పాలలో కూడా యూరియా ఉందని తెలుస్తోంది. నేను అడుగుతున్నది ఏమిటంటే, మంత్రిగారు ఇది నా దృష్టికి రాలేదని చెబుతుంటే ఎంత బాధాకరమైన విషయం. ఆంధ్రజ్యోతిలో గానీ, ఈనాడులో గానీ మెయిన్ ఎడిషన్‌లలో ఈ వార్త వచ్చింది.

అధ్యక్షా, జీరో అవర్‌కు విలువ లేకుండా పోయింది. ఎందుకంటే, it is becoming a zero value. ప్రస్తుతం క్వశ్చన్ అవర్‌కి కూడా శాంక్టిటీ లేకుండా, మంత్రులు సీరియస్‌గా లేకుండా సమాధానాలు చెబుతుంటే ఈసభకు శాంక్టిటీ అనేది తగ్గుతుందేమోనని అనిపిస్తోంది. అందుకని, ఈ క్వశ్చన్ అవర్‌లో ఏదైతే మంత్రులు సమాధానాలు చెప్పేది చాలా సీరియస్‌గా ప్రజల సమస్యలు మరియు వారి ఆరోగ్యానికి సంబంధించింది కాబట్టి దీనిపై స్పష్టమైన వైఖరితో ఇటువంటి రంగులు కలిపి కల్తీ కారం తయారుచేసే వారిపై చర్యలు తీసుకునే విధంగా చూడాలి. లేకపోతే డెఫినెట్‌గా మనం ప్రజల్ని హాస్యాస్పదం చేసినట్లు అవుతాము. ఈ చట్టసభలు కేవలం తరిమెల నాగిరెడ్డి గారు అన్నటువంటి రిక్రియేషన్ క్లబ్‌లా ఉంటుందనే భావనతో నేను చెబుతున్నాను. Definitely, what is the action to be taken against those who are applying the hazardous colours?

మిస్టర్ స్పీకర్: వేణుగోపాలరెడ్డి గారూ, మీరు ఆచితూచి మాట్లాడండి. You cannot compare the House to a recreation club. Please withdraw your words.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి: సార్, జీరో అవర్‌లో ఏమి చెప్పినా ఈరోజు మంత్రులు మేము వ్రాసుకున్నాము, మేము నోట్ చేసుకున్నామని చెబితే, ఏమి సమాధానం రావడం లేదు సార్. It is paining us. బాధాకరంగా ఉంది సార్.

MR. SPEAKER: That's O.K. You can't compare.

SRI MODUGULA VENUGOPALA REDDY: What is the assurance given before the House?

MR. SPEAKER: You cannot comment like that. Withdraw your words please.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి: నేను అంటున్నది ఏమిటంటే, ఆ రకంగా అవుతుందేమోనని భావనలో ఉందని చెప్పడం తప్పితే మంత్రులు సభలో ఏదైనా హామీ ఇచ్చిన తర్వాత అది ప్రజలకు, సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సభలో సీరియస్‌నెస్ ఉండాలని నా భావన తప్పితే, I am not demoralising Sir. అందుకనే, మంత్రులు ఏదైతే సమాధానం చెబుతారో ఖచ్చితంగా అమలుచేసే విధంగా ఉండాలని నేను కోరుకుంటున్నాను. ఈరకంగా ఎవరైతే hazardous colours అప్లయ్ చేస్తున్నారో దానికి సంబంధించిన వారిపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (రేపల్లె): అధ్యక్షా, ఏదైతే కల్తీ రంగుల మూలంగా ప్రజలకు హానికరం జరుగుతుందని సభ్యులు చెప్పారో అది వాస్తవం. ఎందుకంటే, తయారుచేసే తినుబండారాలే కాకుండా పండ్లలో కూడా ఉదాహరణకు, రంగుతో పాటు కలర్ నీళ్లు ఎక్కించడం, అవి తియ్యగా చేయడం కోసం తీపిని ఎక్కించడం మొదలైనవి చూస్తున్నాము. ఇవన్నీ కూడా అధికారులను పెట్టి మనం పకడ్బందీగా చెక్ చేయవలసిన అవసరముంది. అలాగే, సిబ్బంది కూడా ఎక్కడెక్కడ ఎంతమంది ఉన్నారో ఆ వివరాలను కూడా తెలియజేయాలి. ఎందుకంటే, మా రేపల్లె ప్రాంతంలో కుళ్లిపోయిన మాంసం గానీ, కల్తీ ఆహారాన్ని అమ్ముతున్నారని మాకు తెలియజేసినపుడు మేము కమీషనరు గారిని అడిగితే, సిబ్బంది లేరు, గుంటూరు నుంచి లేదా తెనాలి నుంచి సిబ్బంది రావాలని చెప్పడం జరుగుతోంది. ఇటువంటి సీరియస్‌నెస్ ఉన్న అంశాలకు సంబంధించిన కార్యాలయాల్లో సిబ్బంది లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. తప్పకుండా తగినంత మంది అధికారులను నియమించి దీనిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరముందని నేను తమరిద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Minister garu, before you answer, it is true. అనేక తినుబండారాలలో ఆకర్షణీయమైన రంగుల రూపంలో రసాయనాలను వాడుతున్నారు. దానికోసం ఫుడ్ డిపార్టుమెంటులో సిబ్బంది లేకపోవచ్చు. లేకపోతే వారి అసమర్థత కావచ్చు. అటువంటి వాటిపై యాక్షన్ చాలా తక్కువగా ఉంది. Kindly get the correct information and take action against this food stuff colouring.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఏది జరిగినా ప్రభుత్వం ఎప్పుడూ సీరియస్‌గానే యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. గవర్నమెంటు దగ్గర సీరియస్‌నెస్ లేదనేది కరెక్టు కాదు. అయినప్పటికీ, mood of the House చూసిన తర్వాత ఈ విధంగా జరుగుతున్నాయనే విషయాలు స్పెసిఫిక్‌గా ఏదీ కూడా ప్రభుత్వం దృష్టికి గౌరవసభ్యులు గానీ, బయట ఎవరూ గానీ తీసుకురాలేదు. ఫలానా చోట ఫలానా ఆహారంలో ఆవిధంగా జరుగుతున్నాయని అన్నీ కూడా జనరలైజ్ చేసి చెప్పారు. ప్రభుత్వం తరపున ఇప్పటికి దాదాపు గత మూడు సంవత్సరాలలో 197 కేసులు బుక్ చేశారు. ఆ 197 కేసుల్లో చట్టప్రకారం పర్మిటెడ్ కలర్స్, నాన్ పర్మిటెడ్ కలర్స్ రెండు రకాలుగా ఉంటాయి. ఆ 197 కేసుల్లో 4 కేసులు తప్ప పర్మిటెడ్ కలర్స్‌ను పరిమితికి మించి ఎక్కువగా వాడారు. అదేవిధంగా, నాన్‌పర్మిటెడ్ కలర్స్ కూడా వాడారు. ఏది ఏమైనప్పటికీ, మనుషుల యొక్క ఆరోగ్యంపై వీటి ప్రభావం ఉంటుంది. దీనిని సీరియస్‌గా తీసుకోవలసినటువంటి అవసరం కూడా ఉంది. తప్పకుండా దీనిని సీరియస్‌గానే

తీసుకుంటాము. ఆహార భద్రత క్రింద కొంతమంది అధికారులు కూడా ఉన్నారు. అయితే, కొన్ని కేసులు బుక్‌చేశారు. గౌరవసభ్యుల వద్ద స్పెసిఫిక్‌గా ఏవైనా అటువంటి కేసులు ఉన్నట్లయితే ఆ సమాచారం పంపించినట్లయితే తప్పకుండా స్పెషల్ స్క్వాడ్‌ను నియమించి వీటన్నింటిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటాము.

MR. SPEAKER: Question No. 3674 (59), Deputy Chief Minister for Revenue.

విశాఖపట్నంలో భూ కబ్జా

ప్రశ్న నెం. 3674 (59)

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విశాఖపట్నం నగరం మరియు దాని పరిసర ప్రాంతాలలో జరిగే భూ ఆక్రమణల విషయంలో విచారణ జరపడానికి 'సిట్' (ఎస్.ఐ.టి.) ను నియమించడమయిందా; 'సిట్' తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందా;

ఆ) అయితే, సిట్‌కు అందిన ఫిర్యాదుల సంఖ్య ఎంత; అందులో పరిష్కరించిన ఫిర్యాదులు సంఖ్య ఎంత;

ఇ) పెందుర్తి మండలం, ముదపాక గ్రామ పంచాయితీలో భూసమీకరణ అవకతవకలపై ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి;

ఈ)ముదపాక గ్రామ పంచాయితీలోని రైతుల నుండి ప్రభుత్వమే అసైన్డ్ భూములను సేకరిస్తూ, వారికి నేరుగా నష్టపరిహారాన్ని చెల్లించడం ద్వారా రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలను తీసుకుంటుందా?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ(శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి) గారి సమాధానం:

అ &ఆ) అవునండీ, తేది. 20.06.2017 గల ప్రధాన పరిపాలన శాఖ (ఎస్.సి.డి.) శాఖ,

జి.ఓ.ఎం.ఎస్.నెం. 1366 ద్వారా నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదిక ప్రభుత్వానికి అందింది. ఆ నివేదిక పరిశీలనలో ఉన్నది.

ఇ) పెందుర్తి మండలం, ముదపాక గ్రామ పంచాయితీలో ప్రభుత్వం ఎటువంటి భూసమీకరణ పథకాన్ని అనుమతించలేదు. వాస్తవ అసైనీల నుండి భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తులపై ఒక క్రిమినల్ కేసును దాఖలు చేయడమయింది. కేసు దర్యాప్తులో ఉంది.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

*****

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం- ఉత్తరం): అధ్యక్షా, ప్రభుత్వం ఒక స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటుచేసి విశాఖపట్నంలో ప్రభుత్వ భూములను కబ్జా చేయడం, ప్రభుత్వ భూములను రికార్డుల్లో పేర్లు మార్చి తీసుకుని దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుని, ఆక్యుపై చేయించుకుని, ఆ విధంగా జరుగుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. నేను కూడా దానికోసం కోరాను. ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేయడం చాలా సంతోషదాయకం. ఈ సిట్‌లో ఉన్న అధికారులు చాలా నిజాయితీతో, ఎవరి ఒత్తిడులకు లొంగకుండా శ్రీ వినీత్ బ్రిజ్‌లాల్ గారు, మా జాయింట్ కలెక్టరు శ్రీమతి జి.సృజన గారు మరియు ఇతర అధికారులు కూడా చాలా శ్రమించి బ్రహ్మాండమైన రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని మాకు అనధికారికంగా తెలిసింది.

అదేవిధంగా, మధురవాడ మరియు ముదపాక మొదలైన ప్రాంతాల్లో కూడా భూమి కబ్జాలకు గురైంది. కొన్ని ఎఫ్.ఎమ్.బి.లు మిస్ అయ్యాయని కూడా చెప్పడం జరిగింది. ఎప్పుడైతే సిట్ బృందం దర్యాప్తు చేసిందో ఈ ప్రభుత్వంలో మనకు న్యాయం జరుగుతుందని ప్రజల్లో ఒక భరోసా ఏర్పడింది. సిట్ సంస్థ విచారణ జరుగుతున్నప్పుడు ప్రయివేటు భూములను కూడా కబ్జా చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. సిట్ విచారణ పూర్తి అయిన తర్వాత మరలా భూములను కబ్జా చేయడం ప్రారంభమైంది. ప్రయివేటు వ్యక్తులు గుండాయిజంతో, భూములను ఆక్యుపై చేసి, ఏదైనా ఉంటే వెంటనే వెళ్లి కోర్టునుంచి ఒక స్టే ఆర్డరును తీసుకువస్తున్నారు. పోలీసు యంత్రాంగం వద్దకు వెళితే, అది సివిల్ కేసు అని కోర్టుకు వెళ్లండని చెబుతున్నారు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి నేను వినయపూర్వకంగా వారికి విన్నవించుకునేది ఏమిటంటే, ప్రయివేటు భూముల్ని కూడా కబ్జా చేసే పరిస్థితి ఇంకా విశాఖపట్నంలో ఉంది. ఏవిధంగా ఇటీవల భూ కబ్జా కేసులపై సిట్‌ను ఏర్పాటుచేసి ప్రజల్లో ధైర్యం తెచ్చారో, దానికోసం కూడా ఒక బృందం మాదిరిగా ఏర్పాటుచేసి భూములను కబ్జా కాకుండా చేయాలని తమరిద్వారా నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, పెందుర్తి మండలం, ముదపాక గ్రామంలో ల్యాండ్ పూలింగ్ స్కీమును జి.ఓ.ఎం.ఎస్.నెం. 290, తేది. 14.11.2016, జి.ఓ.ఎం.ఎస్.నెం. 304 (ఎమ్.ఎ.యు.డి.)శాఖ, తేది. 25.11.2016 నిలుపుదల చేశారని విన్నాము. కానీ, ఆ జి.ఓ.లను రద్దు చేయలేదు. ఈ పెందుర్తి మండలంలో ఎవరైతే ల్యాండ్ పూలింగ్‌కు, అక్రమాలకు పాల్పడ్డారో వారిపై క్రిమినల్ కేసును బుక్ చేసి యాక్షన్ తీసుకుంటున్నామని చెప్పారు. కానీ, మాకు అన్యాయం జరుగుతోందని రిపోర్టు చేసిన వారిపై, అమాయకులపై, రైతులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పెట్టినందువల్ల దారుణంగా వారు ఇబ్బంది పడుతున్న పరిస్థితి అక్కడ ఉంది. గణేష్ అనే వ్యక్తి ముదపాక గ్రామంలో ఉన్నాడు. ఎప్పుడో 2008 సంవత్సరంలో రహదారి నిర్మించుకున్నప్పుడు వీరు అడ్డుపడినట్టు వారిపై దొంగ కేసులు పెట్టి వారిని నానా ఇబ్బందులకు గురిచేసే పరిస్థితి అక్కడ ఉంది.

10.30AM

అధ్యక్షా, ఎప్పుడో 2008లో రోడ్డు వేసుకున్నప్పుడు వీళ్లు అడ్డుపడినట్లు దొంగ కేసులు పెట్టి నానా బాధలకు గురిచేసి ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వంలో సామాన్యునికి , రైతుకు కూడా పూర్తిగా న్యాయం చేస్తారని పూర్తి భరోసా ఉంది. కాబట్టి పెందుర్తి మండలంలో ల్యాండ్ పూలింగ్‌లో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేక దర్యాప్తు చేయవలసిన అవసరం ఉంది. కారణం ఏమిటంటే సిట్ వేసినప్పుడు నేనే స్వయంగా జరిగినవన్నీ ఇచ్చాను. సిట్ అధికారులు ఏమన్నారంటే అధ్యక్షా ఇది.. ఇక్కడ ల్యాండ్ పూలింగ్ జీఓ లేదు అందుకని మాకు సంబంధించింది కాదు అనిచెప్పి దానిమీద దర్యాప్తు చేయలేదు. దర్యాప్తు అనేది చాలా బాగా చేశారు. నివేదికను ఎప్పుడు బయటకు ఇస్తారు, ప్రజలకు ఎప్పుడు చెబుతారు.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారు..

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి(పత్తికొండ)ః అధ్యక్షా, సిట్‌ను గురించి విష్ణుకుమార్ రాజు గారు చాలా బాగా చెప్పారు. దీనిలో సభ్యులుగా డి.ఐ.జి. శ్రీ వినీత్ బ్రిజ్‌లాల్ అధ్యక్షులుగా ఉన్నారు. అదే విధంగా శ్రీమతి

జి. సృజన, జాయింట్ కలెక్టర్ విశాఖపట్నం, శ్రీ లంకా విజయ సారథి, డెప్యూటీ కలెక్టర్ వీరందరూ చాలా బాగా పనిచేశారని వారే కితాబు ఇవ్వడం జరిగింది. చాలా మంచిగా జరిగింది నేను కూడా కొన్ని ఫిర్యాదులను ఇవ్వడం జరిగిందని వారు కూడా చెప్పడం జరిగింది. ఈ సిట్ తమ నివేదికను కమీషనర్ ఆఫ్ పోలీసు ద్వారా ప్రభుత్వానికి అందజేశారు. సిట్ తమ నివేదికను కమీషనర్ ఆఫ్ పోలీసు ద్వారా ప్రభుత్వానికి అంటే జీఏడీకి 29/01/2018న సమర్పించింది. ఆ నివేదిక పరిశీలనలో ఉంది. జీఏడీ పరి శీలన తరువాత శాఖా పరంగా ఎవరు ఏ చర్యలు తీసుకోవాలో సూచిస్తుంది. జీఏడీ చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో పనిచేస్తుంది కాబట్టి త్వరలోనే నివేదికను పరిశీలన చేసి బయట పెడుతాము. ఇందులో ఎంతటి పెద్ద వారు ఉన్నా కూడా వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఏ మాత్రము సందేహించ దని కూడా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ముడసాక గ్రామంలో భూ సేకరణ అంటే ల్యాండ్ పూలింగ్ అనేది ప్రభుత్వం ఎటు వంటి చర్యలు చేపట్టలేదు. వారు చెప్పడం ఏమిటంటే ప్రై వేటు వ్యక్తులు దీనికి అడ్డుపడుతూ భూ సేక రణ అక్కడ చేస్తున్నారు కొంత డబ్బులు అమాయకులకు ఇచ్చి వాళ్ల ద్వారా భూ సేకరణ కాకుండా కొన్ని భూములను కొనడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అటువంటి వ్యక్తులను కనుక్కున్నాం. వారిపై క్రిమినల్ కేసులను పెట్టడం జరుగుతుంది. క్రిమినల్ కేసులు నమోదు అయిన తరువాత దర్యాప్తు జరు గుతుంది. దర్యాప్తులో తేలిన తరువాత వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉందో అటువంటి చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ అసైన్డ్ భూములు కూడా సంబంధిత రైతుల స్వాధీనంలో ఉన్నాయి. వారు చెప్పడం మాత్రం దీనికి రక్షణ ఉందా లేదా లేకపోతే ప్రభుత్వం దీనికి ఏమి ఏర్పాటు చేస్తారు అని వారు అడుగటం జరిగింది. అటువంటివి ఏమైనా జరిగితే వారు ఎటువంటి వారు అయినా, ప్రైవేట్ వ్యక్తులు అయినా సరే ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుని ఎవరైతే అసైన్డ్ భూములు కలిగి ఉన్నారో వారికి రక్షణ కల్పిస్తామని మాత్రమే తెలియజేస్తున్నాను కాబట్టి వారు చెప్పినట్లు ఎవరైతే రిపోర్టు ఇచ్చారో వారిపైన ఎటువంటి చర్యలు పెట్టలేదు. అది వారికి రాంగ్ రిపోర్టు వచ్చిందేమో తెలియదు కాని ఎవరైతే అడ్డుపడ్డారో వారిపైననే క్రిమినల్ కేసులు పెట్టాము కాని ఎవరైతే రిపోర్టు చేశారో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయలేదని రక్షణ కల్పిస్తాం. అందులో ఎటువంటి సందేహం అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నం.3630 (60) మినిస్టర్ ఫర్ టూరిజం..

ప్రశ్న నంబరు :3630 (60) తరతరాల నాటి ప్రాచీన కళల సంరక్షణ

శ్రీ మోదుగుల వేణు గోపాల్‌రెడ్డి, ఎం.ఎల్.ఏ.,

గౌరవ నీయులైన పర్యాటక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రస్తుతమున్న ప్రాంతీయ కళలను ప్రోత్సహించడం కోసం ఏదేని ప్రాజెక్టును ప్రారంభించేందుకు మరియు నృత్యరకాలు, పురాతన వర్ణ చిత్రాలు, హస్తకళలు మొదలైనటువంటి పురాతన కాలం నాటి

కళలను పరిరక్షించడానికి ఒక ప్రాజెక్టును రూపొందించేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా ః అయితే ఆ వివరాలేమిటి?

ఆ) ఈ ప్రయోజనం నిమిత్తం ప్రారంభిస్తున్న కార్యక్రమాల కోసం ప్రభుత్వం ఏదేని కేటాయింపు చేసిందా /ప్రతిపాదిస్తున్నదా ? అయితే ఆ వివరాలేమిటి ?

పర్యాటక, తెలుగు భాష, మరియు సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీమతి భూమా అఖిలప్రియ గారి సమాధానం ః

అ) అవునండీ. సృజనాత్మక మరియు సాంస్కృతిక కమీషన్ " ఆంధ్ర ప్రజల స్మృతి "అనే ప్రాజెక్టును చేపడుతున్నది. ఈ ప్రాజెక్టు క్రింద భిన్నమైన మరియు పురాతన అంశాలు మరియు సమకాలీన ఆంధ్రకళ, సంస్కృతి, సాంప్రదాయం, జానపద జీవితం, భాష, చరిత్ర, రంగస్థలం, సాహిత్యం మున్నగు వాటిని ప్రత్యేకంగా రూపొందించిన డిజిట్ ప్లాట్‌ఫాంపై ఆవిష్కరించి, ప్రోత్సహించి పరిరక్షించడమవుతుంది.

ఆ) అవునండీ. "ఆంధ్ర ప్రజల స్మృతి " ప్రాజెక్టు క్రింద మొదటి దశలో అమరావతి వారసత్వపు పట్టణం, మండలం, చుట్టుప్రక్కల గ్రామాలలోని సాంస్కృతిక అంశాలన్నింటిని రూపొందించిడానికి ఒక పైలెట్ ప్రాజెక్టును చేపట్టడమవుతుంది. డేటాను సేకరించి, డిజిటలైజ్ చేసి, డిజిటల్ ప్లాట్‌ఫాంలో ఉంచడమవుతుంది. ఈ పైలెట్ అధ్యయన ఫలితాల ఆధారంగా, రెండవ దశలో ఆంధ్ర ప్రజల సంస్కృతికి గుర్తింపును కల్పించడానికి పురాతన మరియు సమకాలీన కళలు, నృత్యం, వర్ణ చిత్రాలు, జానపదం, శిల్పకళలు మున్నగు వాటినన్నింటిని రూపొందించి, పరిరక్షించి మరియు ప్రోత్సహించడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ ః మోదుగుల వేణు గోపాల్‌రెడ్డి గారు..

శ్రీ మోదుగుల వేణు గోపాల్‌రెడ్డి(గుంటూరు-పశ్చిమం) ః అధ్యక్షా, " People without the knowledge and acquaintance of a past history and original culture is like a tree without roots " . అంటే సాధ్యమైనంత వరకు మన చరిత్రలను సంస్కృతులను మరచిపోతే వేళ్లు లేని చెట్టుగా మారిపోతామని చెప్పిన Markus Carvlin తోటి .. ఎందుకంటే ఇటువంటి క్వశ్చన్స్ చాలా అరుదుగా వస్తుంటాయి. మన కల్చర్‌ను, సంస్కృతిని భావి తరాలకు ఇవ్వాల్సి ఉంటుంది.

Culture is not a history, it is a future. ముఖ్యంగా మంత్రి గారు ఇచ్చినటువంటి సమాధానం ఒక సబ్జెట్ వరకు పరిమితం అయింది తప్పితే రాండమ్‌గా ఉన్నటువంటి అనేక కళలు కానీ సంస్కృతిని కాని తీసుకోడానికి ఎక్క డా కూడా ఈ యొక్క మంత్రిత్వ శాఖకు స్పష్టమైన వైఖరి లోపభూయిష్టంగా ఉందని చెప్పి నేను ఘంటా పథంగా చెప్పగలను. ఈరోజున National Culture Fund ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఈ Tangible Heritages, Intangible Heritages ను ఎట్లా అడాప్ట్ చేయించుకుంటున్నారన్నది Corporate Social Responsibility(CSR). CSR

కింద NTPC, ONGC, SBI, GAIL అనే కంపెనీల ద్వారా వాళ్ల రాష్ట్రాలలో ఉన్నటువంటి ఉత్తరప్రదేశ్ కాని, బెంగాల్‌లో కాని వాళ్లున్నటువంటి రాష్ట్రాల్లో కాని Heritages ను ఏ రకంగా జాగ్రత్తలు తీసుకుంటు న్నారు అనడానికి ఆల్‌మోస్ట్ రూ.46-47కోట్లు డబ్బులు తీసుకుంటున్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి అనేక హెరిటేజస్‌ను కాపాడటానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది. దానితోపాటు ముఖ్యంగా ఈ ప్రాంతీయ కళలు కాని తరతరాల ప్రాచీన కళలు కాని నృత్య, పురాతనకళలు కాని చిత్ర, హస్త కళలు అనేటువంటివి దాదాపు కనుమరుగయిపోయాయి. మొన్న ఇచ్చిన బడ్జెట్ కేటాయింపుల్లో ఎక్కడా ఒక్క రూపాయి కూడా.. రూ.84.99కోట్ల బడ్జెట్ ఇస్తే అధ్యక్షా , అందులో నాన్ ప్లాన్ దాదాపు రూ.50-54కోట్లు పోతే Capital Investment just only One Crore ఇచ్చారు. Each Head కు 0.25పై సా. ఈరోజన మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది.

ముఖ్యంగా ఈరోజు జ్యోతి దినపత్రికలో కూడా వచ్చింది అధ్యక్షా, తెలుగుకు ఉగాదులు లేవు ఉషస్సులు లేవు అని వచ్చింది. ముఖ్యంగా ఈ రోజున ప్రభుత్వాన్ని అడిగేది ఏమంటే ప్రాచీన భాషా కేంద్రాన్ని నాగార్జు విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేస్తామన్నారు. అది ఎందుకు ఇంత వరకు ఏర్పాటు చేయలేదు అని అడుగుతున్నాను.

(బెల్)

లేకపోతే భాషమీద ఉన్న పట్టు కనుమరుగై పోతుంది. అందుకనే నేను మంత్రి గారిని కోరేదేమంటే NCF ద్వారా ఏయే Heritages ను కాపాడుకుంటున్నాము. Tangible , intangible అంటే దాదాపు వారసత్వంగా వచ్చేటువంటి కళలు ఉన్నాయి. ఈరోజు గిరిజనులు కాని, జానపద నృత్యాలు కాని కనుమరుగై పోతున్నాయి.

(బెల్)

వాటిని కాపాడటానికి మీరు specific budget allocation ఏమన్నా ఉందా ? దానితోపాటు Andhra Pradesh Government ఏమన్నా to safeguard and rescue the culture and heritages ఏదన్నా ఒక అథారిటీని ఏర్పాటు చేసి సంస్కృతిని కాపాడి భావి తరానికి అందించే ఉద్దేశం ఏమన్నా ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారు..

శ్రీ మోదుగుల వేణు గోపాల్‌రెడ్డి ః చివరగా అధ్యక్షా ఈ రోజు 2016 ....

(ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది. సభ్యులు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్, మంత్రులు శ్రీమతి భూమా అఖిలప్రియ తమ స్థానం నుండి లేచారు. సభ్యులు శ్రీ మోదుగుల వేణు గోపాల్ రెడ్డి

ఇంకా మాట్లాడుతూ (మైకు లేకుండా) అందుకనే మంత్రి గారు ఈ మూడు విషయాల మీద స్పష్టంగా సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. బి.. సీటెడ్.. నో ప్లీజ్.. మినిష్టర్ గారు..

శ్రీమతి భూమ అఖిలప్రియ : అధ్యక్షా Memories of Andhra People అనేది మంచి ప్రాజెక్ట్. ఇటువంటి ప్రాజెక్టు గురించి సమాచారం ఇవ్వడానికి ఈరోజు అవకాశం దొరికినందుకు.. అవకాశం ఇచ్చి నందుకు కూడా వేణు గోపాల్ రెడ్డి గారికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. (కం)

10.40AM.

అధ్యక్షా, భారతదేశం గురించి ప్రపంచంలో మాట్లాడితే మొదట అందరికీ గుర్తు వచ్చేదీ కూడా variety of cultures, variety of festivals, traditions ఇవన్నీ కూడా గుర్తు వస్తాయి. ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్‌లో చూసుకుంటే 13 జిల్లాలు ఉన్నాయి. ఈ 13 జిల్లాల్లో కూడా మనం మాట్లాడే భాష గాని, యాస గాని, ఆహారం గాని, కల్చర్ గాని, ట్రేడిషన్ గాని, మ్యూజిక్ గాని, ఫోక్ఆర్ట్స్ గాని ఇవన్నీ కూడా ప్రతీ ఒక్క జిల్లా నుంచి జిల్లాకు variations ఉన్నాయి. ఇంకా డెప్త్‌గా వెళితే ప్రతీ గ్రామంలో సర్వే చేపిస్తే, గ్రామం నుంచి గ్రామానికి కూడా చాలా వేరియేషన్స్ ఉంటాయి. అంటే ప్రతీ ఒక్క గ్రామ స్థాయిలో కూడా ఇంకా మనం నేర్చుకోవలసినవి, బయటకు రావలసినవి, కల్చర్‌కు సంబంధించి గాని, ట్రేడిషన్స్‌కు సంబంధించి గాని, ఫుడ్ గాని మిగతా అన్ని అంశాల్లో కూడా, ఇంకా డెప్త్‌గా సర్వే చేస్తే బయటకి రావలసినవి ఇవన్నీ కూడా చాలా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కాన్సెప్ట్ ఏంటంటే అధ్యక్షా, ప్రతీ ఒక్క గ్రామ స్థాయిలో సర్వే చేపించి ట్రేడిషన్‌కి, కల్చర్‌కి, మ్యూజిక్, డ్యాన్స్, ఫోక్ ఆర్ట్స్ ఇవన్నీ కూడా బయటికి తీసుకురావాలి, వచ్చే తరంకు, ఈ తరంకు ఇంకా ఎటువంటి అంశాలు బయటపడతాయో అవన్నీ తెలుసుకోడానికి ఒక మంచి కాన్సెప్ట్ కూడా ఈరోజు తయారుచేయడం జరిగింది. అదేవిధంగా ఈ డాటా అంతా కూడా తీసుకుని centralise, digitalise చేసి, ఒక డిజిటల్ ఫ్లాట్‌ఫాం కిందకు తీసుకురావల్సిన అవసరం కూడా చాలా ఉంది. ఇటువంటి ప్రాజెక్టు ఎక్కడా కూడా, మన దేశంలో కూడా ఎప్పుడూ చేయలేదు. ఫస్ట్ టైం ఈ ప్రాజెక్టు అనేది కూడా మనమే చేయడం జరుగుతోంది. ఇందాక పెద్దలు చెప్పినట్లుగా ఏదైతే మనం మన కల్చర్‌ను గాని, మన ట్రేడిషన్స్‌ను గాని మర్చిపోతున్నామని అంటున్నారో అవన్నీ కూడా ఈ ప్రాజెక్టు ద్వారా Protect, preserve and promote అను మూడు విధాలుగా మనం డివైడ్ చేయడం జరుగుతోంది. ఈ కల్చర్, ఈ ట్రేడిషన్, మన లాంగ్వేజ్ అన్నీ కూడా మొదట protect, preserve చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ తర్వాత ఎట్లా promote చేయాలనేది కూడా నెక్స్ట్ ఫేజ్‌లో నేను ఆలోచించండం జరుగుతుంది.

కొన్ని ఉదాహరణలు చూసుకుంటే, కూచిపూడి నాట్యం ఉంది. ప్రపంచంలో కూచిపూడి నాట్యం తెలియని వ్యక్తి అంటూ ఎవరూ ఉండరు అని నేను అనుకొంటున్నాను. మొన్న రష్యా నుంచి కొంతమంది మహిళలు వచ్చి పెద్ద స్థాయిలో కూచిపూడి నాట్యం చేయటమనేది కూడా చాలా గర్వంగా ఉంది. మనవారికి పోటీగా వాళ్ల కూడా డ్యాన్స్ చేయటం జరిగింది. దీనిని బట్టి కేవలం కూచిపూడి అనేది మన రాష్ట్రంలోనే కాకుండా, ఈరోజు మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా ఆ కూచిపూడి నేర్చుకోవాలి, మన కల్చర్‌కు సంబంధించినవన్నీ కూడా తెలుసుకోవాలని చాలామంది ఇంట్రస్ట్ చూపిస్తున్నారు.

అదేవిధంగా ఈరోజు కూచిపూడి గ్రామంలో... ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మన కల్చర్‌ని గాని, ట్రేడిషన్‌ను గాని, మన తెలుగు భాషను గాని, పర్యాటక ప్రదేశాలు గాని, ఇవన్నీ కూడా ప్రపంచంలో పెద్ద స్థాయిలో చూపెట్టాలని చెప్పి కూడా ఆయన ఆలోచన చేయటమనేది నిజంగా అభినందనలను తెలియజేసుకుంటున్నాను. కూచిపూడి గ్రామంలో రూ.100 కోట్లు పెట్టి నాట్యారామం కట్టాలని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రూ.20 కోట్లు కేవలం ల్యాండ్ అక్విజిషన్‌కు మేము ఖర్చు పెట్టడం జరుగుతోంది.

అదేవిధంగా, ఇంకో ఉదాహరణ చూసుకుంటే, సురభి నాటకం అని కడప జిల్లాలో గతంలో చేసుకుంటూ వచ్చేవాళ్లు. మనం పాత సినిమాల్లో చూసినప్పుడు యుద్ధాలు జరిగేటప్పుడు రెండు బాణాల్లో గాలిలో అలా వెళ్లి కొట్టుకుని కింద పడేవి. అవన్నీ కూడా live performance. ఈ సురభి నాటకం గతంలో కూడా కడపలో చేసేవాళ్లు. ఇప్పుడు అవన్నీ కూడా మెల్లిమెల్లిగా తగ్గుతూ వస్తున్నాయి. అవన్నీ ఈరోజు ప్రొటెక్ట్ చేసుకోవలసిన అవసరం చాలా ఉంది.

MR. SPEAKER: Please conclude.

శ్రీమతి భూమా అఖిల ప్రియః థింసా డ్యాన్స్ విశాఖపట్నం, అరకు ప్రాంతంలో చాలా ఫేమస్. అదేవిధంగా శ్రీకాకుళం ఏరియాలో కూడా సంబరాలు అని చెప్పి ఒక ట్రైబల్‌ఫార్మ్ కూడా ఉంది. ఇట్లాంటివి చాలా బయటకు తీసుకురావల్సిన అవసరం ఉంది.

గతంలో పల్లె రఘునాథరెడ్డిగారు సాంస్కృతిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు “జానపదం” అనే పుస్తకాన్ని కూడా రిలీజ్ చేయడం జరిగింది. నిజంగా ఈ బుక్‌లో చూస్తే చాలావరకు జానపదాలు గతంలో

నేను ఎప్పుడో చూసేవి, వినేవి అసలు ఇప్పుడు కనిపించట్లేదు, వినిపించట్లేదు. దాంట్లో చూసుకుంటే పగటి వేషాలు, కీలుగుర్రం, శారదా కథ, కోలాటం, పులి నృత్యం, కత్తి సాము, కర్రసాము ఇటివంటివన్నీ చాలా ఉన్నాయి.

MR. SPEAKER: Please conclude.

శ్రీమతి భూమా అఖిల ప్రియః ఈ బుక్ ద్వారా visualize చేసి, documentation చేసి ఇవన్నీ కూడా గతంలో దూరదర్శన్ చానల్‌లో ప్లే చేయటం జరిగింది. A.P. Creativity & Culture Commission ఇటువంటి ఒక ఏజెన్సీని డెవలప్ చేయాలి. Mapping కోసం ఇండియాలో ఇటువంటి ఏజెన్సీలు (బెల్) ఎక్కడ ఉన్నాయని వెతకటం జరిగింది. ఇటువంటి mapping చేయాలంటే కూడా చాలా తక్కువ ఏజెన్సీలు ఉన్నాయి. మరి Wikipedia గురించి మనందరం వినే ఉంటాము. Safira అని చెప్పి International Recognized Agency ఒకటి ఉంది. అది కూడా ఐడెంటిఫై చేయడం జరిగింది. వాళ్లు కూడా Ministry of Culture వాళ్లు TATA తో టయ్యప్ అయి ఉన్నారు. They have experience of memory mapping. ఆస్ట్రేలియాలో, నెదర్లాండులో, సౌతాఫ్రికాలో కూడా చేయడం జరిగింది. Safira వాళ్ల ప్రెసిడెంటు, తర్వాత Director of Projects అమరావతికి రెండు మూడు సార్లు రావడం జరిగింది.

MR SPEAKER: Please conclude.

శ్రీమతి భూమా అఖిల ప్రియః అమరావతికి వచ్చి, డెప్త్‌గా డిస్కషన్స్ చేసి, పైలట్ ప్రాజెక్టు ఎక్కడ పెడితే బాగుంటుందనేది కూడా ఆలోచన చేయటం జరిగింది. పైలట్ ప్రాజెక్టు ఇటువంటి కల్చర్‌కు సంబంధించి స్టార్ట్ చేయాలంటే ఫస్ట్ అందరికీ మైండ్‌లోకి వచ్చేది అమరావతే అధ్యక్షా. మరి ఈ పైలట్ ప్రాజెక్టు కూడా అమరావతి చుట్టుపక్కల ఉన్న 29 గ్రామాల్లో కూడా చేయటం జరిగింది. ఏప్రిల్ నెలలో International Workshop conduct చేయబోతున్నాం. ఆ వర్క్‌షాపులో ఏవైనా సలహాలు, సూచనలు ఉంటే అవన్నీ తీసుకుని మార్పులు చేసి ఈ పైలట్ ప్రాజెక్టు అయిపోయిన తర్వాత రాష్ట్రంలో ఉన్న ప్రతీ గ్రామంలో సర్వే చేపించి కల్చర్, డ్యాన్స్, ఫోక్ ఇవన్నీ కూడా బయటకు తీసుకొచ్చి, వచ్చే జనరేషన్‌కు కూడా పెద్ద ఎత్తున చూపించడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడతుందని నేను అనుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కూడా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Short Notice Question No.217, Minister for Finance.

సల్ప వ్యవధి ప్రశ్న నెం.217 **శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, ఎం.ఎల్.ఎ.,**

గౌరవనీయులైన ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది వివరాలు తెలియజేస్తారా.

ఎ) రాష్ట్రంలో జి.ఎస్.టిని ప్రవేశపెట్టిన తరువాత పన్ను రాబడి తగ్గిన విషయం వాస్తవమేనా ;

బి) అయితే, 2016-17లో జి.ఎస్.టి ని ప్రవేశపెట్టినప్పటి నుండి నెలవారీగా పన్నురాబడి వివరాలను మరియు తత్ సమాన నెలలలో వ్యాట్ రాబడి వివరాలు ఏమిటి ; మరియు

సి) తేడాను పూడ్చుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ?

సమాధానం

ఎ) లేదండీ.

బి) నెలవారీ పన్ను రాబడి పట్టిక (రూ. కోట్లలో)

క్రమ సంఖ్య	నెల	2016-17 (మొత్తం)	2017-18		పెరుగుదల
			2017-18 (జి.ఎస్.టి)	2017-18 (జి.ఎస్.టి+వ్యాట్+పీటీ) (మొత్తం కలిసి)	
1	ఆగష్టు	2798.98	1349.49	2924.26	4.48%
2	సెప్టెంబరు	2934.16	1526.38	3137.37	6.93%
3	అక్టోబరు	2577.37	1465.12	3069.99	19.11%
4	నవంబరు	2756.08	1457.00	2975.17	7.95%
5	డిసెంబరు	2790.87	1724.10	3537.24	26.74%
6	జనవరి	2910.09	1554.98	3346.09	14.98%
7	ఫిబ్రవరి	2825.15	1421.84	2983.53	5.57%
	మొత్తం	19592.7	10498.91	21972.65	12.15%

గమనిక : అందిన రూ.382.00 కోట్ల నష్టపరిహారం జి.ఎస్.టి రాబడిలో చేరివుంది.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అయితే, రాబడి లీకేజీలను నివారించేందుకు శాఖ ఈ క్రింది చర్యలు చేపడుతున్నది.

i. రవాణాలో ఉన్న సరుకులకు తగిన పత్రాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించేందుకు రోడ్లపై తిరిగేటప్పుడు సరుకుల వాహనాలను తనిఖీ చేయడం.

ii. రిటర్నుల పరిశీలన, విశ్లేషణ.

iii. ఖాతా పుస్తకముల నిర్దేశంలో రిటర్నుల ఖచ్చితత్వాన్ని పరిశీలించేందుకు పన్ను చెల్లింపుదారుల వ్యాపార సముదాయాలలో తనిఖీలు చేయడం.

మిస్టర్ స్పీకర్: ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గారు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సర్, నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఏదైతే జిఎస్‌టీ కి సంబంధించి base year 2015-16 తీసుకుని 5 సంవత్సరాల కాలానికి 14శాతాన్ని growth rate గా చూపెట్టడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పన్నుల రూపాన ఎంత కోల్పోడానికి ఆస్కారం ఉందో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, జిఎస్‌టిలో పెరుగుదల ఉందని వారి సమాధానంలో చెప్పారు. అధ్యక్షా, మిగతా రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు మన పక్కనున్న తెలంగాణ కానీయండి, మిగతా రాష్ట్రాలు, కొన్ని రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు మన రాష్ట్రంలో జిఎస్‌టి పెరుగుదల అంత ఎక్కువగా లేదు అనేది నా అభిప్రాయం. కాబట్టి మిగతా రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు GST ద్వారా మన రాష్ట్రానికి వచ్చే పెరుగుదల గాని, ఆదాయం గాని ఎలా ఉందనేది సభకు చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను. అదేకాకుండా జిఎస్టీలో మనకు రెండు రకాలుగా CGST అలాగే SGST ఉంటుంది. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా ఆవేదనతో వారు చెప్పడం జరిగింది. స్పెషల్ స్టేటస్‌కు సంబంధించిన అంశం ఏదైతే ఉందో, దానిలో North Eastern States ఏవైతే ఉన్నాయో, GST అనేది ఈ దేశంలో వచ్చినప్పుడు, "ఒకే దేశం – ఒకే పన్ను" విధానం అను నినాదంతో ఈ దేశంలో GST ని ప్రవేశపెట్టటం జరిగింది. మల్టిబుల్ ట్యాక్సేషన్ లేకుండా, ఈ దేశంలో ఎక్కడ ఏ వస్తువు ఎలా తయారుచేసినా, భారతదేశంలో ఈ చివరి నుంచి ఎక్కడ అమ్ముకున్నా ఒకే రకమైన ట్యాక్స్ ఉండాలని చెప్పి ఈ చట్టాన్ని తీసుకొస్తే, కొన్ని రాష్ట్రాలకు ముఖ్యంగా, ఏదైతే స్పెషల్ కేటగిరి స్టేట్స్‌గా భారతదేశంలో కొన్నింటిని పరిగణించిన నేపథ్యంలో వాటికి ఈ జిఎస్‌టీ తెచ్చినప్పుడు, ఏ రాష్ట్రానికీ పన్ను మినహాయింపు ఉండదు, దేశం మొత్తం ఒకే విధమైన పన్ను విధానం ఉంటుందని మనం చెప్పిన పరిస్థితిలో, ఇవాళ ఆ రాష్ట్రాలకు IGST కింద, CGST కింద 10 సంవత్సరాల కాలంలో దాదాపు 2027 వరకు ఈ పన్నులను మినహాయించటం జరిగింది.

10.50 AM

దాని ద్వారా మినహాయింపు ఇవ్వడమే కాదు వాటిని కేంద్ర బడ్జెట్‌లో Budgetary Support క్రింద Rs.27,000 crores పెట్టడం జరిగింది. అటువంటి నేపథ్యంలో నేను గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నది ఈవాళ ప్రభుత్వ పరంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో చాలా పరిశ్రమలను ఆకర్షించడానికి మనం రాష్ట్ర ప్రభుత్వపరంగా ఎన్నో పన్ను రాయితీలు ఇస్తున్నాం. ఎస్‌జీఎస్‌టీలో మనకు రావలసిన పన్నుల రాయితీని ఆ పరిశ్రమలను.. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నది వ్యవసాయ రాష్ట్రం కాబట్టి, ఇక్కడ పారిశ్రామిక ఉత్పత్తి, పరిశ్రమలు వస్తేనే గానీ మన రాష్ట్ర ఆదాయం, అలాగే సర్వీస్ సెక్టార్ కూడా రావాలి కాబట్టి, ఆ నేపథ్యంలో వాటికి మనం ఎన్నో రాయితీలు ఇస్తున్నాం. నేను గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే.. కేంద్ర ప్రభుత్వ దృష్టికి..ఏదైతే North Eastern States లో పన్నుల రాయితీలను పొడిగించి 2027 వరకు ఇచ్చారో, వ్యవసాయపరంగా ఉన్న మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలను ఆకర్షించడానికి ఇస్తామన్న పన్నుల రాయితీని కేంద్రప్రభుత్వం భరాయించే విధంగా, కేంద్రప్రభుత్వ పన్నుల వాటా నుంచి రాష్ట్రానికి వచ్చేవిధంగా, ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకుంటారో తెలియజేయాలని నేను కోరుతున్నాను.

అదేకాకుండా, మనం ఈ రాష్ట్రంలో జీఎస్‌టీలో కొన్నింటిపై ఎక్కువ భారం పడింది, కొన్ని తగ్గించారు. అలాగే ఈ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున పెద్దఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపడుతున్నాం. వీటిపై మనం వేల కోట్ల రూపాయలతో చేపడుతున్నాం... ఇవి రాష్ట్రానికి చెందిన సంపద. దానిపై 12 శాతం జీఎస్‌టి కేంద్ర ప్రభుత్వం విధించింది. దానిని పక్క రాష్ట్రంలో కూడా మనం చూశాం. జీఎస్‌టిని ఐదు శాతానికి తగ్గించాలని ఆ ప్రభుత్వం కోరిన నేపథ్యాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. కాబట్టి ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులపై 12 శాతం జీఎస్‌టిని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచుతుందా తెలియజేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా ముఖ్యంగా దేవాలయాలు. మనందరం దేవాలయాలకు వెళుతుంటాం. తిరుపతి లాంటి ప్లేసెస్‌కు వెళుతాం. ప్రతిదానిపై సేవా పన్నులు, జీఎస్‌టీ వేయడం మూలాన భక్తులపై కూడా విపరీతమైన భారం పడుతోంది. వాటి మినహాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రతిపాదనలు చేసిందో గౌరవ మంత్రి గారు సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ యనమల రామకృష్ణుడు : గౌరవ సభ్యులు చాలా వివరంగా అడిగారు. అయితే ఇక్కడ ప్రశ్న వేరు, వారు చెప్పిన విషయాలు వేరు. ప్రశ్న జీఎస్‌టీకి సంబంధించినంతవరకు కూడా జీఎస్‌టీలో వేసిన టాక్సేషన్ గానీ దానివల్ల వచ్చిన టాక్స్ కలెక్షన్స్ గానీ వేశారు, వాటన్నింటిని కూడా చాలా వివరంగా చెప్పడం జరిగింది, వాటి కాపీని కూడా సభలో పెట్టడం జరిగింది.

సభ్యులు చెప్పిన రెండోది Budgetary Support. జీఎస్‌టీ చట్టం వచ్చిన తరువాత, జీఎస్‌టీ చట్టం రాకమునుపు, వ్యాట్ ఉన్నప్పుడు పరిశ్రమలకు పన్ను రాయితీలు ఇస్తూ ఉండేవారు. దేశ వ్యాప్తంగా ఇచ్చారు. మనం కూడా ఇచ్చేవాళ్లం. దేశవ్యాప్తంగా చేపట్టిన పరిశ్రమలకు, మన రాష్ట్రంలో చేపట్టిన పరిశ్రమలకు మొత్తం దేశం అంతా ఇచ్చేవారు.

జీఎస్‌టీ చట్టం అమలులోకి వచ్చిన తరువాత పన్ను మినహాయింపు ప్రొవిజన్ లేదు. యాక్ట్‌లో ఎప్పుడైతే లేదో పన్ను మినహాయంపు ఎవరు కూడా ఇవ్వడానికి వీలు లేదు, ఎవరైనా ఇచ్చుకోగలిగినట్లైతే వారి వారి బడ్జెట్‌లో Budgetary Support పెట్టుకోండి. దాని ద్వారా ఇచ్చుకోండి అనే దానిపై.. యాక్చువల్‌గా చూసినట్లైతే అది సపరేట్ ఇష్యూ. Budgetary Support క్రింద గౌరవసభ్యులు చెప్పినవిధంగా North Eastern States కు ఇప్పుడు రూ.27,000 కోట్ల పైచిలుకు Tax Incentives అనే పేరు కాకుండా Budgetary Support అనే పేరు క్రింద ఇస్తున్నారు. అది యాక్చువల్‌గా 2017తో అయిపోయే పీరియడ్ 2027 దాకా ఇంకా పది సంవత్సరాలు పొడిగించి Budgetary Support అనే పేరుతో North Eastern States కు గానీ Hill States కు గానీ ఇస్తున్నారు. అదే లిస్ట్‌లో మన రాష్ట్రాన్ని కూడా చేర్చమనేది మన డిమాండ్. ఆ లిస్ట్‌లో మన రాష్ట్రాన్ని చేర్చినట్లైతే మనకు కూడా ఆ బెనిఫిట్స్ వస్తాయన్నది EAP, CSS, Industrial Incentives గానీ, ఇవన్నీ వస్తాయనే ఉద్దేశంతో మనం డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి గారు కూడా నిన్న, మొన్న చాలా వివరంగా సమాధానం చెప్పారు. అది దీనికి సంబంధించిన ఇష్యూ కాదు.

రెండోది, వర్క్స్ కాంట్రాక్ట్‌కు సంబంధించినంతవరకు సప్లిమెంటరీ అడిగారు. అదేవిధంగా సర్వీస్ ట్యాక్స్, ఎండోమెంట్ దాని గురించి అడిగారు. ఇప్పుడున్న సిస్టంలో ఏ రాష్ట్రానికి గానీ, కేంద్రానికి గానీ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సులు వేసే పవర్ లేదు. రాష్ట్రాలకు ఉండే ఇన్‌డైరెక్ట్ ట్యాక్సుల పవర్ కూడా జీఎస్‌టీ కౌన్సిల్‌కు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి ఉండే ఇన్‌డైరెక్ట్ ట్యాక్సుల పవర్ కూడా జీఎస్‌టీ కౌన్సిల్‌కు వచ్చింది. జీఎస్‌టీ కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చైర్మన్‌గా ఉంటారు. State Finance Ministers, Union Territories వాళ్లు మెంబర్స్‌గా ఉంటారు. ఇన్‌డైరెక్ట్ ట్యాక్సులకు

సంబంధించినంతవరకు కూడా ట్యాక్స్ వేయాలన్నా, తగ్గించాలన్నా, తీసివేయాలన్నా, రాయితీలు ఇవ్వాలన్నా, ఏదైనా చేయాలంటే అది జీఎస్టీ కౌన్సిల్ చేయాలే తప్ప ఎవరికి కూడా పవర్ లేదు.

గౌరవసభ్యులు రెండు ముఖ్యమైన ఇష్యూలు చెప్పారు. ఎండోమెంట్స్ ఆల్‌రెడీ మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెప్రజెంట్ చేశాం. ప్రసాదాలకు అన్నింటికీ కూడా మినహాయింపు ఇచ్చారు. కాకపోతే ప్రసాదాలు తయారుచేసే మెటీరియల్స్‌కు మినహాయంపు ఇవ్వలేదు. దాన్ని కూడా మేము pursue చేస్తున్నాం. టిటిడి మరియు ముఖ్యమైన దేవాస్థానాలు ఉన్నాయి. ప్రసాదాలు తయారుచేసే ముఖ్యమైన రా మెటిరియల్ ఉంటుందో వాటికి మినహాయింపు అడుగుతున్నాం. రెండోది అతి ముఖ్యమైంది వర్క్ కాంట్రాక్ట్స్. ఇందులో వ్యాట్ కూడా ఉండేది. వ్యాట్ 5 శాతం ఉంటే ఇప్పుడు 12 శాతం. మొట్టమొదటి జీఎస్టీ కౌన్సిల్‌లో 28 శాతం చేస్తే, ఇది అన్ని రాష్ట్రాలపై భారం పడుతుందని రెప్రజెంట్ చేశాం. దానిని 12 శాతానికి తీసుకొచ్చారు. ఇంకా మేము pursue చేస్తున్నాం. దానిని వీలైనంతవరకు కూడా.. రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుంది, వ్యక్తులపై పడదు, ఎస్టిమేట్స్‌లో కూడా ఇది ఇన్‌క్ల్యూడ్ అవుతుంది కాబట్టి వీలైనంతవరకు కూడా 5 శాతం తీసుకురమ్మనో లేదా మినహాయింపు ఇమ్మంటున్నాం. దీనిని జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయం తీసుకోవాలని, మరొకసారి రెప్రజెంట్ చేస్తాం. వర్క్స్ కాంట్రాక్ట్, ఎండోమెంట్స్ గురించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గారికి ముఖ్యమంత్రి గారు కూడా లెటర్ రాశారు.

జీఎస్టీ కలెక్షన్‌కు సంబంధించినంతవరకు కూడా in the best five states, we are one of the best States గా ఉన్నాం. వ్యాట్‌కు, జీఎస్టీకి ఉండే గ్యాప్ మనకు తక్కువగా ఉంది, అయినప్పటికి కూడా మనకు రెవెన్యూ పెద్దగా నష్టం రాదు, ఎందుచేతనంటే ఎంత నష్టం వస్తుందో అంత పరిహారం వస్తుంది. ఇప్పటివరకు రూ.380 కోట్ల వరకు నష్టపరిహారం వచ్చింది. Compensation fund అనేది ఉంటుంది. అందులోనుంచి ఏ రాష్ట్రానికి తక్కువగా వస్తే ఆ రాష్ట్రానికి ఇస్తారు. మనకు గత సంవత్సరం వచ్చింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు కూడా రూ.380 కోట్ల వరకు నష్టపరిహారం వచ్చింది. కలెక్షన్స్ కూడా ఇంప్రూవ్ అవుతున్నాయి. ఒక నెల తగ్గినా ఒక నెల ఇంప్రూవ్ అవుతున్నాయి. బేస్ ఇయర్ దాదాపు 14 శాతం రీచ్ అవ్వాలి. దగ్గరదగ్గర 13 శాతం ప్లస్‌లో ఉన్నాం. ఏదిఏమైనప్పటికి కూడా జీఎస్టీ కౌన్సిల్ వల్ల పరిశ్రమలకు రాయితీలు లేకపోవడం వల్ల Budgetary Support పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఆవిధంగా కేంద్ర ప్రభుత్వం దీనిని ఏవిధంగా North Eastern States, Hill States కు ఇస్తున్నారో అదేవిధంగా ఆ లిస్ట్‌లో మన రాష్ట్రాన్ని చేర్చమని అడుగుతున్నాం.

MR.SPEAKER: Question No. 224 Dy. Chief Minister and Minister for Revenue.

ప్రశ్న నెం. 224(60-B)

శ్రీ శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్యే

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గ్రామ కంఠంలో ఎస్.సిలు / ఎస్.టిలు/ బి.సిలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితాలో ఉంచిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, నిషేధిత జాబితా నుండి ఆ స్థలాలను తొలగించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి) సమాధానం

అ) అవునండీ.

ఆ) అన్యాక్రాంతం చేయకూడదనే షరతుతో గ్రామ కంఠం భూములలో ఇళ్ల స్థలాల పట్టాలను జారిచేసినపుడు, అట్టి కేటాయింపులను 1908, రిజిస్ట్రేషన్ చట్టంలోని 22-ఎ విభాగం క్రింద నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చడమయింది. లబ్దిదారులు లేదా చట్టరీత్యా వారి వారసులు ఇంటి స్థలాన్ని అనుభవించవచ్చు. అయితే వారు భూమిని బదలాయించకూడదు.

మిస్టర్ స్పీకర్ : శ్రీరాం రాజగోపాల్ గారూ.

శ్రీ శ్రీరాం రాజగోపాల్(జగ్గయ్యపేట) : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, బీసీలల్లో ఉన్న పేదవారికి గత 30, 40 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు ఇచ్చాం. దానిని ఇప్పుడు బదలాయింపు చేయకూడదని 22-ఎ విభాగం క్రింద నిషేధిత చట్టంను ఏర్పాటుచేశారు. ధనవంతులే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పుడు స్థలాలు, బిల్డింగులు అమ్ముకున్నారు. పేదవాళ్లకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో వారి సొంత డబ్బులతో ఇళ్లు కట్టుకున్నారు. వారి ఆర్థిక ఇబ్బందుల ప్రకారం వేరే వాళ్లకు అమ్మినారు. ముగ్గురు, నలుగురి చేతులు మారాయి. నిషేధిత చట్టంలో పెట్టడం వల్ల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. 22-ఏ చట్టాన్ని సవరణ చేసి, అటువంటి పేదవాళ్లు అమ్ముకునే విధంగా, బదలాయింపు చేసేవిధంగా కావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

11.00AM

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ కె.ఈ కృష్ణమూర్తి(పత్తికొండ) : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ మరియు బిసీలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలను అసైన్డ్ చేసింది. వారికి భరోసా కల్పించడానికి మాత్రమే చేయడం జరిగింది. వారసత్వంగా వారు అనుభవించడానికే గానీ దానిని అమ్ముకోవడానికి వీలు లేదు అనేది POT Act. ఒకసారి ప్రభుత్వం కేటాయించిన Assigned ఇండ్ల స్థలాలు గానీ, భూములు గానీ వారు అమ్ముకుంటే వారు నిరాధారులుగా నిలబడాల్సి వస్తోంది. ఆ పరిస్థితిని మనం ప్రోత్సహించకూడదు. 1977 POT చట్ట ప్రకారం అసైన్డ్ భూములు గానీ, ఇండ్ల స్థలాలు గానీ బదిలీ చేయడం నిషేధం. ఒకవేళ తెలిసో తెలియకో వేరే వాళ్లకు అమ్మినా ఆ భూములు కొనుగోలు చేసిన వారికి ఏవిధమైన హక్కులు సంక్రమించవు. చట్టపరంగా వారికి మార్పిడి జరుగదు. చట్ట విరుద్ధంగా కొనుగోలు చేసిన వారికి అవి కనుక్కొని స్వాధీనం చేసుకొని దానిని తిరిగి సామాజిక వర్గానికి ఇవ్వడానికి ఏర్పాటు చేస్తున్నాం. ఎవరైతే ఎస్సీ, ఎస్టీలు భూముల్ని అనుభవిస్తున్నారో ఏ మాత్రం నిరాధారం చేయకూడదనే ఉద్దేశంతోనే దీన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. పేదవారికి ఇచ్చిన ఇండ్ల స్థలాలు అమ్ముకోవడానికి అనుమతి ఇచ్చినట్లయితే భవిష్యత్తులో వారు తిరిగి ఇండ్ల స్థలాలు పొందలేక నిరుపేదలుగా ఉండవల్సి వస్తుందని ఇంతకుముందే చెప్పాను. కాబట్టి సంప్రదాయ ప్రకారం ఈ చట్టం పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, calling attention under rule no.74 Minister for HRD will give a Statement.

శ్రీ గంటా శ్రీనివాసరావు :

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 28 రోజులు మరియు టైం స్కేలు ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి శాసన సభ్యులు శ్రీ పి.విష్ణు కుమార్ రాజు మరియు శ్రీ వి.రామకృష్ణ బాబు 74వ నియమం క్రింద ఇచ్చిన 49వ నోటీసుకు గౌరవ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు చేయు వివరణ:

1926వ సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేయడమయింది. మరియు ఆరు క్యాంపస్ కళాశాలలు మరియు 14,000 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. 2007లో చాలా మంది బోధనేతర సిబ్బంది పదవీ విరమణ పొందారు.

28 రోజులు బోధనేతర ఉద్యోగులు

విశ్వవిద్యాలయం అవసరాలు తీర్చడానికి ఆవశ్యకత ప్రకారం వివిధ కార్యాలయాలు, శాఖలు, హాస్టల్లలో రెగ్యులర్ సిబ్బంది స్థానంలో 25-11-1993 కు ముందు ఆమోదిత సెలవు వేకెన్సీ క్రింద 15 సంవత్సరాలకు పైగా ఇప్పటికీ పనిచేస్తున్న 489 మందిని ఒక నెలలో ప్రతి 14 రోజులకు ఒక రోజు బ్రేక్ ను పాటించడం ద్వారా లాస్ట్ గ్రేడ్ కేటగిరీకి సంబంధించి 28 రోజుల సర్వీసు చార్జీలు ప్రయోజనాన్ని వర్తింపచేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆదేశించింది. ప్రస్తుతం విశాఖపట్టణం జిల్లా కలెక్టరు ప్రొసీడింగ్ ల ప్రకారం వారికి రోజు ఒక్కింటికి రూ.449/- చెల్లించడం జరుగుతున్నది.

2016 సంవత్సరంలో యూనివర్సిటి వివిధ కార్యాలయాలు/శాఖలు/హాస్టల్లలో పనిచేస్తున్న 28 రోజుల వర్కర్లకు కనీస టైం స్కేలు ప్రయోజనం విస్తరించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు పంపారు. ప్రస్తుతమున్న బ్లాక్ గ్రాంట్ నుండి ఖర్చును భరించడమవుతుంది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు చేసిన ప్రతిపాదనను ఆర్థిక శాఖతో సంప్రదించి ప్రభుత్వం పరిశీలించింది. ఈ ఉద్యోగులు స్వభావరీత్యా దినసరి వేతన ఉద్యోగులను ఇప్పటి వరకు జిల్లా కలెక్టరు ప్రొసీడింగుల ప్రకారం వారికి చెల్లించడం జరుగుతున్నదని మరియు కనీస టైం స్కేలు వర్తింపచేసే ప్రతిపాదనను కోరడం వ్యతిరేకమని 05-07-2016 తేదీగల హెచ్ఇ (యుఇ) శాఖ, ప్రభుత్వ లేఖ నెం. 168/యుఇ/ఎ1/2016 ద్వారా తెలియజేసింది.

కనీస టైం స్కేలు ఉద్యోగులు

ప్రస్తుతం దిగువ పేర్కొన్న విధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం యొక్క వివిధ కార్యాలయాలు/శాఖలలో కనీస టైమ్ స్కేలు ప్రయోజనం క్రింద 251 మంది పనిచేస్తున్నారు.

జూనియర్ అసిస్టెంట్లు మరియు తత్సమానం	-	63
రికార్డ్ అసిస్టెంట్	-	19
చివరి గ్రేడ్	-	169

ప్రస్తుతం 2015, సవరించిన వేతన స్కేళ్ల ప్రకారం కనీస టైమ్ స్కేలు ఉద్యోగులకు జీతాలను ఇవ్వడం జరుగుతున్నది. ప్రస్తుత జీత భత్యాలకు అదనంగా 01-10-2015 నుండి పర్సనల్ పేగా రూ. 1500 లు ఇవ్వడం జరుగుతున్నది.

ప్రభుత్వం 1994లో 2వ చట్టం చేసింది. దినసరి వేతనాలు/ఎన్.ఎం.ఆర్ మున్నగు వాటిపై అన్ని రకాల నియామకాలను ఈ చట్టం నిషేధిస్తున్నది. ఇది ప్రభుత్వ సర్వీసులకు నియామకాలను సిబ్బంది నమూనా, వేతన స్వరూపం హేతుబద్ధీకరణను నియంత్రిస్తుంది. ఈ చట్టం 25-11-1993 నుండి అమలులోకి వచ్చింది. అయితే, కనీసం 5 సంవత్సరాలపాటు నిరంతరంగా పనిచేసిన మరియు 25-11-1993 నాటికి కొనసాగుతున్న వారి సర్వీసులను మాత్రమే 22-04-1994 తేదీగల ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.పి.సి.3) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 212 లో పేర్కొన్న కొన్ని నిబంధనలను సంతృప్తిపరచడానికి లోబడి క్రమబద్ధీకరణకు పరిశీలించవచ్చును.

25-11-1993 తేదీకి ముందు నియమించబడి అంతరాయం లేకుండా విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న ఉద్యోగులకు హెచ్.ఆర్.ఎ మరియు సిసిఎ ప్రయోజనం వర్తింపచేస్తూ 16-02-2013 తేదీగల ఉన్నత విద్య (యుఇ.1) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.119లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

25-11-1993 తేదీకి ముందు నియమింపబడి ఈ తేదీ వరకు కొనసాగుతున్న కనీస టైమ్ స్కేలు ఉద్యోగుల సర్వీసులను ప్రస్తుతమున్న బ్లాక్ గ్రాంటు నుండి వ్యయాన్ని భరిస్తూ లభ్యంగా ఉన్న ఖాళీలలో మరియు భవిష్యత్ ఖాళీలలో క్రమబద్ధీకరించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు నుండి ప్రతిపాదన అందింది.

ఇది ఒక విధాన విషయం అయినందున ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుంది.

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజుగారు.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్టణం–ఉత్తరం)ః అధ్యక్షా, ఈ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎప్పటినుంచో వాళ్ల కోరిక తప్పనిసరిగా పరిశీలించడం కాకుండా వారిని పర్మినెంట్ చేసి వారిని absorb చేసుకోవాల్సిన అవసరముందని తమరి ద్వారా మంత్రివర్యులకు విన్నవించుకుంటున్నాను. ఇదొక్కటే కాకుండా ఉపకులపతుల విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్స్ కింద అధ్యాపకుల సర్వీసుల్ని కూడా క్రమబద్ధీకరణ చేయవలసిన అవసరముంది. ఇదివరకు 2005వ సంవత్సరంలో విశ్వవిద్యాలయ పాలకమండలి

సమావేశం జారీ చేసిన నియమాల (Notification) ప్రకారం ఒప్పంద అధ్యాపకుల సర్వీసులు కూడా క్రమ బద్ధీకరించే అవసరముంది. ఇదివరకు వాళ్లను రిక్రూట్‌మెంట్ చేసుకునేటప్పుడు వి.సి.గారితోపాటు 8మంది సభ్యులతో కూడిట బృందం వీళ్లందర్నీ ఇంటర్వ్యూ చేసి ఒక పద్ధతి ప్రకారం UGC norms ప్రకారం వాళ్లను తీసుకోవడం జరిగింది. దీంట్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కూడా పాటించడం జరిగింది. మొదటిలో వీరి జీతం సుమారు 6వేల రూపాయలు ఉండేది, తరువాత 28వేల రూపాయల వరకు వచ్చింది. ప్రతీ సంవత్సరం ఈ ఒప్పంద అధ్యాపకుల ప్రతిభని 8మంది సభ్యులతో మళ్లీ evaluate చేసి వాళ్లని రెన్యూవల్ చేస్తున్నారు. (బెల్) ఈ కాంట్రాక్ట్ ప్రొఫెసర్స్‌ని పర్మినెంట్ అధ్యాపకులుగా చూపించి NCTE, AICTE, TCI, BCI, UGC నుంచి వివిధ కోర్సులకు గుర్తింపు తెచ్చుకుంటున్నారు. కానీ ఈ ఒప్పంద అధ్యాపకుల్ని చూపించి NAAC ఏ గ్రేడ్ కూడా గుర్తింపు పొందింది. ఇటువంటి వారు పేపరు evaluation గానీ valuation గానీ, invigilation గానీ Head of the Departments వీరు పనిచేస్తున్నారు. ఆఖరికి ప్రస్తుత పరిస్థితి చూస్తే వీరందరూ కాంట్రాక్టుగా పనిచేసే ఉపాధ్యాయులు 40శాతం ఆల్‌రెడీ రిటైర్‌మెంట్‌కి దగ్గరలోనే ఉన్నారు. 50శాతం కాంట్రాక్టు ఉద్యోగుల వయసు ఆల్‌రెడీ 50సంవత్సరాలు దాటిపోయింది. ఇదివరకు మనం కోరడం జరిగింది. మొత్తం ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలు కలిపి కేవలం 1000మంది ఉద్యోగులు ఉన్నారు.వీళ్లకు పది సంవత్సరాలకు పైగా అతి తక్కువ వేతనంతో వారు పనిచేస్తున్నారు కాబట్టి ఒక హైపవర్ కమిటీ తెలంగాణాలో వేయడం జరిగింది. మన రాష్ట్రం ఏదో విధంగా వారిని absorb చేసుకోవాల్సి ఉంది. ఇదివరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు 1100మందికి చేస్తే మనం ఆల్‌రెడీ ఒప్పందమైన కాంట్రాక్టు ఉద్యోగులు మాత్రం 1000మంది ఉన్నారు. కాబట్టి వీరికి ఒక టైం స్కేలు ప్రమోషన్స్ ఇప్పించి పర్మినెంట్ చేస్తే ఆంధ్రవిశ్వవిద్యాలయం.. (మైకు కట్‌చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణగారూ మీరేమైన మాట్లాడతారా? Be brief.

శ్రీ వి.రామకృష్ణ బాబు(విశాఖపట్టణం–తూర్పు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ ఆంధ్రా యూనివర్సిటీల్లో 28 రోజులు ఉద్యోగులు సుమారు 489మంది దాదాపు 10,15 సంవత్సరాలనుంచి పనిచేయడం జరుగుతోంది. అసలు ఈ 28రోజుల ఎంప్లాయిస్ అనేది నాకు తెలిసి కంబైన్డ్ స్టేట్‌లో ఏ యూనివర్సిటీలో కూడా లేరు. Only ఈ ఆంధ్రా యూనివర్సిటీలోనే 28days ఉద్యోగులు ఉన్నారు. వీళ్లకు రోజుకు సుమారు రూ.449/–రోజుకు చెల్లించడం జరుగుతోంది. ప్రతీ పదనాల్గు రోజులకు ఒక సారి బ్రేక్ ఇవ్వడం జీతం లేకుండా సుమారు 30రోజులు నెలలో ఉంటే 28రోజులకు మాత్రమే వారికి జీతం ఇవ్వడం జరుగుతోంది. వీరందరూ కూడా క్లాస్ –4 ఉద్యోగులే. తేది.29.12.2015 న జరిగిన

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తీర్మానం ప్రకారం వీళ్లకు టైం స్కేలు ఇవ్వమని కోరడం జరిగింది. 02.01.2016న ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్టర్ ప్రభుత్వానికి ఒక తీర్మానం కూడా రాయడం జరిగింది. వీళ్లందరికీ కలిపి నెలకు 17లక్షల 50వేల రూపాయలు మాత్రమే బ్లాక్ గ్రాంట్‌లో రీచ్ అవుతాం. ప్రభుత్వానికి భారం ఉండదు, రెగ్యులరైజ్ చేయమని రికమెండ్ చేయడం జరిగింది. కానీ, మంత్రిగారి సమాధానంలో ఈ ప్రభుత్వ లేఖ ద్వారా ఇది వ్యతిరేకమని చెప్పి తేది.05.07.2015న రాశారని చెప్పడం జరిగింది. అది జరిగిన వెంటనే గత సంవత్సరం 2017 డిసెంబర్‌లో ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారి సమక్షంలో తెలియజేసిన వెంటనే వి.సి.గారిని పిలిపించి మీ పరిధిలో ఉన్నవి చేయండీ లేనివి ప్రభుత్వ దృష్టికి తీసుకురండని మేము వెంటనే చేస్తామని చెప్పడం జరిగింది.

ఉ.11.10

దయచేసి సానుకూలంగా స్పందించి వారిని రెగ్యులరైజ్ చేయాలి. అదేవిధంగా తేది.25.11.1993కు ముందు టైంస్కేలులో పనిచేస్తున్నవారిని రెగ్యులరైజ్ చేయమన్నారు. 1993 తర్వాత రెగ్యులరైజ్ కావలసినవారు 271 మంది ఉన్నారు. 271 మందిలో చాలావరకు నాల్గో తరగతి ఉద్యోగులున్నారు. 28 రోజుల ఉద్యోగులైతే వారు పూర్తిగా నాల్గో తరగతి ఉద్యోగులే. టైంస్కేలులో పనిచేస్తున్నవారిలో టైపిస్టులు 61 మంది, రికార్డు అసిస్టెంట్లు పది మంది కాగా మిగిలినవారు నాల్గో తరగతి ఉద్యోగులు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నాల్గో తరగతి ఉద్యోగుల ఖాళీలు 1020 ఉన్నాయి. టైంస్కేలులో పనిచేస్తున్నవారిని, 28రోజులు పనిచేసేవారిని రెగ్యులరైజ్ చేసినా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇంకా ఖాళీలుంటాయి. ఈ విషయంలో సానుకూలంగా స్పందించి వారిని రెగ్యులరైజ్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి): అధ్యక్షా, గౌరవసభ్యులు విష్ణుకుమార్ రాజుగారు, రామకృష్ణబాబుగారు ప్రధానంగా రెండు అంశాలు ప్రస్తావించారు. విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడుతూ కాంట్రాక్టు బోధన సిబ్బంది గురించి అడిగారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో గతంలోనే ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. రిటైరైన ఐఏఎస్ అధికారి శ్రీ వెంకటరమణగారు, శ్రీ అల్లం అప్పారావుగారు, రిటైరైన వైస్‌ఛాన్సలర్ ప్రభాకరరావులతో ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. కొత్తగా నియామకాలు చేసేటపుడు వారికి ఎలా చేయాలి, వారికి ఏమైనా వెయిటేజీ ఇవ్వాలా అని ఆ కమిటీ వారితో మాట్లాడిన తరవాత కమిటీ రిపోర్టు ఇస్తుంది. రిపోర్టు అందిన తరవాత తగిన చర్యలు తీసుకుంటాం. టైంస్కేలు విధానంలో, 28రోజుల విధానంలో పనిచేస్తున్నవారితోబాటు దినసరివేతనంపై పనిచేస్తున్నవారు కూడా ఉన్నారు. గౌరవసభ్యులు ఆ విషయం ప్రస్తావించలేదు. ఇందాక నేను చెప్పినట్లు 1993కు ముందు అయిదు సంవత్సరాలు పూర్తి చేసినవారిని రెగ్యులరైజ్

చేస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడంతో చాలామంది రెగ్యులరైజ్ అయ్యారు. ఇపుడు పనిచేస్తున్నవారికి అయిదు సంవత్సరాలు పూర్తి కాకపోవడంతో వారు అపుడు రెగ్యులరైజ్ కాలేదు. సాధారణంగా జిల్లాలలో నియామకాలు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కేంద్రాల ద్వారా, ఏపీపీఎస్సీ, డీఎస్సీల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. కానీ విశ్వవిద్యాలయంలో వారు టైంస్కేలు అని, 28రోజుల పనిదినాలని, దినసరివేతనంమీద వారిని తీసుకోవడం జరిగింది. దానికి సంబంధించి కూడా గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా గతంలో ముఖ్యమంత్రిగారు విశాఖపట్నానికి వచ్చినపుడు వారిని కూడా కలిశారు. మమ్మల్ని కూడా ఎప్పుడూ కలుస్తుంటారు. ఆ విషయంలో సానుకూలంగా పరిశీలించడం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కన్వీనర్‌గా, ఇద్దరు ఈసీ మెంబర్లు సురేశ్, సోమనాథ్‌లను సభ్యులుగా అడ్మినిస్ట్రేషన్ డెప్యూటీ రిజిస్ట్రార్‌ను కూడా కమిటీలో నియమించడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టును కూడా తయారుచేసింది. శాసనసభ సమావేశాలు జరుగుతున్నందున ఈ నెల 19వ తేదీన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం విజయవాడలో నిర్వహిస్తున్నాం. ఆ సమావేశంలో ఆ రిపోర్టును అధ్యయనం చేసి వారికి ఎలా న్యాయం చేయాలో చూసి ప్రభుత్వం సానుకూలంగా చేస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Under Rule 344 "to raise the matter regarding empowerment of Self-Help Groups". మహిళలు ఎక్కువగా మాట్లాడాలి కాబట్టి ఒక్కొక్కరు అయిదు నిమిషాలలో ముగించండి.

ఆంధ్రప్రదేశ్ విధాన సభ

"స్వయం సహాయక సంఘాల సాధికారత" గురించి గౌరవ శాసనసభ్యులు
శ్రీమతి కిమిడి మృణాళిని గారు 344వ నియమం క్రింద ఇచ్చిన నెం.69 నోటీసుకు సమాధానం.

మహిళా సాధికారత కోసం 1995-96లో ఆనాడు చేపట్టిన డ్వాక్రా పొదుపు ఉద్యమం ఈనాడు 9,11,744 సంఘాలు, 27,728 గ్రామసమాఖ్యలు, 7,124 స్లమ్ లెవల్ ఫెడరేషన్‌లు, 662 మండల సమాఖ్యలు, 137 టౌన్ లెవల్ ఫెడరేషన్లు, 13 జిల్లా సమాఖ్యలుగా అభివృద్ధి చెందినది. ఆంధ్రప్రదేశ్ లోని డ్వాక్రా గ్రూపులు దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచాయి. ఈ సంఘ సభ్యులైన మొత్తం 92 లక్షల మంది నిరుపేద మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టింది.

పసుపు - కుంకుమ పథకం:

ఈ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే డ్వాక్రా సంఘాలకు పసుపు కుంకుమ క్రింద 86 లక్షల డ్వాక్రా సంఘాల సభ్యులకు ఒక్కొక్క సభ్యురాలికి రూ.10,000/- చొప్పున మొత్తం రూ. 8,600 కోట్లు మంజూరు చేయటం జరిగింది. ఇందులో భాగంగా మూడు విడతలలో ఒక్కొక్కరికీ రూ.8,000 /- చొప్పున రూ.6,883.44 కోట్లు ఆయా సంఘాల పొదుపు ఖాతాలో జమ చేయటం జరిగింది.

డ్వాక్రా మహిళల రుణాలకు వడ్డీ రాయితీ :

ఇచ్చిన మాట ప్రకారం ఆర్థికంగా రాష్ట్ర పరిస్థితి బాగాలేనప్పటికీ, 2014 నుండి ఇప్పటి వరకు సంఘాలకు వడ్డీ రాయితీ క్రింద రూ. 2,514 కోట్లు ఇవ్వడం జరిగినది. మిగిలిన మొత్తాన్ని కూడా ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటోంది.

(2004-14) మధ్య పదేళ్లలో వడ్డీ రాయితీ క్రింద ఇచ్చిన మొత్తం రూ.2,316 కోట్లు కాగ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 45 నెలల్లో "చంద్రన్న చేయూత" (ఆడపడుచులకు చంద్రన్న పసుపు,కుంకుమ) మరియు డ్వాక్రా సంఘాల వడ్డీ రాయితీ కలిపి రూ.9,397.44 కోట్లు ఆయా సంఘాల ఖాతాలో జమ చేయటం జరిగింది.

డ్వాక్రా మహిళలకు రుణాలు:

ఆర్థికపరంగా చూసినప్పుడు స్వయం సహాయక సంఘాలు గడచిన 45 నెలల్లో ఈ ప్రభుత్వం 86 లక్షల మహిళా సంఘ సభ్యులకు బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, ఉన్నతి ద్వారా రూ.51,036 కోట్లు జీవనోపాధి పెంపుదలకు ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ప్రతి సంవత్సరం రూ.12 వేల కోట్లకు పైన రుణాలను బ్యాంకుల ద్వారా మహిళలకు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనందిస్తున్నది. వీటి రికవరీ 98 శాతం ఉండడం మహిళా సంఘాల అంకితభావానికి నిదర్శనం.

ఉన్నతి:

ఉన్నతి కార్యక్రమం ద్వారా షెడ్యూలు కులము మరియు షెడ్యూలు తెగల కుటుంబాలకు వారి ఆదాయం పెంపుదలకై జీవనోపాధుల ఏర్పాటుకు వివిధ రకాల నిధుల ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. 2014 -15 నుండి 2017-18 వరకూ మొత్తం 1,63,741 మంది లబ్ధిదారులకు రూ.534.87 కోట్లతో జీవనోపాధులు అందించడం జరిగినది.

స్త్రీ నిధి:

స్త్రీ నిధి డ్వాక్రా మహిళలకు జీవనోపాధుల పెంపుదలలో భాగంగా ప్రతి గ్రామ పంచాయితీలో చిన్న వ్యాపారులకు మరియు వృత్తుల పై ఆధారపడిన మహిళలకు రుణాలు మంజూరు చేస్తుంది. వ్యవసాయం, పాడి పరిశ్రమ మరియు వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనిస్తుంది.

ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం :

సుస్థిర జీవనోపాధులను కల్పించడంలో భాగంగా ఈ సంవత్సరం ఉపాధి హామీ పథకాన్ని జోడించి 68,000 వేల ఎకరాలలో నూతనంగా పండ్ల తోటలను సాగుచేయడం జరిగింది. ఈ పండ్ల తోటల పెంపకం ద్వారా రాబోయే 30 నుంచి 40 సంవత్సరాల పాటు సుమారు 30వేల కుటుంబాలకు జీవనోపాధులను కల్పించడం జరిగింది.

ఉపాధి హామీ పథకం ద్వారా అవెన్యూప్లాంటేషన్:

పేద మహిళ సంఘాల సభ్యులకు తమ గ్రామంలోనే ఆదాయ వనరులను పొందే విధంగా గ్రామంలో చెట్లను పెంచి ఆహ్లాదంగా మార్చాలనే దృక్పథంతో ఈ సంవత్సరం 9,700 కి.మీ పొడవునా రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెంచే ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తద్వారా సుమారు 19వేల కుటుంబాలకు నెలకు రూ.4 వేలు, మొత్తంగా 3 సంవత్సరాలకు గాను రూ.134 కోట్ల రూపాయల ఆదాయం రావడం జరుగుతోంది.

ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస క్షేత్రాల పెంచడం:

గ్రామంలో పశువులకు పశుగ్రాసాన్ని సమృద్ధిగా అందించడంలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా 20,896 ఎకరాలలో పశుగ్రాసాన్ని పెంచడం జరిగింది. దీని వల్ల పశువులకు అవసరమైన రూ.117 కోట్లు విలువైన గడ్డిని ఉత్పత్తి చేయడం జరుగుతోంది.

మహిళా వ్యాపార వేత్తలకు రుణాలు

స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్దఎత్తున వ్యాపారం చేయగల శక్తిసామర్థ్యాలు పొందడానికి కావలసిన శిక్షణ, ఒక్కొక్క సభ్యురాలికి రూ.5 లక్షల చొప్పున, ఐదుగురు గ్రూపు సభ్యులకు రూ.25 లక్షలకు మించకుండా ఎలాంటి పూచీకత్తు లేకుండా మహిళలకు ఆర్థిక సహాయం అందచేయడానికి పథకాలు రూపొందించబడినాయి.

డ్వాక్రా బజార్ల నిర్వహణ:

ఇప్పటికే మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా డ్వాక్రాబజార్లు నిర్వహించి మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయంగా వారే గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు ఓ వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్ లో స్వయం సహాయక సంఘాల మహిళలే స్ఫూర్తిప్రదాతలుగా నిలిచేలా వారిని వ్యాపార / పారిశ్రామిక రంగాల్లో అత్యున్నత స్థానాల్లో నిలిపేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తోంది.

గ్రామీణ డిజిటల్ అసిస్టెంట్లు:

గ్రామీణ ప్రాంతాలలో సమర్ధవంతంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి డ్వాక్రా మహిళలకు డిజిటల్ రంగంలో శిక్షణను ఇచ్చి, విలేజ్ డిజిటల్ అసిస్టెంట్లుగా ప్రభుత్వం ప్రోత్సహించింది. వీరి ద్వారా సర్వేలు నిర్వహించడం, జియో ట్యాగింగ్ లు చేయించడం, ఈ-క్రాపింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది.

చంద్రన్న బీమా (PMJJBY):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రన్న బీమా (PMJJBY) పథకం అమలులో స్వయం సహాయక సభ్యులు 1,600 మంది బీమా మిత్రలుగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2.47 కోట్ల జనాభాకు బీమా సౌకర్యాన్ని కలిగిస్తున్న ఈ పథకంలో బీమా మిత్రలుగా వీరు అందిస్తున్న సేవలు అన్ని వర్గాల వారి ప్రశంసలను అందుకున్నాయి. ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెడుతున్న చంద్రన్న పెళ్ళి కానుక పథకంలో కూడసుమారు 2,000 మంది డ్వాక్రా మహిళలు, "కళ్యాణ మిత్రలు"గా సేవలు అందిస్తారు.

ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు:

ఎన్.టి.ఆర్ భరోసా పింఛను పథకం మన రాష్ట్రంలో అమలవుతున్న అతిపెద్ద సామాజిక భద్రతా కార్యక్రమం. ఈ పథకం క్రింద లబ్దిదారులలో 68 శాతం (మొత్తం 45.42 లక్షలలో స్త్రీలు 30.89 లక్షలు) మహిళలే కావడం గమనార్హం.

సాధికార మిత్ర:

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా 4.46 లక్షల మంది డ్వాక్రా మహిళలు (గ్రామీణ ప్రాంతాలలో 3,41,510, పట్టణ ప్రాంతాలలో 1,05,089) ప్రతి 25 - 30 కుటుంబాలకు ఒకరు చొప్పున అనుసంధానకర్తగా వ్యవహరించాలనే ఉద్దేశ్యంతో వారిని గుర్తించి, శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పథకాల పనితీరు మెరుగు పరచడానికి సలహాలు ఇవ్వడం, ఫిర్యాదులను ప్రభుత్వానికి అందచేయడం, అర్హులకు ప్రభుత్వ పథకాలను అందించడంలో సహాయం చేయడంలో వీరు ముఖ్య పాత్రను పోషిస్తారు.

జనరిక్ మందుల షాపులు:

పేద కుటుంబాలను పెరిగిన వైద్య ఔషధ ఖర్చుల భారం నుండి కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం 305 "అన్న సంజీవని" జనరిక్ మందుల షాపులను నిర్వహించే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించింది.

మధ్యాహ్న భోజన పథకం:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ తగ్గించడానికి ప్రభుత్వం చేపట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయం సహాయక సంఘాలు విజయవంతంగా నిర్వహిస్తున్నాయి.

ఆత్మగౌరవం:

ప్రతి పేద మహిళకు ఆత్మ గౌరవం నినాదంతో మొదలు పెట్టిన స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఆవశ్యకతను గురించి ప్రచారం, కావలసిన రుణసదుపాయం కల్పించడం మొదలగు అనేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని డ్వాక్రా సంఘాలు బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రాన్ని సాధించే దిశలో ముఖ్యపాత్ర వహించాయి. రాబోయే రోజులలో ఈ దురాచారాన్ని శాశ్వతంగా రూపుమాపడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర వహించబోతున్నాయి.

మహిళల ఆరోగ్యం :

సాధికారమిత్రల సహకారంతో పౌష్టికాహారం, పారిశుధ్యం, తల్లీ పిల్లల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి పాటించవలసిన అంశాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వీటికి సంబంధించిన ప్రభుత్వ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ఆరోగ్య సూచికలలో మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రభుత్వం తలపెట్టింది.

డా.కె.మృణాళిని(చీపురుపల్లి): అధ్యక్షా, ఈరోజు మహిళా సాధికారత మీద ఈ సభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈరోజు ఈ రాష్ట్రంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేసినది గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు. 1995-96లో ఈ రాష్ట్రంలో మహిళా సాధికారతకు పొదుపు సంఘాల ద్వారా ప్రారంభించారు. అపుడు వారు వేసిన ఒక విత్తనం మహావృక్షమై ఆ వృక్షంలోని ఆకులే సంఘ సభ్యురాళ్లు. చెట్లనుంచి జీవులకు అవసరమైన ప్రాణ వాయువు ఏవిధంగా వస్తుందో, అలాగే కుటుంబానికి మహిళ ఒక ప్రాణం. అలాంటి మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకోసం ముఖ్యమంత్రిగారు పెద్ద పీట వేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రంలో 90లక్షల మంది మహిళలు డ్వాక్రా సంఘాలలో ఉన్నారు. ఈరోజు వారి ఆర్థిక, సామాజిక పరిస్థితిని, వారికి సమాజంపట్ల ఉన్న అవగాహనను గమనిస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. వారి సామాజిక ఆర్థికాభివృద్ధికోసం ముఖ్యమంత్రిగారు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ డ్వాక్రా మహిళలకు అవకాశం కల్పిస్తూ వారి పురోభివృద్ధికి దోహదం చేస్తున్నారు.

ప్రధానంగా గత ఎన్నికల సమయంలో ప్రతి మహిళకు పదివేల రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ఆలోచించారు. ఎన్నికలు జరిగి రాష్ట్ర విభజన జరిగిన తరవాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా సంఘంలోని ప్రతి మహిళకు పదివేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం చేశారు. వారికి ఇప్పటికి రూ.6000 ఇవ్వగా, వచ్చే ఉగాదికి రూ.2000లు ఇవ్వాలని నిర్ణయించినందున వారికి ఇవ్వాల్సిన రూ.8000కోట్లలో ఇప్పటికే రూ.6683కోట్లు ఇచ్చారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మేం వెళ్లినపుడు మహిళలు ఒక మాట చెప్పారు. ముఖ్యమంత్రి అన్నగారు ఇప్పటికే రూ.6000 ఇచ్చారు, మిగిలిన రూ.4000 ఇస్తే మేం బంగారు చెవిదిద్దులు కొనుక్కుంటాం, మామూలుగా అయితే మేం బంగారు చెవిదిద్దులు కొనుక్కోలేమని, ఈ మాట చెల్లెళ్లుగా మేం చెప్పామని అన్నకు చెప్పమని మహిళలు చెప్పడం చాలా ఆనందం కలిగించింది. వారికి ముఖ్యమంత్రిగారిపైన ఉన్న అపార నమ్మకం ఉంది. అలాంటి మహిళల ఉన్నతికోసం ఒక్కొక్కరికి పదివేల రూపాయలిస్తూ ఇప్పటికే రూ.6883కోట్లు ఇచ్చారు. వడ్డీ రాయితీ కింద ఇప్పటికే రూ.2500కోట్లు 45నెలల కాలంలోనే ఇవ్వడం జరిగింది. అదే గత ప్రభుత్వాల కాలంలో అనగా 2004 నుండి 2014వరకు కేవలం రూ.2300కోట్లు మాత్రమే ఇచ్చారు. అదే విధంగా బ్యాంక్ లింకేజ్ కింద ప్రతి మహిళకు ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రిగారు ఆలోచించి గత 45నెలల కాలంలో రూ.51వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలుగా మహిళలకు ఇప్పించడం చాలా గొప్ప విషయం.

మహిళల ఆర్థిక పరిస్థితి గురించి ఒక ఉదాహరణ చెబుతాను. ముఖ్యమంత్రిగారు మహిళలకు ఇచ్చిన సాధికారత గురించి చూస్తే ప్రతి మహిళ కూడా తన పిల్లలను బాగా చదివించాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆలోచిస్తారు. ఒక మహిళ సాధికారత గురించి వివరిస్తూ నా కొడుకు పదవ తరగతి చదువుతున్నప్పుడు నా భర్త చనిపోయాడు, మా కొడుకును బాగా చదివించి బంగారు భవిష్యత్తు ఇవ్వాలనుకున్నాను, వాడి భవిష్యత్తు ఏమిటా అని చాలా బాధపడ్డాను, తర్వాత డాక్రా సంఘంలో సభ్యత్వం తీసుకుంటే ముఖ్యమంత్రిగారు అందించే ఆర్థిక సహకారం అందుతుందని పొరుగువారు చెప్పడంతో సంఘంలో సభ్యురాలిగా చేరాను. ఈరోజు నా కొడుకును నేను సి.ఏ. చదివిస్తున్నానంటే అది ముఖ్యమంత్రిగారు ఇచ్చిన చేయూత, సహాయం, ధైర్యమని చెప్పింది. మరో మహిళ తనకు ముఖ్యమంత్రిగారు డ్వాక్రాలో చేరినందుకు కుట్టుమిషన్ ఇచ్చారు, కుట్టు మిషన్ రాకముందు జాకెట్ ముక్కను కత్తిరించుకొని చేతితో కుట్టుకొనేదానిని, టైలరుకు ఇవ్వాలంటే ముప్పై రూపాయలు తీసుకొనేవారు, నా జాకెట్‌ను నేనే కుట్టుకుంటున్నానని చెప్పింది. ఆవిధంగా ఉపకారం పొందుతున్నానని చెప్పడం చాలా గొప్ప విషయం.

ఒకావిడ గుంటూరు నుంచి వచ్చి నేను ముఖ్యమంత్రిగారు డ్వాక్రా సంఘాలు ఏర్పరచినపుడు సభ్యురాలిగా చేరాను, పచ్చళ్ల తయారీ ప్రారంభించి ఇపుడు సంవత్సరానికి యాభై లక్షల టర్నోవర్ సాధించానని, నాకు ఇంకా ఆర్థిక సహకారం అందిస్తే విదేశాలకు కూడా పచ్చళ్లు ఎగుమతి చేస్తామని చెప్పింది. ఆ విధంగా మహిళల ఆత్మవిశ్వాసం పెరిగింది. అదే విధంగా ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ

మహిళలకు రూ.500కోట్ల రూపాయలతో 1,63,000 మందికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. స్త్రీనిధిని వెయ్యి కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసి మహిళలకు సహాయం అందిస్తున్నది. దీనిద్వారా మహిళలకు రూ.5లక్షల చొప్పున ఇచ్చి వ్యవసాయంతోబాటు పాడిపశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు పెంచడం ద్వారా యూనిట్‌కాస్ట్ ద్వారా ప్రతి మహిళకూ ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. అలాగే ఉపాధి హామీ పథకంలో పండ్లతోటల పెంపకం 30,000 కుటుంబాల ద్వారా అర్వై వేల ఎకరాలలో సాగవుతున్నది. రాబోయే 30, 40 సంవత్సరాలలో ఆయా కుటుంబాలకు సుస్థిర ఆదాయం వచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు చేశారు. గ్రామస్థాయిలోని రహదార్లకు ఇరుపక్కలా ఎవెన్యూ ప్లాంటేషన్ ద్వారా 9,700 కి.మీ. చేసి ప్రతి మహిళకు నెలకు నాలుగువేల రూపాయలు వచ్చేలా రూ.134కోట్లు రాబోయే మూడు నాలుగు సంవత్సరాలలో అందించడానికి ముఖ్యమంత్రిగారు సహాయం అందిస్తు న్నారు.

11.20 AM

అధ్యక్షా, పశుగ్రాస ఉత్పత్తి గానీ, మహిళా వ్యాపారవేత్తలకు సహకారం గానీ, డ్వాక్రా బజార్లు గానీ...డ్వాక్రా బజార్లు ఈరోజు సంవత్సరంలో రెండు, మూడుసార్లు పెట్టేటప్పుడు మహిళలు ఎంతో సంతోషంగా అక్కడకు వచ్చి వాళ్లు తయారు చేసుకున్న ఉత్పత్తులను అమ్ముకుని ఆర్థికంగా వాళ్లు లబ్ధి పొందుతున్నారు. అధ్యక్షా, చంద్రన్న బీమాలో 2,46,000 మందికి డ్వాక్రా మహిళలే వెళ్లి వాళ్ల సభ్యత్వాన్ని నమోదు చేయడం గూడా గొప్ప విషయం. ఎన్.టి.ఆర్. భరోసాలో ఈరోజు 45 లక్షల మందికి గౌరవ ముఖ్యమంత్రి గారు పింఛన్లను రూ.1000 నుంచి రూ.1500 కు పెంచడం జరిగింది. గత ప్రభుత్వంలో రూ.1470 కోట్లు అయితే ఈరోజు రూ.5470 కోట్లు అంటే 5 రెట్లు పెంచి ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరుగుతోంది. ఇందులో మహిళలకు ప్రత్యేకంగా 16 లక్షల మందికి వితంతు పింఛన్లు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరుగుతోంది. అధ్యక్షా, సాధికార మిత్రలో భాగంగా డ్వాక్రాలో ఉన్న మహిళలు సాధికారమిత్రగా ప్రతీ కుటుంబంలో ఉన్న ప్రతీ వ్యక్తిని తెలుసుకుని 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రగా సుమారు 5 లక్షల మంది సాధికార మిత్రలు రాష్ట్రంలో పని చేస్తున్నారు. వాళ్లు ప్రభుత్వం అందచేస్తున్న ఫలాలు సక్రమంగా అందుతున్నాయా, లేదా తెలుసుకుని ఏవైనా ఇబ్బందులుంటే అధికారులకు తెలియచేసి లేదా రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా 1100 కి ఫోన్ చేసి సమస్యలను రెండు రోజుల్లోనే పరిష్కారం చేసే దిశగా ఈ మహిళలు పనిచేస్తున్నారు. మొన్న ముఖ్యమంత్రి గారు వీడియో కాన్ఫరెన్స్ పెట్టినప్పుడు ఆ మహిళలు మామీద నమ్మకంతో మాకు ఇచ్చిన గౌరవాన్ని, మీరు మాకు ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలియచేయడం కూడా ఒక గొప్ప విషయం.

అధ్యక్షా, ఈ సాధికారమిత్రలు మహిళల ఆరోగ్యం కోసం, న్యూట్రిషన్ కోసం, ఎవేర్‌నెస్ కోసం కూడా పనిచేస్తున్నారు. జనరిక్ మందుల షాపులను కూడా మహిళలకు ఇవ్వడం, మధ్యాహ్న భోజన

పథకాన్ని కూడా మహిళలకు ఇవ్వడం జరుగుతోంది. అధ్యక్షా, నిన్ననే బడ్జెట్‌లో చూశాం. కౌమార దశలో ఉన్న 9, 10 తరగతులు చదువుతున్న లేదా ఇంటర్మీడియట్ చదువుతున్న పిల్లలకు వాళ్లలో ఆత్మవిశ్వాసం కలిగించాలి, డ్రాపవుట్స్ ఉండకూడదనే విధానంలో రూ.27 కోట్లు వారికోసం ఇవ్వడం, డ్వాక్రా మహిళలకి అదేవిధంగా ఇతర కౌమార దశలో ఉన్న పిల్లలకు రూ.100 కోట్లు ఇవ్వడమనేది ఎంతో సునిశితమైన విషయం. మహిళలు దుర్భరమైన అనారోగ్య పరిస్థితులకు లోను కాకుండా మంచి ప్రాధాన్యతనిచ్చి ఈ శానిటరీ నాప్‌కిన్స్ ఇవ్వడమనేది మంచి విషయం. అధ్యక్షా, ఈరోజు అన్న అమృ తహస్తం కింద రూ.195 కోట్లు ఇచ్చి ఎవరైతే గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడీ సెంటర్లకు వస్తారో వారికి వారంలో 5 గుడ్లు ఇవ్వడమే కాకుండా 200 ఎం.ఎల్. పాలు ఇచ్చి పౌష్టికాహారమైన ఆకుకూరలు, పప్పు, కాయగూరలు ఇవ్వడమనేది గొప్ప విషయం. అధ్యక్షా, గిరి గోరుముద్దల కింద ఆహారం లేక చిన్న పిల్లలు ఎవరైతే తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతారో వాళ్లకు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు కూడా వారంలో అన్ని దినాల్లో కూడా గుడ్లు, పాలు ఇవ్వడం జరుగుతోంది. మహిళా సంక్షేమం కోసం రూ.6235 కోట్లను ముఖ్యమంత్రి గారు ఇవ్వడం గొప్ప విషయంగా భావిస్తూ ఈరోజు ముఖ్యమంత్రి గారు మహిళా సాధికారత కోసం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం రూ.10,000 కోట్లను ఇవ్వడమే కాకుండా, ఏయే శాఖల్లో ఏ కార్యక్రమం ఉన్నా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి, మహిళలు ఈ సమాజంలో ముందుకు రావాలి, ఒక మహిళ ఆర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధి సాధిస్తే ఆ కుటుంబం బాగుంటుంది, తద్వారా సమాజం, రాష్ట్రం, దేశం బాగుంటుంది అనే విధానంలో విశాల దృక్పథంతో ముఖ్యమంత్రి గారు ఆలోచించి ఈరోజు మహిళాసాధికారత కోసం పెద్దపీట వేయడం, ఆ విధంగా ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మేమందరం పనిచేయడం మా అదృష్టంగా భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీమతి తంగిరాల సౌమ్య(నందిగామ)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఒక ఆడపిల్ల పుట్టిన దగ్గరి నుంచి ప్రతీదశలో మన గౌరవ ముఖ్యమంత్రి గారు కొండంత అండగా ఉంటున్నారు. ముందుగా మహిళలందరి తరపున ఈ సభ ద్వారా వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. భారతదేశం చాలా ప్రాచీనమైన దేశం. ఏ దేశానికి లేని పురాణాలు, ఇతిహాసాలు మన దేశానికే సొంతం. యత్ర నార్యంతు పూజ్యతే తత్ర దేవోభవ అన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు పూజలందుకుంటారు అని మన పురాణాలు చెబుతున్నాయి. భారతదేశం యొక్క గొప్పతనం చూస్తే, వేదాల సమయంలో స్త్రీ చాలా మంచి హోదాను సమాజంలో అనుభవించింది. ఆరోజుల్లోనే అనేక మంది విద్యావంతులను చూశాం. పతంజలి, కాత్యాయని, మైత్రేయి వీళ్లందరూ చాలా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. తరువాత అనేక సామాజిక అంశాలు స్త్రీలపై పడటం, ముఖ్యంగా వారిని విద్యకు దూరంగా ఉంచడం, సతీ సహగమనం గానీ, వితంతు వివాహాలపై నిషేధం గానీ ఇటువంటి అనేక సామాజిక అంశాలు స్త్రీలపై ప్రభావం చూపించడం వలన స్త్రీల ప్రాముఖ్యత క్రమంగా తగ్గుతూ వచ్చింది. బ్రిటీష్ కాలంలో మరలా స్త్రీలకు మంచిరోజులు వచ్చాయి. రాజారామ్ మోహన్‌రాయ్, జ్యోతిరావుపూలే

వంటి సామాజిక సంస్కర్తలు ఆరోజు మహిళల కోసం ఎన్నో పోరాటాలు చేసి మహిళల సంస్కరణల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు. అయితే మన రాష్ట్రంలో నిజమైన సాధికారత ఏర్పడింది మాత్రం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, 1982లో ఎప్పుడైతే నందమూరి తారకరామారావు గారు ఈ పార్టీని స్థాపించిన తరువాత, ఆ ప్రభుత్వ హయాంలో మహిళలకు ఆస్తిలో సగభాగం రావడం గానీ, మహిళలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం గానీ, స్థానిక సంస్థల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించడం గానీ, అవన్నీ మన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. అదే కొనసాగిస్తూ ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2000 సంవత్సరంలో మహిళాభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగింది. ఒక చిన్న వ్యవస్థగా తయారైన డ్వాక్రా వ్యవస్థ రూ.1400 కోట్లతో ఆరోజు వెలుగు పథకం ద్వారా ఈ వ్యవస్థను స్థాపించారు. ప్రతీ గ్రామీణ మహిళ కూడా ఆర్థికంగా నిలబడి, తన కుటుంబానికి ఎంతో కొంత ఆసరాగా ఉండాలని ఆరోజు ఈ వ్యవస్థను తీసుకుని రావడం నిజంగా చాలా హర్షణీయం. మన గౌరవ ముఖ్యమంత్రి గారిని ఆధునిక రాజారామ్మోహన్ రాయ్ అనడం లోగానీ, ఆధునిక వీరేశలింగం అనడంలో గానీ ఏ మాత్రం అతిశయోక్తి లేదు. ఒక చిన్న మొక్కలా ప్రారంభమైన ఈ వ్యవస్థ, ఈరోజు 90 లక్షల మంది మహిళా సభ్యులున్న ఏకైక వ్యవస్థ ఇదే. ఇది గిన్నిస్ రికార్డు కూడా సంపాదించుకుంది. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన గ్రామీణ మహిళ కూడా ఈరోజు వంటిల్లు దాటి బ్యాంకు వరకు వెళ్లి తన అకౌంట్‌ను క్రియేట్ చేసుకుని తనతోపాటు మిగతా మహిళలకు కూడా నేర్పుతూ ఈరోజు అనేక యూనిట్లు పెట్టుకుని, పిల్లలను చదివించుకుంటూ ఆర్థికంగా ఆసరాగా నిలబడిందంటే అది కేవలం చంద్రబాబు నాయుడు గారు పెట్టిన బిక్ష. ఈరోజు మహిళలు యూనిట్లు పెట్టుకుని అనేక ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. ఆ ఉత్పత్తులన్నింటికీ అంతర్జాతీయంగా గుర్తింపు తేవాలని, ఆన్‌లైన్ ప్రొడక్ట్స్ అమ్మకం కొరకు ఒప్పందం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా ఇటీవల మన రాష్ట్రంలో అత్యంత గొప్ప పథకం చంద్రన్న బీమా. గతంలో ఎవరైనా చనిపోతే వెళ్లాలంటే చాలా బాధగా ఉండేది. ఎందుకంటే మేము వెళ్లి నాలుగు మాటలు చెబుతాము గానీ ఆ కుటుంబానికి ఆసరాగా ఉండలేమని లోపల చాలా బాధ ఉండేది. కానీ ఈరోజు ఎవరైనా చనిపోతే మేము చాలా ధైర్యంగా వెళ్లి మీకేమీ భయం లేదు, మీకు చంద్రబాబు గారు తోడున్నారని మేము ధైర్యం చెప్పడం జరుగుతోంది. ఇలాంటి పథకంలో స్వయం సహాయక గ్రూపులోని మహిళలను బీమామిత్రులుగా భాగస్వామ్యలను చేయడం చాలా హర్షణీయం. ఈ విధంగా మహిళల మీద ప్రత్యేకాభిమానాన్ని ముఖ్యమంత్రి గారు చూపించారు. ఈరోజున చంద్రన్నబీమా ద్వారా చనిపోయిన వెంటనే రూ.5000 వారి చేతికిస్తున్నాం. పెద్ద ఖర్మ జరిగేలోపే వారి అకౌంట్‌లో యాక్సిడెంటల్ డెత్ అయితే రూ.5 లక్షలు, సహజంగా మరణిస్తే రూ.2 లక్షలు నేరుగా అకౌంట్‌లో

వేయడం జరుగుతుంది. స్వయం సహాయక గ్రూపులే కాకుండా అనేక విషయాల్లో మన గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళలను ప్రోత్సహించడం జరుగుతున్నది. ముఖ్యంగా పుట్టిన బిడ్డకు ఎన్‌టిఆర్ మదర్ కిట్స్ ఇవ్వడం గానీ, బేబీ కిట్స్ ఇవ్వడం గానీ, అన్న అమృత హస్తం, గిరి గోరుముద్దలు, 8, 9 తరగతుల బాలికలకు సైకిళ్లు పంపిణీ చేయడం గానీ, ఫీజు రీయింబర్స్‌మెంటు గాని, స్కాలర్‌షిప్పులు ఇవ్వడం గానీ, వితంతు పింఛన్లు ఇవ్వడం గానీ, 102 సర్వీసులు గానీ, 35 సంవత్సరాలు దాటిన మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం గానీ, ప్రత్యేకంగా మహిళా కోర్టులు ఏర్పాటు చేయడం గానీ ఇవన్నీ ముఖ్యమంత్రి గారి మహిళా పక్షపాతానికి నిదర్శనం. అధ్యక్షా, తమరు National Women Parliament కార్యక్రమాన్ని మన రాజధానిలో నిర్వహించడం జరిగింది.

11.30 AM

దేశవ్యాప్తంగానేకాదు అంతర్జాతీయంగా కూడా వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలను సంపాదించిన మహిళలందర్ని ఒక వేదికగా ఇక్కడ ఏర్పాటు చేసి, వాళ్ల చేత మిగిలిన మహిళాలోకం స్ఫూర్తి పొందే విధంగా మీరు చేసిన కృషి నిజంగా చాలా అభినందనీయం. మీరిరువురూ పురుషులు అయినప్పటికీ మా మహిళాలోకానికి చేస్తున్న సహాయానికి మా అభివృద్ధికి కృషి చేస్తున్న మీ రీతిని ఈ సభ ద్వారా మేము అభినందిస్తూ మరొక్కసారి ధన్యవాదాలను తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి మీసాల గీత (విజయనగరం): ధన్యవాదాలు అధ్యక్షా. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి, మహిళాసాధికారతను సాధించాలి. ఎక్కడైతే మహిళలు స్వావలంబనను సాధించి ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారో ఆ రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని విజన్ ఉన్న మన ముఖ్యమంత్రి గారు 1995లోనే 23 సంవత్సరంల క్రితం డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టడంతోబాటు, చట్టసభలో 33 శాతం రిజర్వేషన్లు ఉండేలాగా చేయడం గానీ, నాలాంటి గృహిణులు వచ్చి ఈ చట్ట సభలో మాట్లాడగలగడానికి ఆ రిజర్వేషన్లను ముఖ్యమంత్రిగారు అమలు చేయడం వలన ఈరోజు మేము ఇక్కడకు వచ్చి మహిళల తరఫున మాట్లాడగలగడం, వాళ్ల సమస్యలను చెప్పగలగడం, మహిళా సాధికారతకు మా వంతు కృషి చేస్తున్నామంటే అందుకు కారకులైన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మా మహిళాలోకం తరపున హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేసు కుంటున్నాను. ఎందుకంటే, ఏదో కంటితుడుపు మాటలను చెప్పడమనేది కాకుండా పూర్తి స్థాయిలో 23 సంవత్సరాల క్రితమే మహిళలను ముందుకు తీసురావాలని సంకల్పించి, ఆ సంకల్పానికి అనుగుణంగా ఆనాటి నుంచి ఈనాటి వరకు దానిని బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళుతూ, ఆసుపత్రుల్లో డెలివరీ అయిన మహిళలకు బసవతారకం కిట్లు ఇస్తున్నాం. వాళ్లు పౌష్టికాహారంతో

మంచిగా ఆరోగ్యంతో ఉంటూ చక్కగా డెలివరీ కావాలని, ఆ కిట్లను ఇవ్వడంలో ఉద్దేశం, కేవలం ఏదో అక్కడ వెయ్యి రూపాయల కిట్టు ఇస్తున్నామని కాదు. గతంలో చాలా మంది పేదవాళ్లు కనీసం పొత్తిళ్లలో పిల్లలను పెట్టాలంటే ప్రతి వాళ్ల దగ్గరకు వెళ్లి మాకు పాత బట్టలు ఇవ్వండమ్మ అనే పరిస్థితి ఉండేది. కానీ ఈరోజు ధనవంతుల మాదిరిగా చక్కగా ఒక మంచి పరుపు అవన్నీ ఉండీ, పిల్లలను పొత్తిళ్లలో చక్కగా తీసుకొని వచ్చే విధంగా, ఆ విశ్వాసాన్ని అక్కడి నుంచే ఉండేలాగా చేసుకొని తీసుకొని రావడంతోబాటు, బాలికల విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలల్లో మరుగుదొడ్లను ఏర్పాటు చేసి, ఆడ పిల్లలు మధ్యలోనే చదువులను ఆపేయకూడదనే ఉద్దేశంతో, ఆడ పిల్లలు చదుకునే విధంగా చేయడానికి ఆనాటి నుంచే గౌరవ ముఖ్యమంత్రిగారు కృషి చేశారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పాఠశాలలు ఉండేలాగా చేయడం గానీ, బాలికలకు సైకిళ్లను పంపిణీ చేయడం గానీ, ఈరోజు బడ్జెట్లో చూశాము, 8వ తరగతి నుంచి సైకిళ్లను ఇస్తూ బాలికల విద్యను ప్రోత్సహించడం గానీ, విదేశాల్లో చదువుకోవాలనుకునే అమ్మాయిలను రూ.10 లక్షలు ఖర్చు పెట్టి పంపించడం గానీ, వాళ్లు కేవలం అక్కడ చదువుకోవడం మాత్రమే కాకుండా ఆర్థికంగా వాళ్లక్కడ సంపాదించుకునే విధంగా చూస్తూ మహిళాసాధికారతను సాధించుకునే విధంగా ఉండాలని, మహిళా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించడం గానీ, అదే విధంగా ఇంట్లో ఉండి ఎవరైతే పూర్తిగా చదువుకోలేనివాళ్లు ఉన్నారో వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా చేయడం గానీ, ఏదో చంద్రబాబు నాయుడు గారు ఇవ్వాలి మేము కొనుక్కోవాలి అనే విధంగా కాకుండా వాళ్లే ఆర్థికంగా సంపాదించుకునేలా చేసి, వాళ్లంతట వాళ్లు వారి కుటుంబాన్ని పైకి తెచ్చుకునే విధంగా చేయడంలో గానీ గౌరవ ముఖ్యమంత్రి గారు నిజంగా భారతదేశం మొత్తం మీద ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈరోజు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు, మహిళాసాధికారతను సాధిస్తున్నారంటే అది మా మహిళా లోకానికే గర్వకారణమని తెలియజేస్తున్నాను.

అలాగే పిల్లలు చదువుకున్న తర్వాత వారి పెళ్లి భారంగా ఉండ కూడదనే ఉద్దేశంతో చంద్రన్న పెళ్లి కానుక పథకాన్ని ప్రవేశపెట్టి ఎస్సీ, ఎస్టీ మహిళలకు, అదేవిధంగా బీసీలకు కూడా కొత్తగా ఈరోజు రూ.35 వేలు ఇవ్వడం గానీ, ఇవన్నీ చంద్రన్న పెళ్లి కానుక ద్వారా ఆ కుటుంబానికి పెళ్లి కానుకగా ఆ పెళ్లి సమయంలోనే అందజేయాలని, మండలానికి కళ్యాణ మిత్రల క్రింద ముగ్గుర్ని ఎంపిక చేసి ఆ పెళ్లి సమయంలోనే ఆ రిజిస్ట్రేషన్ కూడా ఉండేలా చేసి, వారికి భరోసాను, భద్రతను కలిగించే విధంగా చేయగలగడంలో గానీ, వినూత్నమైన పథకాలను అంటే ఒక తల్లి, తండ్రి కూడా ఈ పిల్లలకి ఈ రకంగా చేయాలనే ఆలోచన రాని పరిధి నుంచి ఆ పరిధిని దాటి ముందుకెళ్లి వాళ్లందరికీ భరోసాను ఇవ్వగలగడంలోగానీ, అదే విధంగా ఈరోజు చంద్రన్న బీమా గురించి సోదరీమణులు చెప్పడం జరిగింది.

చదువుకోకుండా ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఉండేవాళ్లు కూడా ఎంతో ఆత్మవిశ్వాసంతో ముందుకొచ్చి ఆ కుటుంబాన్ని ఆ టైమ్‌కి ఆదుకోగలిగేలా చంద్రన్న బీమా తోడ్పడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే మేము గ్రామాలు లేక పట్టణాల్లో పర్యటించేటప్పుడు వాళ్లందరూ మా దగ్గరకొచ్చి వాళ్ల కళ్లలో మెదిలేదేమంటే, ఈరోజు చంద్రబాబు నాయుడు గారి వల్ల మేము ఇవ్వాళ మళ్లీ జీవితాలను ఆనందంగా ముందుకు నడిపించుకోగలుగుతున్నామని చెబుతున్నారంటే దానికి మేమందరం ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాం.

అదే విధంగా ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలి. వారికి ఆరోగ్య పరీక్షలు చేయించాలి. వాళ్లకు వాళ్లైతే చేయించుకోరు కాబట్టి ఆసుపత్రిలోనే ఉచితంగా వైద్య పరీక్షలను చేయించాలి. వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలి. అప్పుడే ఆ కుటుంబంలో ఆ మహిళ అన్ని విధాలుగా ముందుకు వెళ్లగలుగుతుందనే ఉద్దేశంతో, ఉచితంగా ఆరోగ్య పరీక్షలను చేయించగలగడం గానీ, రేషన్ కార్డ్ ఇచ్చినా, ఇల్లిచ్చినా, ఇళ్ల లోన్ ఇచ్చినా, ఏది ఇచ్చినా కూడా మహిళల పేరు మీద ఇవ్వడం, వారిని ముందుకు తీసుకెళ్లడం, వారు సంపాదించుకునేలా చేయడం, అదంతా కూడా కేవలం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే సాధ్యమనే విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ రోజు కొన్ని లక్షల మంది మహిళల సొంతింటి కల నెరవేరిందంటే అది కేవలం మన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న స్టెప్ వల్ల అది సాధ్యమైందని తెలియజేస్తున్నాను. దీపం పథకం ద్వారా ప్రతి ఇంట్లో గ్యాస్ స్టౌవ్ ఉండే విధంగా, ఏ మహిళకు కూడా కంటి జబ్బులు రాకూడదు, మహిళ ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఇంట్లో కూడా దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మహిళలకు ఈరోజు 30,44,283 పెన్షన్లు ఇస్తున్నారంటే ఆ క్రెడిట్ కేవలం మన ప్రభుత్వానిదేనని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈరోజు సాధికారమిత్రలను ఏర్పాటు చేసి ప్రతి 35 కుటుంబాల నుంచి ఒక మహిళను తీసుకొని, వాళ్ల నాయకత్వ పటిమను, వారి నాయకత్వ లక్షణాలను పెంపొందే విధంగా చేసి, ఆ 35 కుటుంబాలకు ఆమె సర్వీసును అందించేలాగా చూడటం జరుగుతోంది. ఇక్కడ ఒక చిన్న విషయాన్ని తెలియజేయాలి. మొన్న సాధికారమిత్రలతో ఎం.డి.గారు వచ్చినప్పుడు మీటింగ్ పెట్టడం జరిగింది. ఆ సందర్భంలో ఏడెనిమిది వందల మంది మహిళలు హాజరయ్యారు. వారితో ఇంటరాక్ట్ అయినప్పుడు, జీతభత్యాలు లేకుండా మీరు సర్వీసు చేయాలంటే ఇబ్బంది కాదా అని అడిగినప్పుడు అందులో ఒక మహిళ చెప్పింది. చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తర్వాత మాకు ఈ ఋణాలు వచ్చాయి. ఈ మూడు సంవత్సరాల్లో రూ.51 కోట్ల రుణాలను ఇవ్వడం జరిగింది. దాంట్లో భాగంగా

మొదటిసారి లోన్ వచ్చినప్పుడు నేను చిన్న టిఫిన్ దుకాణం పెట్టుకున్నాను, రెండోసారి లోన్ తీసుకున్నప్పుడు పాడిపశువును కొనుక్కున్నాను, మూడోసారి లోన్ తీసుకున్నప్పుడు చిన్న బట్టల దుకాణం పెట్టుకున్నాను. ఈ మూడు చేసుకొని ఈరోజు మా ఆయన కంటే కూడా నేనే ఎక్కువ సంపాదిస్తున్నాను, మా ఆయన ఎప్పుడు కూడా – మీ చంద్రన్న ఉండగా మీకేంటి లోటు అని ఎప్పుడూ నాతో అంటుంటారని ఆ మహిళ చెబుతూ, ఒక్కటే చెప్పింది నాలాంటి కొన్ని లక్షల మంది మహిళలు ఈరోజు మా కాళ్ల మీద మేము నిలబడి చేసుకోగలిగేలాగా చంద్రబాబు నాయుడు గారు చేసినప్పుడు, ఆ ఆత్మవిశ్వాసంతో, ఆ మహానుభావుడు అంత చేస్తున్నప్పుడు, మా వంతు మేము కూడా ఈ 35 కుటుంబాల్లో ఉండే మహిళలకు అన్ని విషయాల్లో తోడ్పాటుగా ఉండాలి. ప్రభుత్వం నుంచి వస్తున్న అన్ని కార్యక్రమాలను వారికి అందించాలనే ఉద్దేశంతో ఈరోజు ఇక్కడికి వచ్చి మాట్లాడుతున్నాం, ఇంతకుముందు నా నోట ఒక్క ముక్క కూడా వచ్చేది కాదు. కానీ చంద్రన్న ఇచ్చిన ఆత్మ విశ్వాసంతో నేను ముందుకెళుతూ ఈ విధంగా చేయగలుగుతున్నానని ఆ మహిళ చెబితే మేమందరం చాలా సంతోషించాము. ఎందుకంటే ఒకరిద్దరి దగ్గర కాదు, కనీసం 800 మంది దగ్గర ఆరోజు ఆ మహిళ మాట్లాడటం చూస్తే మాకు అనిపించింది నిజంగా మహిళాసాధికారత అంటే ఇప్పుడే సాధ్యమవుతుంది. అది చంద్రన్న హయాంలోనే సాధ్యమవుతుంది. కాబట్టి ఇటువంటి ఎన్నో కార్యక్రమాలను చేస్తూ ఈరోజు స్త్రీనిధి క్రింద బడ్జెట్‌ను రూ.50 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచి బడ్జెట్లో కేటాయించారంటే నిజంగా మేము మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియజేయాలి. ఏదైతే ప్రతి కుటుంబానికి రూ.10 వేలకు తగ్గకుండా ఆదాయం రావాలని మన ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారో దానిని ఇప్పటికే సాధించే దశలో మన ప్రభుత్వం ముందుకెళుతుంది. కాబట్టి ఇటువంటి కార్యక్రమాలను మహిళాసాధికారత కోసం చేస్తూ, మీరైతే (గౌరవ సభాపతి) ఉమెన్ పార్లమెంటు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకారాలను అందించి, మీ ఇద్దరి వల్ల ఈరోజు మహిళల్లో ఆత్మ విశ్వాసం రావాలి అనుకున్నారో దానిని పూర్తి స్థాయిలో మేమందరం పొందగలిగేలాగా చేసినందుకు ఈ సభ ద్వారా మీకు గానీ, గౌరవ ముఖ్యమంత్రి గారికి గానీ ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను.

11.40 AM

శ్రీమతి మీసాల గీత(విజయనగరం): పండుగలు వచ్చేటప్పుడు మహిళలకు burden ఉంటుంది. వాళ్లే ఆలోచిస్తుంటారు. మేం బ్రహ్మాండంగా పండుగలు జరుపుకోవాలి, మా కుటుంబం సంతోషంగా ఉండాలని ఏ మహిళ అయినా అనుకుంటుంది. అటువంటప్పుడు ఏ మహిళ కూడా ఏ కొంచెం బాధ పడకుండా ఉండాలనే ఉద్దేశంతో చంద్రన్న సంక్రాంతి కానుకలు గానీ, చంద్రన్న రంజాన్ కానుకలు గానీ, చంద్రన్న క్రిస్మస్ కానుకలు గానీ అన్నింటిని కానుకల క్రింద పేద ప్రజానీకానికి ప్రభుత్వం తరఫున అందజేసిన కారణంగా పండుగలను ఆనందంగా చేసుకునేలాగా చేసినటువంటి ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి గార్రైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందనే విషయాన్ని తెలియజేస్తూ,

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ప్రభుత్వం తరఫు నుంచి ఇన్ని రకాలుగా ఈరోజున మనం మహిళా సాధికారత సాధించే దిశలోనే చేస్తున్నాం. గత ప్రభుత్వాల హయంలో చూసినట్లైతే ఆనాడు కేవలం మహిళా అధికారులను జైలుకు పంపించడం గానీ, అస్మిత లోన్ల పేరుతో మహిళలను మభ్య పెట్టిన కారణంగా అధిక వడ్డీలు చెల్లించలేక ఆనాడు మహిళలు ఆత్మహత్యలు చేసుకుంటూ, ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో 250 కుటుంబాల్లోని మహిళలు ఆత్మహత్య చేసుకున్న కారణంగా ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడిన పరిస్థితులను ఆ రోజుల్లో చూస్తే, ఈరోజున మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకువెళ్లిన కారణంగా లక్షలాది మంది మహిళలు మహిళా సాధికారత సాధించే దిశలో పయనించే విధంగా కృషి చేస్తున్నటువంటి మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: యామినీ బాల గారూ.........

శ్రీమతి బి.యామినీ బాల(శింగనమల): ధన్యవాదాలు అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రమన్నా, మహిళలన్నా, మహిళా సాధికారతన్నా కేరాఫ్ చంద్రబాబు నాయుడు గారు అన్నటువంటిది ఈరోజున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వినిపిస్తున్నటువంటి అంశం. మహిళా సాధికారత అనేటటువంటిది కేవలం ఆర్థికంగా కాకుండా సమగ్ర మహిళాభివృద్ధి అన్నదానికి నాంది పల్కినటువంటి వ్యక్తిగా ప్రపంచ స్థాయిలో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో మంది మహిళల ద్వారా వాళ్లు సాధించినటువంటి విజయగాథలే మనకు ఈరోజున స్ఫూర్తిదాయకం. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా సమాజంలో సగ భాగం ఉన్నటువంటి మహిళలకు స్థానాన్ని కల్పించారు. ఉదాహరణకు చిత్రం ఎంత బాగున్నా ఆ చిత్ర పటం గోడకు తగిలించినప్పుడే, దానికి సరైనా స్థానం ఇచ్చినప్పుడే ఆ చిత్రపటం గోడపైన అందంగా కనిపిస్తుంది. ఆ దిశగా సమాజంలో సగ భాగం ఉన్నటువంటి మహిళలకు పొదుపు అనేటటువంటిది ఒక మ్యాజిక్ లాంటిది. అల్లావుద్దీన్ అద్భుత దీపం లాగా మహిళలకు మణిదీపం లాగా డ్వాక్రా ప్రోగ్రామ్‌ను రూపొందించి గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి మహిళలకు విద్యా, వైద్య మరియు

ఆరోగ్య రంగాల్లోనే కాకుండా నూతనంగా ఆర్థిక ఒరవడులను సృష్టిస్తూ, అవకాశాలు అన్నింటిలో మహిళలకు కల్పిస్తూ ముందుకు తీసుకుపోతున్నటువంటి వైనంలో మహిళలు సాధించినటువంటి ఒక గొప్ప successful story నేను ఈ సందర్భంగా చెప్పాలని అనుకుంటున్నాను. అనంతపురం జిల్లాలోని బుక్కరాయసముద్రం మండలంలో మహిళా సంఘాల ద్వారా ఈరోజున ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. వాళ్లకు ముస్సోరిలో ట్రైనింగ్ ఇస్తే, మహిళా సాధికారత సాధించినటువంటి ఒక మహిళా సంఘం అధ్యక్షురాలు ముస్సోరికి వెళ్లి హిందీ మరియు ఇంగ్లీషు భాషల్లో ఐ.ఎ.ఎస్. మరియు ఐ.పి.ఎస్. అధికారులకు మహిళా సాధికారత గురించి చర్చించడమే successful story క్రింద మనం చెప్పుకోవచ్చు. ఆ మహిళా సంఘం తరఫున సంవత్సరానికి ఒక కోటి రూపాయల turn over క్రింద వారి కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతోంది. అదే దిశగా చేపలు పట్టడం కాదు, ఆకలి అంటే ఒక చేపను అందివ్వడం అన్నది ఆరోజుకు ఆ పూటకు మాత్రమే. అలాంటిది లేకుండా ఆకలి అన్నది ప్రతి పూట, ప్రతి రోజు ఉంటుంది. మహిళలకు అవకాశాలు కల్పించినప్పుడే ఆ ఆకలి తీర్చుకోవడానికి ఆ కుటుంబం గానీ, ఆ మహిళ గానీ ప్రయత్నిస్తుంది. ఆ విధంగా మహిళల్లో మార్పును తీసుకువచ్చి, చేపలు పట్టే విధంగా నైపుణ్యతను దృష్టిలో ఉంచుకుని ఈరోజు మహిళా సంఘాల ద్వారా బ్యూటిపార్లర్లు అయితేనేమి, కంప్యూటర్ సెంటర్స్ అయితేనేమి ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈరోజున డ్రైవర్లుగా మహిళలు శిక్షణను పొందుతున్నారు. మా జిల్లాలోని బుక్కరాయసముద్రం మండలంలో నూరు ఆటోలను మహిళలు కొనుక్కుని స్వయంగా నడపడం జరుగుతోంది. అదే మహిళలు సాధించినటువంటి ఘనతగా మనం చెప్పుకోవచ్చు.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

అదే దిశగా రాష్ట్రం మహిళా సాధికారతను సాధిస్తోంది. సహచర మహిళా ఎమ్మెల్యేలు ఆర్థికపరమైన అంశాల గురించి చాలా మంది చెప్పారు కాబట్టి నేను రాజకీయపరమైన అంశాల గురించి చెప్పాలనుకుంటున్నాను. ఆరోజుల్లో ఆస్థిలో మహిళలకు సగభాగం ఇచ్చి మహిళలకు ఆత్మాభిమానాన్ని, అదే విధంగా మహిళలు కూడా సమాజంలో ఉన్నారనేటటువంటి గుర్తింపు ఇచ్చినటువంటి ఘనత నందమూరి తారకరామారావు గారిది. అదే దిశగా, అదే వజ్ర సంకల్పం వల్ల మహిళల ఒరవడిని మార్చి, అంటే నూతన పద్ధతుల ద్వారా తమలో ఉన్నటువంటి నైపుణ్యతకు పదునుపెట్టడం గౌరవ ముఖ్యమంత్రి గారి వంతు అయింది. రాజకీయరంగంలోనైతే శ్రీమతి కె.ప్రతిభా భారతి గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ గౌరవ సభాపతి గారి స్థానాన్ని కల్పించడం. ఆ ఒరవడిని సృష్టించడం జరిగింది. ఒక ఆలోచన ఒకరి జీవితాన్ని మారిస్తే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన మహిళా లోకం జీవితాలనే మార్చిందని చెప్పవచ్చు.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే, అదే విధంగా శ్రీమతి మీరాకుమార్ గారికి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వంలో పార్లమెంట్‌లో స్పీకర్ స్థానం కల్పించడం జరిగింది. ఆ తరువాత బి.జె.పి. నేతృత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చినా కూడా అదే ఒరవడిగా ఈరోజున శ్రీమతి సుమిత్రా మహజన్ గారు పార్లమెంట్ నందు మహిళా స్పీకర్‌గా రాణించడం జరుగుతోంది. దానికి పునాది మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని, అందుకు కారణం గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారేనని మనం చెప్పుకోవచ్చు. అదే దిశగా ఒక కన్న తండ్రి తమ బిడ్డలను కంటి పాపల్లాగా ఎలా కాపాడుకుంటాడో ఆ విధంగానే ఈరోజున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క మహిళ ఏ వయస్సు వారైనా కూడా పార్టీలకతీతంగా, రాజకీయపార్టీలను ప్రక్కన పెట్టి జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో అని మేం ఎందుకు చెబుతున్నామంటే, మౌలిక వసతుల కల్పన గురించి కూడా ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు పదే, పదే చర్యలు తీసుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి మహిళల్లో కూడా చైతన్యం తీసుకువచ్చి, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింట తెలుగుదేశం పార్టీ తరఫున ప్రభుత్వపరంగా కార్యక్రమాలను అమలుచేస్తూ, దళితవాడల్లో దళిత తేజం కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఆయా కార్యక్రమాల అమలుకు సంబంధించిన కార్యక్రమాల్లో మేం పాల్గొన్నప్పుడు ఎంతో సంతోషం కల్గింది. ఆ కార్యక్రమాల్లో భాగంగా గర్భిణి స్త్రీల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం సంపూర్ణ పోషకాలున్నటువంటి ఆహారాన్ని వాళ్లకు అందించడమే గాకుండా వైద్య పరీక్షలు, అదే వాళ్లు ఎదుర్కొనేటటువంటి అనారోగ్య సమస్యలకు కూడా అత్యంత ఖరీదైనటువంటి వైద్య పరీక్షలను ఉచితంగా అందించడం జరుగుతోంది. ఆ దిశగా ఈరోజున రాష్ట్రంలోని మహిళలు సంపూర్ణ ఆరోగ్య దిశగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్నటువంటి అన్ని అంశాలను కూడా మనం ఒకసారి పరిగణనలోకి తీసుకోవచ్చు. ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళా సంక్షేమం గురించి బడ్జెట్‌లో పెట్టినటువంటి రూ.1000.00 కోట్ల స్త్రీ నిధి ద్వారా, అదే విధంగా నాప్‌కిన్స్ కొనుగోలు నిమిత్తం ఎ.టి.ఎమ్.ల ద్వారా రూ.100.00 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది ఒక బిడ్డ తల్లిగా ఆ కార్యక్రమం యొక్క ప్రాధాన్యత నాకు తెలుసు. అదే దిశగా గ్రామీణ ప్రాంతంలో యుక్త వయస్సు ఉన్నటువంటి బాలికలకలందరికి కూడా ఆయా స్కూల్స్ నందు వాటిని డిస్ట్రిబ్యూట్ చేయడం తద్వారా వాళ్ల ఆరోగ్య పరిస్థితులను పరిరక్షించడం, అందులో భాగంగా బాలికలు ఆ ఐదు రోజులు కూడా వాళ్లు న్యూనతాభావానికి లోను కాకుండా చూసినందుకు, సరైన సమస్యలో పాల్గొనడమే కాకుండా వాళ్లకిచ్చిన అవకాశానికి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే దిశగా ఈరోజు మహిళలకు **9%**, **30%** రాజకీయ అవకాశాలిచ్చి శాసనమండలి, శాసనసభ రాష్ట్ర స్థాయిలో ఉంటే ఈ రెండు హౌసెస్‌లో మా కుటుంబం ఉండటం ఎంతో సంతోషదాయకం. శాసనమండలిలో మా అమ్మ గారైన శ్రీమతి పి. శమంతకమణి గారికి ఎమ్మెల్సీగా అదే ఇంటి నుండి వచ్చిన నాకు ఎమ్మెల్యేగా ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అంటే, ఇక్కడ మహిళలంటేనే ఏదో చూశాం, చేశాం, పోయాం అనేటటువంటి విధానంలో కాకుండా వాళ్లలో ఉన్నటువంటి సమర్థతను బట్టి, వాళ్లలో ఉన్నటువంటి నైపుణ్యతను బట్టి మహిళలకు అవకాశాలు

కల్పించడమనేటటువంటి ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కింది. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి మహిళ ఆరోగ్యవంతురాలిగా ఉండటం, అదే విధంగా బాలబాలికలందరికి కూడా ఈరోజున పాఠశాలల్లో మంచి వాతావరణాన్ని సృష్టించడం జరిగింది. ఎక్కడ చూసినా కూడా పరిశుభ్రత అనే దానికి ప్రభుత్వం పెద్ద పీట వేసి, స్కూల్స్ నందు బయోమెట్రిక్ విధానం ద్వారా ముఖ్యంగా హాస్టల్స్ నందు, గురుకుల పాఠశాలల్లో, కస్తూరిబా స్కూల్స్ నందు కూడా అన్ని విద్యా సంస్థల్లో బయోమెట్రిక్ విధానం ద్వారా ఒక మంచి వాతావరణాన్ని విద్యతోటే మార్పు వస్తుందనేటటువంటిది గమనించినటువంటి వ్యక్తిగా గౌరవ ముఖ్యమంత్రి గారున్నారు. ఒకప్పుడు ఉన్నటువంటి వాతావరణం ప్రస్తుతం రెసిడెన్షియల్ స్కూల్స్ నందు లేదు. వాటిల్లో మంచి వాతావరణాన్ని ప్రభుత్వం నెలకొల్పింది. గతంలో హాస్టల్స్‌కు వెళ్లాలంటే, చేరాలంటే భయపడే విద్యార్థులు ఈనాడు సంతోషంగా వెళ్లేందుకు ఇష్ట పడుతున్నారు. ఈనాడు రాష్ట్రంలోని రెసిడెన్షియల్ స్కూల్స్ అన్ని కూడా ప్రైవేట్ స్కూల్స్‌కు పోటీగా దీటుగా నూతన ఒరవడులు సృష్టించడంలో మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నతంగా ఉన్నారు. ఆ దిశగా ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వృద్ధ మహిళలకు పెన్షన్లు అనేటటువంటివి రాజకీయ కోణంలో కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని చాటి చెప్పిన వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రి గారు. ఈరోజున 65 సంవత్సరాల వయస్సు నిండినటువంటి మహిళలకు ఎక్కువ శాతం వాళ్లకు పెన్షన్ల రూపంలో అందివ్వడం జరుగుతోంది. ఎక్కువగా వితంతువులకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతోంది. మేం గ్రామాల్లోని వాడల్లో, వీధుల్లో తిరుగుతున్నప్పుడు ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొనడం గుర్తించాం. ఎప్పుడైనా ఒక రాజకీయ నాయకుడు గ్రామానికి వచ్చాడంటే, గ్రామ సర్పంచ్ గానీ, వార్డు మెంబర్స్ రావడం గానీ జరుగుతుంటుంది. కానీ, ఈనాడు ఏదో రాజకీయపరంగా గ్రామాల్లో మీటింగ్స్ పెట్టాం, వచ్చామనేది తూ. తూ. మంత్రంగా కాకుండా ఆయా కార్యక్రమాల్లో కూడా ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొని, వాళ్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ద్వారా పొందుతున్నటువంటి ఫలాలను, పలు అంశాలను ప్రత్యేకంగా వాళ్లు ఆయా మీటింగ్స్‌లో చర్చించడమనేది జరుగుతోంది. తద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమనేది కూడా జరుగుతోంది. ఆ పరిణామం చాలా సంతోషదాయకం. ఒక కన్న తండ్రి నీడలో బిడ్డ ఏ విధంగా ఎదుగుతుందో ఆ దిశగా ఈరోజున ఐదు కోట్ల ఆంధ్రుల్లో సగ భాగమైనటువంటి మహిళలమందరం ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు అందించే మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళా సాధికారతను సాధించేటటువంటి ఈరోజున నిండు సభలో ఉన్న ఇంత మంది మహిళలందరు కూడా చాలా చక్కగా మా భావ ప్రకటనకు ఒక చక్కటి అవకాశం కల్పించినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

11.50 AM

అధ్యక్షా, పార్లమెంటు అంటే ఎక్కడో ఢిల్లీకి వెళ్లాలి, ఆ పార్లమెంటులో అవకాశం వస్తుందా అనేది లేకుండా నూతనంగా ఏర్పడిన అమరావతిలో గౌరవ ముఖ్యమంత్రి గారు తల్లికి వందనం కార్యక్రమాన్ని

పాఠశాలల్లో ప్రవేశపెట్టడం ఆరోజు మా తల్లులకు నమస్కరించి తిరిగి తల్లికి వందనం కార్యక్రమంలో మేమంతా పాల్గొన్నాము. ఏదో నామమాత్రంగా కాదు. జన్మనిచ్చినటువంటి తల్లి మనకు నేర్పినటువంటి విద్యాబుద్ధులు, వాటన్నింటికీ కూడా తల్లికి కృతజ్ఞతాభావం, అందులో మహిళలను గౌరవించడం అనేది ముఖ్యమంత్రి గారి ఉద్దేశం. సమాజంలో గొప్ప స్థానాన్ని అందించిన మా మహిళా మణులందరికీ, అదే విధంగా, ప్రపంచస్థాయిలో మీరు నిర్వహించినటువంటి ఉమెన్స్ పార్లమెంట్ సదస్సు నిజంగా ఒక కలికితురాయి అని చెప్పవచ్చు. ఎందుకంటే, నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలోని అమరావతి ముఖ్యపట్టణంలో ఉమెన్ పార్లమెంట్ సదస్సును మూడు రోజులపాటు జరుపుకోవడం, మహిళలంతా చక్కగా ఆ సదస్సులో పాల్గొనడం, విజయవంతమైన స్టోరీలను వినడం, అవరోధాలు ఏర్పడినపుడు అవకాశాలు కల్పించుకుని, విజయపథం వైపు నడిపించిన గాథల గురించి కలయుగాన్ని మన కలల నిజరూపంలో చేర్చుకోవడానికి కావలసినటువంటి ఒక వేదికను, మహిళా స్వరానికి ఒక మంచి అవకాశాన్ని ఇచ్చినటువంటి మీకు కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు మీ అందరి ముందు నిలబడి మహిళా సాధికారత అనే అంశం గురించి చర్చించడానికి నాకున్నటువంటి ఒకే ఒక అర్హత గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన అవకాశాలు. ఎందుకంటే, ఒక మంచి ఇంటికి, ఒక ఉన్నత కుటుంబానికి కోడలిగా వెళ్లి, అనుకోని పరిస్థితులు ఏర్పడినపుడు తిరిగి చదువుకోవడానికి అవకాశం, బి.ఎడ్. చదివినపుడు డిఎస్సీ ద్వారా ఆనాడు సార్ ఇచ్చిన ఉద్యోగం సాధించడం, ఆర్థికంగా ఆనాడు నిలదొక్కుకోవడం ద్వారానే ఎంత ఉన్నప్పటికీ కూడా స్వశక్తిపై మనకున్న అర్హతలను బట్టి నైపుణ్యతను సాధించుకుని జీవితంలో ముందుకు రావడమన్నది నేను నేర్చుకున్నటువంటి పాఠం. అదే దిశగా, గౌరవ ముఖ్యమంత్రిగారు వెన్నుదన్నుగా ఉండి 15 రోజుల్లో అవకాశమిచ్చి కన్నకూతురిలా భావించి 15 సార్లు మా జిల్లాకు ఫోన్‌చేసి ఆ అమ్మాయి ఉద్యోగం వదలుకుని వచ్చింది, ఎలా ఉంది పరిస్థితి, ఏవిధంగా ఉంది అని ఆయన కనుక్కోవడం జరిగింది. అంటే, చిన్నచిన్న అంశాలకు కూడా ఆయన ఎంత ప్రాధాన్యతనిస్తారో చెప్పడానికి ఇదొక సూచికగా గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను, నా కుటుంబ సభ్యులు కూడా సదా రుణపడి ఉన్నాము. 5 కోట్లమంది ఆంధ్రుల్లో సగభాగం అయిన మహిళలకే గాక, ఇంటా, బయటా 90 లక్షల మంది మహిళల్లో మార్పును తీసుకువచ్చి అదేవిధంగా 66 శాతం ఈరోజు మహిళలకు ఇస్తున్నటువంటి వృద్ధాప్య పెన్షన్లు రాష్ట్రప్రభుత్వం నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారు రూపొందించినటువంటి అంశాల ద్వారా ఆర్థికంగా లబ్ధిపొందిన ప్రతి ఒక్క మహిళ ఈ రోజు శిరస్సు వంచి గౌరవ ముఖ్యమంత్రి గారికి నమస్కరిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జైహింద్.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ...

శ్రీమతి పరిటాల సునీతమ్మ(రాప్తాడు): అధ్యక్షా, ఈరోజు మహిళా సాధికారితపై చర్చలో పాల్గొన్నందుకు గౌరవసభ్యులు శ్రీమతి కిమిడి మృణాళిని గారికి, తంగిరాల సౌమ్య గారికి, మీసాల గీత గారికి, యామినీ బాల గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

12.00 Noon

అధ్యక్షా, సాధికారిత అంటేనే మా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ రోజు నేను ఈ సభలో మాట్లాడుతున్నాను అంటే దానికి కారకులు కూడా మా చంద్రన్న అని నేను గొప్పగా చెప్పుకోవాలి. నా ప్రాణం ఉన్నంత వరకు నేను చంద్రబాబు నాయుడు గారిని ఎప్పుడూ గుర్తుంచుకోవా లి. ఏమీ తెలియని అమాయకురాల్ని అయిన నన్ను రాజకీయాల్లోకి తీసుకువచ్చి తరువాత నన్నొక మంత్రి స్థాయిలో ఇక్కడ కూర్చోబెట్టి ఈ రోజు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకంగా నేను ధన్యవాదాలు కూడా తెలియజేస్తున్నాను.

ఈరోజు జనంలోకి ఎక్కడకు వెళ్లినా చంద్రన్న పసుపు కుంకుమ కింద చాలా గొప్పగా మాట్లాడు తున్నారు. చంద్రన్న పసుపు కుంకుమ అంటే ప్రతి ఒక్క పేదవారు మన ఇళ్లలో లెక్కనే ఎవరి ఇళ్లలోనూ అయినా తల్లిదండ్రులు పుట్టింటి నుండి పసుపు కుంకుమ ఇచ్చి అత్తగారింటికి పంపిస్తారు. ఈ రోజు మా చంద్రబాబు నాయుడు గారు మా సార్.. చంద్రన్న పసుపు కుంకుమ ఇచ్చారు అంటే ఎంతో అదృ ష్టంగా ప్రతి ఒక్క మహిళ రూ.6000/- కాదు రూ.8000/- ప్రతి ఒక్క సభ్యురాలుకు కూడా ఖాతాలో పడింది. ఇంకా రూ.2000/- లనుకూడా త్వరలోనే ఇస్తారంటే.. సార్ ఇస్తారనే నమ్మకం భరోసా మాకు ఉంది. తప్పకుండా మాకు సార్ ఇస్తారు.

(ఈ సందర్భంలో సభలో సభ్యులచే చప్పట్లు)

మాకు చంద్రన్న పసుపు కుంకుమ ఇవ్వడం మాకు చాలా ఆనందంగా ఉంది. నాలాంటి వాళ్లు.. నేను కూడా అనుకుంటాను అధ్యక్షా.. చంద్రన్న సారు.. సార్ పసుపు కుంకుమ ఇచ్చినప్పుడు నేను ఆ పసుపు కుంకుమకు నోచుకోలేదు అని అప్పుడప్పుడు నాకు బాధ వేస్తుంటోంది. పసుపు కుంకుమ నా చేతులతో వాళ్లకు ఇచ్చినప్పుడు వాళ్ల ద్వారా పసుపు కుంకుమ నేను తీసుకోలేక పోయాననే బాధ కూడా ఒక మహిళగా చాలా ఆవేదనను కూడా నేను చెందుతుంటాను. ఏది ఏమైనా మా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రోజు చంద్రన్న పసుపు కుంకుమ ఇవ్వడం జరిగింది.

చంద్రన్న బీమా అనేది చాలా వరకు పేద వాళ్లు యాక్సిడెంట్ అయి చనిపోతే కనీసం పుట్టింటిలో వాళ్లు కాని, అన్నదమ్ములు కూడా ఈరోజు మాట్లాడించే వాళ్లు కాదు. ఈ రోజు చంద్రన్న బీమా రూ.5.00 లక్షలు వాళ్లకు అందజేస్తే ఎంతో ఆనందంగా వాళ్లు.. ఆ ఆనందం అనేది.. బాధ ఒక పక్కన ఉంటుంది, ఆనందం అనేది కూడా ఒక పక్క ఉంటుంది. ఎవరన్నా సాధారణంగా మరణం సంభవిస్తే రూ.2.00లక్షలు ఆ కుటుంబానికి అందజేస్తుంటే ఒక పెద్దన్నగా ఒక పెద్దదిక్కుగా మా చంద్రన్న ఉన్నారు మాకు పంపించారు అని ఎంతో ఆనందంగా ఈ రోజు మహిళా సోదరీమణులు అందరూ కూడా అంటు న్నారు. ఈ రోజు పెన్షన్ అధ్యక్షా.. కనీసం ఇంట్లో అక్కా, కొడుకో, కోడలు చూడకపోయినా మా కొడుకు చంద్రన్న ఉన్నారనే భరోసాతో వారు వెళ్లినప్పుడు చాలా ఆప్యాయతగా మాట్లాడిస్తూ చంద్రబాబు నాయుడు గారు చల్లగా ఉండాలని మళ్లీ రాబోయే ప్రభుత్వం కూడా మనదే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితే ఇంకా మాకు మంచి కార్యక్రమాలు కూడా చేస్తారని ప్రతి ఒక్కరిలో కూడా కలుగుతోంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి అదేవిధంగా మా స్పీకరు గారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటు న్నాను.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళా సాధికారిత సాధించాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. జనాభాలో యాభై శాతం మహిళలు ఉన్న ప్పుడు వారియొక్క తెలివితేటలు కాని శక్తి సామర్థ్యాలు కాని ఉపయోగించుకోవాలి. అప్పుడే సమాజంలో అన్నీ విధాలా ముందుకు పోయే అవకాశం వస్తుంది. అయితే తరతరాలుగా మహిళలు పూర్తిగా నిర్లక్ష్యా నికి గురయ్యారు. నేను ఎప్పుడూ చెప్పేవాడిని చిన్నప్పుడు తల్లిదండ్రులపైన పెద్దయితే భర్తలపైన ముస లివాళ్లు అయిన తరువాత పిల్లలపైన ఆధారడుతూ ఒక్కొక్కసారి ఆత్మ గౌరవాన్ని చంపుకుని కూడా బ్రతుకుతున్నారు. అందుకే ఈ రోజు మహిళలు ఒక ఆత్మ గౌరవంతో ముందుకు పోవాలి. ఆత్మ విశ్వాసంతో ముందుకు పోవాలనే ఉద్దేశంతోనే ఈ డ్వాక్రా సంఘాలు పెట్టాం.

చాలా సంతోషం. వీళ్లు చదువుకోని మహిళలు అయితే కామన్ సెన్స్ అయితే చాలా ఎక్కువగా ఉంది. పట్టుదల కూడా వీళ్లల్లో చాలా ఉంది. అందుకే మీరు ఈ రోజు చూస్తే ఈ డ్వాక్రా సంఘాలు దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా బ్రహ్మాండంగా సక్సెస్ అయింది మన రాష్ట్రంలోనే. దానికి కారణం ఒక స్ట్రాంగ్ పౌండేషన్. నేను ఆరోజు కూడా డబ్బులు ఇస్తామని కాకుండా మీరు ఒక సంఘటిత శక్తిగా తయారు కావాలని చెప్పాను. మీరు రూపాయి పొదుపు చేయండి నేను రూపాయి ఇస్తాను ఇదంతా కలిపి మీరే ఖర్చుపెట్టుకోండి అవసరం అయితే మీ మధ్యలోనే వడ్డీకి ఇచ్చుకోండి ఒక వేళ మీరు బయట ఇవ్వాలంటే ఇచ్చుకోండి ఇది గవర్నమెంట్‌లో కోఆపరేటివ్ స్థాయిలో కాకుండా స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకువచ్చాం. దానివల్ల ఈరోజు చాలా బాగా పనిచేస్తున్నారు.

నాయకత్వం మీరు ఒక్కసారి చూస్తే మగవాళ్ల కంటే ఆడవాళ్లు సమర్థవంతమైన నాయకత్వం ఇస్తున్నారు అనడానికి ఈ డ్వాక్రా సంఘాలు ఒక ఉదాహరణ అని మీకు తెలియజేస్తున్నాను.

ఒకటి రెండు పనులు కాదు ఈ రోజు మీరు చూస్తే మొత్తం పనులన్నీ కూడా మీరు చూస్తున్నారు. భరోసా.. ఈరోజు ఎన్‌టీఆర్ భరోసా కింద నలభై ఆరు లక్షల మంది పింఛన్లు తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఎంత సమర్థవంతంగా అంటే ఒకటవ తారీఖు మొత్తం పింఛన్లు ఇచ్చి చాలా మంచి పేరు తెచ్చే పరిస్థితికి వచ్చారు. మరోక పక్కన బీమా. బీమా కార్యక్రమంలో మీరొకసారి చూసినప్పుడు నేను ఒక రూల్ పెట్టి ఒకటి రెండు రోజుల్లో inquest అయిపోవాలి, post-mortem కూడా రెండు మూడు రోజుల్లో అయిపోవాలి 15 రోజుల్లోగా డబ్బులు ఇవ్వాలి, చనిపోతూనే రూ.5000/- అంత్యక్రియలకు ఇవ్వాలి అని చెప్పినప్పుడు ఎంత సిస్టమేటిక్‌గా పనిచేస్తున్నారంటే 50సంవత్సరాల కంటే ముందు చనిపోతే సహజమరణం అయితే రూ.2.00లక్షలు ఇవ్వమంటే పది రోజుల్లో వాళ్లకు రూ.2.00 లక్షలు ఇవ్వగలుగుతున్నారంటే ఇదొక చరిత్ర.

చనిపోయిన వారికి అండగా ఉండటం, చిత్తశుద్ధితో పనిచేయడం చాలా బాగా పనిచేసే పరిస్థితికి వచ్చారు. ఈ రోజు పని కాదు అధ్యక్షా నర్సరీ డెవలప్‌మెంట్ దగ్గర నుండి మధ్యాహ్నం భోజనం దగ్గర నుండి ఈ రోజు డిజిటల్ అసిస్టెన్స్ ఇవ్వడం వీళ్లకే అప్పజెప్పాం. ఆ పని కూడా చేస్తున్నారు. చాలా కార్యక్రమాల్లో ఒక సమర్థవంతమైన నాయకత్వం ఇచ్చారు. నేను అందుకనే అధ్యక్షా మరోప్రక్క ఇళ్లు కానీ, ఇంటి జాగాలు కానీ ఆస్తి ఏది క్రియేట్ చేసినా మహిళల పేరిట క్రియేట్ చేయడం, గ్యాస్ ఇవ్వడం, ఆత్మ గౌరవం పేరుతో మరుగుదొడ్డి కూడా ఇవ్వడం ఇవన్నీ ఇచ్చినప్పుడు వీరు కూడా ఇంకా ఎక్కువగా బాగా పనిచేస్తున్నారు. అదే మాదిరిగా మీరు మొన్న చేసిన ఉమెన్ పార్లమెంటేరియన్ సదస్సు కూడా చరిత్రలో మిగిలిపోతుంది. దాని తరువాతనే మీరు చూస్తే తల్లికి వందనం కూడా తీసుకువచ్చి ప్రజలలో, ప్రతి ఒక్క ఆడపిల్ల పట్ల మహిళల పట్ల గౌరవం పెరగాలి. తల్లిపట్ల గౌరవం పెరగాలనే ఉద్దేశంతో తల్లికి వందనం ప్రారంభించాం .

ఇది మన రాష్ట్రంలో ప్రారంభించిన తరువాత నాకు ఏమాత్రం అనుమానం లేదు భారతదేశానికే ఇది ఆదర్శం అవుతుంది. మనదేశం యొక్క సంస్కృతీ సాంప్రదాయానికి ఇదొక ప్రతీకగా మిగిలిపోతుందని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఇంకొకపక్క సాధికార మిత్ర పెట్టాం నేనొక మెసేజ్ ఇచ్చాను. చాలా తక్కువ సమయంలో దగ్గర దగ్గర 4,70,000 మంది ఈ సాధికార మిత్రలో పనిచేస్తున్నారు. ఇమ్మీడియట్‌గా ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రెగ్యులర్ డిపార్టుమెంట్‌లో ఏమన్నా సమస్యలు ఉంటే ఆ సమస్యలన్నీ కూడా 35 కుటుంబాల్లో పరిష్కారం చేయడానికి చాలా బాగా పనిచేస్తున్నారు. అదే సమయంలో నా ఆలోచన ఒకటే. అధ్యక్షా మహిళాభివృద్ధి ప్రారంభం అయింది తెలుగుదేశం ప్రభుత్వంలోనే మొట్టమొదటి సారిగా ఆస్తిలో సమాన హక్కు తీసుకువచ్చింది మన నాయకుడు నందమూరి తారక రామారావు గారు.

(చప్పట్లు)

12.10PM.

ఇంకొక పక్కన మీరు ఆలోచిస్తే, నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత 33 శాతం one third ఉద్యోగాల్లో, అదేమారుగా చదువు కోసం రిజర్వేషన్లు పెట్టాము. దీనివల్ల అనేక సామాజిక మార్పులు వచ్చాయి. ఏదైతే తరతరాలుగా వచ్చినటువంటి ఈ డౌరీ గాని, వరకట్నం గాని ఇవన్నీ కూడా పూర్తిగా పోయే పరిస్థితి వచ్చింది. వీళ్లకందరికీ, చాలామందికి ఉద్యోగాలు బ్రహ్మాండంగా వస్తున్నాయి. బాగా చదువుకొని ముందుకుపోయే పరిస్థితికి వచ్చారు. ఇది కాకుండా ఈరోజు మహిళల పట్ల హెల్త్ విషయంలో కూడా మనం చాలావరకు ముందుకు వచ్చాం. 35 సంవత్సరాలు వయసు ఉండే వాళ్లందరికీ కూడా మెడికల్ చెకప్ ఇచ్చాం. అదేమారుగా బసవతారకం కిట్ ఇచ్చాం, పిల్లలకు ఎన్‌టిఆర్ కిట్ ఇచ్చాం. తల్లీ – బిడ్డ ఎక్స్‌ప్రెస్ పెట్టాం. అనేక విధాలుగా వీళ్లని ముందుకు తీసుకురావడం కోసం మనం ముందుకుపోతున్నాం. పౌష్టికాహారంలో కూడా ఈరోజు మీరు చూస్తే చాలావరకు, ఈ నాలుగు సంవత్సరాల్లో మహిళా శిశు సంక్షేమం పైన పెద్ద ఎత్తున శ్రద్ధ పెట్టి "అన్న అమృత హస్తం" గాని, "గిరి గోరుముద్దలు" గాని ఇలాంటివన్నీ కూడా తీసుకుని మనం ముందుకుపోయే పరిస్థితి వస్తూ ఉంది. ఈరోజున నేను ఒకటే ఆలోచిస్తున్నాను. కొత్తగా ఆడపిల్లల్ని అన్ని విధాలుగా ఆదుకోవడం కోసం 9వ తరగతి చదువుకునే పిల్లలందరికీ సైకిళ్లు ఇస్తున్నాం. దీనివల్ల చాలా ఉత్సాహం పెరిగింది. ఈ సంవత్సరం నుంచి 8వ తరగతి వాళ్లకి కూడా ఇవ్వాలని నిర్ణయం చేశాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

దీనివల్ల రెండు లాభాలు. ఒకటి, ఆడపిల్లలు చదువు పట్ల ఇంటర్మీడియట్‌కు వెళ్లడానికి ఆసక్తి చూపిస్తారు. లేకపోతే ఆ సమయంలోనే పెళ్లిళ్లు చేసే పరిస్థితి వస్తుంది. రెండవది ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఎప్పుడైతే మగ పిల్లలతో సమానంగా సైకిల్ తొక్కే పరిస్థితి వస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఈ రెండింటికీ కూడా పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే సమయంలో అధ్యక్షా, ఈ పిల్లల్లో ఇంకా చైతన్యం రావాలనే ఉద్దేశంతో ఆడ పిల్లలకు పెళ్లి కానుకను కూడా తీసుకొస్తున్నాము. తల్లిదండ్రుల పైన ఆధారపడే పరిస్థితి కాకుండా చాలామంది పేదవాళ్లు ఉన్నారు. పిల్లలకు పెళ్లిళ్లు చేయాలంటే చాలా బాధపడుతున్నారు, అవస్థ పడుతున్నారు, అప్పులపాలు అవుతున్నారు. అందుకనే ఇక్కడ చూస్తే షెడ్యూల్డ్ తెగలకు, మైనార్టీ సోదరలకు ఇద్దరికీ, మైనార్టీ ఆడపిల్లలకు రూ.50,000 లు చొప్పున, అదేమారుగా షెడ్యూల్డ్ కులాల్లో

ఉండే ఆడ పిల్లలకు రూ.40,000లు చొప్పున, అదేమారుగా వెనుకబడిన వర్గాల్లో ఉండే ఆడ పిల్లలకు రూ.35,000 లు చొప్పున రేపు ఉగాది నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

దానికి కూడా చాలా exercise చేశాము. అందులో కూడా మీరు చూస్తే పెళ్లి కంటే ముందు ఖర్చుకు 20 శాతం ఇవ్వడం, పెళ్లి రోజున, మ్యారేజ్ జరిగే సమయాన ఈ డబ్బులు వాళ్ల అకౌంట్‌లోకి వచ్చే విధంగా చేస్తున్నాం. దీనికి కూడా డ్వాక్రా సంఘాలే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఇవన్నీ చేస్తూనే ఇంకొక పక్కన నేను ఆలోచించేది ఆదాయం పెంచే మార్గం కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది. మహిళలకు పెద్ద ఎత్తున ఒక సాధికారత రావాలని అనుకొంటున్నాం. ఈరోజు మీరు చూస్తే సానిటరీ ప్యాడ్స్ కూడా. BPL Families. ఎవరైతే పేద కుటుంబాలున్నాయో వారందరికీ 1.60 కోటి మంది మహిళలకు రూ.120 కోట్లు ఖర్చుపెట్టి సానిటరీ ప్యాడ్స్ కూడా ఇస్తున్నాము.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

దీనివల్ల చాలామంది చెప్పుకోలేకపోతున్నారు. అవమానంగా భరిస్తున్నారు. అందుకే నాకు అనిపించింది. డబ్బులు రూ.120 కోట్లు కాదు, మహిళలకు ఎన్ని విధాలుగా ఆదుకోవాలనో అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇది కాకుండా మహిళల్ని బేస్ చేసుకుని ప్రతీ ఒక్క కుటుంబానికి నెలకు రూ.10,000 లు ఆదాయం రావడానికి ఆలోచిస్తున్నాం. ఇది ఒక వినూత్నమైన కార్యక్రమం. ఎందుకు నేను ఇక్కడ చెబుతున్నానంటే, ప్రతీ ఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చాం, అభివృద్ధి కార్యక్రమాలు ఇచ్చాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులను పూర్తి చేస్తున్నాం. ఇప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్న మీరందరూ ఆలోచించాల్సింది మహిళలను ఆధారంగా తీసుకుని మీమీ నియోజకవర్గాల్లో, మీ గ్రామాల్లో కనీసం రూ.10,000లు ఆదాయం వచ్చేటట్లుగా చేయగలిగితే inclusive growth rate వస్తుంది. ఆర్థిక అసమానతలను తగ్గించడానికి నాంది పలుకుతుంది. ఈరోజు సంపద సృష్టించడం ఎంత ముఖ్యమో, ఆ సంపద అందరికీ అందుబాటులో పెట్టడం, ప్రత్యేకంగా పేదవారిని పేదరికం నుంచి బయటకి తీసుకురావడం చాలా అవసరం. అలాంటి వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈరోజు ఎస్సీ గాని, ఎస్టీ గాని, బిసి గాని, మైనార్టీ గాని,

కాపు కార్పోరేషన్ గాని, బ్రాహ్మణ కార్పోరేషన్ గాని, ఇందులో ఉండే డబ్బులు గాని, ఇంకొకపక్క ప్రభుత్వంలో ఖర్చు పెట్టే అన్ని డబ్బులు కూడా ఈరోజు నరేగా గాని, లేదంటే మిగిలిన కార్యక్రమాలన్నింటిలో కూడా convergence తీసుకొద్దాం. మీరు శ్రద్ధ తీసుకుంటే రెండు కార్యక్రమాలు మీరంతా చేయాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే మనం వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకుపోతున్నాం. అదే సమయంలో అనీమియా ఎక్కడా ఉండటానికి వీల్లేదు. పౌష్టికాహార సమస్య ఉండడానికి వీల్లేదు. కొంతమంది సరైన తిండి లేకుండా, పిల్లలు ఎదుగుదల లేకుండా పోయే పరిస్థితి వస్తుంది. దీనిని పరిష్కారం చేయాలి. అదే సమయంలో డ్వాక్రా సంఘాలు ఒక శక్తి. 90 లక్షల మంది పనిచేస్తారు. పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఉంది, గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా ఉంది. వీళ్లను ఆధారంగా తీసుకుని ప్రతీ ఒక్క కుటుంబానికి రూ.10,000 లు ఆదాయం రావాలని ఒక కార్యక్రమం పెట్టుకున్నాం. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులందరూ కూడా ఇన్‌వాల్వ్ అయి భవిష్యత్తులో మీ నియోజకవర్గంలో పేదరికం లేని నియోజకవర్గంగా తయారుచేయడంలో మీరు కీలక పాత్ర వహించాల్సిందిగా నేను మిమ్మల్నందర్నీ కోరుతున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ప్రభుత్వం తరఫున సంక్షేమ కార్యక్రమాలు చాలా చేస్తున్నాం. మీరు ఒక విషయం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. పేదవాళ్లకు ఖర్చు తగ్గించడానికి ఎన్ని విధాలుగా ప్రయత్నం చేయాల్నో, 5 కేజీల బియ్యం, 1 కేజి కందిపప్పు, అరకేజి షుగర్ ఇస్తున్నాం, కేంద్రప్రభుత్వం చక్కెరను నిలిపివేసినా ఫర్వాలేదు రూ.250 కోట్లు అదనంగా అవుతుందంటే ఫర్వాలేదు ఇవ్వమని చెప్పి నేను ఆదేశాలు డిపార్ట్‌మెంట్‌కి ఇచ్చానని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అదే సమయంలో పండగ పూట దేశాల్లో ఎక్కడా ఇవ్వకపోయినా సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్ గాని, రంజాన్ తోఫా గాని ఇవన్నీ ఇస్తున్నాము. ఇవి కాకుండా ఎన్‌టిఆర్ భరోసా కింద పెన్షన్ ఇస్తున్నాము. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్స్ మీరు ఒకసారి చూస్తే, కేంద్రప్రభుత్వం 9.20 లక్షల మందికి ఇస్తే దగ్గర దగ్గర మనం 50 లక్షల మందికి ఇస్తున్నాం. వాళ్లు రూ.400 లు ఇచ్చే పరిస్థితిలో ఉన్నారు.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అదేమారుగా ఇంకోపక్కన చూస్తే, ఒకప్పుడు వాళ్లు రూ.400లు ఇస్తే రాజశేఖరరెడ్డి గారి కాంగ్రెస్ గవర్న్‌మెంట్‌లో ఆ రూ.400 లను రూ.200 లు చేసి ఇద్దరికి పెన్షన్లు ఇచ్చి ఆ రూ.200 లకు పెద్ద పెన్షన్ ఇచ్చామని చెప్పుకునే పరిస్థితి నుంచి ఈరోజు ధైర్యంగా పేదవాళ్లకు రూ.50 లక్షలతో రూ.1000 లు ఇస్తున్నాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అదేమారుగా రూ.5 లక్షలు బీమా కింద ఇస్తున్నాం, సహజ మరణానికి రూ.2 లక్షలు ఇస్తున్నాం. పిల్లల చదువుకు డబ్బులు ఇస్తున్నాం. ఇవి కాకుండా పెళ్లి కానుకకు రూ.50,000లు, రూ.40,000లు, రూ.35,000 లు చొప్పున బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇస్తున్నాం. ఇంకొక పక్కన మీరు చూస్తే 75 యూనిట్ల కరెంటు ఉచితంగా ఎస్సీ కుటుంబాలకు, ఎస్టీ కుటుంబాలకు ఇస్తున్నాం. గ్రామాల్లో అంతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండ్లు ఇస్తున్నాం, మరుగుదొడ్లు కట్టిస్తున్నాం, అన్నీ చేస్తున్నాం. ఇవన్నీ చేసిన తర్వాత మంచినీళ్లు ఇస్తాం, మురికి కాలువల నిర్మాణం చేస్తాం, మీరు నాకు చేయాల్సింది, మీ నియోజకవర్గంలో పేదరికం లేని నియోజకవర్గంగా తయారుచేయడానికి కనీసం ప్రతీ ఒక్క కుటుంబం రూ.10,000లు ఆదాయం సంపాదించే విధంగా ముందుకుపోతామని మీరు ఒక ప్రతిజ్ఞ చేసి ముందుకుపోవాల్సిన అవసరం ఉంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

దానికి కావలసిన నిధులు ఇస్తాం, మీరు hand holding ఇవ్వాలి, ట్రైనింగ్ ఇవ్వాలి. దీనికి శ్రీకారం చుట్టాల్సిందిగా నేను కోరుకుంటూ, దీనికి నాయకత్వం వహించేది డ్వాక్రా సంఘాలే. నేను చాలా సంతోషపడుతున్నాను. ఇప్పటికి చాలా పనులు చేశారు. ఈ పని కూడా చేయగలిగితే ప్రపంచానికే ఆదర్శం అవుతుంది. భారతదేశానికి ఇది ఒక మోడల్‌గా తయారవుతుంది. దీనికి మీరందరూ శ్రీకారం చుట్టాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ, నాకొక అచెంచలమైన నమ్మకం ఉంది ఈ డ్వాక్రా సంఘాల పైన. వారి శక్తి పైన, వారి సామర్థ్యం పైన కంటే వాళ్లల్లో పట్టుదల, క్రమశిక్షణ, వాళ్లల్లో ఏదో చేయాలనే తపన ఉంది. ఆ తపన ఉన్నప్పుడు ఏ పనైనా చేయగలుగుతారు. నేను ఒక పిలుపు ఇక్కడ ఇస్తే ఒక గంటలో మళ్లీ చర్చించి సాయంత్రానికి మళ్లీ సమాధానం చెప్పే పరిస్థితి ఉందంటే ఆర్గనైజేషన్‌లో అదీ ఈ ఆర్గనైజేషన్‌కు ఉండే పటుత్వం, చాలా సంతోషం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

వాళ్లమీద అందుకనే ఈరోజు "పసుపు – కుంకుమ" కింద రూ.10,000 లు ఇస్తున్నాం. ఈ రూ.10,000లలో రూ.7,000 లు ఇప్పటికే ఇచ్చాం. ఈ సంవత్సరమే ఆ రూ.2,000 లు కూడా ఇస్తాను. అదే సమయంలో రూ.2,514 కోట్లు వడ్డీ కింద మాఫీ చేశాం. ఇంకా కూడా కొంత ఇవ్వాలి. అవన్నీ ఇస్తాం. ఎంత డబ్బులైనా డ్వాక్రా సంఘాల పైన ఖర్చు పెడితే అది పెట్టుబడి తప్ప, ఏమాత్రం కూడా వృ ధా కాదు. అందుకే మీరందరూ కూడా ఈ సంఘాన్ని అన్ని విధాలా ప్రోత్సహించవలసిందిగా మరొక్కసారి కోరుకుంటూ, ప్రోత్సహిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: Tea break for 10 minutes.

(Then the House adjourned Tea Break at 12.20 p.m.)

12.30 PM

(స్వల్ప విరామానంతరం తిరిగి సభ మధ్యాహ్నం గం.12.33 ని.లకు సమావేశమైనది)
(గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ : నౌ జీరో అవర్, లలిత కుమారి గారూ... రాధాకృష్ణ గారూ.

(శ్రీమతి కోళ్ల లలిత కుమారి సభలో లేనందున తదుపరి సభ్యులను పిలవడం జరిగింది)

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ(తణుకు) : ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మా నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ బ్రిడ్జీలు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ప్రయాణికులు వెళ్లడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. దాదాపు ఎనిమిది బ్రిడ్జీలున్నాయి. వీటిల్లో ముఖ్యంగా వీరభద్రాపురం వద్ద గోస్థని కాలువపై ఉన్న వంతెన, మండపాక–వరిగడ్డ మార్గంలో ఉండే వంతెన, కొమ్మర–ముప్పర్తిపాడు మార్గంలో ఉండే వంతెన, ఆరవల్లి–కంచుమర్రి మార్గంలో ఉండే వంతెన, ఎల్లన్నపురం–వేండ్రాపురం వైపు వెళ్లే వంతెన, అత్తిలి–ఆలంపురం రోడ్డులో బల్లిపాడు వద్ద ఉండే వంతెన, వేండ్రవారిపాలెం, కాకిలేరు, పెనుగొండ మధ్య ఉన్న వంతెనలు పూర్తిగా కూలిపోయే పరిస్థితుల్లో ఉన్నాయి. కొన్నిసార్లు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. దీనిపై అధికారులు ఎవరూ స్పందించడం

లేదు. దీనిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని వెంటనే మంజూర్లు ఇప్పిస్తే ప్రయాణికులు ఇబ్బందులను అధిగమించడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను అధ్యక్షా. ఆర్ అండ్ బి మినిష్టర్ గారితో చెప్పి వెంటనే పరిష్కరిస్తాం.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణా రెడ్డి గారూ.

శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి (అనపర్తి): ధన్యవాదాలు అధ్యక్షా, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయి. అనేక మంది వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ సోలార్ విద్యుత్‌ను ఇవ్వాలని, ప్రభుత్వం ఇవ్వని పరిస్థితి పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 16 రాష్ట్రాలలో 16 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నప్పటికీ దాదాపు 2,09,384 ఉచిత విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ ఎన్‌టీఆర్ జలసిరి క్రింద మార్చాలని ప్రభుత్వ ఆలోచన. అయినప్పటికీ మెట్ట ప్రాంతంలో గానీ, అప్‌ల్యాండ్ ఏరియాల్లో గానీ 400 మీటర్లకు దిగువన వాటర్ ఉన్న పరిస్థితుల్లో దానిని ఎన్‌టీఆర్ జలసిరి క్రింద చేపట్టడం సాధ్యపడని పరిస్థితుల్లో ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను అధ్యక్షా. విద్యుత్ శాఖా మంత్రి గారితో చెప్పి పరిష్కరిస్తాం.

మిస్టర్ స్పీకర్ : లలిత కుమారి గారూ.

శ్రీమతి కోళ్ల లలిత కుమారి(శృంగవరపుకోట): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రజా ఆరోగ్యానికి, విద్యకు గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద పీట వేసిన నేపథ్యంలో నా నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్

కాలేజికి మంజూరు కోరుతున్నాను. గతంలో కూడా తమరి దృష్టిలో పెట్టడం జరిగింది. నా నియోజకవర్గం ఐదు మండలాల్లో రెండు మండలాలకు మాత్రమే జూనియర్ కాలేజీ ఉంది. 40,000 జనాభా ఉన్న జామి మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మంజూరు చేయమని తమ ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుకుంటూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నియోజకవర్గానికి వచ్చినపుడు కూడా మాట ఇవ్వడం జరిగింది. దయచేసి, పెద్దమనస్సుతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు, సంబంధిత మంత్రవర్యులు మంజూరు చేయమని జామిలో జూనియర్ కాలేజీ మంజూరు చేయమని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు ః ఈమధ్య కొత్త కాలేజీలు ఇవ్వడం లేదు అధ్యక్షా. ఇచ్చేటప్పుడు మేడం గారు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా చర్య తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ ః శంకర్ గారూ.

శ్రీ జి.శంకర్(తంబళ్లపల్లె)ః ధన్యవాదాలు అధ్యక్షా, చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం అత్యంత వెనుకబడిన నియోజకవర్గం, కర్నాటక బార్డర్‌లో ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ మధ్యనే నియోజకవర్గానికి వచ్చినపుడు 30 బెడెడ్ హాస్పిటల్‌ను రూ.4 కోట్లతో మంజూరు చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. గౌరవ మంత్రి గారు వచ్చి దీనిని శంఖుస్థాపన చేశారు. ప్రజలందరూ చాలా సంతోషించారు. ఎందుకంటే మూడు మండలాల ప్రజలు హాస్పిటల్‌కు పోవాలంటే అటు కర్నాటకలోని చింతామణికి పోవాలి లేదంటే తిరుపతికి పోవాలి. అటువంటి తరుణంలో మా ప్రాంతానికి 30 బెడెడ్ హాస్పిటల్ వచ్చింది, మాకు అన్ని సౌకర్యాలు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇచ్చారని చాలా సంతోషించారు. స్టాఫ్‌ను అలోకేషన్ చేయలేదు. డాక్టర్లు ఒక్కరు కూడా లేరు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ద్వారా Surgeon, Gynaecologist, Paediatricians, Doctors, Staff and equipments ఇవ్వాలని నేను ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాం.

మిస్టర్ స్పీకర్ ః శేషారావు గారూ.

శ్రీ బూరుగుపల్లి శేషారావు(నిడదవోలు)ః థాంక్యూ అధ్యక్షా. నా నియోజకవర్గం మీదుగా ఒక రోడ్డు వెళుతుంది అధ్యక్షా. ఇందులో 34/4 కిలోమీటర్ దగ్గర ఒక బ్రిడ్జి, తరువాత మరొక బ్రిడ్జి Godavari Western Canal పై ఉంది. యాక్చువల్‌గా రాత్రి ఒక బ్రిడ్జి కూలిపోయింది. రెండో బ్రిడ్జి కూడా ఏదో ఒక క్షణంలో కూలిపోవచ్చు. రాత్రి కూలిపోయిన బ్రిడ్జిని ముందుగానే ఐడెంటిఫై చేసి మొన్న మూడు రోజుల క్రితం నేను ఊరికి వెళ్లినపుడు చూసి ట్రాఫిక్‌ను డైవర్ట్ చేసి క్లోజ్ చేశాం. దానివల్ల ప్రమాదం బారి నుంచి తప్పుకోగలిగాం. రెండో బ్రిడ్జి గురించి ఇబ్బంది ఉంది. వెంటనే రెండు బ్రిడ్జీలకు Bailey Bridge వేసి రెండో బ్రిడ్జిపై కూడా ట్రాఫిక్‌ను డైవర్ట్ చేసుకొని ఆ రెండు బ్రిడ్జీలు వెంటనే మంజూరు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

12.40PM

శ్రీ బూరుగుపల్లి శేషారావు ః (కం) ఇది చాలా ఇంపార్టెంట్ బ్రిడ్జి. మాతేరు ప్రక్కలంక రోడ్డు మీద ఇది నర్సపూర్ నుంచి పోలవరం దాకా వచ్చే రోడ్డు. ఇటు తాడేపల్లిగూడెం నుంచి నిడదవోలు మీదుగా రాజమండ్రి వెళ్లేటువంటి రోడ్డు కూడా ఉంది. దీని పైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఎంచేతంటే దీనిపైన ఏదైనా ప్రమాదం గనుక జరిగితే ప్రాణ నష్టం మరియు ఆస్థినష్టం జరిగే ప్రమాదముంది. కాబట్టి తక్షణమే దీనిపైన చర్యతీసుకొని మంజూరు ఇప్పించవలసిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడుః ఆల్‌రెడీ ఎమ్మెల్యేగారు నా దృష్టికి తీసుకురావడం జరిగింది తప్పనిసరిగా టేకప్ చేస్తాం.

శ్రీ. ఫిలిప్ సి.టోచర్(నామినేటెడ్)ః శ్రీకాకుళంకి నేను టూర్‌కి వెళ్లినప్పుడు క్రిస్టియన్ కాలనీలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫీసు లేదు.

(ఆసందర్భంలో ప్యానల్ చైర్మన్ శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి గారు అధ్యక్ష్య స్థానంలో ఉన్నారు)

విజయనగరం నుంచి ఈ.డీ. గారు వారంలో ఒకరోజు వస్తారు. ఒక గంటో రెండు గంటలో ఉండి వెళ్లిపో తారు. మైనారిటీలకు చాలా ప్రాబ్లం అవుతోంది. శ్రీకాకుళంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫీసుని ఎస్టాబ్లిష్ చేయాలి. ఎందుకంటే ఈ బడ్జెట్‌లో క్రిస్టియన్స్‌కి ముఖ్యమంత్రిగారు ఎక్కువ అమౌంట్స్ కేటా యించారు. దాని గురించి శ్రీకాకుళంలో మైనారిటీ ఆఫీసుని ఎస్టాబ్లిష్ చేస్తే మైనారిటీలకు చాలా సహాయకారిగా ఉంటుంది. అదే మా కోరిక ధన్యవాదాలు.

ప్యానల్ చైర్మన్ ఃమినిస్టర్ గారూ.

శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడుః అధ్యక్షా, ఈ సబ్జెక్టు ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు. తప్పనిసరిగా సిఎం గారితో మాట్లాడి పరిష్కార మార్గం ఆలోచిస్తాం.

శ్రీ బండారు మాధవనాయుడు(నరసాపురం)ః అధ్యక్షా, మా నర్సాపురం నియోజకవర్గంలో ఎక్క డైతే creeks ఉన్నాయో దానికి అనుకున్నటువంటి పొలాలు తరచూ సాల్ట్ వాటర్‌తో మునిగిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా అటు బియపుటిప్ప, వేములదీవి, పెరుపాలెం, కాళీపట్నం, రామన్నపాలెం ఆప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లోని పొలాలన్నీ కూడా తరచూ మునిగిపోతూ ఉన్నాయి. దానికి కారణం అక్కడ creeks ఉన్న out flow sluice లు అన్ని కూడా డ్యామేజీ అవడం. అదేవిధంగా అక్కడున్న షట్టర్స్ పూర్తిగా డ్యామేజీ అవ్వడం వల్ల తరచూ సాల్ట్‌వాటర్ పంట కాలువల్లోకి వచ్చి పంట కాలువల ద్వారా ఆ పొలాలన్ని కూడా మునిగిపోయి బాగా డ్యామేజీ అవుతున్నాయి. అందువల్ల రైతులు తీవ్రమైన నష్టానికి గురవుతున్నారు. దీనికి సంబంధించి conservation department అదేవిధంగా డ్రైనేజీ డిపార్ట్ మెంట్ సమర్థవంతంగా పనిచేయాల్సినటువంటి విషయం ఉంది. నర్సాపురం నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయం ఆధారితమైనది కాబట్టి వ్యవసాయం పైన ఆధారపడాల్సినటువంటి రైతాంగం కాబట్టి దాని వల్ల నష్టపోతున్నారు. అంతేగాకుండా కొత్తకాయల దిబ్బ దగ్గర దర్పరేవు డ్రైన్ మీద కట్టాల్సిన అవుట్ ఫాల్ స్లుయిస్ కూడా తక్షణమే కట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్యానల్ చైర్మన్ ః మినిస్టర్ గారూ.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాం. తప్పనిసరిగా తగు చర్యలు తీసు కుంటాం.

ప్యానల్ చైర్మన్ ఃనారాయణ మూర్తి గారు.

శ్రీ పులపర్తి నారాయణ మూర్తి(పి.గన్నవరం)ః అధ్యక్షా, ధన్యవాదాలు 2013-14వ సంవత్సరంలో మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన ముఖ్యమంత్రిగారు ఆనాడు పాదయాత్ర చేసినప్పుడు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆ కార్యక్రమంలో ఎస్సీగానీ, బీ.సీ.గానీ, ఎస్టీగానీ రిజర్వేషన్ మరియు కార్పొరేషన్ ప్రకారంగా అందరికీ మనం సమన్వయం చేస్తామని చెప్పడం జరిగింది. ఆనాడు కాపుల్లో, రెడ్డిల్లో, బ్రాహ్మణుల్లో ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి నేను కార్పొరేషన్స్‌ని ఏర్పాటు చేస్తామని ఆనాడు మ్యానిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. అదేవిధంగా మనందరికీ కూడా అక్కడున్న ఆర్థిక పరిస్థితులు చూసి కాపులకు మరియు బ్రాహ్మణులకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మరి అప్పటి నుంచి కాపు విద్యార్థులకు, బ్రాహ్మణ విద్యార్థులకు మనం స్కాలర్‌షిప్పులు ఇవ్వడం కూడా జరిగింది. ఈ నాలుగు కులాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. వారికి కూడా ఈలోన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో సుమారుగా జిల్లాకి 523మందికి లోన్లు ఇవ్వడం జరిగింది. ఆ కులాల ప్రకారంగా వైశ్య, చౌదరి, క్షత్రియ, రెడ్డి కులానికి... ఈ నాలుగు కులాలకి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వమని ప్రభుత్వం తరపు నుంచి ఆర్డరు రావడం జరిగింది. అలాగే నియోజకవర్గానికి కూడా సుమారుగా 32మందికి ఈ ఆర్థిక సహాయం చేయమని వచ్చింది. కానీ 32మందికి కూడా మనం ఇవ్వడం జరుగుతుంది. మనం ఇచ్చే కాపులకు, రెడ్లకు, బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏవిధంగా అయితే ఇచ్చామో అదేవిధంగా వైశ్య, చౌదరి, క్షత్రియ, రెడ్డి కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ నాలుగు వైశ్య, చౌదరి, క్షత్రియ, రెడ్డి కులాలకు లోన్లు ఇచ్చాం కానీ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు. తమరి ద్వారా ఆ నాలుగు కులాలను ఆదుకునేందుకు ప్రభుత్వం నుంచి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాం. తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటాం.

ప్యానల్ చైర్మన్ ః వెంకటేష్ గారు

శ్రీ పెందుర్తి వెంకటేష్(రాజానగరం) ః అధ్యక్షా, ధన్యవాదాలు. మా జిల్లా వాసిగా స్పీకర్ స్థానంలో కూర్చున్నప్పుడు అధ్యక్షా అని మిమ్మల్ని పిలిచే అవకాశం మాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ఈరాష్ట్రంలో ఆర్టీసి లాభాల బాట పట్టింది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఆర్టీసికి సరైన లాభాలు రావడం లే దని RTC బస్సులను ఆపడం జరిగింది. దీనివల్ల మారుమూల గ్రామాలు ఎక్కువగా ఎఫెక్టు అయ్యే పరిస్థితికి వచ్చింది. ఎక్కడైతే ఈ బస్సులు ఆగాయో ఆ ప్రాంతాల్లో ఆటోల మీద

ప్రయాణం చేస్తుంటే ఆ ఆటో చార్జీలు రెట్టింపు చేయడం జరుగుతుంది. వాటిని కట్టడి చేయడానికి కనీసం ప్రతీ గ్రామానికి ఒక ట్రిప్ అయినా ఉదయం ఒకటి, సాయంత్రం ఒకటి ప్రతి గ్రామానికి వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, అదేవిధంగా విద్యార్థులు 12సంవత్సరాల లోపు బాలబాలికలకు ఉచితంగా ప్రయాణం చేయడానికి అవకాశం కల్పిస్తున్నారు. డిగ్రీ చదువుకునే బాలురకు కూడా ఉచిత పాసులు కల్పించి ఆర్టీసిలో ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కనీసం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు అలాగే ఇంటర్మీడియట్ కాలేజిల్లో చదివే బాలుర్లకి ఆ అవకాశం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాం. తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటాం.

ప్యానల్ చైర్మన్ ః సుబ్బరాజు గారూ.

శ్రీ దాట్ల సుబ్బరాజు(ముమ్మిడివరం)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మా ముమ్మిడివరం నియోజకవర్గం గోదావరి తీర ప్రాంతం కావడం వల్ల ఫ్లడ్ బ్యాంక్ సుమారు 70కిలోమీటర్లు ఉంది. ఆరోజు తెలుగుదేశం ప్రభుత్వం స్వర్గీయ జిఎంసి బాలయోగి గారి సమయంలో ఆ ఫ్లడ్ బ్యాంక్ అంతా కూడా ఆధునికీకరణం చేయడం జరిగింది. అది పూర్తిగా శిధిలావస్థ పరిస్థితికి వచ్చింది. దానిని ఇరిగేషన్ మినిస్టర్ గారి దృష్టిలో ఆల్‌రెడీ పెట్టాం. ఈ సభ ద్వారా మంత్రిగారికి చెప్పి దానిని ఇమ్మిడియట్‌గా రిపేరు చేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లతాం.

ప్యానల్ చైర్మన్ ః రామానాయుడు గారూ.

డా.నిమ్మల రామానాయుడు(పాలకొల్లు) ః అధ్యక్షా, మా పశ్చిమ గోదావరి జిల్లాలో గత పది పదిహేను సంవత్సరాల నుంచి ఈ గోదావరి డెల్టా ప్రాంతానికి సంబంధించి రెండో పంట రబీకి నీటిఎద్దడికి గురవుతోంది. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నీటి ఎద్దడి వచ్చినప్పుడు పూర్తిగా క్రాప్ హాలిడే గానీ లేదా పాక్షికంగా క్రాప్ హాలిడే గానీ ఇచ్చి ఆరోజు ఉన్న కాంగ్రెస్ నాయకులు ఏసీ రూంలో, ఏసీ కారుల్లో తిరిగేటువంటి పరిస్థితి ఉండేది. కానీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి ఆలోచన మేరకు ఏదైతే ఈరోజు రైతు తన మొదటి పంట సార్వాలో పెద్దగా చేతికి వచ్చేదేమి ఉండదు. కాబట్టి

రెండో పంట రబీకి 10బస్తాలు మిగిలే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతోటి రెండవ పంట రబీకి ఎంత కష్టమైన ఇబ్బంది అయినా సరే నీరు తెచ్చి పంట పండించాలనే ఆలోచనతో మరి ఈరోజు సాగుకి ముందుకు వెళుతున్నాం. మరి అటువంటి పరిస్థితుల్లో ఏదైతే వంతుల వారి విధానాన్ని సమగ్రంగా పాటిస్తూ ఇటు అధికారులు గానీ అటు ప్రజాప్రతినిధులు గానీ మరి ఏటి గట్టుల మీద, కాలవ గట్టుల మీద, చేల గట్టుల మీద తిరుగుతూ ఉన్నటువంటి కొద్ది సాగునీరుని కూడా ఆఖరి పొలం వరకు ఆఖరి రైతు వరకు అందించడానికి మేమందరం కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి సాయంతో ప్రయత్నం చేస్తున్నాం. అయితే గత పది రోజుల నుంచి ఆ గోదావరి ఇన్‌ఫ్లో తగ్గిపోవడం అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారి కృషి వలన వస్తున్నటువంటి సీలేరు, బలిమేరుల్లో నీరు తగ్గిపోయి పరిస్థితుల్లో సాగునీరు ఎద్దడిని డెల్టాలో ఎదుర్కొంటూ ఉన్నాం.

మ.12.50

ముఖ్యంగా ఈరోజు వరి పంట పొట్టదశలో, ఈనిక దశలో ఉంది కాబట్టి తప్పకుండా నీరు అవసర ముంది. ఇప్పటివరకు ఎకరాకు ఇరవై నుంచి ఇరవై అయిదు వేల రూపాయలు రైతులు పెట్టుబడి పెట్టారు. కాబట్టి సాగునీటి అవసరాలను గుర్తించాలి. ప్రస్తుతం 4,500 క్యూసెక్కుల నీరు పశ్చిమగోదావరికి అవసరముంది. కానీ 4,000 క్యూసెక్కులు ఇస్తున్నామని చెబుతున్నారు కానీ 3,700, 3600 క్యూసెక్కులు కూడా రావడంలేదు. దానివలన సరైన నీటిమట్టం లేక ఎత్తు ప్రాంతాలకు నేరు చేరడంలేదు. కాబట్టి దయచేసి ఈ విషయాల మీద మంత్రిగారు శ్రద్ధ చూపించాల్సిన అవసరముంది. నిన్న పశ్చిమ గోదావరి జిల్లా శాసనసభ్యులం వెళ్లి ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ఉభయ గోదావరి జిల్లాలకు అవసరమైన సాగునీటిని అందించడానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాబట్టి మంత్రివర్యులు, సాగునీటి శాఖాధికారులు ప్రతి రోజు వెయ్యి క్యూసెక్కులు అదనంగా పది రోజులపాటు ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాను.

శ్రీ కాగిత వెంకటరావు(పెడన): అధ్యక్షా, ముందుగా ప్యానల్ స్పీకర్‌గా అధ్యక్షస్థానంలో కూర్చున్న మీకు నమస్కారాలు తెలియజేస్తున్నాను. గోగిలేరు డ్రెయిన్‌పైన వంతెనకోసం ముఖ్యమంత్రిగారికి వినతి పత్రం అందిస్తే వారు ఎండార్స్‌చేసి శాంక్షన్ చేయమని కింది స్థాయికి పంపించారు. కానీ ఉన్నతాధికారుల దగ్గర ఆ వినతిపత్రం పెండింగ్‌లో ఉంది. జలవనరుల శాఖ మంత్రిగారికి కూడా నేను చెప్పాను.

కాబట్టి దానిని వెంటనే కిందకు పంపించి దానిమీద చర్యలు తీసుకుని ఆ వంతెన నిర్మించడానికి అవకాశం కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాను.

శ్రీ ఎస్.వి.మోహన్‌రెడ్డి(కర్నూలు)ః అధ్యక్షా, రాయలసీమలో గత 50రోజుల నుంచి న్యాయవాదులు కోర్టులు బహిష్కరించి హైకోర్టును రాయలసీమలో పెట్టాలని ధర్నాలు చేస్తూ రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. రాయలసీమలో న్యాయవస్థ చాలావరకు స్తంభించింది. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలు నుంచి రాజధానిని హైదరాబాదుకు మార్చినపుడు మరలా రాష్ట్రం ఏమైనా విడిపోతే కర్నూలులోనే రాజధాని పెట్టలేని పరిస్థితి వస్తే హైకోర్టును రాయలసీమలోని కర్నూలులో పెట్టాలని శ్రీభాగ్ ఒడంబడికలో ఉంది. హైకోర్టును పెట్టలేకపోయినచో కనీసం హైకోర్టు బెంచ్‌నైనా రాయలసీమలోని కర్నూలులో పెట్టాలని కోరుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు సానుకూలంగా ఉన్నారని మాకు సంకేతాలున్నాయి. కాబట్టి రాయలసీమలోని కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటుచేస్తున్నామని ప్రభుత్వంనుంచి ప్రకటన చేస్తే రాయలసీమ వాసులంతా సంతోషిస్తారు. న్యాయవాదులు కూడా రిలే నిరాహారదీక్షలు మానుకొని కోర్టులకు హాజరై మరలా న్యాయవ్యవస్థ రాయలసీమలో గాడిలో పడే అవకాశం ఉంది కాబట్టి దీనిపై ప్రభుత్వం కొద్దిగా ప్రత్యేకంగా ఆలోచించి ప్రభుత్వంనుంచి ఒక నిర్ణయం ప్రకటించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంది. నేను విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాను.

శ్రీ ఎ.సత్యప్రసాద్(రేపల్లె)ః అధ్యక్షా, మా రేపల్లె మునిసిపాలిటీ తాగునీటికి సంబంధించినది. ఈ సభలో నేను రెండోసారి ఈ ప్రస్తావన తీసుకొస్తున్నాను. మా మునిసిపాలిటీలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లోని ఒక గోడ కుంగిపోయి పడిపోయింది. దానిలో ఎక్కువ నీరు నిల్వచేయలేకపోతున్నాం. గౌరవ మంత్రి నారాయణగారు వచ్చి చూసి ఒక కమిటీని వేశారు. ఐఐటివారు వచ్చి పరిశీలించి రూ.14కోట్లతో డిపిఆర్ తయారుచేసి పంపించారు. ఈఎన్‌సి గారితో మాట్లాడినపుడు 24 గంటలలో మంజూరు చేస్తానని చెప్పారు. కానీ ఆ 24 గంటలలోనే ఎసిబి దాడిలో పట్టుబడ్డారు. ఆ తరవాత ఎవరూ ఇంతవరకు ఈ విషయమై చర్యలు తీసుకోలేదు. వెంటనే డిపిఆర్ ప్రకారం నిధులు మంజూరుచేసి పని ప్రారంభించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గుంటూరులో కలుషిత నీరు వస్తున్నట్లు మా మునిసిపాలిటీలో కూడా కలుషిత నీరు కుళాయిలలో వస్తుంది. కాబట్టి డ్రెయిన్లలో ఉన్న నీటిపైపులను మార్చి ప్రత్యేకమైన వాటర్ లైన్లు వేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియ జేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాను.

శ్రీ శ్రీరాం రాజగోపాల్(జగ్గయ్యపేట): అధ్యక్షా, మా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని కంచర్ల వేదాద్రి ఎత్తిపోతల పథకం పైపులను విస్తరించి సమీప గ్రామాలలో కొనకంచి, గౌరవరం, నవాబ్‌పేట, పోచంపల్లి చెరువులు నింపాలి.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

అందుకు అవసరమైన నిధులు కేటాయించి ఆ గ్రామాలలోని వ్యవసాయ భూములను సాగునీరిచ్చేందుకు, అదే విధంగా భూగర్భజల మట్టం పెరిగే అవకాశం ఉంది కాబట్టి పైపుల విస్తరణకు నిధులు కేటాయించాలని కోరుతునాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్టణం – ఉత్తరం): అధ్యక్షా, ఇదివరకు ప్రభుత్వం జీవోఎంఎస్ నం.56 తేది.5.2.2011మునిసిపాలిటీలలోని కల్యాణ మండపాల లీజు విషయంలో పది శాతం లీజు పెంచాలని నిర్ణయించారు. తరువాత విశాఖపట్నంలో భూముల విలువ బాగా ఎక్కువై వారు లీజు చెల్లించకపోవడంతో ప్రభుత్వం, జీవీఎంసీ వారిని ఖాళీ చేపించాలని ప్రయత్నిస్తే వారు ఖాళీ చేయడంలేదు. పది శాతం ధర చాలా ఎక్కువ ధరతో ఉంది. జీవీఎంసి నోటీసు ఇస్తే లీజుకు తీసుకున్నవారు కోర్టుకెళ్లి స్టే తెచ్చుకొని లీజు కొనసాగిస్తున్నారు. కొన్నిచోట్ల ఖాళీ షాపుల కింద ఉన్నాయి. ఈ విషయంలో కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని తగిన జీవో ఇచ్చి లాంగ్ టర్మ్‌నుంచి కొనసాగుతున్న లీజులను రద్దుచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాను.

శ్రీమతి వంతల రాజేశ్వరి(రంపచోడవరం): అధ్యక్షా, మా రంపచోడవరం నియోజకవర్గంలో 95శాతం గిరిజనులున్నారు. వారికి ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా రెవెన్యూ, అటవీశాఖాధికారులు కలిపి వారు సాగుచేస్తున్న భూములను జాయింట్ సర్వే చేయాలి. జాయింట్ సర్వే సరిగా చేయకపోవడంవలన అక్కడ గిరిజన రైతులందరూ పట్టాలున్నా రుణాలు పొందలేకపోతున్నామని ఇబ్బందిపడుతున్నారు.

కాబట్టి అటవీభూములను సాగుచేసుకుంటున్న గిరిజనుల భూములను జాయింట్ సర్వే చేయించి వారికి త్వరితగతిన పట్టాలు జారీచేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాను.

శ్రీ వి.వి.శివరామరాజు(ఉండి): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలోని కొల్లేరు సరస్సును మా ప్రాంతానికి ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లు ఉన్నాయి. కొల్లేరు అభయారణ్యం కావడంతో అటవీ శాఖాధికారులు ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లకు మరమ్మతులు చేయనివ్వడంలేదు. దానితో ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోకు ఇబ్బందిగా ఉంది. కాబట్టి సంబంధిత మంత్రివర్యులు అనుమతించి వేసవి కాలంలో పనులుచేసుకోవడానికి అనుమతించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. దీనిమీద జిల్లాలో కొంత ప్రయత్నం జరుగుతున్నది. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాను.

1.00 PM

MR.SPEAKER: Zero Hour is over.

Now, third day discussion on Budget. Arimilli Radha Krishna garu.

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ(తణుకు): అధ్యక్షా, 2018-19 బడ్జెట్‌పై సాధారణ చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ, ఈరోజు రాష్ట్రంలో 10వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికశాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారికి అభినందనలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు తరచూ ప్రతీ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మార్చుకోవాలని చెబుతారు. రాష్ట్ర విభజన జరిగి ఎన్నో ఇబ్బందులున్న ఈ రాష్ట్రంలో, రాష్ట్ర విభజన సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకుని కేవలం రెండు సంవత్సరాల్లోనే ఇటువంటి అత్యుత్తమమైన అసెంబ్లీ భవనాన్ని, సెక్రటేరియట్‌ను నిర్మించుకున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల్లో కూడా రెండంకెల అభివృద్ధి సాధిస్తూ ఈరోజు బడ్జెట్‌లో కూడా దానికి అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ, ప్రజల ప్రయోజనాలు కాపాడే విధంగా, ప్రతీ కుటుంబం పేదరికాన్ని గెలిచే విధంగా, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా ఈ బడ్జెట్‌లో ఉన్న అంశాలన్నీ ప్రతిబింబిస్తున్నాయి.

అధ్యక్షా, బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన పలు అంశాల్లో ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాలు తీసుకుంటే ఎవరైతే ఎస్సీ, బి.సి. యువతులున్నారో వారికి పెళ్లి కానుకగా ఈరోజు బడ్జెట్‌లో ప్రత్యేకమైన కేటాయింపులు చేయడం జరిగింది. ఈరోజు ఎంతో మంది పేదలు పెళ్లిళ్లు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. రాబోయే ఉగాది వారి జీవితంలో కొత్త మార్పు తీసుకుని వస్తుంది. ఉగాది నుంచి ప్రతీ ఒక్క ఎస్సీ యువతికి రూ.40,000, బి.సి.యువతులకు రూ.35,000 బడ్జెట్‌లో కేటాయించడం, మైనారిటీలకు ఏదైతే దుల్హన్ పథకం ఉందో దానికి అనుగుణంగా రాష్ట్రంలోని ప్రతీ యువతికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా బడ్జెట్‌లో కేటాయించడం చాలా సంతోషం. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు బి.సి.స్టడీ సర్కిళ్ల ద్వారా గతంలో కేటాయించిన రూ.1732 కోట్లకు గాను ఈరోజు రూ.2200 కోట్లు కేటాయించడం జరిగింది. దీనిద్వారా దాదాపుగా 2,50,000 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు. కాపు, ఈబీసీ ఈ రెండు వర్గాలకు రూ.400 కోట్ల నుంచి రూ.700 కోట్లకు పెంచి కేటాయింపులు చేయడం జరిగింది. ప్రతీ విద్యార్థి వారి కుల, మతాలకు అతీతంగా, వారి ఆర్థిక పరిస్థితికి అతీతంగా చదువుకోవాలనే ఉద్దేశంతో ఈ బడ్జెట్‌లో ఇటువంటి కేటాయింపులు చేయడం చాలా సంతోషం.

అధ్యక్షా, ఎవరైతే కుల వృత్తులు చేసుకునే వారున్నారో, సాంప్రదాయక వృత్తులు చేసుకునే వారెవరైతే ఉన్నారో వారి కోసం ఆదరణ పథకం ద్వారా బడ్జెట్‌లో రూ.750 కోట్లు కేటాయించడం చాలా సంతోషం. 2,55,000 మంది దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదరణ పథకాన్ని ఆరోజు అమలు చేశారు. తరువాత కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిన సంగతి మనకందరికీ తెలుసు. ఇటువంటి కుల వృత్తులను, సాంప్రదాయక వృత్తులను కాపాడే విధంగా ఆదరణ పథకాన్ని మరలా పునరుద్ధరించి ఈరోజు కేటాయింపులు చేయడం చాలా సంతోషం. గతంలో బడ్జెట్ కన్నా ఈరోజు బి.సి.ల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నర సంవత్సరాల్లో బడ్జెట్‌లో రూ.25,000 కోట్లు కేటాయిస్తే గత బడ్జెట్‌లో ఏదైతే రూ.3100 కోట్లు కేటాయించారో దానిమీద 35 శాతం పెంచి ఈరోజు రూ.4477 కోట్లకు పెంచడం జరిగింది. ముఖ్యంగా అగ్రవర్ణంలో ఉన్న వైశ్య కులస్తులకు సంబంధించి చాలా దయనీయమైన పరిస్థితుల్లో అనేక మంది చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారున్నారు. వారి కోసం ఈరోజు ప్రత్యేకంగా బడ్జెట్‌లో రూ.30 కోట్లు ప్రవేశ పెట్టినందుకు మనందరం సంతోషించాలి. కాపు కులస్తులకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్ట మొదటిసారిగా ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ఈరోజు మరలా ఈ బడ్జెట్‌లో కూడా రూ.1000 కోట్లు కేటాయించి, ఈరోజు ఎక్కువగా పేదలుగా ఉన్నటు వంటి కాపు కులస్తులందరూ ఆర్థిక ప్రగతి సాధించే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. చేనేతలకు ఈ బడ్జెట్‌లో

రూ.200 కోట్లు కేటాయించి దాదాపు గత బడ్జెట్‌లో కన్నా పది రెట్లు ఎక్కువగా కేటాయింపులు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. ఈరోజు ఎవరైతే చేనేత వృత్తులు చేస్తున్నారో వారు సరఫరా చేసే జనతా వస్త్రాల మీద 50 శాతం సబ్సిడీ ఇచ్చే విధంగా ఈరోజు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. మత్స్యకారులకు గానీ, రజకులకు గానీ, నాయిబ్రాహ్మణులకు గానీ ఈ బడ్జెట్‌లో ప్రత్యేకంగా గతం కన్నా భిన్నంగా పది రెట్లు ఎక్కువగా కేటాయింపులు చేసి కులవృత్తుల వారందరూ ఆర్థిక ప్రగతి సాధించే విధంగా ముఖ్యమంత్రి గారు ఏదైతే చెబుతున్నారో ప్రతీ కుటుంబం కనీస ఆదాయం రూ.10,000 వచ్చే విధంగా, ప్రతీ కుటుంబ పేదరికాన్ని గెలిచే విధంగా అటువంటి లక్ష్యంతో ఈరోజు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం ఎంతైనా ఆనందదాయకం.

బి.సి.సబ్‌ప్లాను కింద గతంలో ఉన్న కేటాయింపుల కన్నా ఎక్కువగా దాదాపుగా రూ.12,200 కోట్లు కేటాయించడం జరిగింది. సాంఘిక సంక్షేమం కోసం ఎస్సీలకు ఉన్నత విద్యాభ్యాసానికి గానీ, S.C.Residential Educational Institutions Society ద్వారా దాదాపుగా లక్ష మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరే విధంగా రూ.1000 కోట్లు కేటాయించడం జరిగింది. ఎస్సీ కార్పోరేషన్ ఏదైతే ఉందో ఈ ప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో రూ.2000 కోట్లు ఎస్సీ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించి స్వయం ఉపాధి పథకం ద్వారా గానీ, విదేశీ విద్యాభ్యాసానికి గానీ.... డా.బి.ఆర్.అంబేద్కర్ గారు విదేశాల్లో చదువుకున్నారు. ఈరోజు అటువంటి అవకాశం మరలా ఈ ఎస్సీ విద్యార్థులకు కలిగే విధంగా రూ.901 కోట్లు కేటాయించడం జరిగింది. చర్మకారులకు గానీ, లిడ్క్యాపుకు గానీ మంచి కేటాయింపులు చేసి ఈరోజు ఎస్సీల కాంపోనెంట్‌కు గత మూడున్నర సంవత్సరాల్లో కేటాయించిన దానితోపాటుగా ఈరోజు రూ.11,228 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. ఈరోజు ఎస్టీల అభ్యున్నతికి రూ.3528 కోట్ల నుంచి రూ.4,176 కోట్లు కేటాయించడం జరిగింది. మైనారిటీలకు సంబంధించి ఈరోజు ఏవైతే పథకాలున్నాయో విదేశీ విద్యా పథకం గానీ, దుల్హన్ గానీ, దానితో పాటుగా ఇమామ్స్, మౌజమ్స్‌కు గౌరవ వేతనం అందించడం గానీ, షాదీఖానాల అభివృద్ధి ఇటువంటి వాటన్నింటికీ గత మూడున్నర సంవత్సరాల్లో పెద్దపీట వేయడం జరిగింది. ఈరోజు మరలా మైనారిటీలకు సంబంధించి రూ.1102 కోట్లను ఈ ప్రభుత్వం కేటాయించింది. మహిళా, శిశు సంక్షేమ పథకాలు గానీ, వికలాంగులు, హిజ్రాలకు, వయోవృద్ధులకు గానీ బడ్జెట్‌లో ప్రత్యేకమైన కేటాయింపులు చేసి 70 శాతం పెంచి రూ.1773 కోట్ల నుంచి రూ.3008 కోట్లకు పెంచడం జరిగింది. మహిళలకు పోషకాహారాన్ని అందించే విధంగా అంగన్‌వాడీలకు గానీ, చిన్న పిల్లలో IMR, MMR రేట్లు తగ్గించే విధంగా ప్రభుత్వం కేటాయింపులు చేసి వారి ఉన్నతికి కృషి చేయడం చాలా సంతోషం. అధ్యక్షా, ప్రపంచంలో ఏదేశంలోనూ లేని విధంగా యువశక్తి ఉన్న దేశం. ఈ రాష్ట్రంలో యువజనాభివృద్ధికి ప్రభుత్వం దాదాపుగా 70 శాతం పెంచి రూ.1308 కోట్లు కేటాయించడం కూడా చంద్రబాబు నాయుడు గారు బాబు వస్తే జాబు వస్తుందని ఏదైతే చెప్పారో (బెల్) దానికి అనుగుణంగా యువకులు ఆర్థికాభివృద్ధి సాధించే విధంగా, యువకులందరూ మంచి స్థానానికి వెళ్లే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ: అధ్యక్షా, పేదరిక నిర్మూలనకు సంబంధించి ఎన్‌టిఆర్ పెన్షన్ల ద్వారా ప్రతీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి గతంలో ఉన్న రూ.200 పింఛనును ఈరోజు రూ.1000 చేసి రూ.500 ఉన్న పింఛనును రూ.1500 చేసి ప్రతీ కుటుంబం పేదరికాన్ని గెలిచే విధంగా చేయడం జరిగింది. స్వయం ఉపాధి పథకం ద్వారా వారికి రుణాలు కల్పించడం గానీ, స్వయం సహాయక గ్రూపులుగా వడ్డీలేని రుణాలు గానీ, క్యాపిటల్ ఇన్‌ఫ్యూజన్ గానీ ఇవన్నీ కేటాయించడం జరిగింది. ఈ విధంగా ఆహార భద్రతకు గానీ, ఆరోగ్యానికి గానీ ఇటువంటి కేటాయింపులన్నీ చేసి ముఖ్యంగా గ్రామీణాభివృద్ధికి గతంలో ఉన్న రూ.21,000 కోట్ల నుంచి రూ.23,439 కోట్లకు పెంచడం జరిగింది.

1.10 PM

ఈరోజు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహించిన అంత్యోదయ సర్వే ద్వారా దేశ వ్యాప్తంగా మొత్తం 83 అభివృద్ధి చెందని గ్రామాపంచాయితీలను ఎంపిక చేయగా, మన రాష్ట్రంలోని 32 గ్రామపంచాయితీలు అభివృద్ధి చెందని పంచాయితీలుగా గుర్తించడం అందులో మొదటి పది స్థానాల్లో ఉన్న గ్రామపంచాయితీల్లో మా నియోజకవర్గంలోని రెండు గ్రామపంచాయితీలు ఎంపిక కావడం జరిగిందని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. దానితోబాటు ఈరోజు బడ్జెట్లో కేటాయించి కేటాయింపుల ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు, ప్రతి కుటుంబం ఆర్థికంగా ప్రగతిని సాధించే దిశగా, అన్ని వర్గాలకు ఆనందదాయకంగా ఉండే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కేటాయింపులు చేశారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా కూడా విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయకపోయినప్పటికీ కూడా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపే విధంగా ముఖ్యమంత్రి గారు ఒకే ఒక్కడుగా పని చేస్తున్నారు. ఈ రాష్ట్ర రాజధాని నిర్మాణానికి ఈ ప్రాంత రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. రాజధాని నిర్మాణానికి సరైన ఫండ్స్ లేవు. అదే విధంగా ఈరోజు ప్రతి రంగానికి కూడా కేటాయింపులు చేసి అన్ని రంగాలను అభివృద్ధి చేసే విధంగా ఈ బడ్జెటు ప్రతిభింబిస్తుంది. ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పీతల సుజాత(చింతలపూడి): అధ్యక్షా బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఆనాడు 2014లో రాష్ట్రాన్ని చాలా అనైతికంగా హేతుబద్ధత లేకుండా చాలా దారుణంగా ఆనాటి పాలకులు రాష్ట్రాన్ని విడగొట్టారు. ఎంత దారుణమంటే పార్లమెంటు

తలుపులను మూసేసి, లైట్లు ఆపివేసి మరీ రాష్ట్ర విభజన బిల్లును పాస్ చేశారు. అది ఈ తరం రాబోయే తరం ముందు తరాలు కూడా ఇటువంటి దారుణమైన బాధను మర్చిపోలేరు. అట్లాంటి పరిస్థితుల్లో ఈ కొత్త రాష్ట్రానికి ఒక సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఇవ్వగలిగే నాయకుడు, ఒక అవినీతిరహితమైన పాలనను ఇవ్వగలిగే నాయకుడు, ఎప్పుడూ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల కోసం ఆలోచించే నాయకుడు ఒక్క చంద్రబాబు నాయుడు గారు మాత్రమేనని ప్రజలు గుర్తించి, మంచి తీర్పునిచ్చి ముఖ్యమంత్రిని చేశారు. ఆయన ముఖ్యమంత్రికాకముందు మీకందరికీ తెలుసు. అంతకు ముందు మీరు కూడా చాలా యాక్టీవ్‌గా పర్టిసిపేట్ చేశారు. ఆయన 64 సంవత్సరాల వయస్సులో 207 రోజుల పాటు 2817 కిలో మీటర్ల పాదయాత్రను చేశారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం కాళ్లు పుండ్లు పడే విధంగా ఎంతో అనారోగ్యం ఉంటే కూడా లెక్క చేయకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ వయస్సులో అన్ని కిలో మీటర్ల పాదయాత్రను చేసి, నా వయస్సులో పాదయాత్ర చేయడం వేరు, కానీ 64 సంవత్సరాల వయస్సులో, ప్రజలందరి బాధలను దగ్గరగా చూసి ఒక మంచి మ్యానిఫెస్టోని తయారు చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టి కేంద్రం రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌ను చూపించినప్పటికీ, రాజధాని లేకపోయినప్పటికీ, పరిపాలన ఎక్కడ నుంచి చేయాలో తెలియని పరిస్థితి ఉన్నప్పటికీ, బస్సులో నుండే పరిపాలనను సాగిస్తూ, ఆహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. అనతికాలంలోనే ఆయన పట్టుదలతో కృషితో రాష్ట్ర ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా ఆరు నెలల కాలంలోనే అద్భుతమైన అసెంబ్లీ భవనాన్ని నిర్మించారు. సెక్రటేరియట్ భవనాలను నిర్మించడమంటే మామూలు విషయం కాదు. ఈ నాలుగు సంవత్సరాల్లో చూస్తే రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ సమయంలో, కేంద్రం నుంచి సరైన సహాయసహకారాలు లేవని చాలా నిర్మోహమాటంగా తెలియజేస్తున్నాము. ఇలాంటి పరిస్థితుల్లో డబుల్ డిజిట్ గ్రోత్‌ని గత నాలుగు సంవత్సరాలుగా సాధించడమనేది నిజంగా ఒక సహసోపేతమైన అంశం. ఇది చాలా గొప్ప విషయం కాబట్టి నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి గౌరవ ఆర్థికశాఖా మంత్రి గారికి నా ప్రత్యేకమైన అభినందనలు కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా అబ్దుల్ కలాం గారు అంటారు. Confidence and hard work is the best medicine to kill the disease called failure. It will make a successful person. ఆత్మ విశ్వాసం మరియు గట్టి కృషి అనేది ఉంటే ఫెయిల్యూర్ అనే వ్యాధిని మనం తొలగించే ఔషధాలు అవుతాయి. అవి నిన్ను ఒక విజయవంతుడ్ని చేస్తాయనిని డాక్టర్ అబ్దుల్ కలాం గారు చెప్పారు. ఆత్మ

విశ్వాసం గట్టి కృషితో కష్టాలను ఛాలెంజ్‌గా తీసుకొని నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారంటే మామూలు విషయం కాదు. అదే విధంగా ప్రతి బడ్జెట్‌లో కూడా కేటాయింపులను రూ.10 వేల కోట్ల నుంచి దాదాపు రూ.15 వేల కోట్ల వరకు పెంచడం చూస్తున్నాము. ఈ కొత్త రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయ సహకారాలు మనకు సక్రమంగా లేకపోయినప్పటీ కూడా, మనకున్న వినరులను వినియోగించుకొని ఈరోజున రూ.34 వేల కోట్లకు పెంచడమనేది చాలా గొప్ప విషయం. ఇది మామూలు విషయం కాదని ఈ సభాముఖంగా నా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. అంతేకాకుండా ఈరోజున చంద్రబాబు నాయుడు గారిని ఇబ్బంది పెట్టాలని, ఆనాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించింది. మళ్లా ఈయనెక్కడ సెంట్రల్లో ప్రధాన స్థానంలోకి వచ్చేస్తారోనని మొన్నటి వరకు ఫ్రెండ్లీ పార్టీ అనుకున్న వాళ్లు కూడా ఇబ్బంది పెట్టి మన రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రజల సహాయ సహకారాలు, క్యాబినెట్ మరియు అధికారుల సహాయ సహకారాలతో గౌరవ ముఖ్యమంత్రిగారు గట్టి ఆత్మ విశ్వాసంతో రాష్ట్రాన్ని ముందు వరుసలోకి తీసుకెళుతున్నారు. ప్రధానంగా మనం చూసుకోవాల్సిందేమంటే, కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కరువు లేకుండా చేయాలంటే ఇరిగేషన్ అనేది చాలా ముఖ్యం. ప్రతి రైతు పండించే పంటకు కరెక్ట్ టైమ్‌లో గనుక మనం నీళ్లిచ్చినట్లయితే తప్పకుండా ఆ రైతు బాగుంటాడు, రాష్ట్రం బాగుంటుంది తద్వారా కరువు అనేది లేకుండా ఉంటుంది. పేదరికం లేని సమాజాన్ని చూడాలనే ఒక మంచి ఆశయంతో మొట్టమొదట ప్రాజెక్టుల మీద గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టి పెట్టారు.

అంతేకాకుండా వెస్ట్‌గోదావరి జిల్లాలోని పట్టిసీమను అనుకున్న సమాయానికి పూర్తి చేసి రాయలసీమను రతనాలసీమగా చేసిన గొప్ప అపరభగీరధుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు. ఇలాంటి అనేక ఇరిగేషన్‌కి సంబంధించిన ప్రాజెక్టులను పూర్తి చేసి మన రాష్ట్రమంతటినీ సస్యశ్యామలం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో చాలా పెద్దపీటను వేసినందుకు నేను ఆర్థిక శాఖామంత్రి గారికి మరియు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మొదటిగా సాంఘిక సంక్షేమ శాఖను తీసుకుంటే, సాంఘిక సంక్షేమ శాఖను గత కాంగ్రెస్ పాలనలో చాలా నిర్లక్ష్యం చేసి నిర్వీర్యం చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ప్రక్కదారి పట్టించారు. 22 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులను ఇడుపులపాయకు, పులివెందులకు సంబంధించిన డ్రెయిన్స్‌కి, రోడ్ల నిమిత్తం ఉపయోగించుకునే నీచులు దుర్మార్గులు ఆనాటి కాంగ్రెస్‌పార్టీ వారు, వైఎస్ రాజశేఖరరెడ్డి. దళితులకు కేటాయించిన నిధులు ఏవైతే ఉన్నాయో వాటిని ప్రక్కదారికి మళ్లించి వాళ్ల సొంత లాభం కోసం

వాడుకున్న దుర్మార్గులు ఆనాటి కాంగ్రెస్ పార్టీ వారు. ఈరోజు సంక్షేమం కోసం ముఖ్యంగా దళితుల మీద ఉన్న ప్రేమాభిమానం చిత్తశుద్ధితో సాంఘీక సంక్షేమ శాఖను బలోపేతం చేసింది తెలుగుదేశం పార్టీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. అంతేకాకుండా లాస్ట్ ఇయిర్ ఎస్సీ కంపోనెంట్ క్రింద రూ.9847 కోట్లను కేటాయిస్తే, ఈ సంవత్సరంలో 14 శాతం పెంచి రూ.11,228 కోట్లను కేటాయించారు.

మనం ఒక్కసారి కంపేర్ చేసుకుంటే 2014 నుంచి 2019 వరకు బడ్జెట్ కేటాయింపులను చూస్తే ఎస్సీల సంక్షేమం కోసం ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రూ.50 వేల కోట్లను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కేటాయించిన విషయాన్ని తెలియజేస్తున్నాను. రూ.50 వేల కోట్లను ఎస్సీల సంక్షేమం కోసం కేటాయించడమంటే మామూలు విషయం కాదు. ఆనాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకొని అన్న నందమూరి తారక రామారావు గారు మొట్టమొదటగా ఎస్సీలకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి చదువుకునే అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ, అన్న నందమూరి తారక రామారావు గారు. అప్పటివరకు గతంలో పాలించిన కాంగ్రెస్ పాలకులు ఎవ్వరూ కూడా ఎస్సీల చదువు కోసం గానీ, ఎస్సీల వ్యాపారం కోసం గానీ, ఎస్సీల అభివృద్ధి కోసం గానీ, ఎవరు కూడా ఆనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. అన్నగారు వచ్చిన తర్వాతే ఎస్సీల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వాళ్లు విద్యాపరంగా ముందుకెళ్లాలి,అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలని గురుకుల పాఠశాలలను మొట్టమొదట ఏర్పాటు చేసి చదువుకునే అవకాశం కల్పించారు. చంద్రబాబు నాయుడు గారు ఎస్సీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను కల్పించి ఎంతగానో గౌరవించారు. ఈరోజు ఎస్సీ సబ్‌ప్లాన్ ఏదైతే ఉందో దానిని తూ.చ. తప్పకుండా ఎస్సీల అభివృద్ధి కోసమే గౌరవ ముఖ్యమంత్రి గారు ఖర్చు పెడుతున్న విషయాన్ని మేము చాలా గర్వంగా ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాము. అంతేకాకుండా దళితతేజం తెలుగుదేశం అనే కార్యక్రమాన్ని పెట్టారు. చంద్రన్న ముందడుగు అందులోనే అర్థం ఉంది. చంద్రన్న ముందడుగు అంటే అభివృద్ధి పథంలో దళితులు ముందుకెళ్లాలి. ఎప్పుడు కూడా దళితులు తేజంతో ముందుకెళ్లాలి, వెలుగుతూ ముందుకెళ్లాలి, ఆ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ ఈరోజు దళితుల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

1.20 PM

ఈరోజు దళితుల మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఆనాడు డా.బి.ఆర్. అంబేద్కర్ గారు చెప్పారు. "నీ కోసం జీవిస్తే నీలోనే మిగిలిపోతావ్. అదే జనం కోసం జీవిస్తే జనం గుండెల్లో నిలిచిపోతావ్"

అని ఆనాడు డా. బి.ఆర్. అంబేద్కర్ గారు ఏదైతే చెప్పారో ఈరోజున దాన్ని మన ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అమలుచేస్తున్నారు. ఆయన కోసమేమి వారు జీవించడంలేదు. ఆయన కోసమేమి పనులు చేసుకోవడం లేదు. అందరి యొక్క అన్ని వర్గాల యొక్క ప్రజల కోసం, వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తోన్న విషయాన్ని మీ ద్వారా నేను ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR SPERAKER: Please, conclude.

శ్రీమతి పీతల సుజాత: అయిపోయింది అధ్యక్షా, ''మనిషిని మహోన్నతునిగా చేసేది ఒక్క విద్య మాత్రమే'' అనే విషయాన్ని శ్రీ మహాత్మా జ్యోతిరావ్‌పూలే గారు చెప్పారు. ఆ విద్య మీద కూడా ఈరోజున రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ హబ్‌గా, ఐ.టి. హబ్ గా రాష్ట్రాన్ని తీర్చి దిద్దాలనే దిశగా గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు వెళ్లడమనేది చాలా శుభపరిణామం. అమరావతి రాజధానిలో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి యొక్క విగ్రహాన్ని నెలకొల్పడమనేది మామూలు విషయం కాదు. ఈరోజున దళితులందరు కూడా ముక్తకంఠంతో ఉన్నారు. దళితులకోసం గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిందేమి లేదు. తెలుగుదేశం పార్టీ తరఫున శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు దళితుల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా దళితవాడలకు వచ్చి, కాలనీలను సందర్శించి దళిత తేజం వంటి కార్యక్రమాలను నిర్వహించి మా సమస్యలను గురించి తెలుసుకుని పరిష్కారాన్ని చూపుతున్నారు. ఆయనే మాకు దేవుడు, ఆయనే మాకు పెద్దన్న అని చెప్పి ఈరోజున దళితులు one side గా తెలుగుదేశం పార్టీకి,చంద్రబాబు నాయుడు గారిని సపోర్ట్‌గా ఉన్నారనే విషయాన్ని నేను ఈ సభాపూర్వకంగా తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

కాబట్టి, కచ్చితంగా మన అందరి యొక్క ఆదరాభిమానాలు ప్రభుత్వానికి ఉంటాయి. అన్ని వర్గాలను ఈరోజున సమకాలీనం చేసి, ఇంత పెద్దయెత్తున బడ్జెట్ కేటాయింపులను అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడేలా, ఆయా వర్గాలను సంతృప్తిపర్చేట్టుగా ప్రభుత్వం చేయడమనేది ఎంతో సంతోషంగా ఉంది. అదే విధంగా గిరిజన సంక్షేమం కోసం గానీ, బి.సి.సంక్షేమం కోసం గానీ, మైనారిటీ సంక్షేమానికి గాను ప్రభుత్వం పెద్ద యెత్తున కేటాయింపులు చేసింది. ముఖ్యంగా మైనారిటీ సంక్షేమానికి సంబంధించి ఇమామ్, మౌజమ్‌లకు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏమి చేయలేదు. ఈసారి మన బడ్జెట్‌లో మత పెద్దలకు జీతాలు, వేతానాలు ఇచ్చే అంశాన్ని చేర్చడమంటే మామూలు విషయం కాదు. అందువల్ల

ముస్లిమ్ మైనారిటీలు చాలా సంతృప్తిగా, సంతోషంగా ఉన్నారు. అదే విధంగా ఎస్సీ, బి.సి.లకు పెళ్లి కానుక క్రింద రూ.45 వేలు, రూ. 35 వేలు చొప్పున పెళ్లి కానుక క్రింద ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వపరంగా ఆయా వర్గాలకు అందించడమనేది, వాళ్లను గౌరవించడమనేది మామూలు విషయం కాదు. అదే విధంగా బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించి లిడ్‌క్యాప్ ద్వారా చర్మకారులకు ప్రభుత్వం చేయూతనివ్వడం జరుగుతోంది. పాపం వాళ్లు ఎండలో, వానలో ఉంటూ కష్టపడి జీవనం సాగించేటటువంటి నిరాశ్రయులకు ప్రభుత్వం వారి సంక్షేమం కోసం స్పెషల్‌గా బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం చేసింది. అదే విధంగా డప్పు కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. ఇంక కావల్సిందేమిటి? కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు అనే నానుడి గతంలో ఉండేడిది. ఈరోజున సైకిల్ గుర్తు, చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ దళితుల్లో ముద్రవేసుకుందనే విషయాన్ని మేం చాలా సంతోషంగా తెలియజేస్తున్నాం. ''నభూతో నభవిష్యత్'' అన్న రీతిలో ఈ బడ్జెట్ రూపకల్పన చాలా బాగుంది. అందరి యొక్క దీవెనలు, ప్రజల యొక్క అభిమానాలు ఎప్పటికీ గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంటాయని నేను సభాపూర్వకంగా తెలియజేస్తూ ఇంత మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ గారికి నా ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: రమణ మూర్తి గారూ, Eight Minutes please.

శ్రీ బగ్గు రమణమూర్తి(నరసన్నపేట): అధ్యక్షా, ఇవాళ బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు మీకు నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇవాళ పేదరికంపై గెలుపు అనేది మన గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన విధానం. పేదరికం లేని సమాజం రావాలి. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో ఇవాళ ఈ బడ్జెట్ రూపకల్పన చూస్తే స్పష్టంగా ఉంది. అలాగే వ్యవసాయరంగాన్ని లాభసాటి చేయాలి, రైతులను ఆదుకోవాలి అనే ప్రభుత్వ ఆలోచనతో ఈ బడ్జెట్ కూర్పు చూస్తే ఒకసారి అర్థం అవుతుంది. అలాగే, మహిళా సంక్షేమం. అలాగే ఈ సమాజంలో సగ భాగమైన మహిళాభ్యున్నతికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. అలాగే, చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోని యువతకు ఉపాధి దొరుకుతుంది, ఉద్యోగావకాశాలు వస్తాయని ఆనాడు ఎవరైతే యువత భావించిందో, అందుకు అనుగుణంగానే ఇవాళ ఈ బడ్జెట్ ద్వారా స్పష్టంగా కేటాయింపులు యువత గురించి ఇచ్చే కార్యక్రమాలు గానీ, వాళ్ల తాలూకు అభివృద్ధికి గానీ ఇవాళ ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు చూస్తే స్పష్టంగా కనబడుతోంది. రాష్ట్ర విభజనానంతరం మనం కట్టుబట్టలతో ఇక్కడకు వచ్చాం. ముఖ్యమంత్రి కూర్చోవడానికి కుర్చీ కూడా

లేదు. కేంద్ర ప్రభుత్వం అనుకున్న విధంగా మన రాష్ట్రానికి సహాయ సహకారాలు అందించనప్పటికి కూడా ఇవాళ రూ. 1,91,063.00 కోట్లతో ఇవాళ ఈ బడ్జెట్‌ను మన ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. మిగులు బడ్జెట్ కనబడింది. ఇవాళ ఈ బడ్జెట్ కేటాయింపులు చూస్తే, పేదరికం పైన ఎలా గెలుపు సాధించగలం అనేది తెటతెల్లమవుతోంది. ఆనాడు తెలుగుదేశం పార్టీని ఆనాడు అన్న శ్రీ నందమూరి తారకరామారావు గారు స్థాపించడం జరిగింది. ఆనాడు పేదవాడి ఆకలి నుంచి పుట్టిన పార్టీ ఈ తెలుగుదేశం పార్టీ. పేదరికంపై గెలుపు సాధించాలనే అన్న ఎన్.టి.రామారావు గారి ఆశయాలను ముందుకు నడిపించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇవాళ పడే కృషి, వారు చేసే శ్రమను ఒకసారి గుర్తించవల్సిన అవసరముంది. ఇవాళ పేదవాడికి పట్టెడన్నం పెట్టాలి, పేదరికం నుంచి గెలుపు సాధించాలనే ఒక ఆలోచనతో ప్రభుత్వం ఇవాళ ఎన్.టి.ఆర్.భరోసా పథకం క్రింద ఎవరైతే 65 సంవత్సరాలకు పైబడిన ముసలివాళ్లున్నారో వాళ్లు కాయకష్టం చేయలేరు కాబట్టి వాళ్లకు గతంలో ఉన్న రూ.200/- ల పెన్షన్ మొత్తాన్ని ఐదు రెట్లు పెంచి ప్రసుత్తం రూ.1,000/- లు పెన్షన్ క్రింద ప్రభుత్వం ఇస్తోంది. అదే విధంగా భర్త చనిపోయిన వితంతువులకు కూడా పెన్షన్‌ను ఇవ్వడం జరుగుతోంది. మగ తోడులేని వితంతువులు జీవన ప్రమాణాలకు అనుగుణంగా జీవించడం కష్టం కాబట్టి ఆర్థికంగా వాళ్లు ఎంతో ఇబ్బందుల్లో ఉంటారని ప్రభుత్వం భావించి వితంతువులకు రూ.200/- ల చొప్పున ఆనాటి ప్రభుత్వాలు ఇచ్చే మొత్తాన్ని ఐదింతలుగా పెంచి రూ.1,000/- లు పెన్షన్ క్రింద వితంతువులకు ప్రభుత్వం ఇస్తోంది. అలాగే వికలాంగలకు గతంలో ఇచ్చిన రూ. 500/- ల పెన్షన్ మొత్తాన్ని మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ మొత్తాన్ని రూ. 1,500/- లకు పెంచి పెన్షన్ క్రింద వికలాంగులకు నెల, నెల ప్రభుత్వం ఇస్తొంది. అంటే, పేదరికం పైన గెలుపు సాధించాలంటే, సమాజంలో ఎవరైతే అణగారిన వాళ్లున్నారో, ఎవరైతే ముసలివాళ్లున్నారో, ఎవరైతే భర్త చనిపోయిన వితంతువులున్నారో, ఎవరైతే వికలాంగులున్నారో వాళ్లను ఆదుకోవడానికి ప్రభుత్వం ఇవాళ రూ. 5 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించడమంటే అదేమి చిన్న విషయం కాదు. అలాగే, గృహ నిర్మాణాన్ని తీసుకుంటే, సొంత ఇంటి కల అనేది ప్రతి వ్యక్తికి ఉంటుంది. ఇల్లు ఉండాలనేది ప్రతి వ్యక్తికి ఉండే ఒక సొంత కల. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోనే ఉంది. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు అనేటటువంటి తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను అనుసరించి ఇవాళ ఈ గృహ నిర్మాణానికి గానూ బడ్జెట్‌లో ఈ సంవత్సరం రూ. 3,679.00 కోట్లు కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వాల కాలంలోజరిగిన కేటాయింపులు చూస్తే, ఆ కేటాయింపుల వల్ల వచ్చిన నిధులతో కట్టిన ఇండ్లు కనబడేవి కావు. ఆనాడు పేదవాడి పొట్ట కొట్టారు. ఒకే ఇంటి మీద పది బిల్లులు తిన్నారు. కానీ, ఇవాళ మన ప్రభుత్వం పారదర్శకంగా గృహ నిర్మాణాన్ని చేపడుతోంది. పేదవాడి తాలూకు సొంత ఇంటి కలను, ఇల్లు నిర్మించుకోవాలనే పేదవాడి

కలను నెరవేర్చడానికి రాబోయే రోజుల్లో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకునే విధంగా ఈ బడ్జెట్‌లో ఇవాళ కేటాయింపులు జరిగాయి. గృహ నిర్మాణానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యతనిచ్చి రూ.3,679.00 కోట్లు నిధులు కేటాయించిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే, ఈ రాష్ట్రంలో బి.సి.లు అధిక శాతం ఉన్నారు. బి.సి. సంక్షేమానికి గడచిన ప్రభుత్వాలు పది సంవత్సరాలు బట్టి ఏ విధమైన కపట ప్రేమ చూపించాయో ఒకసారి మనన చేసుకోవాలి. ఆ విషయం ఎవరికైనా తెలియనది కాదు. ఇవాళ ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో బి.సి. సంక్షేమానికి గతంలో ఉన్న రూ.10 వేల కోట్ల నుంచి రూ. 12,200.00 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఆ విధంగా రూ. 12,200.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడమే గాకుండా బి.సి.లో ఉన్న Most Backward Classes కూడా ఉన్నారు. మరి వాళ్ళు ఎక్కడ ఉన్నారో కూడా తెలియదు. చెట్టున ఒకడు, పుట్టన ఒకడు ఉంటూ జీవించే పరిస్థితి ఉంది. వారి సంక్షేమాన్ని గుర్తించి ప్రభుత్వం గతంలో ఉన్న రూ. 60.00 కోట్ల బడ్జెట్ మొత్తాన్ని ఇవాళ బడ్జెట్‌లో పెంచి రూ. 100.00 కోట్లు Most Backward Classes కు కేటాయింపులు చేసి, వెతికి, వెతికి ఇవాళ ప్రభుత్వం వాళ్లకు సంక్షేమ కార్యక్రమాలను అమలుచేయాలనే కార్యాచరణను ఒక ప్రక్క చేస్తున్న విషయాన్ని మనం గమనించవల్సిన అవసరముంది. అలాగే కల్లు, గీత కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో గతంలో ఉన్న రూ.35.00 కోట్ల మొత్తాన్ని ఈ సంవత్సరం బడ్జెట్‌లో నిధులు పెంచి మొత్తం రూ. 70.00 కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో వాల్మీకి, బోయలున్నారు. వారి సంక్షేమానికి గతంలో చేసిన కేటాయింపులు రూ.25.00 కోట్లుంటే, ఆ మొత్తం ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెంచి రూ. 50.00 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. రాష్ట్రంలో వడ్డెర్లు ఉన్నారు. వాళ్లు నిత్యం రాళ్లు కొట్టుకుని జీవనం గడుపుతారు. అటువంటి వడ్డర్ల సంక్షేమానికి గానూ గత కేటాయింపులు రూ.25.00 కోట్లుంటే, ఆ మొత్తాన్ని రూ.50.00 కోట్లకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. అలాగే, విశ్వ బ్రాహ్మణులున్నారు. వాళ్లకు గతంలో కేటాయించిన బడ్జెట్ మొత్తం రూ. 30.00 కోట్ల నుంచి ఈ సంవత్సరం కేటాయింపుల్లో రూ.50.00 కోట్లకు బడ్జెట్‌ను పెంచడం జరిగింది. అదే విధంగా శాలివాహనులున్నారు. వాళ్లు మట్టి పనిచేస్తూ కుండలు తయారుచేస్తూ దారిద్ర్య జీవనం గడుపుతుంటారు. అటువంటి వాళ్ల సంక్షేమానికి ఈ ప్రభుత్వం గత కేటాయింపులైన రూ. 30.00 కోట్ల నుంచి ఈ బడ్జెట్‌లో రూ.50.00 కోట్లకు నిధుల కేటాయింపు జరిపి ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఉప్పర్లున్నారు. ఎక్కడ ఏ నిర్మాణం పని జరిగినా ఉప్పర్ల సహాయ సహకారాలతో జరుగుతుంటాయి. అటువంటి ఉప్పర్ల సంక్షేమానికి గత కేటాయింపులు రూ. 25.00 కోట్లుంటే, ఆ మొత్తాన్ని ఈ బడ్జెట్‌లో రూ. 40.00 కోట్లకు పెంచి కేటాయింపులు చేయడం జరిగింది. ఈ విధంగా ఏవైతే వెనుకబడిన

తరగతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేస్తోంది. అలాగే ఎస్టీ సంక్షేమానికి బడ్జెట్‌లో ఈ సంవత్సరం ప్రభుత్వం పెద్ద పీట వేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఎస్టీల అభ్యున్నతి గురించి గతంలో బడ్జెట్‌లో ఇచ్చిన రూ. 3,528.00 కోట్లను ఈ సంవత్సరం రూ. 4,176.00 కోట్లకు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. అలాగే, ఎస్సీ సంక్షేమానికి ఇవాళ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 11,228.00 కోట్లు కేటాయించింది. అయితే, ప్రభుత్వం ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినప్పటికి కూడా సమాజంలో పేదరికం పోవాలంటే వ్యవసాయం ప్రధానమైనది. వ్యవసాయం లాభసాటిగా చేసినప్పుడే వ్యవసాయం మీద ఆధారపడి జీవనం గడిపిన వాళ్లు ఈ రాష్ట్రంలో 70 నుంచి 80% మంది ఉన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి చేయాలనే ఆలోచనతో, రైతాంగాన్ని ఆదుకోవాలనే ఆలోచనతో ఇవాళ ఈ ప్రభుత్వం చేసే కృషిని ఒకసారి మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఇవాళ ఈ బడ్జెట్‌లో జరిగిన కేటాయింపులు చూస్తే, వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు ఈ సంవత్సరం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 19,070.00 కోట్లు నిధులు కేటాయించింది.

1.30 PM

వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనే ఆలోచనతో రైతాంగాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో ఈ రాష్ట్రప్రభుత్వం చేస్తోన్న కృషిని తమరిద్వారా ఈ రాష్ట్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 19070 కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ. 16978 కోట్లు కేటాయించారు. వ్యవసాయానికి మూలాధారం నీరు, అటువంటి నీటిని రైతాంగానికి అందించాలనే ఆలోచనతో నీరు - చెట్టు కార్యక్రమం ద్వారా కాలువలు, చెరువుల మరమ్మత్తులు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఈ రాష్ట్రప్రభుత్వం నిర్మించడం జరుగుతోంది.

అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం వ్యవసాయం కోసం విద్యుత్‌ను రోజుకు 7 గంటలు సరఫరా చేస్తోంది. 4 సంవత్సరాల క్రిందట రైతు ఇంట్లో గడిపే పరిస్థితి ఉండేది కాదు. ఆనాడు కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు ఇంటిని, భార్యాపిల్లలను వదలి పొలాల గట్లమీదనే ఎక్కువగా ఉండేవారు. నేను కూడా ఒక రైతు బిడ్డనే, రాత్రి 12 గంటల ప్రాంతంలో పొలం వెళ్లి నీరు కట్టే పరిస్థితి గతంలో ఉండేది. నేడు పగటిపూట 7 గంటలపాటు వ్యవసాయం కోసం విద్యుత్ సరఫరా చేస్తూ, రైతాంగాన్ని ఆదుకున్న ప్రభుత్వం శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం. అంతేగాక, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలంటే రైతులకు అవగాహన కల్పించాలి. 'పొలం పిలుస్తోంది' అనే కార్యక్రమం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో ఎరువులను అందించడం, క్రిమిసంహారక మందులు

తగు మోతాదులో వాడుకునే విధంగా ఈ రాష్ట్రప్రభుత్వం రైతులను చైతన్యపరచడం జరుగుతోంది. గడిచిన ప్రభుత్వంలో ఎరువులు కావాలంటే, రైతులు ఆనాడు క్యూలలో నిలబడే పరిస్థితి, లాఠీదెబ్బలు తినే పరిస్థితి ఉండేది. నేడు రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, న్యూట్రియంట్స్ అందుతున్నాయి.

అధ్యక్షా, గతంలో ఎటువంటి కుంభకోణాలు జరిగాయో వేరే చెప్పనవసరం లేదు. తండ్రి పేరును ఉపయోగించుకుని ఆనాడు దోచుకున్న విధానం ఒకసారి మనం గుర్తుచేసుకోవలసిన అవసరముంది. గతంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేసి దొరికిన నిధులను దోచుకోవడం జరిగింది. నేడు మన ముఖ్యమంత్రి గారు రేయింబవళ్లు ప్రజల కోసం, రైతాంగం సంక్షేమం కోసం శ్రమిస్తూ, పేదరికంపై గెలుపును సాధించడానికి వారు చేసే కృషిని అందరూ గుర్తించవలసిన అవసరముంది.

అధ్యక్షా, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మహిళా పక్షపాతి. ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించిన అన్న శ్రీ నందమూరి తారక రామారావు గారు మొట్టమొదటిసారిగా ఆస్తిలో మహిళలకు సమానహక్కును కల్పించడం జరిగింది. ఆవిధంగా, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడింది తెలుగుదేశం ప్రభుత్వం. మహిళా సంక్షేమం కోసం మొన్ననే సాధికార మిత్రలను ప్రవేశపెట్టారు. 35 కుటుంబాలకు ఒక మహిళ నాయకత్వం వహించి వారి సమస్యలను తెలుసుకుని ఈరోజు ప్రభుత్వంలో వారిని భాగస్వాములుగా చేశారు. వారికి ఉద్యోగాల్లో కూడా అవకాశం కల్పించారు. అన్ని రంగాల్లో మగవారితో సమానంగా మహిళలు ముందుకు వెళుతున్నారంటే అది మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయమని చెప్పక తప్పదు. నేడు బిడ్డ పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు సర్వకాల సర్వ అవస్థలయందు ఈ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండి పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకూ, పసిపిల్లల ఆరోగ్యం, యువతకు, విద్య, ఉద్యోగం, గర్భిణీ మహిళ పౌష్టికాహారాన్ని తీసుకోవడం కోసం అనేక జాగ్రత్తలు తీసుకునే విషయంలో గానీ, ఆడపిల్లకు వివాహ సమయంలో ఇచ్చే కానుకల విషయంలో గానీ, అనుకోని సంఘటనలు జరిగి మనిషి చనిపోతే చంద్రన్న బీమా ద్వారా ఆదుకునే కార్యక్రమం గానీ, వృద్ధాప్య పెన్షన్లు మొదలైన సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూ, రాష్ట్రంలో ప్రజల యొక్క అన్ని సమస్యలు తెలుసుకుని ఈ రాష్ట్రాన్ని సమస్యలు లేని ఆంధ్రప్రదేశ్‌గా, ఒక ఆనందకరమైన ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేసే కృషికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు తమరికి నా నమస్కారాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: గద్దె రామ్మోహన్ రావు గారూ.....

శ్రీ గద్దె రామ్మోహన్ రావు(విజయవాడ-తూర్పు): అధ్యక్షా, ఇది ఆదరణీయమైన బడ్జెట్, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఈ బడ్జెట్ సందర్భంగా మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు మీకు మనస్ఫూర్తిగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన ఆర్థికశాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు ఆయన తన పదవ బడ్జెట్‌గా సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఒక ఆర్థిక శాఖా మంత్రి పది బడ్జెట్‌లు సభలో ప్రవేశపెట్టడం అనేది ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ప్రస్తుత రాష్ట్రంలో గానీ ఒక రికార్డుగా నేను భావిస్తున్నాను. వారికి కూడా మనస్ఫూర్తిగా నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్ చూస్తే, నాకు ఒక తత్త్వవేత్త చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి. "శత్రువు తనపై విసిరే రాళ్లను చూసి పిరికివాడు పారిపోతాడు, ధీరుడు వాటినే తన చుట్టూ కోటగా నిర్మించుకుంటాడు" అనే మాటలు ఈ బడ్జెట్‌ను చూస్తే గుర్తుకువస్తున్నాయి. అసంబద్ధంగా ఏర్పడిన నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేకపోవడం దురదృష్టకరం. పేరుకే ఆంధ్రరాష్ట్రం, అంటే పాత రాష్ట్రం - కొత్త రాజధాని, కొత్త రాష్ట్రం - పాత రాజధాని. ప్రపంచంలో ఒక వింతగా కూడా దీనిని చరిత్రలో వ్రాసుకోవచ్చు. అటువంటి మన రాష్ట్రం కేవలం 4 సంవత్సరాలలో రూ. 5235 కోట్లు మిగులు సాధించడం అనేది కూడా చరిత్రలో ఒక రికార్డుగా లిఖించవచ్చు. ఎవరూ చెరపలేని రికార్డులుగా ఇవి ఉండబోతున్నాయి.

అధ్యక్షా, భారతదేశంలో ఆర్థికశాస్త్రం లేదా రాజకీయశాస్త్రం చదువుతున్న విద్యార్థులు ఈ 4 సంవత్సరాల చంద్రబాబు గారి పాలనను రీసెర్చి చేస్తే, వారికి పి.హెచ్.డి. పట్టా కూడా వస్తుంది. ఆయన పరిపాలన, ఈ బడ్జెటు చూస్తే, వారు ఎక్కువ కష్టపడకుండానే పి.హెచ్.డి. పట్టా సాధించవచ్చు. ఆనాడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు గానీ, ఈనాడు శ్రీ చంద్రబాబు నాయుడు గారు గానీ మహిళా పక్షపాతులని చెప్పవచ్చు. అంతేగాక, వారు మహిళలకు అనేకమైన సౌకర్యాలను కల్పించారు. ఈ విషయాన్ని చాలామంది గౌరవసభ్యులు కూడా సభలో చెప్పారు.

అధ్యక్షా, చాలా సున్నితమైన విషయాలు, భారతదేశంలో ఏరాష్ట్రంలో టచ్ చేయని విషయాలను కూడా మన రాష్ట్ర బడ్జెటులో పొందుపర్చడం జరిగింది. ఉదాహరణకు, ఇజ్రాయిల్ దేశాన్ని మనం ఒకసారి చూసుకుంటే, సమాజంలోనే అత్యంత అట్టడుగు వర్గంగా చూపబడుతూ, స్వంత కుటుంబాల నుండే ఆదరణ లేక వెలివేయబడ్డ వాళ్లను పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తూ, ఈసడించబడుతూ ఉండడం చూస్తుంటాము. అలాంటి అత్యల్ప సంఖ్యాకులు గౌరవప్రదంగా బ్రతికే విధంగా రూ. 20 కోట్లు బడ్జెటులో కేటాయించడం జరిగింది. దీనిని కూడా ఒకసారి మనం చూస్తే, "రవి గాంచని, కవి గాంచని వారి కష్టాలను కూడా చంద్రన్న గాంచి తీరుస్తాడని" చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని నేను మనవిచేస్తున్నాను. రవి అంటే సూర్యుడు ఎక్కడికైనా చొచ్చుకుపోతాడు, అదేవిధంగా కవి హృదయం

ఎక్కడికైనా, ఆకాశానికి, లోకలోకానికి వెళ్లగలదు. వారిద్దరికీ కూడా కనపడని కష్టాలు మన చంద్రన్న గారికి కనపడడం చాలా గొప్ప విషయంగా అభివర్ణించవచ్చు.

అధ్యక్షా, నేడు మానవ వనరులను ఆయుధంగా మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేసుకోవడం జరిగింది. సజీవసంపద ఇప్పటికీ, ఏదేశమేగినా, ఎందు కాలిడినా, గణనీయంగా ఉన్న తెలుగువారి ఘనత మరింత కళకళలాడే దిశగా, విద్యార్థులకు 5 రోజులు కోడిగ్రుడ్లు ఇచ్చే విషయంలో గానీ, ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలుచేయడంలో గానీ, డిజిటల్ తరగతుల కోసం రూ. 117 కోట్లు, నైపుణ్యాభివృద్ధికి రూ. 300 కోట్లు, నిరుద్యోగభృతికి రూ. 1000 కోట్లు ఈ విధంగా ఎక్కడ అవసరమనుకుంటే అక్కడ మానవులను మణిపూసలుగా తీర్చిదిద్దే ప్రయత్నం ఈ అద్భుతమైన బడ్జెట్ అని చెప్పవచ్చు. భారతదేశం గ్రామాల్లో నివసిస్తుందని ఆనాడు మహాత్మాగాంధీ గారు చెప్పారు. ఎవరైతే మన పూర్వీకులు ఆశయం అని చెప్పారో, ఆ ఆశయాన్ని ఆచరణలో పెట్టిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే, అది శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే, పేదల సంక్షేమమే రాష్ట్ర సంక్షేమంగా భావించి మన ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడితే, అంబేద్కర్ గారు చెప్పిన ఆశయాన్ని ఆచరణలో పెట్టిన వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారని చెప్పవచ్చు.

1.40 PM

అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామాలు ఎప్పుడైతే కళకళలాడుతాయో, గ్రామాలు ఎప్పుడైతే ముందుకు వెళుతాయో అదే నిజమైన ప్రజాస్వామిక దేశం అని భావించిన మహాత్మాగాంధీ ఆచరణలను ఆయన ఆశయాన్ని ఆచరణలో పెట్టిన మన ముఖ్యమంత్రి ధన్యులని నేను మనవి చేసుకుంటున్నాను. ఈ రోజున విలేజ్ మాల్స్ పెట్టేదానిలో కాని అదే విధంగా గ్రామాల నుండి పట్టణాలకు వలసలు వస్తున్నాయి అలాంటి వలసలను ఆపి ఈ రోజు నారా చంద్రబాబు నాయుడు గారు చేపట్టే అభివృద్ధి. ఈ అభివృద్ధిలో పట్టణాల నుండి గ్రామాలకు వలస పోయే రోజులు వస్తాయని చెప్పడానికి ఈ బడ్జెట్ ఒక ఉదాహరణ అని మనవి చేస్తున్నాను. అలాగే ఇప్పటి పారిశ్రామికీకరణ, ముఖ్యమంత్రి గారి దక్షతే మూలధనంగా ఈనాడు అనేకమైన పరిశ్రమలు ముందుకు వస్తున్నాయి. అందుకు ఉదాహరణ Isuzu Motors చూసినా, **PepsiCo**, **Foxconn** చూసినా, ***Faize Berger*** చూసినా, ***Aurobindo Pharma*** చూసినా, ***Reddy's Laboratories*** చూసినా, ***Cell-Con*** చూసినా ***Colgate Palmolive*** చూసినా ఇవన్నీ ఇప్పటికే పనులు ప్రారంభించి ఉత్పత్తులు కూడా మొదలు అయ్యాయి. కియో మోటార్స్, **Fly**

Ash, ఏషియన్ సిమెంట్స్ వంటి సంస్థలు తొందరలో ప్రారంభం కాబోతున్నాయి. కాలం కంటే ముందు పరిగెత్తే వ్యక్తి ఈ ప్రపంచంలో ఉన్నారా అంటే అది నారా చంద్రబాబు నాయుడు గారే.

మనందరకు తెలుసు ఆయన ఇరవై అయిదు సంవత్సరాలు క్రిందట కంప్యూటర్ గురించి చెబుతుంటే చాలా మంది అపహాళన చేశారు. ఈ రోజున మనం ఆ కంప్యూటర్ లేకపోతే భోజనం చేసే అవకాశం కూడా లేదు అన్న విధంగా ఈ నాడు కంప్యూటర్ వాడకం పెరిగింది. దీనిని 25 సంవత్సరాలు ముందే గ్రహించిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు గారు. అదేవిధంగా ఈ రోజున ఫైబర్ గ్రిడ్ అనే ఒక గొప్ప కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో అన్నీ రాష్ట్రాల కంటే ముందు తీసుకు వచ్చి హైస్పీడ్ ఇంటర్నెట్ కానీ, ఫోన్ వంటి సదుపాయాలు కల్పించి గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభించడం దాని విస్తరణకు ఈ బడ్జెట్ నిధులు కేటాయించడం ఒక ఉదాహరణ. మా విజయవాడ నగరానికి రూ.75కోట్లు కేటాయించినందుకు విజయవాడ నగర శాసనసభ్యునిగా ప్రత్యేకంగా ఆర్థికమంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. విజయవాడ నగరాన్ని గత పాలకులు అప్పుల పాలు చేశారు. ఆనాటి అధికారులు కాని పాలకులు కాని అవగాహన లేని కారణంగా విజయవాడ నగర పాలక సంస్థను అప్పుల పాలు చేసి నాలుగు నెలలు, అయిదు నెలలు జీతాలు కూడా ఇవ్వని పరిస్థితి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు ఉంది. అమలు పరిచే విధానం తెలియలేదు. అంతకు మునుపు కాంట్రాక్టర్లుకు అయిదు సంవత్సరాల పాటు బిల్లులు ఇవ్వని పరిస్థితి ఉంది. ఆ పరిస్థితులను చక్కదిద్దడమే కాకుండా ఈ నాడు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు ఏ నెలకు ఆ నెల జీతాలు ఇచ్చే పరిస్థితి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ఏర్పడింది. అందుకు వారికి మరొక్క సారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొదటి సంవత్సరం రూ.375 కోట్లు ఇచ్చారు. ఆ తరువాత రూ.250కోట్లు ఇచ్చారు. ఈ సారి రూ.70కోట్లు ఇచ్చారు కాబట్టి దాని పక్కన సున్నా ఉంచి మా విజయవాడ నగర బడ్జెట్.. అప్పులన్నీ తీరే విధంగా చేయమని కోరుతున్నాను.

(బెల్)

అదేవిధంగా వ్యవసాయ బడ్జెట్‌ను నూతన విధానంలో మనం ప్రవేశపెట్టుకుంటున్నాము. అందుకు చంద్రమోహన్ రెడ్డి గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయాలి. ఎందుకంటే సాంప్రదాయ దుస్తులతో వచ్చి ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు వారికి మనస్ఫూర్తిగా నాయొక్క అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. వ్యవసాయ రంగంలో జరిగిన అగ్రిటెక్ సదస్సు కాని ప్రకృతి వ్యవసాయ సదస్సులను నిర్వహించడం గొప్ప ఆవిష్కరణ. మొట్టమొదటగా రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందిస్తే రెండవది పంటకు ప్రాణం పోసి నేలమ్మపై జరుగుతున్న అకృత్యాలకై అడ్డుకట్ట వేయడం జరుగుతుంది. ఈరోజు మనం చూస్తున్నాం తల్లిపాలు కూడా రసాయనాలతో కల్తీ ఉండే విధంగా.. ఎంత తీవ్రస్థాయిలో ఇబ్బందుల్లో అవశేషాలు ఉంటున్నాయంటే పరిస్థితులను మనం అర్థం చేసుకోవాలి.

అలాంటి విషపరిణామాలకు విరుగుడుగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న ఈ బడ్జెట్‌పై నేను మరో కసారి కృతజ్ఞతను తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్..

శ్రీ గద్దె రామ్మోహన్ : ఈ బడ్జెట్ తరువాత చంద్రబాబు నాయుడు గారు చూపించే రెండు వేళ్ల గుర్తు రెండంకెల వృద్ధికి చిహ్నంగా మారుతుందని అనుకుంటున్నాను. అయితే ఇన్ని కలల సాకారం వెనుక కేంద్ర సాయం అనేది కీలకమైన విషయం. అధ్యక్షా మానని విభజన గాయం, సాయం మరో గాయంగా మిగల కుండా అంటే ఈవేళ విభజన గాయం ఇంకా మానలేదు. అది ముఖ్యమంత్రి గారి దక్ష తతో ఆ విభజన గాయం కొంత వరకు దానినుండి అభివృద్ధి వైపు నడుస్తున్నాం. దీనిలో మరొక గాయం చేయకుండా కేంద్రం కూడా సహకరించి మన అభివృద్ధికి తోడ్పడాలని మరొక్కసారి విన్నవించుకుంటు న్నాను.

(బెల్)

ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి వర్యులకు, ముఖ్యమంత్రి గారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసు కుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్, జై జన్మభూమి.

మిస్టర్ స్పీకర్ : సూర్యారావు గారు..

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు) : అధ్యక్షా 2018-19 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ఈ సందర్భంగా నేను కూడా కొన్ని విషయాలు మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు హృదయపూర్వ కంగా ధన్యవాదాలు. బహుశా ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో సుమారు నలభై అయిదు సంవత్సరాలు ఒక ప్రత్యేక మైన అనుబంధం ఈ రాష్ట్రంలోని సామాజిక స్థితిగతులను క్షుణంగా పరిశీలించి వాటితో మమేకమై జీవి స్తున్నటువంటి మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి గారి యొక్క ఆలోచన ఆయన ఉద్దేశాలను మా ప్రియతమ నాయకులు ఆర్థిక శాఖ మాత్యులు గారు వీటన్నింటికీ రూప శిల్పిగా ఉండి ఈవేళ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రజలందరూ ఎక్కడా ఒక చిన్న నెగటివ్ మాట కూడా రాకుండా ప్రజ లందరి ఆమోదంతో, ఇక్కడ ఉన్నటువంటి సభ్యుల ఆమోదంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మా రామకృ ష్ణుడు గారిని ప్రత్యేకంగా నేను అభినందిస్తున్నాను, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఈవేళ ఇది నూతన ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రం అలాంటి రాష్ట్రం నాలుగు సంవత్సరాలు మనం నిలద్రొక్కుకుని మనకున్నటువంటి ఆవశ్యకతలు, మన భవిష్యత్తును మనం కూర్చొని నిర్ణయించు కుంటూ రాష్ట్రం అంతా ఈర్ష్య పడే లాగా ఆంధ్రప్రదేశ్‌ను ఒక స్థాయిలోకి తీసుకు రాగలిగినటువంటి ఒక సమర్థవంతమైన నాయకుడు నాయకత్వం ఆయన కింద పనిచేస్తున్నటువంటి మంత్రులు శాసన సభ్యులుగా మేము ఈ శాసనసభను అత్యంత ప్రజాస్వామ్యయుతంగా నడుపుతున్న తమరు అందరూ

కూడా అదృష్టవంతులు. ఎందుచేతనంటే ఇదొక సాధారణమైనటువంటి విషయం. ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాల్లో చెబుతుంటారు. అసాధ్యాన్ని సాధ్యం చేసుకున్నటువంటి అనుభవాలు మనందరం సంపాదించుకోవాలి అంటుంటారు. సాధ్యం కానటువంటిది కనీసం అయిదు సంవత్సరాలు కాదు ఇరవై సంవత్సరాలు అయినా మనం సాధించలేని గొప్ప ప్రగతిని ఈ నాలుగు సంవత్సరాల్లో మనం సాధించాము. ఇప్పటికీ కూడా గ్రామాల్లో మనం చూస్తుంటాము కనీసం పాఠశాల లేనటువంటి గ్రామాలు ఉన్నాయి. పరిపూర్ణంగా త్రాగడానికి నీళ్లు లేని గ్రామాలు కూడా డెబ్బై సంవత్సరాల భారత పరిపాలనలో ఉన్నాయి. నాలుగు సంవత్సరాల కాలంలోనే ఈ రోజు గ్రామాల్లో వెళుతుంటే పట్టణాలను మించినటువంటి గ్రామాలు అభివృద్ధితో తులతూగుతున్నటువంటి పరిస్థితులను మనం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అనేది 13జిల్లాల్లో కూడా ఒక వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఇక్కడ పరిశ్రమలు లేవు. భౌగోళికంగా లాభసాటి అయిన ప్రాంతాలు కావు.

వ్యవసాయాధారాలు ద్వారా ప్రభుత్వానికి రెవెన్యూ గాని, ప్రభుత్వానికి వనరులు సమకుర్చుకోవాలంటే ఆ భూమిలోనే వనరులు సమకూర్చుకోవాలి. ఇలాంటి నేపథ్యం ఉన్న ఈ ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయాధారిత భూమి అయినప్పటికీ తద్వారా దీనియొక్క వనరులు పెంపొందించుకోవాలి. తద్వారా రాష్ట్రంలోని అయిదు కోట్ల ప్రజలు అందులో ముఖ్యంగా పేదవర్గాల వారికి సంసిద్ధమైనటువంటి న్యాయాన్ని ధర్మాన్ని కాపాడుతూ మనం ముందుకు వెళ్లడానికి ముందడుగు ఏమిటంటే నధుల అనుసంధానం.

1.50PM.

ఈ నదులను ఎప్పుడూ అనుకోలేదు అధ్యక్షా. ఎవరూ ఊహించలేదు. మనకెవరికీ తెలియని కొత్త ఆలోచన ఇది. ఈ నదులు ఏంటీ, అనుసంధానం ఏంటీ అనుకున్నటువంటి రీతిలో ఎక్కడా గోదావరి, ఎక్కడ కృష్ణ? ఒకసారి డిసెంబరు నెలలో వరదలు వచ్చే సమయంలో అక్కడ పులస చేప దొరికేది. బహుశా మన ఆంధ్రప్రదేశ్‌లోని ఏ నదిలో కూడా పులస చేప దొరకదు. అది ఒక్క మా గోదావరిలోనే దొరుకుతుంది. మా గోదావరి నదిలో దొరికే ఆ అరుదైన చేప ఈ కృష్ణా జిల్లాలోనే దొరుకుతుంది. ఇది ఒక గొప్ప అనుభూతి, గొప్ప విచిత్రం. ఈ నదుల అనుసంధానం అనేది చంద్రబాబునాయుడు గారి ఆలోచనలో ఉన్నటువంటి ఒక గొప్ప... ఆయన యొక్క విధానం, ఆయన పుట్టుకలోనే ఉన్నాయి అధ్యక్షా. ఇవాళ నేను ఎక్కువ సమయం తీసుకోను. చాలా విషయాలు అందరూ మాట్లాడారు. ప్రజలు కూడా గమనించారు. గడిచిన 10 రోజుల నుంచి, ఈ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటి నుంచీ కూడా అనేక రూపాల్లో ఈ బడ్జెట్ మీద విశ్లేషణ జరుగుతోంది. ఇక్కడా జరుగుతోంది, బయటా జరుగుతోంది. అదేవిధంగా ప్రతిపక్షాలు కూడా ఏదైనా అసందర్భమైనటువంటి, అనాలోచితంగా ఎక్కడైనా మాట్లాడుతూ ఉంటే పత్రికలే ఇవాళ తిరగేస్తున్నాయి. ఎందుకంటే వాళ్లు అంత పాజిటివ్‌గా

చూస్తున్నారు ఇవాళ. అంత మంచి బడ్జెట్ ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో మనం పెట్టుకోగలిగాము. దీనికి కారణం వారి యొక్క అనుభవాలు, వారి త్యాగాలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అనేది ఇది ఒక భాషా సంయుక్త రాష్ట్రంగా ఆవిర్భవించినటువంటిది అధ్యక్షా. దాని వెనుక ఎంతో చరిత్ర ఉంది. పొట్టి శ్రీరాములు గారియొక్క ఆత్మార్పణం. అలాంటి త్యాగమూర్తియొక్క ఆత్మార్పణంతో వచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ ఇవాళ కొంతమంది ఈర్ష్య అయితే కావచ్చు... ఈ ఆంధ్రప్రదేశ్‌ను మనం పరిపాలిస్తున్నాం. ఇది ఒక గొప్ప అవకాశం. ఈ రాష్ట్రాన్ని విడదీసి, తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలనేటువంటి దురుద్దేశం ఆనాడు రాష్ట్ర విభజన జరుగుతున్నటువంటి సమయంలో ఉన్నటువంటి ఆనాటి పాలకుల్లో కూడా ఉందనేది ఇవాళ మనకు అర్థం అవుతోంది. ఎందుకంటే ఆనాడు వాజ్‌పేయిగారంటే ఆయన ఒక అజాత శత్రువు. ఆయన ఒక గొప్ప కారణ జన్ములు ఈ భారతదేశంలో. ఎందుకంటే మనం అంతకుముందు చాలా ప్రభుత్వాల్ని చూశాం. కానీ వాజ్‌పేయిగారి ప్రభుత్వంలో మాత్రమే ప్రగతి, సంక్షేమం, గ్రామాల యొక్క అభివృద్ధి అనేది వారి ద్వారానే చూశాం. ఆరోజుల్లో కూడా ఇక్కడ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ నేపథ్యంలో ఉన్న బిజెపి వేరు, ఈమధ్య ఏదైతే 2014లో ఈ ఆంధ్రప్రదేశ్‌ను విభజిస్తున్న సందర్భంలో ఇద్దరికీ కూడా, లేకపోతే ఈ తెలుగుదేశం పార్టీలో ఒక గొప్ప అభ్యుదయ భావనతోటి, ప్రజాస్వామ్య విధంగా ఈ రాష్ట్రాన్ని ఈ దేశానికి ఒక మోడల్‌గా ఉన్నటువంటి చంద్రబాబునాయుడిగారి నాయకత్వం ఏదైతే ఉందో దానిమీద అసూయ చెంది, ఆరోజే ఒక కుట్ర జరిగిందని నేను అనుకుంటున్నాను. ఇద్దరూ కూడా ఆరోజు ఏకమయ్యారు. ఇవాళ ఇద్దరు ఎప్పుడూ భద్రశత్రువులుగా ఉన్నటువంటి నేపథ్యం మనం చూసినటువంటి ఈ రాజకీయ వ్యవస్థలో వాళ్లిద్దరూ ఏకమై ఈ రాష్ట్రాన్ని విడదీసినటువంటి సందర్భం మనకు ఇప్పటికీ జ్ఞాపకం ఉంది.

ఎక్కువ సందర్భాల్లో నేను శాసనసభ్యునిగా లేకపోయినా, గడిచిన 38 సంవత్సరాల నుంచి కూడా నేను ఈ ప్రజా జీవితంలో ఉన్నాను. అధికారంలో ఉన్నా లేకపోయినా ఒక లైవ్ పొలిటీషియన్ లాగా ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర పరిస్థితుల్ని, దేశ రాజకీయాల్ని ఎప్పటికప్పుడు విశ్లేషించుకుంటూ ముందుకు వెళ్తున్నటువంటి ఒక అనుభవం నాకు కూడా ఉంది. ఇవాళ అనిపిస్తూ ఉంది, ఇది ఒక కుట్రతో ఆనాడు ఈ ఆంధ్రప్రదేశ్‌ని విడదీశారన్నటువంటి ఒక గొప్ప అనుభవం అయితే ఇవాళ మనకు వచ్చింది. ఇది కూడా తెలుగు ప్రజలు భయపడాల్సిన పని లేదు. ఎక్కడైతే పెద్దలు అంటారో "where there is a will, there is a way". ఎక్కడైతే మనసు ఉంటుందో అక్కడ తప్పకుండా మార్గం కనపడుతుంది. అందుచేత ఇలాంటి క్లిష్టమైన సమయంలో నాలుగు సంవత్సరాలు చాలా సక్సెస్‌ఫుల్‌గా వెళ్లాము. గ్రామాల్లో నేను చాలా ఆశ్చర్యపోయాను. నేను కూడా చాలాసార్లు, కనీసం 5 సంవత్సరాలు శాసనసభ్యునిగా, లేదా

ఇతరత్రా బాధ్యతలు ఉన్నప్పుడు 5 సంవత్సరాల్లో గ్రామానికి ఏదైనా పనిచేయాలంటే చేయగలిగేవాళ్లము. ఏదైనా మంత్రిగా, లేకపోతే మన పొజిషన్‌లో ఉన్న వారితో అధికారులంతా కలిసి ఉంటారు గనుక మరి రెండు పనులు అదనంగా చేసుకోగలిగేవాళ్లం. ఇవాళ కేవలం శాసనసభ్యులు గానే గ్రామాల్లో ఒకటికి మించి మనం లెక్కేసుకుంటే 50, 60, 70 వర్క్‌లు కూడా గ్రామాల్లో చేసి అన్ని సామాజికవర్గాల్ని, ఈ సమస్య నాకుంది అని లేనటువంటి ఒక నేతను మనం ఇవాళ తయారుచేసుకున్నాం. అంత పాజిటివ్‌గా ఇవాళ ఈ పరిపాలన చంద్రబాబునాయుడిగారి యొక్క నాయకత్వంలో మన రెక్కలను ఇలా విరిచి కట్టేసినా కూడా ఏదో రూపంలో మన అభివృద్ధి, సంక్షేమం అనేది.. రూ.200 లు ఎక్కడా, రూ.1000 లు ఎక్కడా, రూ.1500 లు ఎక్కడ? ఎక్కడిది మన దగ్గర డబ్బు? అందుకే మనసు ఉంటే మార్గం ఉంది, కష్టపడే మనస్తత్వం మన ముఖ్యమంత్రిగారికి ఉంది. ఆయన యొక్క ఆలోచనలే ఆయన ఉద్దేశాలు కలిగినటువంటి మా రామకృష్ణుడుగారు ఆర్థిక మంత్రిగా ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నటువంటి ఈ సందర్భంలో ఈ ఒక్క ఉదాహరణ చాలు. ఒక రోజున చాలామంది అనుకున్నారు. అయిపోయింది ఇది, ఏదో ఓట్లు వేశారు, గెలిచారు, మరి ఈ రాష్ట్రాన్ని ఎలా నడిపిస్తారో చూద్దామన్నటువంటి ధోరణితో ఉన్నటువంటి రాజకీయ నాయకుల మాటలు కూడా నేను గ్రామాల్లో విన్నాను. కానీ ఇవాళ ఎవరికి వాళ్లు విస్తుపోతున్నారు. అనేక రూపాల్లో మనం ప్రజల దగ్గరకి వెళ్తున్నాము. ఇంటింటికీ తెలుగుదేశం అని వెళ్తున్నాం, జన్మభూమి అని వెళ్తున్నాం, దళిత తేజం – తెలుగుదేశం, ఆనాటి డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి ఆశయం – చంద్రబాబునాయుడుగారి ఆచరణ అను గొప్ప నినాదంతో వెళ్తున్నప్పుడు ఎక్కడా కూడా సమస్యలతో మనకు ఎదురు రావట్లేదు, ఇవాళ స్వాగతిస్తున్నారు. అంత గొప్ప రాష్ట్రాన్ని మనం నిర్మించుకున్నాం. ఆ సందర్భంగా పెట్టుకున్నటువంటి ఈ బడ్జెట్ కూడా ఆశాజనకం. ఎంతో సంతోషంతో ప్రజలందరూ ఉన్నారన్న మాట చెప్పటానికి... ముఖ్యంగా మా పెద్దలు మోహన్‌రావుగారు హిజ్రాల గురించి మాట్లాడారు. ఈ దేశంలో హిజ్రాల గురించి ఎవరికి జ్ఞాపకం ఉంటుంది. హిజ్రా అనేటువంటి ఒక నిరాదరణకు గురైనటువంటి ఒక మనిషి, ఆ మనిషిని ఆదరించేవారు ఎవరున్నారు? కుటుంబాన్ని చూస్తే కుటుంబం కూడా దగ్గరకి చేరనీయదు. సమాజం చూస్తే మరొక కోణంలో చూస్తూ ఉంటారు. వారికి వాళ్లు బ్రతకటానికి ఏంటి ఈ బ్రతుకు అని అనుకుంటుంటారు. మనం చాలాచోట్ల చూస్తూ ఉంటాం. సిగ్నల్స్ దగ్గర కార్లు ఆపుతుంటే వాళ్లు వస్తుంటారు. నిజంగా మనసున్నటువంటి ప్రతీ ఒక్కరూ కూడా వాళ్ల పట్ల జాలి, దయ చూపించే పరిస్థితి, ఆ క్షణాలు మనకు ఏర్పడతాయి. అలాంటి వాళ్లు గురించి ఇవాళ బడ్జెట్‌లో హిజ్రా అనే ఒక మాట ఈ బడ్జెట్‌లో రాయడమంటే ఇది ఒక చరిత్ర.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అందుకే డా. అంబేడ్కర్ గారు "Those who understand history, can only create new history" అంటారు. ఎవరికైతే చరిత్ర తెలుస్తుందో వారే కొత్త చరిత్ర రాయగలరు అని డా. అంబేడ్కర్‌గారు అంటారు. 2000 సంవత్సరాలు ఈ భారతదేశంలో మనందరం బానిసలం అధ్యక్షా. మనం స్వతంత్రులం కాదు. అలాంటి బానిస బతుకులు బతికినటువంటి, భారతదేశంలో పుట్టినటువంటి మనల్నే బానిసలుగా చూసినటువంటి ఈ దేశంలో రాజ్యాంగం ద్వారా ఒక విముక్తి కల్పించారు డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారు. ఎవరికైతే చరిత్ర తెలుస్తుందో వాళ్లే మరియొక కొత్త చరిత్ర రాయగలరు అని అంబేడ్కర్ అంటారు. అందుచేత ఈ దేశం, ఈ రాష్ట్రం ఆనాడు పొట్టి శ్రీరాములు యొక్క ఆత్మార్పణంతో వచ్చినటువంటి ఈ రాష్ట్రం, ఇవాళ తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేయాలని, చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని కనుచూపులో కూడా కనపడకుండా చేయాలన్నటువంటి ఏదైతే ఒక దురుద్దేశంతో ఒక కుక్క ఆనాడు... కాంగ్రెస్, బిజెపిల యొక్క ఆలోచన ఏదైతే ఉందో అది ఇవాళ మనకు అర్థమైంది.. ఒక కారణజన్ముడు చంద్రబాబునాయుడుగారు అని ఇవాళ మనకు అనిపిస్తూ ఉందని నేను మీకు హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

ఇందాక ఒక మిత్రులు పెద్దవారు మాట్లాడుతుంటే నాకు ఒకటి జ్ఞాపకం వచ్చింది. ఈ దేశంలో సమానత్వం కావాలని పోరాడారు. ఈ దేశం స్వతంత్ర్య భారతదేశంగా ఉండాలి, స్వతంత్ర్య భారతదేశంగా ఉండాలన్నప్పుడు సమానత్వమే మనకు బలం. ఆ మాటకు 2000 సంవత్సరాలు దానిమీద పోరాడినటువంటి పరిస్థితులు మనకు తెలుసు. 591 సామ్రాజ్యాలున్నటివంటి ఈ భారతదేశం 2000 సంవత్సరాల తర్వాత స్వతంత్ర్య భారతదేశమే. మనందరం స్వతంత్ర్య పౌరులుగా for the people, by the people, to the people అన్నటువంటి ఒక గొప్ప ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకునేటువంటి ఈ దేశం, ఆ రాజ్యాంగాన్ని నిర్మించింది డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారు. ఆయన సమానత్వం కావాలి అంటాడు, అదే తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతం కూడా. తెలుగుదేశం పార్టీకి మేము ఆల్‌రెడీ బీదవాళ్లం, చిన్న స్థాయి నుంచి వచ్చిన వాళ్లందరం ఆకర్షించామంటే ఆయన ఇచ్చినటువంటి ఆ పిలుపు. లేకపోతే ఆ నినాదం పరిపూర్ణంగా ఇందులో ఉంది. ఇట్లాంటివి ఎవరు అంటారు అధ్యక్షా. అధ్యక్షా, మీ దగ్గరకు వస్తుంటాము, ముందు టీ తాగండని అంటారు మీరు. ఇలాంటి సమానత్వం కోసమే మాలాంటి వాళ్లందరం తెలుగుదేశం పార్టీ యొక్క ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ఆరోజు నుంచే, 1983వ సంవత్సరం నుంచి ఇవాళ వరకూ కూడా ఒక సమానత్వం కోసం

పోరాడుతున్నటువంటి... ఆ సమానత్వం తీసుకురావాలని ఇన్ని కులాలు, అసలు నేను ఆశ్చర్యపోతుంటాను. అట్టడుగున నెట్టబడినటువంటి, నిరాదరణకు గురైనటువంటి హిజ్రాల అభ్యున్నతి, కల్లు గీత కార్మికులు, కుమ్మరి, శాలివాహన, మేదర, బలిజ, పూసర, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, ఉప్పర, వాల్మీకి, బోయ, చేనేత కార్మికులు, మత్స్యకారులకు, యాదవులు, రజకులు, దూదేకులు, కళాకారులు, కాపులు, తెలగ, బలిజ, ఒంటరి, బ్రాహ్మణులు, వైశ్యులు, క్రిస్టియన్లు... ఎవరండీ. ఇంతవరకు ఎప్పుడైనా ... నేను చాలా బడ్జెట్‌లు చూశాను అధ్యక్షా.

2.00 PM

ఈ భారతదేశం 2000 సంవత్సరాలు సమానత్వం లేని దేశంగా ఉందో, అంబేడ్కర్ రాజ్యాంగం రాసిన నాటి నుంచే ఈ దేశంలో సమానత్వం కోసం ఆలోచించే వాళ్లు. అప్పట్లో మాలాంటి వాళ్లను, చిన్న చిన్న సామాజిక వర్గాలను ఓట్ బ్యాంకు కోసం చూసి, వారి రాజకీయ పబ్బాలు గడుపుకున్నారే గానీ, నిజమైన అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించేవాళ్లు చాలా తక్కువ. 1982లో డా.ఎన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీని పెట్టారో ఆరోజు నుంచే సమానత్వం అనేది వచ్చింది.

గౌతమ బుద్ధుడు గానీ, అశోకచక్రవర్తి, ఆయన కుమార్తె సంఘమిత్ర, గౌతమపుత్ర శాతకర్ణి, మిలంద్ మహారాజ్, పెరియర్ రామస్వామి, నారాయణ గురు, షావ్ మహారాజ్, జ్యోతిరావు పూలే, డా.అంబేడ్కర్, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇది ఒక చరిత్ర. ఆనాడు గౌతమ బుద్ధుడు, ఆయన మహారాజు, శాత వంశానికి చెందిన ఈ దేశాన్ని పరిపాలించిన శుద్ధోదనుడి కుమారుడు, రాజుల కుటుంబం నుంచి వచ్చిన వాడు, తరువాత సన్యసించాడు. సమానత్వం ఏమిటి, అసమానతలు ఏమిటి, మరణం ఏమిటి, పుట్టుక ఏమిటి, దుఃఖం ఏమిటి, వీటన్నింటిపై ఆయన స్పందించి తపస్సు ద్వారా పొందిన జ్ఞానం ద్వారా, ఇవాళ ప్రపంచం అనేక దేశాలలో.. ఆయన వల్ల మన దేశంలో పుట్టిన బౌద్ధ ధర్మం జీవిస్తుంది.

తరువాత ఈ కాలంలో డా.ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు గారు.. ఆ సమానత్వం కోసం ఎవరైతే త్యాగాలు చేసిన వాళ్లు మహనీయులు ఉన్నారో, ఈవాళ తెలుగుదేశం పార్టీ ద్వారా, ప్రభుత్వం

ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో నిజమైన సమానత్వంతో కూడుకున్న ఒక చక్కటి పాలన, బీదవర్గాల అందరి పక్షాన పరిపాలించబడుతోంది. మనస్ఫూర్తిగా, హృదయపూర్వకంగా నేను ఈ బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాను.

ఇలాంటి సమయంలో ప్రతిపక్షాలు వైఎస్సార్ అంటే యువజన శ్రామిక రైతు.. ఇవి ఒక దగాకోరుతో కూడుకున్న పార్టీలు అధ్యక్షా. చాలా దురదృష్టకరం. నేనంటున్నాను ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను, ఒక కొత్త చరిత్రను రాస్తున్నాడు చంద్రబాబు నాయుడు గారు.

అనేక దగాలకు, మోసాలకు.. తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి కూడా అనేక రకాలైన కుట్రలు జరుగుతున్నాయి. ఈ పార్టీని, ప్రభుత్వాన్ని ఏదో ఒకరకంగా రూపుమాపు చేయాలని, 1984 ఆగష్టులో వచ్చిన సంక్షోభం ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇప్పటికి మరచిపోలేరు. ఆనాడు మేము గుణపాఠం చెప్పినప్పటికీ, మనకు ఏదో అవకాశం వచ్చినపుడు ఏదో ఒక కుట్ర పన్నుతున్నారు. ఈ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ లేకుండా చేయాలని.. ఈ నేపథ్యంలో మరలా ఈ పొద్దు ఒక గొప్ప సమానత్వంతో గానీ, ఆర్థికపరమైన అసమానతలు లేనటువంటి రాష్ట్రంగా గానీ, అనేక బీద కులాలు.. కులం అనేది పెద్ద, గొప్ప కులాలుగా పేరు చెప్పుకుంటారు. కులంలో ఉన్న బీదరికం, ఒక్కసారి వాళ్ల జీవితాల్లో వెళ్లి చూస్తే అర్థం అవుతుంది. నీకన్నా నేను చాలా బాగున్నాను, నాకన్నా నువ్వు ఇంకా బాగున్నావు అనుకొనేటటువంటి నేపథ్యాలు ఈనాడు బయటపడుతున్నాయి. అంటే ఎక్కడికక్కడే బీదరికం, వారికి సంక్షేమం ఇచ్చారు చంద్రబాబు నాయుడు గారు, క్షత్రీయులకు, బ్రాహ్మణులకు, వైశ్యులకు రుణాలు ఇచ్చాం. ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకొని ప్రజలందరూ తండోపతండాలుగా వస్తున్నారు.

(బెల్)

ఆర్థిక అసమానతలు లేని రాష్ట్రంగా, సమానత్వంతో కూడుకున్న రాష్ట్రంగా, మరీ ముఖ్యంగా ఉన్న ఆ సంపదను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు నడవాలన్న ఆలోచనతో ఈ ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారో.. ఇటువంటి ప్రతిపక్షాలు ఉండడం చాలా దురదృష్టం. మరీ ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ వాళ్లు మనలను నమ్మించి మోసం చేశారు. ఆయన (ప్రధానమంత్రి మోదీ గారిని ఉద్దేశించి) పెద్ద మనిషి కనుక నమ్మాడు. ఈ రాష్ట్రాన్ని ఏదోఒక రకంగా ముందుకు నడిపించాలనే మంచి మానవతావాదంతో చంద్రబాబు నాయుడు గారు నమ్మాడు. నిన్న ఆయన (సభా నాయకుడిని ఉద్దేశించి) మాట్లాడుతున్నప్పుడు ఆయన కంటతడి పెట్టాడు. మీరు కూడా చంద్రబాబు నాయుడు

గారిని చూశారు. ఎవరి కోసం కంటతడి పెట్టాడు, ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం, ఈ రాష్ట్రంలో అన్నమో రామచంద్రా అని అలమటించే బీదవర్గాల పక్షాన ప్రతినిధిగా ఉండి ఆకలి బాధలు లేని రాష్ట్రంగా నిర్మించాలని..

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అసమానతలు లేని రాష్ట్రంగా తయారుచేయాలని, సుఖసంతోషాలకు, ఆనందభరితమైన జీవితాలకు నిలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిర్మించాలని ఆయనలో ఉన్న తపన నిన్న ఆయన కళ్లల్లో నీళ్లు చూశాం. అలా చూసిన అందరికీ ఒళ్లంతా జలదరించింది. నిన్న శాసనసభలో మా శరీరం మొత్తం నీళ్ల అయి ఉన్నాయి. అలాంటి గొప్ప మహనీయుడు కొత్త చరిత్రకు పిలుపునిస్తున్నాడు. ఎప్పటికీ బ్రతికినంత కాలం ఈ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగువాళ్లుగా ఉన్న మనం.. రాజకీయాలు పక్కన పెట్టండి, క్లిష్ట సమయంలో, కనీసం ఒక రూపాయి ఆస్తి కూడా లేని సమయంలో రూ.16,000 కోట్లు లోటు బడ్జెట్ లక్ష కోట్ల రూపాయల అప్పులు, ఉండడానికి నీడ లేదు, ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు గారి నోటి మాటతో, తనకున్న దూరదృష్టితో, అమరావతి చుట్టూ ఉన్న 20, 30 గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి 33,000 ఎకరాలు ఇచ్చారు. భూమి కొనాలంటే రూ.40,000 కోట్లు విలువైన భూమి, కేవలం చంద్రబాబు నాయుడు గారి నోటి మాటను నమ్మి, విశ్వసించి ఈ రాష్ట్రానికి బహుమతిగా ఇచ్చారు. మనందరం నిరంతరం ఎప్పుడూ అమరావతి చుట్టు ఉన్న రైతులకు పాదాభివందనాలు చేస్తూ జీవించాలి.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇది ఒక చరిత్ర అధ్యక్షా, మనం పొట్టి శ్రీరాములు గారి గురించి జ్ఞాపకం చేసుకుంటున్నాం. అనేకమంది త్యాగమూర్తుల గురించి చెప్పుకుంటున్నాం. 2000 సంవత్సరాలు బానిసదేశంగా ఉన్న జంబూ ద్వీపమనబడే ఈ దేశానికి విముక్తి తీసుకొచ్చి, ఒక ప్రజాస్వామ్య దేశంగా తెచ్చిన డా.అంబేడ్కర్‌ను, డా.ఎన్టీఆర్‌ను జ్ఞాపకం చేసుకుంటున్నాం.

ఈనాడు చంద్రబాబు నాయుడు పేరు కూడా ఈ రాష్ట్ర చరిత్రలో, తెలుగు ప్రజల గుండెల్లో.. పార్టీలను పక్కన పెట్టండి.. మరో మూడు, నాలుగు దఫాలుగా ఈ ఆంధ్రప్రదేశ్‌ను తెలుగుదేశం పార్టీనే పరిపాలించాలి, అలా పరిపాలించగలిగితేనే.. 70 సంవత్సరాల నుంచి మన గ్రామాల్లో తాగడానికి నీళ్లు లేవు, సరైన రోడ్లు లేవు, ఎలక్ట్రికల్ స్థంభం లేదు, స్కూల్స్ బాగా లేవు, ఇళ్లు లేవు. దారిద్ర్యానికి

మారుపేరుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామాలను.. ఇవాళ సస్యశ్యామాలైన గ్రామాలుగా, అభివృద్ధి చెందుతున్నటువంటి గ్రామాలుగా, ఎక్కడ చూసినా సంక్షేమం వరదలా ప్రవహిస్తుంది. అడిగిన వారందరికీ పెన్షన్లు, అడిగిన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నారు.

మా యనమల రామకృష్ణ గారికి ఈ సభ ద్వారా ప్రత్యేకంగా మనవి చేసుకుంటున్నాను. బాగా బీదవాళ్లు, ఇంకా బీద గ్రామాలు చాలా ఉన్నాయి. దళిత, సామాజికవర్గాలను మీరు ప్రత్యేకమైన దృష్టితో చూడండి. ఎందుకంటే వాళ్లు ఒక్కసారి మాటిస్తే జీవితాంతం తలచుకుంటారు. దళితులు దగాపడ్డారు గానీ, దేశ చరిత్రలో వాళ్లు ఎప్పుడూ, ఎవ్వరికీ దగా చేయలేదు. వారికి ప్రత్యేకమైన సబ్ ప్లాన్ నిధులు ఉన్నాయి. ఆ సబ్ ప్లాన్ ద్వారా వారిని ఆదుకోడానికి మా యనమల రామకృష్ణ గారు, ముఖ్యమంత్రి గారు ముందుకు రావాలని, ప్రజారంజకమైన ఈ బడ్జెట్ మాలాంటి వారికి, అందరికీ చాలా బాగుంది. నెగిటివ్ అనే మాట రాలేదు. మీరు కూడా రోజూ పేపర్లు చదువుతూ ఉంటారు అధ్యక్షా, ఎక్కడా కూడా ఒక మాట నెగిటివ్‌గా రాలేదు, అందరూ హర్షిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఈ బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అధ్యక్షా.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: The House stands adjourned to meet again tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 2.07 P.M. to meet again at 9.00 A.M on Thursday, the 15th of March 2018)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”